ఆదివారం గత వారంరోజులపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-2-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 9, పేజీలు : 10+6 వెల : 6.50

కేంద్ర బడ్జెట్‌పై మోడీ, నిర్మలమ్మకు సత్కారం 5లో

డోన్‌లో కొచ్చెర్వు శ్రీను హత్య 6లో

# 140 కోట్ల ప్రజలే నా కవచం



## పదేళ్ల యుపిఎ పాలన కుంభకోణాలమయం

## రాహుల్ వ్యాఖ్యలకు దీటుగా స్పందించిన ప్రధాని మోడీ

## రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పదేళ్ల యుపిఎ పాలనలో దేశంలో అవినీతి, హింస పెచ్చుమీరిపోయాయని, దేశాన్ని పూర్తిగా సంక్షోభంలోనికి నెట్టివేసారని ప్రధానిమోడీ పార్లమెంటులో దుయ్యబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్య వాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించిన మోడీ ముందురోజు రాహుల్‌చేసిన వ్యాఖ్యలపై ధీటుగా స్పందించారు. 2004 నుంచి 2014వరకూ పదేళ్లపాటు కుంభకోణాలే జరిగాయని, హింస పెచ్చుమీరిపోయిందని యుపిఎ పాలనలో ప్రతి అవకాశాన్ని సంక్షోభంలోకి నెట్టివేసేందుకు కృషిచేసారని దుయ్య బట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం నిరంతరం మోడీని తిట్టిపోసేందుకే ప్రాధాన్యతనిచ్చిందని, అయితే మోడీకి దేశంలోని 140 కోట్లమంది కవచంలా ఉన్నారని ఆయన గుర్తుచేసారు. దేశంలో ప్రతిపక్షాలు ఒక నిరాశా నిస్పృహ వాదంతో ఉన్నారని, దేశంలోజరుగుతున్న అభివృద్ధిని వారు చూడ లేకపోతున్నారని ఎద్దేవా చేసారు. ఎందుకంటే గతంలోని దశాబ్ద ≫2

## 3 రాజధానులపై కేంద్రాన్ని

# సంప్రదించలేదు..

### అమరావతి రాజధానిగా 2015లోనే నోటిఫై చేశారు..

### 'సుప్రీం' విచారణలో ఉన్నందున వ్యాఖ్యలు చేయలేం: కేంద్రం

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** విభజన చట్టాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఎపి ప్రభుత్వం 2015లోనే నోటిఫై చేసిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే ఈ అంశంపై ప్రస్తుతం కోర్టులో విచారణ జరుగుతున్నందున ఏటువంటి వ్యాఖ్య చేయలేమని తెల్చిచెప్పింది. ఎపి రాజధాని అమరావతేనని రాష్ట్ర హైకోర్టు తీర్పును ఇచ్చింది. దీనిపై ఎపి ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. కేసుకు విచారణ దశలో ఉంది.

ఈ నేపథ్యంలో రాజ్యసభలో బుధవారం వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజధాని నిర్ణయాధికారం రాష్ట్రానికి ఉంటుందని కేంద్రం చెప్పిందా అంటూ వేసిన ప్రశ్నకు కేంద్ర హోంమంత్రిత్వశాఖ బదులిచ్చింది. ఇందుకు సంబంధించి హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ మాట్లాడుతూ సెక్షన్ 5,6 ప్రకారమే రాజధాని ఏర్పాటైందని వివరించింది. రాష్ట్ర రాజధానికి సంబంధించి నియమించిన కమిటీ నివేదికను అధ్యయనంచేసిన తరువాతనే ప్రభుత్వం రాజధానిపై నిర్ణయం తీసుకుందని వివరించారు.ఆ తరువాత ఎపీ క్యాపిటల్ రీజినల్ డెవలప్‌మెంట్ అథారిటీని (ఏపీసీఆర్‌డీఏ)ని ఏర్పాటు చేస్తూ ఎపి ప్రభుత్వం ఓ చట్టాన్ని తీసుకుని వచ్చిందని నిత్యానందరాయ్ తెలిపారు. రాజధాని ఎపి ప్రభుత్వం అప్పట్లోనే నివేదికను ఇచ్చిందని తెలిపారు.ప్రస్తుతం ఈ అంశంకోర్టులో ఉందని దీనిపై మాట్లాడటం సరికాదని వ్యాఖ్యానించింది.అది సబ్ జ్యూడిస్ అవుతుందని లిఖితపూర్వకంగా జవాబును ఇచ్చింది. 2020లో ఎపి ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లు తెచ్చిందని వెల్లడించింది.అయితే ఈ బిల్లు ఈ విషయంలో తమను సంప్రదించలేదని వివరించింది. రాజధాని అంశంపై ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆరాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ఈ పిటిషన్‌తో సహా సంబంధిత అంశంపై అనుకూల, ప్రతి కూల వాజ్యాలను సుప్రీం కోర్టులో విచారి స్తుంది. ప్రసుత్తం కోర్టు పరిధిలోని అంశంపై ప్రకటన చేయలేమని స్పష్టంచేసింది.ఈ సందర్భంలో ఎంపీ విజయసాయిమాట్లాడుతూ రాజధాని వ్యవహారం నిర్ణయాధికారం ≫2

## వర్సిటీల్లో బోధనేతర సిబ్బంది రిటైర్మెంట్

# 62 యేళ్లకు పెంపు

### ● మెడికల్ సర్వీసుల రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు ● పలు జిల్లా కేంద్రాలు, పట్టణ, గ్రామీణ మండలాలుగా విభజన ● భారీగా ఉగాది వేడుకలు ● నందిగామలో రూ. 34.48 కోట్లతో 100 పడకల ఆసుపత్రి ● కేబినెట్ సమావేశంలో నిర్ణయాలు

**విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం కలిగించాలన్నదే ప్రభుత్వం కీలక లక్ష్యమని సిఎం జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం,అమలు చేసే పథకం అర్హులైన అందరికి వర్తింపచేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు.రాష్ట్రాన్ని పారిశ్రామీకరణ దిశలో అత్యంత వేగవంతంగా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.ఆ దిశలోనే మంత్రి వర్గం నిర్ణయాలు తీసుకుందన్నారు. ప్రభుత్వం ప్రతి రంగాన్ని ప్రాధాన్యతతో కూడినదిగానే తీసుకుంటుందన్నారు. ఆ దిశలోనే కార్యాచరణ ఉంటుందన్నారు. రాష్ట్రంలో వచ్చే ఉగాదిని అత్యంత వేడుకగా నిర్వహిస్తామన్నారు.

రాష్ట్ర మంతటా సంబరాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయం మొదటి బ్లాక్‌లో క్యాబినెట్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం రాష్ట్ర మంత్రివర్గం బేటీ అయింది.ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా 70 అజెండా అంశాలపై క్యాబినేట్ చర్చించింది. వైద్య ఆరోగ్యశాఖలో రిక్రూట్‌మెంట్‌కు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటుకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యూనివర్శిటీల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ పదవి విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని కేబినెట్ నిర్ణయించింది. జెఎస్ డబ్ల్యూ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ద్వారా రామాయపట్టణం పోర్టులో రెండు క్యాప్టివ్ బెర్తులను కేటాయించేందుకు నిర్ణయించింది. నామినేషన్ పద్ధతిలో జెఎస్‌డబ్ల్యూకు బెర్తుల కేటాయింపు జరుగుతుంది. ఈ సంస్థకు 250 ఎకరాల భూమిని మారీటైమ్ బోర్డు ద్వారా కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొన్ని జిల్లా కేంద్రాలను అర్బన్,రూరల్ మండలాలు విభజించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విజయనగరం, ఏలూరు, మచిలీపట్టణం, ఒంగోలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు జిల్లా కేంద్రాలను పట్టణ, గ్రామీణ మండలాలుగా విభజిస్తారు. తాడేపల్లి గూడెంలో పోలీసు సబ్‌డివిజన్ ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.స్టేట్ ఇన్వెస్‌మెంట్ ప్రమోషన్‌బోర్డులో ప్రతిపాదించిన అనకాపల్లి జిల్లా పుడిమడకలో ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ ఆమ్మోనియా, గ్రీన్ మిథనాల్ హైడ్రోజన్ సంబంధిత ఇంధనాలను ఉత్పత్తి చేసే న్యూ ఎనర్జీ పార్కు ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రెండువ విడతలో ఈ ప్రాజెక్టుకు రూ.1.10 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయి.మొత్తం 61వేల మందికి ఉపాధి లభిస్తుంది.దినితో పాటు స్టేట్ ఇన్వెస్‌మెంట్ ప్రమోషన్‌బోర్డు మరో 8 ప్రాజెక్టులను మల్లవల్లి, కడియం, శ్రీకాళహస్తీ, రామాయపట్టణం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, తిరుపతి, ఎస్‌కోటలో ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు, బోగాపురంలో ఐటీ పార్కు ప్రతిపాదన ≫2



## 11 వేలు దాటిన భూకంప మృతులు

### మరింత పెరిగే అవకాశం

**అంకారా, ఫిబ్రవరి 8:** టర్కీ, సిరియాల్లో సంభవించిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య బుధవారానికి 11 వేలు దాటింది. భూకంపం వల్ల వేలాది భవనాలు కుప్పకూలాయి. శిథిలాలు తొలగిస్తున్నకొద్దీ మృతదేహాలు బయట పడుతున్నాయి. దాంతో, రోజురోజుకూ మృతుల సంఖ్య పెరుగుతోంది. ప్రపంచంలో దశాబ్దకాలంగా సంభవించిన భూకంపాల్లో భారీ సంఖ్యలో మరణాలు నమోదైన ఘటన ఇదే. ఒక్క టర్కీలోనే 8754 మంది చనిపోగా, సిరియాలో 2470మంది మరణించారని అధికారికవర్గాలు వెల్లడించాయి. మొత్తమ్మీద మృతుల సంఖ్య 11,224కు చేరుకున్నది. గాయపడిన వారి సంఖ్య వేలల్లో ≫2

## సంక్షోభంలో వ్యవసాయం రంగం 6లో

### కృష్ణాపురంలో నారా లోకేశ్



## పొగమంచులో

# ప్రమాదం

### ఇద్దరు దుర్మరణం


**అద్దంకి రూరల్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** దట్టంగా పట్టిన పొగమంచు రెండు నిండు ప్రాణాలను బలితీసుకుంది. గుంటూరు- కర్నూలు రహదారిపై సంతమాగులూరు మండలం పాతమాగులూరు- లక్ష్మిపురం మద్య బుధవారం వేకువ జామున బొలేరో ట్రక్ వాహనాన్ని ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్ ఢీకొట్టడంతో ట్రక్ క్యాబిన్‌లోని ఇద్దరు వ్యక్తులు అక్కడి కక్కడే కన్ను మూశారు. ఈ దుర్ఘటనలో ప్రకాశం జిల్లా పెర్దారవీడు మండలం మల్లవరం గ్రామానికి చెందిన దుగ్గెంపూడి వెంకటేశ్వరరెడ్డి (36), కలనుగుట్ల వెంకటేశ్వరరెడ్డి (45) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. మల్లవరం గ్రామానికి చెందిన దుగ్గెంపూడి వెంకటేశ్వరరెడ్డి తన చేలో పండిన ఎండు మిర్చిని తన బొలేరో ట్రక్‌వాహనంలో గుంటూరు ఏసీకి తరలించేందుకు సిద్ధమవగా అదే గ్రామానికి చెందిన కొలగుంట్ల వెంకటేశ్వరరెడ్డి కూడా తన మిర్చిని కూడా తీసుకువస్తాననడంతో ఇరువరు తమ మిర్చి టిక్కీలను వాహంలోకి ఎత్తుకుని మల్లవరంలో మంగళవారం సాయంత్రం ≫2

## ఎస్ఎస్ఎల్‌వి డి2

# రేపే ప్రయోగం

### నేడు షార్‌లో ఎంఆర్‌ఆర్ సమావేశం

### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



ప్రయోగానికి సిద్ధంగా ఎస్ఎస్ఎల్‌వి రాకెట్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం ఈ ఏడాది తొలి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇక్కడి మొదటి ప్రయోగ వేదిక నుంచి ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్‌ను శుక్రవారం ఉదయం ప్రయోగిస్తున్నారు. భారతీయ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలలో ఇది 6వ తరహా రాకెట్. గత ఏడాది ఆగస్టు 7న ఈ సిరీస్‌లోని తొలి ప్రయోగం ఎస్ఎస్ఎల్‌వి డి1 విఫలమైంది. మళ్లీ ఇటువంటి రాకెట్‌ను రూపొందించి ప్రయోగిస్తున్నారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఈ రాకెట్ విజయవంతమైతే 6వ తరహా రాకెట్ కూడా అంతరిక్షంలోకి ఉపగ్రహాలను చేర్చిన భారత శాస్త్రవేత్తలు దక్కించుకుంటారు. 120 టన్నుల బరువుతో మూడు ఘన ఇంధన బూస్టర్లు కలిగిన సరికొత్త రాకెట్ ఇది. 10 కిలోల నుంచి 500 కిలోల తేలికైన బరువు కలిగిన ఉపగ్రహాల శ్రేణిని అలవోకగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడానికి ఈ ఎస్ఎస్ఎల్‌వి రాకెట్‌ను మన శాస్త్రవేత్తలు రూపొందించారు. మినీ శాటిలైట్లు, మైక్రో శాట్‌లు, నానో ఉపగ్రహాలను తక్కువ ఎత్తులో చేర్చడానికి శాస్త్రవేత్తలకు ఈ రాకెట్ ఎంతో ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. తక్కువ ఖర్చుతో కూడిన ఎస్ఎస్ఎల్‌వి చిన్నతరహా రాకెట్ల ప్రయోగంలో భారత శాస్త్రవేత్తలకు ఎక్కువ ఆదాయాలు తీసుకొస్తుందని చెప్తున్నారు. పైగా తక్కువ ఎత్తులోకి ఉపగ్రహాలను ప్రవేశపెడుతున్న కారణంగా భూమి చుట్టూ ఎక్కువసార్లు ప్రదక్షణలు చేసి ఎక్కువ ప్రాంతాలను గుర్తించే సామర్థ్యం ఈ ఉపగ్రహాలు కలిగి ఉంటాయి. ఈ కారణంగా ఎస్ఎస్ఎల్‌వి తరహా రాకెట్లు చిన్నవే అయినప్పటికీ ఇస్రో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అయితే ≫2





## ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో
# టిడిపి స్ట్రేటజీ కమిటీ సమావేశం

**మంగళగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఉండవల్లిలోని ఆయన నివాసంలో వ్యూహ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్‌సిపిని బంగాళాఖాతంలో కలిపేసి, టిడిపి 160స్థానాలు గెలుస్తుందన్నారు. కార్యకర్తలు, నేతల్ని ఎన్నికలకు సిద్ధం చేసేందుకు 35నియోజకవర్గాలను ఒకజోన్‌గా, రాష్ట్రాన్ని 5 జోన్లుగా విభజించి సమావేశాలు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 21న కడపలో, 22న నెల్లూరులో, 23న అమరావతిలో, 24న ఏలూరులో, 25న విశాఖపట్నంలో జరిగే సమావేశాల్లో పార్టీ అధినేత చంద్రబాబుకూడా పాల్గొంటారని వివరించారు. రాజ్యాంగం ప్రకారం పాదయాత్రకు ఎలాంటి అనుమతి అవసరం లేదని గతంలో జగన్‌రెడ్డి చెప్పాడని, ఆయన చెప్పినట్లే లోకేష్ యువగళం యాత్రకు కూడా ఎలాంటి అనుమతి అవసరం లేదని చెప్పారు. జగన్ ఇచ్చే డబ్బుకు ఆశపడి తప్ప, వచ్చే ఎన్నికల్లో గెలుస్తామన్న నమ్మకంతో వైఎస్సార్సీపీ నుండి పోటీచేసేవారే ఉండరన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రకు అనూహ్యమైన ప్రజాస్పందన లభిస్తోందని చెప్పారు. ఈనెల 15, 16, 17తేదీల్లో టిడిపి అధినేత చంద్రబాబు, తూ.గో జిల్లో ఇదేఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించబోతున్నారన్నారు. ప్రతికార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేయడం కోసం, రాష్ట్రాన్ని 5జోన్లుగా విభజించి, 5సమావేశాలు పెట్టాలని టిడిపి వ్యూహకమిటీ సమావేశం నిర్ణయించిందన్నారు. 35 నియోజకవర్గాలను ఒకజోన్‌గా ఏర్పాటుచేయబోతున్నామని తెలిపారు. ఆ సమావేశాల్లో నియోజకవర్గ ముఖ్యనేతలు, ఇన్‌చార్జీలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, డివిజన్ ఇన్‌చార్జీలు పాల్గొంటారని వివరించారు.

# 62 యేళ్లకు పెంపు

≫ లను మంత్రి వర్గం ఆమోదించింది. వైజాగ్ టెక్ పార్కుకు 60 ఎకరాలు కేటాయించడంతో పాటుగా 100 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు ఉద్దేశించిన ప్రతిపాదనను క్యాబినేట్ ఆమోదించింది. బందరు పోర్టుకు పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రూ.3940కోట్ల రుణం తీసుకునేందుకు మంత్రివర్గం అంగీకరించింది. 9.75శాతం వడ్డీతో రూ.3940 కోట్ల రుణం తీసుకోనున్నది. నెల్లూరు బ్యారేజీకి నల్లపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించింది. గ్రానైట్ కంపెనీలకు విద్యుత్తు రాయితీలు కల్పించేందుకు మంత్రి వర్గం ఆమోదించింది. యూనిట్‌కు రూ.రెండు చొప్పున పనులు చేయాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా సిఎం జగన్ విద్యుత్తు ప్రాజెక్టుల విధానంలో ప్రభుత్వం పలు ప్రాధాన్యతతో కూడిన మార్పులు తీసుకుని వచ్చినట్లు సిఎం జగన్ తెలిపారు. దీని వలన ఆయా కంపెనీలు తీసుకునే భూములకు ఎకరాకు రూ.31వేల లీజు కింద రైతుకు లాభం చేకూరుతుందని తెలిపారు. మెగావాట్‌కు రూ.లక్ష చొప్పున ప్రభుత్వానికి వస్తుందన్నారు. అంతేకాకుండా జీఎస్టీ రూపేణ రాష్ట్రానికి రెవెన్యూవస్తుందన్నారు. శ్రీకాళహస్తి, పుంగనూరుల్లో ఎలక్ట్రికల్ కాస్టింగ్ లిమిటెడ్లు పైపులు, వర్క్ అల్లాయిస్ తయారీ పరిశ్రమలు పెట్టడానికి అనుమతినిచ్చారు. శ్రీకాళహస్తిలో రూ.915.43 కోట్లు, పుంగనూరులో 171.96కోట్లు పెట్టుబడులు వస్తున్నాయి. మొత్తంగా ఇక్కడ 1087 కోట్ల పెట్టుబడి వస్తోంది. ఉక్కు, ఇంధన రంగం, ఎలక్ట్రానిక్, మార్కెటింగ్ డిమాండ్‌కు అనుగుణంగా పలు పరిశ్రమలు రాష్ట్రంలో రాబోతున్నాయని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను పెంచడానికి దీనితో ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. విశాఖ పట్టణం కాపులుప్పాడలో మరో 100 మెగావాట్ల డేటా సెంటరు ఏర్పాటు చేస్తారు. ఇందుకు రూ.7,210కోట్లు పెట్టుబడి అవుతుంది. వింగ్‌టెక్ మొబైల్ కంపెనీ తిరుపతిలో పరిశ్రమ ఏర్పాటు చేస్తారు. బోగాపురంలో 90 ఎకరాల స్థలంలో ఐటీ పార్కు ఏర్పాటు చేయడానికి మండలి ఆమోదం తెలిపింది. ఉగాదికి అందించే సంక్షేమ కార్యక్రమాలను, సంబరాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వైఎస్సార్ ఆసరా, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ కల్యాణ మస్తు, చానేస్తం కార్యక్రమాలను అమలు చేయడానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. నందిగామలో 100 పడకల ఆస్పత్రికి ఆమోదం లభించింది. ఈ ఆస్పత్రి నిర్మాణానికి రూ.34.48కోట్లను కేటాయించామని, 54 మంది ఏర్పాటుకు అనుమతినిచ్చామని సిఎం జగన్ వివరించారు. జగనన్న విద్యాకానుక దీవెన, విద్యాదీవెన కార్యక్రమాలను క్యాబినేట్ ఆమోదం తెలిపింది. విద్యా, వైద్యశాఖలను నిర్వహిస్తున్న బొత్స సత్యనారాయణ, విడదల రజనీలను ఈ సమావేశంలో అభినందించారు. ఈ సందర్భంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తమ శాఖ బాగా పనిచేస్తున్నదన్నారు. ధాన్యం బాగా కొనుగోలు చేసామని తమని అభినందించాలన్నారు. ఆయనతో పాటుగా అన్ని వర్గాలను బాగున్నాయని, మీరంతా నన్ను అభినందించాలాలని చమత్కరించారు. ఈ సమావేశ అనంతరం అత్యంత శ్రద్ధాసక్తులతో గడప, గడపకు కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రులను కోరారు. పార్టీపరంగా గృహసారథులనుంచి తీసుకున్న కార్యాచరణను అమలులోముందున్న కీలకం కావాలన్నారు. విపక్షాల విష ప్రచారాన్ని గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.

**చలన చిత్ర ప్రముఖులకు సంతాపం**

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఇటీవల మృతి చెందిన చలనచిత్ర ప్రముఖులకు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. చలనచిత్ర నటులు ఎం.బాలయ్య, యు.కృష్ణంరాజు, కృష్ణ, కైకాల సత్యనారాయణ, చలపతిరావు, కె.విశ్వనాథ్, సాగర్, జమున, వాణిజయరామ్‌లకు మంత్రివర్గ సభ్యులంతా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సిఎం జగన్ మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమ ధృవతారలు రాలిపోవడం శోచనీయమన్నారు. వీరందరి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు.



# పారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి అమర్నాథ్ భేటీ
## గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానం
### సిఎం జగన్ తరుపున ఆహ్వానించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** విశాఖలో వచ్చేనెల మూడు, నాలుగు తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ నున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు హాజరయ్యేందుకు వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి పారిశ్రామిక ప్రముఖులు ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసారన్నారు. మరింత మంది పారిశ్రామిక దిగ్గజాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరుపున రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆహ్వానాలు అందచేస్తున్నారు. ఇందులో భాగంగా రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని మంత్రి అమర్నాథ్ బుధవారం స్వయంగా కలుసుకుని గ్లోబాల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు.

అధేవిధంగా టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్‌ను మహీంద్ర గ్రూప్‌చైర్మన్ ఆనంద్ మహీంద్రాను మంత్రి అమర్నాథ్ కలుసుకుని ఆహ్వాన పత్రాలు అందచేసారు.

# 140 కోట్ల ప్రజలే నా కవచం

≫ కాలంలో ఇలా జరగనందునే వారికి కంటగింపుగా ఉందంటూ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయి విమర్శలుచేసారు. 2004 నుంచి 2014వరకూ ద్రవ్యోల్బణం గరిష్టస్థాయిలోపెరిగిందని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆదశాబ్దంలో జరిగినంత అవనీతి ఎప్పుడూ జరగలేదన్నారు. కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకూ దేశం మొత్తం ఉగ్రవాదంతో హడలిపోయిందని ఆయన అన్నారు. జముకాశ్మీర్‌నుంచి ఈశాన్యం వరకూ మొత్తంప్రాంతం అభివృద్ధిలేదని, హింసమాత్రమే కనిపించిందన్నారు. ఆ పదేళ్లపాలనలో భారత్‌ప్రపంచ చిత్రపటంలో ఎంతో నిస్తేజంగా కనిపించిందన్నారు. ఏ ఒక్కరూ భారత్‌ను పట్టించుకున్నవారు లేరని, అదే గడచిన తొమ్మిదేళ్లుగా నిర్మాణాత్మక విమర్శలకు బదులు పనిగట్టుకుని విమర్శలుచేసే స్థితి విపక్షాలకు వచ్చిందని, ఎవరైతే మోడీని దూషించారో వారంతా కూడా మోడీ మాత్రమే సమస్యలు పరిష్కరించగలరన్న ధీమా వారిలో కనిపించిందన్నారు. పార్లమెంటులో మరోసారి హార్వర్డ్‌పై చర్చ వచ్చిందని, హార్వర్డు విశ్వవిద్యాలయంలో భారత్‌లోని విధ్వంసం ఒక కేస్‌స్టడీగా చేపట్టిందని కాంగ్రెస్‌చేసిన విమర్శలపై మోడీ స్పందించారు. ఇందుకు బదులుగా మోడీ మాట్లాడుతూ హార్వర్డ్ విశ్వవిదాల్యం భారత్‌లో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల, పతనం అన్న అంశంపైనే కేస్‌స్టడీ నిర్వహించిందని గుర్తుచేసారు. భవిష్యత్తులో ప్రపంచంలోని మరిన్ని సంస్థలు కాంగ్రెస్ పార్టీపై అధ్యయనంచేసే అవకాశం లేకపోలేదని ఎద్దేవాచేసారు. అలాగే ఇపుడు ఇడి వల్లనే విపక్షాలన్నీ ఏకం అవుతున్నాయని, ఓటుహక్కు చేయలేని పనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిందని ఆయన పేర్కొన్నారు. అవినీతి అవకతవకలు అన్నీ బయటకు వస్తుండటంవల్లనే ఇపుడు విపక్షాలు ఏకం అవుతున్నాయని మండిపడ్డారు. ముందురోజు ప్రసంగంలో రాహుల్‌గాంధీ విమర్శలుకొనసాగిస్తూ ప్రధానికి బిలియనీర్ గౌతమ్ ఆదానితో లింకులు ఉన్నాయని ఆరోపించారు. అమెరికా కేంద్రంగా ఉన్న హిండెన్‌బర్గ్ పరిశోధన సంస్థ వెల్లడించిననవేదికతర్వాత ఈ గ్రూప్ మోసాలపై ఎందుకు దృష్టిసారించలేదని కూడా ప్రశ్నించారు. ఇదే అంశంపైనే హార్వర్డ్ వర్సిటీ రాజకీయాలు బిజినెస్ అన్న అంశంపైనే కేస్‌స్టడీచేసిందని, ఈ అంశంపై ప్రధానికి గోల్డ్‌మెడల్ ఇవ్వాల్సిందేనని ఎద్దేవాచేసారు.

# భూకంప మృతులు

≫ ఉంది. టర్కీలో 60,000మందికిపైగా సహాయక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. 20కిపైగా దేశాల నుంచి వెళ్లిన సహాయక బృందాలు కూడా బాధితులను శిథిలాల నుంచి బయటకు తీసేందుకు తోడ్పడుతున్నాయి. భూకంపం వల్ల కుప్పకూలిన భవనాల శిథిలాల కింద చిక్కుకున్న బాధితులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

శిథిలాల కింద ఊపిరాడక ప్రాణాలతో పోరాడుతున్న పలువురు చిన్నారుల్ని గుర్తిస్తున్న సహాయక బృందాలు వారిని జాగ్రత్తగా బయటకు తీసి ఆస్పత్రులకు తరలిస్తున్నాయి. బహుళ అంతస్తుల భవనాల శిథిలాల కింద కుటుంబాలకు కుటుంబాలే మరణించిన ఘటనలు హృదయాలను మెలిపెడుతున్నాయి. భూకంపం ప్రభావం తమ దేశంలోని కోటీ 30 లక్షల జనాభాపై ఉన్నదని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ తెలిపారు. ఆ దేశ మొత్తం జనాభా 8 కోట్ల 50 లక్షలన్నది గమనార్హం.

**బండరాయి కింద చేయి అడ్డుపెట్టి తమ్ముడిని కాపాడిన ఏడేళ్ల బాలిక**

సిరియాలో భూకంపం వల్ల ఓ భవనం కూలిన ఘటనలో ఓ అక్కా, తమ్ముడు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఏడేళ్ల బాలిక తాను బండరాయి కింద నలిగిపోతున్నా తమ్ముడికి దెబ్బలు తగలకుండా అతడి తలపై చెయ్యి అడ్డుపెట్టింది. ఓ భూకంప ప్రభావిత ప్రాంతంలో శిథిలాలను తొలగిస్తున్న సహాయక సిబ్బందికి ఈ దృశ్యం కనిపించింది. అక్కా, తమ్ముడు సజీవంగా బండరాయి కింద ఉండగా..సహాయక సిబ్బంది వారిని కాపాడారు. 17 గంటల తర్వాత వారిద్దరూ ఆ భయానక పరిస్థితి నుంచి బయటపడ్డారు. ఈ ఫోటోను ఐక్యరాజ్యసమితి ప్రతినిధి మహమ్మద్ సఫా తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'శిథిలాల కింద 17 గంటలపాటు తమ్ముడి తలకు చేయి అడ్డుగా పెట్టి కాపాడిన 7 యేళ్ల బాలిక సురక్షితంగా బయటపడింది. ఈ ఫోటోను ఎవరూ షేర్ చేయడంలేదు. ఓవేళ మరణించి ఉంటే వైరల్ అయ్యేది. దయచేసి సానుకూల సందేశాలను కూడా షేర్ చేయండి అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'అద్భుతం జరిగింది. ఆమె చాలా గొప్ప అక్క. ధైర్యవంతురాలు అంటూ పలువురు నెటిజన్లు కొనియాడుతున్నారు. పిల్లల మధ్య ఉండే ప్రేమ బంధానికి ఈ బాలిక చేసిన సాహసం నిదర్శనమని పోస్టులు పెడుతున్నారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
**DrawDate on:08/02/23**

| DAY - SINGAM SERIES Dr No:173 | DAY - KUIL SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 845372 | 1st Prize Rs.100000/- 936564 |
| 2nd Prize Rs.7000/- 15639 | 2nd Prize Rs.7000/- 27156 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03244 06771 17719 40775 52667 | 09627 15916 20249 29604 32852 |
| 65760 70059 75333 78492 94187 | 38871 71424 72880 89652 97453 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1024 2215 2233 4135 4654 4920 5343 | 0117 1157 2121 2307 3515 5577 6117 |
| 5834 6787 6845 | 8569 9378 9421 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0765 0802 1967 4177 5183 5528 5582 | 0929 1240 1489 3518 4770 5866 6413 |
| 5959 7501 8187 | 7118 8426 8633 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0125 1466 2730 3801 5455 7704 9102 | 0054 1722 3063 4624 6104 7881 9143 |
| 0230 1536 2755 4014 5456 7749 9133 | 0070 1983 3175 4673 6156 8070 9146 |
| 0231 1881 2801 4047 5854 7974 9167 | 0095 1992 3369 4775 6180 8171 9358 |
| 0233 1883 2849 4088 6270 8082 9446 | 0258 2060 3500 5036 6194 8233 9432 |
| 0296 1893 2867 4257 6777 8170 9494 | 0303 2139 3623 5069 6308 8339 9524 |
| 0463 1913 2994 4383 6818 8186 9535 | 0364 2177 3646 5178 6374 8348 9532 |
| 0496 2060 3006 4392 6899 8352 9562 | 0498 2270 3962 5688 6500 8391 9577 |
| 0542 2114 3030 4490 6924 8411 9600 | 0680 2295 3978 5732 6530 8474 9629 |
| 0554 2209 3169 4768 7109 8762 9939 | 0718 2605 4113 5768 6927 8488 9745 |
| 0635 2334 3302 4809 7193 8794 9999 | 0743 2661 4230 5794 7053 8502 9887 |
| 0968 2341 3418 4904 7233 8803 | 0808 2868 4293 5852 7353 8750 |
| 1156 2406 3446 5070 7514 8836 | 1000 2887 4376 5855 7384 8827 |
| 1257 2527 3547 5091 7567 8838 | 1446 2912 4393 5940 7462 8997 |
| 1266 2590 3672 5357 7578 8866 | 1501 2955 4412 5959 7515 9026 |
| 1331 2630 3690 5427 7694 8922 | 1513 2992 4577 6081 7880 9092 |

**ROSA DEAR PEARL WEDNESDAY**
**DrawDate on:08/02/23**

| DAY - ROSA SERIES Dr No:173 | DAY - DEAR SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 384321 | 1st Prize Rs.100000/- 427958 |
| 2nd Prize Rs.7000/- 79767 | 2nd Prize Rs.7000/- 35687 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12823 30629 41384 41668 48040 | 09334 10768 12620 31327 32970 |
| 53684 62853 73728 82008 82266 | 35541 37820 57687 67172 75782 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0146 0719 1603 2084 4029 4232 5162 | 0073 3970 5851 6975 7033 7530 8204 |
| 5181 5911 6422 | 8273 9558 9814 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0666 0986 2161 2803 5056 5358 6217 | 0285 1594 3971 4992 5537 5698 7316 |
| 7049 7573 9972 | 8265 8555 9586 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1255 2522 3831 5548 7101 8491 | 0017 1432 2842 4276 5803 7137 8932 |
| 0096 1302 2593 3983 5638 7337 8709 | 0045 1464 2846 4279 5894 7407 9016 |
| 0107 1428 2603 4101 5749 7374 8848 | 0080 1584 3272 4377 6140 7598 9322 |
| 0147 1463 2662 4393 5761 7414 8875 | 0095 1591 3287 4420 6272 7614 9404 |
| 0148 1520 2697 4458 5855 7599 9033 | 0291 1919 3309 4586 6627 7787 9463 |
| 0284 1815 2982 4520 6234 7791 9296 | 0430 2043 3468 4650 6628 7942 9473 |
| 0333 1876 3007 4662 6302 7849 9353 | 0448 2188 3505 4723 6727 7943 9599 |
| 0334 1937 3053 4729 6314 7868 9495 | 0565 2347 3614 4844 6746 8094 9647 |
| 0350 1947 3222 5037 6383 8238 9508 | 0935 2365 3796 5014 6758 8338 9766 |
| 0469 1974 3287 5157 6390 8263 9551 | 1048 2452 3859 5054 6782 8727 9993 |
| 0577 2051 3393 5160 6556 8302 | 1178 2543 3884 5112 6814 8818 |
| 0923 2149 3524 5192 6565 8312 | 1184 2564 4022 5219 6821 8831 |
| 1023 2187 3748 5236 6620 8348 | 1252 2565 4065 5345 6891 8877 |
| 1101 2511 3805 5380 6755 8377 | 1253 2654 4073 5563 6929 8892 |
| 1206 2520 3808 5531 7080 8461 | 1256 2774 4174 5652 7062 8895 |

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
**DrawDate on:08/02/23**

| DAY - THANGAM SERIES Dr No:173 | DAY - VAIRAM SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.100000/- 774293 | 1st Prize Rs.50000/- 371685 |
| 2nd Prize Rs.7000/- 21649 | 2nd Prize Rs.7000/- 57880 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15992 16076 19315 29118 33324 | 10396 47432 49084 57635 66946 |
| 67996 83941 85960 92699 96429 | 68950 71767 81041 84210 86676 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0382 1481 1692 1934 2024 2034 5668 | 0910 1389 1410 1545 3659 4468 5352 |
| 5964 7180 8225 | 6727 9039 9754 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0904 2337 2912 3178 5400 7453 7772 | 1131 2865 3887 4093 6820 7010 7647 |
| 8386 8418 9871 | 8444 8882 9070 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1732 3584 5412 7079 8232 9501 | 0239 1563 3867 5155 6614 8106 8848 |
| 0179 1900 3612 5699 7093 8310 9510 | 0294 1756 3984 5241 6700 8281 8921 |
| 0406 2260 3661 5935 7345 8312 9528 | 0320 1778 3990 5336 6720 8355 8926 |
| 0433 2343 3946 6015 7363 8313 9622 | 0383 1783 4034 5376 6830 8399 8967 |
| 0499 2378 3988 6033 7385 8338 9624 | 0490 1934 4098 5568 6914 8433 9147 |
| 0525 2557 4403 6046 7516 8344 9680 | 0659 2251 4281 5727 6991 8446 9310 |
| 0528 2604 4419 6089 7538 8365 9718 | 0945 2294 4307 5887 7077 8490 9353 |
| 0640 2685 4425 6130 7592 8419 9747 | 1125 2314 4426 5947 7147 8713 9437 |
| 0789 2691 4464 6280 7714 8604 9957 | 1169 2348 4493 6104 7311 8734 9818 |
| 1200 2785 4468 6322 7737 8973 9988 | 1184 2518 4506 6130 7506 8750 9865 |
| 1335 2826 4539 6540 7769 9019 | 1335 2844 4777 6307 7553 8778 |
| 1377 2984 4707 6688 7815 9119 | 1398 3191 4887 6309 7731 8785 |
| 1479 2995 4806 6771 7871 9195 | 1400 3386 5053 6406 7835 8805 |
| 1496 3325 4810 6862 8016 9202 | 1402 3579 5107 6496 7848 8809 |
| 1596 3455 4862 7014 8024 9375 | 1494 3633 5149 6499 7861 8841 |

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
**DrawDate on:08/02/23**

| DAY - NALLANERAM SERIES Dr No:173 | DAY - MANI SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 563715 | 1st Prize Rs.50000/- 295998 |
| 2nd Prize Rs.7000/- 42837 | 2nd Prize Rs.7000/- 43988 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19876 22360 24192 31542 37875 | 02980 03057 04921 14138 16613 |
| 42031 64166 92523 94095 96588 | 24630 27791 36857 74023 82680 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0689 1054 2512 2813 4730 5027 8072 | 0064 0258 0970 1384 1784 2090 6116 |
| 8084 8473 9113 | 6559 9329 9751 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0343 0545 0572 1791 2714 2910 3438 | 1108 2403 2950 5482 5533 6551 6786 |
| 4268 6908 8963 | 7591 7676 7870 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0282 1202 2428 4229 5830 6916 8500 | 0125 1190 3167 4889 6178 7417 9394 |
| 0295 1253 2655 4266 5972 7134 8860 | 0159 1316 3226 4942 6204 7468 9450 |
| 0344 1335 2673 4407 6088 7209 8938 | 0192 1373 3408 5143 6209 7515 9546 |
| 0480 1377 2881 4422 6223 7220 9249 | 0214 1391 3416 5188 6331 7815 9590 |
| 0602 1654 2901 4613 6266 7274 9461 | 0234 1759 3458 5189 6382 7864 9597 |
| 0609 1667 3008 5106 6479 7291 9475 | 0245 1847 3731 5248 6608 8094 9675 |
| 0611 1864 3123 5123 6494 7330 9525 | 0337 1890 3732 5365 6645 8408 9724 |
| 0643 1885 3294 5197 6512 7501 9727 | 0358 2078 3841 5486 6692 8475 9727 |
| 0657 1945 3570 5337 6553 7510 9840 | 0440 2202 4055 5634 6739 8498 9890 |
| 0754 1981 3574 5425 6597 7638 9952 | 0626 2342 4299 5635 7115 8529 9894 |
| 0830 2038 3880 5529 6606 7662 | 0749 2602 4412 5710 7192 8537 |
| 0835 2070 3910 5569 6661 7931 | 0848 2642 4479 5793 7222 8555 |
| 0856 2118 4080 5640 6754 7970 | 0957 3079 4531 5796 7260 8957 |
| 1039 2317 4190 5667 6856 8253 | 1116 3106 4690 5856 7278 8999 |
| 1080 2339 4211 5799 6860 8492 | 1142 3165 4824 5979 7350 9035 |

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
**DrawDate on:08/02/23**

| DAY - KUMARAN SERIES Dr No:173 | DAY - VISHNU SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.50000/- 824457 | 1st Prize Rs.50000/- 135281 |
| 2nd Prize Rs.7000/- 57509 | 2nd Prize Rs.7000/- 68621 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03601 05130 26455 35361 44262 | 05753 12300 13849 21149 60442 |
| 71998 82148 89293 89685 96255 | 60635 78435 85800 87373 93256 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1064 1530 2436 2875 3833 4314 4895 | 1119 1915 2403 3522 4037 4949 5547 |
| 7517 8228 8689 | 6994 9115 9137 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2418 4027 4188 4195 5946 6212 7470 | 2486 2673 2723 2775 2980 4500 5577 |
| 8852 8893 9682 | 7298 7441 7784 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1172 2601 4375 6027 7711 9156 | 0000 1180 2785 4473 6021 7516 9340 |
| 0104 1207 2831 4378 6065 7769 9355 | 0270 1298 2866 4601 6087 7556 9405 |
| 0140 1218 2892 4574 6154 7784 9481 | 0420 1449 2943 4686 6249 7687 9409 |
| 0279 1306 3366 4590 6323 7799 9618 | 0435 1889 3021 4876 6364 7709 9433 |
| 0283 1456 3484 4606 6668 7804 9624 | 0494 1989 3079 4927 6429 7817 9494 |
| 0340 1535 3566 4663 6807 7854 9748 | 0817 2057 3269 5232 6440 7956 9670 |
| 0399 1570 3627 4856 6915 7894 9842 | 0873 2200 3422 5273 6512 8087 9743 |
| 0499 1700 3889 5025 7033 8111 9858 | 0888 2214 3675 5509 6604 8326 9955 |
| 0531 1948 4053 5052 7081 8145 9875 | 0940 2239 3898 5623 6729 8481 9978 |
| 0589 2124 4063 5277 7095 8260 9936 | 0964 2444 3975 5682 6833 8814 9983 |
| 0799 2216 4078 5640 7122 8356 | 1036 2455 4172 5744 6954 8959 |
| 0907 2411 4086 5651 7227 8424 | 1043 2521 4193 5774 7235 9177 |
| 0920 2416 4100 5677 7240 8520 | 1075 2583 4244 5907 7292 9201 |
| 1018 2465 4233 5783 7319 8901 | 1127 2681 4282 5913 7430 9251 |
| 1110 2576 4364 5907 7468 8922 | 1135 2687 4417 6009 7447 9325 |

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
**DrawDate on:08/02/23**

| SWARNALAXMI SERIES Dr No:173 | DAY - LION SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 173325 | 1st Prize Rs.50000/- 761137 |
| 2nd Prize Rs.7000/- 95275 | 2nd Prize Rs.7000/- 48797 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16449 27862 38384 49611 51155 | 15699 26431 26811 37766 48169 |
| 62502 73211 73749 84518 95640 | 59502 61635 72649 83219 94156 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0298 0487 1602 2372 3472 6218 7579 | 3768 4042 4080 4388 4474 5087 5936 |
| 8084 9049 9253 | 6420 6806 9767 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0531 4067 4908 5587 6537 6898 7246 | 1214 2162 3589 5620 6643 7648 7770 |
| 8083 8744 9053 | 8592 8984 9414 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1196 2819 4475 5592 7193 8931 | 0002 1429 2838 4408 5758 6726 8773 |
| 0067 1225 2864 4537 5609 7244 9087 | 0030 1548 3117 4640 5820 6736 8827 |
| 0080 1247 2926 4580 5681 7266 9285 | 0045 1609 3130 4832 5841 6738 9029 |
| 0173 1256 3137 4675 5746 7339 9484 | 0075 1663 3310 4880 6077 6891 9134 |
| 0279 1391 3240 4740 6369 7534 9535 | 0122 1667 3440 4888 6108 7162 9313 |
| 0411 1456 3249 4783 6430 7752 9570 | 0159 1763 3503 5107 6159 7412 9388 |
| 0496 1542 3307 4795 6469 7872 9575 | 0490 2036 3802 5157 6308 7718 9754 |
| 0577 1559 3390 4796 6503 7943 9635 | 0587 2102 3811 5313 6344 7768 9779 |
| 0753 1570 3482 4821 6516 7987 9673 | 0626 2115 3829 5387 6349 7780 9811 |
| 0878 1599 3594 4876 6527 8171 9990 | 0765 2223 3848 5503 6402 8070 9906 |
| 0951 2205 3595 4961 6698 8450 | 0832 2348 3889 5587 6469 8110 |
| 0966 2486 3774 5122 6766 8459 | 0942 2398 3912 5591 6474 8255 |
| 1054 2648 3997 5142 6798 8728 | 1008 2543 4055 5639 6547 8447 |
| 1099 2707 4131 5327 7043 8729 | 1171 2553 4068 5705 6662 8555 |
| 1160 2752 4208 5583 7179 8834 | 1406 2561 4361 5755 6675 8569 |

# రేపే ప్రయోగం

≫ తొలి అపజయం వారిని నిరాశపరిచింది. రాకెట్‌లోని షార్‌లో తయారైన మూడు ఘన ఇంధన మోటార్లు సక్రమంగా పనిచేసినప్పటికీ శీర్షభాగంలో ఉన్న విటిఎంలో తలెత్తిన సెన్సార్ సమస్య వల్ల అప్పటి ప్రయోగం విఫలమైనట్లు ఇస్రో ఒక అంచనాకు వచ్చింది. ప్రస్తుతం ఘన ఇంధన మోటార్లు మాత్రమే కాకుండా వెలాసిటి ట్రిమ్మింగ్ మాడ్యూల్ (విటిఎం)ను కూడా సక్రమమైన రీతిలో పనిచేసే విధంగా శాస్త్రవేత్తలు నిశితంగా గమనిస్తున్నారు. 50 లీటర్ల ద్రవ ఇంధనం కలిగిన ఈ విటిఎం ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టే సమయంలో కీలకపాత్ర పోషిస్తుంది.

**సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు**

ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి మూడురోజుల ముందు నుంచే షార్‌లో ఎస్ఎస్ఎల్‌వి ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో ఈ సారి గురితప్పకుండా ఈ రాకెట్‌ను ప్రయోగించాలని చూస్తున్నారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించి గురువారం మధ్యాహ్నం ఎంఆర్ఆర్ సమావేశం నిర్వహించి ఖచ్చితమైన ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. ఘన ఇంధన దశలు ఎక్కువగా ఉన్న కారణంగా ఇప్పటికే ఆ దశలను ఇంధనంతో నింపిన కారణంగా కౌంట్‌డౌన్ సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ కారణంగా ప్రయోగానికి ముందు మాత్రమే కౌంట్‌డౌన్ మొదలుపెట్టి అనంతరం రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తున్నారు. ఈ సారి వీక్షకులను కూడా అనుమతించడంతో ప్రయోగాన్ని దగ్గరుండి చూసేందుకు పలువురు ఉత్సాహ పడుతూ తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారు.

# సంప్రదించలేదు..

≫ రాష్ట్ర ప్రభుత్వానిదేనని రాజ్యసభలో తెలిపారు. ఇందులో కేంద్రం, న్యాయ వ్యవస్థలు చోరబడలేవని వివరించారు. రెండు, మూడు రాజధానుల ప్రధాన ఉద్దేశం పాలనా వికేంద్రీకరణే అన్నారు. అధికారం ఒకే చోట కేంద్రీకృతం కాకుండా అన్ని ప్రాంతాలు మిగతా వాటితో సమంగా అభివృద్ధి చెందాల్సి వుంది. రాజధాని నిర్ణయాంశం అంతా రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు.

# రాజ్యసభ అధ్యక్ష పీఠంపై ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రాజ్యసభ ప్యానల్ వైస్ చైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి సభా కార్యకలాపాలను సజావుగా నడిపించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చలో పలువురు ఎంపీలకు మాట్లాడే అవకాశం కల్పించారు అంతకు ముందు గత ఏడాది ఆగస్టు లో జరిగిన వర్షాకాల సమావేశాల్లో విజయసాయిరెడ్డి మొట్ట మొదటి సారిగా అధ్యక్ష పీఠంపై కూర్చునే అవకాశం దక్కించుకున్నారు.

## వారం - వర్జ్యం

**9-2-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ

చవితి తె.05-21; ఉత్తర రా.08-29

వర్జ్యం తె.05-18 ల

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** వృత్తి విద్యా రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వాహన యోగం.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. కుటుంబంలో మనస్పర్థలుంటాయి.

**కర్కాటకం:** ఊహించని వార్తలు వింటారు. ముఖ్యమైన పనులు వాయిదా.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**కన్య:** వివాదాలకు దూరంగా వుండండి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**తుల:** శుభ వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలుంటాయి. గృహ యోగం.

**వృశ్చికం:** వ్యాపారులకు పోటీ ఎదురైనా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. రుణాలు మంజూరు.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. గృహ ప్రాప్తి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**మీనం:** స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక ప్రయాణం చేస్తారు. కుటుంబ ఖర్చులధికం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కృష్ణానదిపై మరో వంతెన

**విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ మీదుగా కృష్ణానదిపై మరో వంతెన నిర్మాణానికి పూర్వరంగం సిద్ధమవుతుంది. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో చర్యలు ఆరంభమయ్యాయి. విజయవాడ తూర్పు వైపునుంచి కృష్ణాజిల్లా పొట్టిపాడునుంచి గుంటూరు జిల్లా కాజ వరకు మొత్తం 49.3కిమీ మేర బైపాస్ రోడ్డు నిర్మించేందుకు నిర్దేశించిన ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ ప్రాజెక్టుకు రూ.4,607.80 కోట్లు వ్యయం అంచనా వేసారు. విజయవాడ పశ్చిమ వైపు నుంచి చిన్న అవుటపల్లి దగ్గర నుంచి గొల్లపూడి మీదుగా కాజ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. తూర్పు వైపు నుంచి మరో బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఈ ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) ఎలైన్‌మెంటును ఖాయం చేసింది. డీపీఆర్‌ను సిద్ధం చేయించే పనిలో పడింది. తొలుత తూర్పు బైపాస్ రోడ్డు 40కిమీటరు పరిధికి అంచనా వేసారు. అయితే ఈ పరిధి 49.3కి విస్తరించే అవకాశం ఉంది. దీనిని అనుసరించి కృష్ణా జిల్లాలో 29.5 కిలో మీటర్లు, గుంటూరు జిల్లాలో 19.7కిమీ మేర విస్తరించి ఉంటుంది. 100కిమీ వేగంతో వాహనాలు ప్రయాణం చేయడానికి వీలుగా ఈ రహదారి నిర్మాణం జరుగుతుంది. ఇప్పటి ఎలైన్‌మెంట్‌ను అనుసరించి రోడ్డువరకు నిర్మాణ వ్యయం రూ.2,215.48 కోట్లు అవుతుంది. 295 ఎకరాల భూమి సేకరణకు 1,176.08కోట్లు, విద్యుత్తు స్తంభాలు, కాల్వలు పక్కకుమార్చేందుకు రూ.39.41 కోట్లుఅవుతుంది. జీఎస్టీ రూ.1,176 కోట్లు కలిపి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.4,607.80కోట్లు అవుతుందని అంచనా వేసారు.

# ప్రమాదం

≫ బయలు దేరి గుంటూరు ఏసీకి తరలించారు. తిరుగు ప్రయాణంలో రోడ్డుపై పొగమంచు దట్టంగా పట్టడంతో నెమ్మదిగా వాహనాన్ని నడుపుకుంటూ వినుకొండవైపు వస్తున్నారు. వాహనం పాతమాగులూరు సమీపంలోకి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న గుంతకల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్ ఢీకొట్టింది. క్యాబిన్‌లో ఉన్న ఇరువురి తలలకు బలమైన గాయాలు కావడంతోఅక్కడి కక్కడేకన్ను మూశారు. సంతమాగులూరు ఎస్సై నాగశివవారెడ్డి, ఏఎస్సై శ్రీనివాసరావులు తన సిబ్బందితో ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

09-02Pg3exHMNWJQEP:Layout 1 2/9/23 12:03 AM Page 1



# అప్పర్‌భద్ర రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు



## ప్రాజెక్టు నిర్మిస్తే రాయలసీమ ఎడారే

### కర్ణాటక ఎన్నికల్లో లబ్ధికోసమే నిధులు కేటాయించిన కేంద్రం

### సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధంగా అప్పర్ భద్ర నిర్మాణం

### సిఎం సహా మంత్రులు, ఎంపిలు నోరు మెదపడం లేదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఎగువ భద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి వేల కోట్ల నిధులు విడుదల చేసిందని ప్రాజెక్టు నిర్మాణం జరిగితే రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని జడ్పి సమావేశ మందిరంలో సిపిఐ అనుబంధ ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణంపై అన్ని రాజకీయ పార్టీలు, రైతు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి నిరసన సదస్సు నిర్వహించారు. ఏపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సాగునీటి ప్రాజెక్టు విశ్లేషక నిపుణుడు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా తుంగభద్రపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం జరిగితే భవిష్యత్తులో రాయలసీమకు చుక్క నీరు వచ్చే పరిస్థితి ఉండదని ఎడారిగామారే ప్రమాదం ఉందని దీంతోపాటు తెలంగాణ, రాజోలు బండ ప్రాజెక్టు, శ్రీశైలం డ్యాంకు సైతం నీరు అందే అవకాశం లేకుండా పోతుందని విచారం వ్యక్తం చేశారు.

అప్పర్ భద్రా వల్ల జరిగే నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రజలకు తెలిపేందుకు ఈ నెల 13 నుంచి 24 వరకు ఎపి సాగునీటి ప్రాజెక్టుల కాలువలపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు పర్యటించనున్నామన్నారు. మొదటి రోజు తుంగభద్ర డ్యాం చేరుకుని బోర్డు ఛైర్మన్ కార్యదర్శిలతో చర్చించి పూర్తి వివరాలు సేకరిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను చైతన్య పరిచి బిజెపి ప్రభుత్వంపై ఉద్యమిస్తామన్నారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్‌పై సుప్రీం కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న నేపథ్యంలో ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం దుర్మార్గమైన చర్య అని ఘాటుగా విమర్శించారు.

కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి నిధులు కేటాయించడం సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధమనిమండి పడ్డారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంపై రాయలసీమ వాసిగా స్పందించాల్సిన ముఖ్యమంత్రి బిజెపితో లాలూచీతో నోరు మెదపడం లేదని తూర్పారబట్టారు. అప్పర్ భద్రకు 5,300కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే పార్లమెంట్‌లో వైఎస్సార్సీ ఎంపిలు ఏ మాత్రం ఖండించక పోవడం దారుణమన్నారు. రాయలసీమలో పుట్టిన సిఎం జగన్‌కు సీమ ప్రజల మీద ప్రేమ లేదని బిజెపి ప్రభుత్వం సవతి ప్రేమ చూపిస్తోందని ఏకరువు పెట్టారు. అప్పర్ భద్ర ఆపేందుకు అన్ని రాజకీయ పార్టీలు, రైతు, ప్రజా సంఘాలు, ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాయలసీమకు భవిష్యత్తు ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తం కావాలని కోర్టుకు వెళ్లడమే కాకుండా తమ పోరాటంలో భాగస్వామ్యం కావాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, కేశవరెడ్డి, శ్రీరాములు, లింగమయ్య, మల్లికార్జున, రమణ, సంతోష్‌కుమార్, ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు, టిడిపి అధికార ప్రతినిధి శివబాల, బిసి సెల్ జిల్లాకార్యదర్శి నరసింహులు, రైతు సంఘం నాయకులు పంచ రామకృష్ణ, ధనుంజయ, రమేష్, పండ్లతోటల సంఘం నాయకులు అనంత రాముడు, రాము, మానవ హక్కుల సంఘం నాయకులు బాషా, సీపీఐ ఎమ్మెల్ నాయకుడు చంద్రశేఖర్, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు నాగరాజు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, రైతు ప్రజా సంఘాల నాయకులు, వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా జరగాలి

### కేశినాని శివనాథ్

**తిరుమల, ఫిబ్రవరి 8ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని, వారికి ఆత్మస్థైర్యం కల్పించేందుకు టిడిపి యువనేత, ఎమ్మెల్సీ నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 400రోజులు దిగ్విజయంగా జరగాలని శ్రీవారిని వేడుకున్నట్లు టిడిపి నేత కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని మనస్పూర్తిగా స్వామివారిని ప్రార్థించాననిఅన్నారు. బుధవారం అభిమా నులు, అనుచరులతో కలసి ఆయన వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## పంచాయతీ నిధుల మళ్లింపు కేసులో కౌంటర్ దాఖలు చేయండి

### ఎపి హైకోర్టు

**విజయవాడ, ఫిబ్రవరి8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పంచాయతీ నిధులను ప్రభుత్వం మళ్లించిందంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రాష్ట్ర పంచాయతీ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ వేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. రాజేంద్ర ప్రసాద్ తరపున న్యాయవాది వీరారెడ్డి వాదనలను విన్పించారు. నిధులను ఒక ఖాతానుంచి మరో ఖాతాకు ఎలా బదిలీ చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. నిధులు దుర్వినియోగం కాకూడదు కదా అని ప్రభుత్వాన్ని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ఒక ఖాతా నుంచి ఒక ఖాతాకు బదిలీచేసిన మళ్లీ నిధులను అసలు ఖాతాకు తీసుకుని రావాలని కదా అని అడిగింది. ఈ కేసులో వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. పంచాయతీలకు వచ్చిన నిధులను ప్రభుత్వం డ్రా చేయడం జరుగుతుందని రాజేంద్ర న్యాయవాది వాధించారు. దీని వలన పంచాయతీ పనులు నిలిచి పోతున్నాయన్నారు. ఈ కేసు విచారణను హైకోర్టు ఆదేశించింది.

# భక్తులకు అందుబాటులో లేని వడ ప్రసాదం



## కల్యాణ లడ్డూలు అంతంతే

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతటి పవిత్రంగా భావించే కల్యాణలడ్డూ, వడ ప్రసాదాలు అందనంత దూరంగా చేసేశారు. కొన్ని సంవత్సరాల క్రిందట 25 రూపాయలు ఉన్న వడ ప్రసాదం ధర అమాంతంగా నాలుగురెట్లు పెంచి 100 రూపాయలుగా నిర్ణయించారు. గత నాలుగైదేళ్లుగా వడప్రసాదం 100 రూపాయలకే టిటిడి విక్రయిస్తోంది. ఈ ప్రసాదాన్ని మూడు సంవత్సరాల క్రిందట వరకు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నిత్యం నిర్వహించే కల్యాణోత్సవంసేవలో పాల్గొన్న భక్తులకు కల్యాణోత్సవం లడ్డు, వడ ప్రసాదం ఉచితంగా బహుమానంగా అందజేసేవారు. కొన్ని ఆర్జితసేవలకు ఈ వడ,కల్యాణం లడ్డూలను ఇచ్చేవారు. ఈ సేవల ప్రసాదాలకు 2020లో పాలక మండలి తిలోదకాలిచ్చేసి ఏకంగా అన్ని దర్శనాలలో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు ఒక ఉచిత లడ్డూ విధానం అమలులోకి తీసుకువచ్చారు. ఇదే విధానం ప్రస్తుతం తిరుమలలో అమలవుతోంది. సర్వదర్శనంలో భక్తుల నుంచి అన్ని ఆర్జితసేవలకు, ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఉచిత లడ్డూ విధానంలోనే అందిస్తున్నారు. అదనంగా చిన్నలడ్డూలు(50రూపాయలవి)అవసరమైన భక్తులు లడ్డూవితరణశాలలోని కౌంటర్ల నుంచి కొనుగోలుచేస్తుంటారు. మిగిలిన ప్రసాదాలలో కల్యాణలడ్డు (పెద్దలడ్డు) ధరను 100 రూపాయల నుంచి ఏకంగా 200 రూపాయలకు పెంచారు. ఈ లడ్డూలను కల్యాణోత్సవసేవ గృహస్థులకు కూడా జారీచేయడం నిలుపుదలచేశారు. దీంతోబాటు వడప్రసాదం కూడా 100 రూపాయలు ధర పెంచినా భక్తులకు అందుబాటులోకి రావడం లేదు. తిరుమల బూందీపోటులో కార్మికులు 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు (చిన్నలడ్డూలు) 4లక్షల వరకు తయారుచేస్తున్నారు. ఆలయంలోపల వగపడిలో విక్రయించే వాటిని కూడా లడ్డూవితరణ శాల కౌంటర్‌లకు మార్చారు. సుమారు 700 గ్రాముల బరువు ఉంటుంది. 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు, వడలు 1500వరకు తయారుచేస్తున్నారు.

ఈ ప్రసాదాలను గత ఏడాది సామాన్యభక్తులకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ వడ, పెద్దలడ్డు ప్రసాదాలు కౌంటర్లలో ఉన్నవరకు విక్రయాలు జరిగేవి. అయితే రానురాను ఆర్జితసేవలకు కూడా ఈ ప్రత్యేక ప్రసాదాలు ఇవ్వకపోతుండటంతో తయారీ అంతంతమాత్రంగానే ఉన్నట్లు తెలుస్తోంది. భక్తులకు లడ్డూల తరువాత వడ ప్రసాదం కూడా ప్రియంగా భావిస్తారు. ప్రస్తుతం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పుచేయడంతో మధ్యాహ్నం వరకు వడలు సామాన్యభక్తులకు అస్సలు విక్రయాలు లేవు. మధ్యాహ్నం 12గంటల సమయంలో కొన్ని వడలు మాత్రం విక్రయాలు జరుగుతుంటాయి. ఆ తరువాత మళ్లీ సాయంత్రం 4 గంటలకే ఈ కౌంటర్ భక్తులకు అందుబాటులో ఉంటుంది.

ఇటీవల డయల్ యువర్ ఇఒలో కూడా పలువురు భక్తులు వడప్రసాదం అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రస్తుతానికి అవసరమైన మేరకు వడలు తయారీ జరుగుతున్నాయని, రానున్న రోజుల్లో పోటులో అత్యాధునిక సాంకేతిక యంత్రాలు వినియోగిస్తే వడ ప్రసాదం కూడా అధికంగా తయారుచేసే అవకాశం ఉంటుందని ఇఒ ధర్మారెడ్డి వివరించారు. ప్రస్తుతానికి సామాన్యభక్తులకు వడ అందుబాటులో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరీ సామాన్యభక్తులకు వడప్రసాదంతోబాటు పెద్దలడ్డూలు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు సామాన్యభక్తులు కోరుతున్నారు.

# సంక్షేమమే ప్రధానంగా ప్రభుత్వ నిర్ణయాలు



## సమాచార మంత్రి చెల్లుబోయిన

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సీఎం జగన్ ఆధ్వర్యంలో సంక్షేమమే ప్రధానంగా ప్రభుత్వ నిర్ణయాలు తీసుకుంటుందని ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్‌కృష్ణ(వేణు) తెలిపారు. ఇందులో భాగంగా రైతులకు ఈ నెలల్లోనే ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లిస్తామన్నారు. ఈ నెల 28న జగనన్న విద్యాదీవెన చెల్లిస్తామన్నారు. ఇందుకు అనుగుణంగా నేడు ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్నామన్నారు. కర్నూలులో జాతీయ న్యాయ విద్యాలయం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండల కేంద్రంగా జుజ్జూరును ఏర్పాటు చేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లా డోన్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో బోధనా సిబ్బంది నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు పోస్టుల భర్తీకి ఆమోదం లభించిందన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్స్‌లో ఏర్పాటుకు, లీగల్‌సెల్ అథారిటీలో ఖాళీ పోస్టుల భర్తీకి కేబినేట్ ఆమోదం తెలిపినట్లు వివరించారు. పంప్‌స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులకు ఆమోదం లభించిందన్నారు. తాడేపల్లిగూడెంను ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ అసమర్ధ విధానాలు కారణంగా కొన్ని పథకాల లబ్దిదారులకు అన్యాయం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా లబ్దిదారులకు ప్రయోజనం కలిగిసు _ందన్నారు. కల్యాణమస్తు కార్యక్రమాన్ని అన్నివర్గాలకు చెందిన వారికి అందిస్తున్నామన్నారు.

# మంత్రుల పిల్లలు ఫారిన్‌లో చదవాలి! పేదల పిల్లలు పేడ పిసుక్కోవాలా?

## వినూత్న పథకం నాడు నేడుతో నిరుపేదల చదువులకు మహర్దశ: ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** విన్నూత్న విద్యా విధానాలతో భావి తరాలకు బంగారు భవిష్యత్తు కల్పించుటకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి వివరించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నిరుపేదలను ఆదుకుంటున్న ప్రత్యక్ష దైవం జగనన్న అని వివరించారు. 'ఎంఎల్‌ఏల పిల్లలు ఆంగ్లం నేర్చుకోవాలి. మంత్రుల పిల్లలు ఫారిన్‌లో చదవాలి. పేదవారి పిల్లలు పేడ పిసుకోవ్వాలా? ఈ విధానానికి స్వస్తి చెప్పాలనే లక్ష్యంతో విద్యాప్రణాళికను ముఖ్యమంత్రి రూపొందించి అమలు చేస్తున్నారని వివరించారు. కరోనా కాలంలో ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైంది. కానీ జగనన్న నిరుపేదలకు అందించే ఏ పథకాన్ని ఆపలేదుకదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదాయాలైన పన్నుల రాబడి తగ్గుతున్నా పథకాలను ఆపలేదన్నారు. రూ.30వేల కోట్లు విద్యపై వెచ్చిస్తూ ప్రపంచదేశాలు ఆంధ్రవైపు చూసే విధంగా పథకాలు అమలు చేస్తూ ప్రజారంజకంగా పరిపాలిస్తున్నారని, నాడు శ్రీకృష్ణదేవరాయలు రతనాల సీమగా పరిపాలించారని విన్నామని కానీ నేడు రాయలసీమ బిడ్డ ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణయుగంగా పరిపాలిస్తున్నారని అందుకే తాము ఎక్కడకు వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఇది మా గొప్ప కాదని ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలతో ప్రతి ఇంటిలో లబ్ధిపొందిన వారే అన్నారు.

**ప్రపంచ దేశాల్లో లేని పథకాలు ఎపిలో . . .**

భారత దేశంకాదు. ప్రపంచదేశాల్లో ఎక్కడా అమలు చేయని రీతిలో పేద ప్రజలకు పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. నాడు పరిపాలించిన తెలుగుదేశం పాలనలో నీరు చెట్టు, పసుపు కుంకుమలు నాయకుల మేతకు ఉపయోగపడ్డాయని నేడు నాడు నేడు, విద్యాభివృద్ధి పథకాలు నిరుపేదల బంగారు భవిష్యత్తుకు ఉపయోగపడుతున్నాయని మధుసూధనరెడ్డి వివరించారు. నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. అమెరికాలో ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదవటానికే మొగ్గు చూపుతారని నేడు ఆ వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పించారన్నారు. నేడు మన రాష్ట్రంలో అమెరికా చదువుల ప్రణాళికలు అమలు జరుగుతున్నాయని మధుసూధనరెడ్డి వివరించారు. నిరుపేదలను మహారాజులు బానిస బతుకులకు పరిమితం చేశారని కానీ జగనన్న ప్రతి ఒక్కరి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యావిధానాన్ని రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. ఎంత మంచి కార్యక్రమం అయినా 'వ్యతిరేకతతోనే' ప్రారంభం అవుతుంది వివరించారు.

**ఇదోక రాజధానా?**

అమరావతి రాజధానిలో నిర్మించిన భవనాలు ఒక భవనాలా? కెసిఆర్ వేయ్యికోట్ల లోపల ఎలాంటి సచివాలయాన్ని ఏర్పాటు చేసారు. ప్రధాని మోడీ ఎలాంటి పార్లమెంటు భవనాన్ని నిర్మించారు వారిని చూసి చంద్రబాబునాయుడు నేర్చుకోవాలి. ఒక్క పర్మనెంటు భవనం లేదు. చంద్రబాబు నాయుడు బతుకు తాత్కాలికాలకే పరిమితమన్నారు. నీళ్లు వస్తే మునిగిపోతాము. ఇదే రాష్ట్ర ప్రజల ఖర్మ అని విమర్శించారు. నేడు జగనన్న ప్రకటించిన విశాఖ రాజధాని అన్ని హంగులతో తయారు అవుతుందని వివరించారు. ఒరిస్సా వ్యాపారం కూడా ఇక్కడే వస్తుందన్నారు.

**కష్టాల్లో పైకి వచ్చిన పార్టీ మాది!**

తాము ఎవరినో ముంచేసి పార్టీ సింహాసనం మీద కూర్చొలేదని కష్టాలు, కన్నీళ్లు దిగమింగి ప్రజల్లో పుట్టి ప్రజలతో మమేకమై పాదయాత్రలు చేసి అధికారానికి వచ్చామని మరో పాతికేళ్లు జగనన్న సింహాసనానికి ఢోకాలేదని మధుసూధనరెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు పాలనఅంతా అరాచకం. నేడురాష్ట్రంలో ప్రశాంత పాలన సాగుతుంది. జనం ప్రశాంతంగా జీవితం గడుపుతున్నారు. ప్రతి ఇంటికి జగనన్న పథకాలతో సంతృప్తిగా ఉన్నారని వివరించారు. చంద్రబాబునాయుడు డీసెంట్ కిల్లర్ అని అభివర్ణించారు. చంద్రబాబు లాంటి క్రూరమైన వ్యక్తి మరోకరు లేదు. అందుకే ఆయన్ను ప్రధాని మోది దగ్గరకు రానివ్వరని అన్నారు.



నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో కుంభాభిషేకం పూజలకు శ్రీకారం

# నీలకంఠేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి కాగా ఆ ఆలయాల్లో కుంభాభిషేకం చేపట్టారు. బుధవారం బాలాలయస్థాపన, కలశస్థాపన, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న దృష్ట్యా ఓ వైపు అధికారులు, మరో వైపుధర్మకర్తల మండలి పరుగులు తీస్తుంది. చక చకా పనులు నిర్వహిస్తున్నారు. ఆహ్వాన పత్రికలను అందిస్తూ మరో వైపు ధార్మిక కార్యక్రమాల వైపు దృష్టిసారించారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన వెలసిన పురాతన నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఆగస్తీశ్వరస్వామి ఆలయం, భక్తకన్నప్ప కొండపై చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావటంతో ఇక్కడ కుంభాభిషేకానికి సిద్దం చేసారు ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ పర్యవేక్షణలో గురుకుల్ నిరంజన్,పౌరోహితులు అర్ధగిరి స్వామిలు వేద మంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పూజలు ప్రారంభించారు. శుక్రవారం కుంభాభిషేకం నిర్వహించబడుతుందని ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ వివరించారు. కాగా ఈ కార్యక్రమాల్లో ఆలయ ఉపప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# క్షేత్ర పాలకునికి విశేషాభిషేకాలు, పల్లకి సేవ



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు, కాలభైరవునికి బుధవారం విశేషాభిషేకాలు, అలంకారాలు, పల్లకి సేవలను నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి కాలభైరవుని స్వామి ఆలయంలో పూజలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవుళ్ళుకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క సామికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఇక్కడి క్షేత్రపాలకుడుగా ఈశాన్య మూల వెలసిన కాలభైరవునికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కాలభైరవుడు, బట్టల భైరవుడు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. కాలభైరవునికి పూజల సందర్బంగా ఆలయ ప్రాంగణం అంతా హర ..హర .. మహాదేవ శంభోశంకరా, ఓం నమ:శివాయః నామస్మరణతో మార్మోగింది. సకల దేవతలకు నిలయంగా శ్రీకాళహస్తీశ్వరాలయం విరాలజిల్లుతుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్న కొద్ది ఏర్పాట్లలో అధికారులు పాలకులు తలమునకలై ఉన్నారు. భక్తులు ఉత్సవాల్లో తలమునకలై ఉన్నారు. ఈ నేపధ్యంలో స్వామి అమ్మవార్లకు నిత్య పూజలతో ఆరాధిస్తూ పరివార దేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమంతో పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

**కాలభైరవునికి పల్లకిసేవ:**

అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్న దక్షిణ కాళికామాత ఆలయం సమీపంలో వెలసిన కాలభైరవుని ఆలయంలో కూడా కాలభైరవునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆలయ అర్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో కాలభైరవునికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వడమాల, నిమ్మకాయల మాలను ధరింపజేసారు. విశేష పూలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య ఆలయ ప్రాకారంలో ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, స్థానిక భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.

# శ్రీవారి సేవలో తెలంగాణా ఎమ్మెల్యే పైలట్‌రోహిత్‌రెడ్డి



**తిరుమల, ఫిబ్రవరి 8ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలులో అగ్రగామిగా ఉందని, ఈ పథకాలను దేశంలోని ప్రజలకు అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్‌ను స్థాపించారని తెలంగాణా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో బిఆర్ఎస్ గాలి వీస్తుందన్నారు. తెలంగాణారాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని వెంకన్నను ప్రార్థించానని తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి ఆయన వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# అల్లూరి జిల్లాలో రక్తదాన శిబిరాలు

## జిల్లా కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత ఏడాది ఫిబ్రవరి నుండి ఇప్పటివరకూ 18 ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను జిల్లాకలెక్టర్ ఆదేశాలు ప్రకారం నిర్వహించి 600 మంది దాతల ద్వారా 600 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు తెలిపారు. అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు ప్రకారం బుధవారం రాజవొమ్మంగి మండలకేంద్రం వెలుగు మీటింగు హాలులో యంపిడిఓ బాపన్నదొర ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని యంపిపి గోము వెంకటలక్ష్మి ప్రారంభించారు. మండలంలో గల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, ఇతరులు రక్తదానంకు ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను దాతలను యంపిపి వెంకటలక్ష్మి కోరారు. అనంతరం జరిగిన సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని రంపచోడవరం, పాడేరు ఆసుపత్రుల్లో రక్తాన్ని శుద్ధి చేసి భద్రపర్చడం జరుగుతుందన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా అద్యక్షులు, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు ప్రకారం వైద్యులు ధ్రువీకరణతో గిరిజనులకు ఈరక్తాన్ని ఉచితంగా ఇస్తామన్నారు. రాష్ట్రంలో గల 18 ప్రముఖ పట్టణాల్లో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కేంద్రాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని శుద్ధి చేసి భద్రపర్చడానికి ప్రతీ 100 యూనిట్లకు రూ.1లక్ష ఖర్చును జిల్లాకలెక్టర్ ఇస్తారన్నారు. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ రెడ్ క్రాస్ సొసైటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. తలసేమియా వ్యాధితో బాధపడేవారికి వైద్యసేవలకు తలసేమియా సెంటర్‌ను పాడేరులో గత ఏడాది మేనెల 8తేదీన ప్రారంభించడం జరిగిందన్నారు. తలసేమియా వారికి రక్తం అవసరమన్నారు.

ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సొసైటీ ఛైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిడిఓ కోసు బాపన్నదొర, తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, దాట్ల వెంకటేష్‌రాజు, కిండ్ర సర్పంచ్ బూసరి సత్యనారాయణ, కనిగిరి వీరబాబు, రెడ్ క్రాస్ జిల్లా వైస్‌ఛైర్మన్ సోనాయి గంగరాజు, సెక్రటరీ ఈశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, యంఇఓ కె.తాతబ్బాయిదొర, ఇఓపిఆర్డీ శ్రీనివాసరావు, ఏపియం ఆదినారాయణ, రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.లిఖిత, ఏపిఓ సురేష్‌కుమార్, యంపిహెచ్ఇఓ గొడుగు నాగవాసు, సిహెచ్ఓ పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, ఎల్‌టి తమ్మారావు పాల్గొన్నారు.

9-2Pg4 :Layout 1 2/9/23 11:59 PM Page 1



అతిగా మాట్లాడేవాళ్లు చిల్లిపాత్రల వంటి వారు. అక్కడ అంతా బయటకే పోతుంది.

-సి.సమన్స్

# లక్ష్యానికి దూరమవుతున్న సహకార రంగం!


రైతులు, కార్మికులు, తదితర వర్గాలను వడ్డీవ్యాపారుల, దళారుల కబంధహస్తాల నుండి కాపాడే అవసరం మేరకు ఆర్థిక సహాయం అందించి, ఆదుకునే ప్రభుత్వ ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ ఆ లక్ష్యాలకు దూరమవుతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు రైతులకు, కార్మికులకు ఇతర వర్గాలకు కల్పతరువుగా ఉన్న ఈ సహకార రంగం మితిమీరిన రాజకీయ జోక్యంతో క్షీణదశ ప్రారంభమైందని చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు సహకార రంగాన్ని మరింత పటిష్టం చేసి అన్నివర్గాలకు ఆ సేవలు విస్తరింపచేస్తామని పాలకులు ఎంతగాచెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో ఆ వ్యవస్థ దిగజారిపోతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే కాదుదేశవ్యాప్తంగా కూడా సహకార రంగం పరిస్థితి అంతంత మాత్రంగానేఉంది. తెలుగు రాష్ట్రాల్లో అయితే ఇప్పటికీ కొన్నివేల సహకార సంఘాలు మూతపడ్డాయి. మరికొన్నిఅదే దారిలో పయనిస్తున్నాయి. ఇదేపరిస్థితి కొనసాగితే అసలు సహకార వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అనేక అర్బన్ బ్యాంకులు కుంభకోణాల్లో ఇరుక్కుపోయి కుప్పకూలిపోయాయి. పట్టణాల్లోని బ్యాంకుల పరిస్థితి అలావుంటే గ్రామాల్లో సహకార రంగంలోని బ్యాంకులు, సొసైటీలు అంతంత మాత్రంగానే గ్రామీణ ప్రధానంగా రైతులకు సేవలు అందిస్తున్నాయి. పాలకులు ఓపక్క ప్రైవేట్ వడ్డీపై కట్టడి చేసి మరొకపక్క సహకార వ్యవస్థ నుంచి రుణాలు పొందే అవకాశాలు లేకుండా చేయడంతో రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. ఇక కౌలురైతుల గూర్చి పాలకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఆచరణకు వచ్చేసరికి ఏమాత్రం ప్రయోజనకరంగా లేకుండాపోతున్నది. వ్యవసాయాభివృద్ధి బ్యాంకులంటే వాణిజ్యబ్యాంకులు రంగంలోకి దిగినా అవి అంతంత మాత్రంగానే రైతులకు సేవలు అందిస్తున్నాయనే చెప్పొచ్చు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. జిల్లాలస్థాయిలో బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి లక్ష్యాలు నిర్ణయించి అమలుకు ఆదేశాలు ఇచ్చినా ఉన్నతాధికారుల ఆదేశాలను బ్యాంకర్లు అంతగా పట్టించుకోవడం లేదు. వాస్తవంగా చూస్తే పూర్వీకుల నుంచి గ్రామీణరంగంలో రైతులను, రైతుకూలీలను ఆదుకునేందుకు ఏదోఒక రూపంలో అప్పులు అందించే వ్యవస్థ ఉండేది. ఆ గ్రామంలోని అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధిక వడ్డీలు, అపరాధవడ్డీలుఅంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'నాగు'లంటూ పంట కాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటుచేసుకుంది. ఇది తెలంగాణలో ప్రాంతంలో విపరీతంగా పెరిగిపోయింది. ఈ నాగులు, అపరాధవడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీనిని నుంచి వెట్టిచాకిరి ఆవిర్భవించింది. అప్పులివ్వడం, వడ్డీల కింద ఏళ్లతరబడి చాకిరి చేయించుకోవడం ఆనాడు కొందరు భూస్వాములకు అలవాటుగా మారిపోయింది. మొత్తం మీద అప్పులతో సతమతమవుతున్న రైతుల పరిస్థితిని అర్థం చేసుకున్న భారత్‌లోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్య దేవర కాళేశ్వరరావు, భోగరాజు పట్టాభిసీతారామయ్య వంటిపెద్దలు కలిసి విజయవాడ కోఆపరేటివ్ బ్యాంకు స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాల రుణాలు ఇచ్చే భూతనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరులో 1925 అక్టోబరు31తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణవసతులుకల్పించడంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకారచట్టం వచ్చింది. రైతుల కష్టాన్నివడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు, పెత్తందారులకు అది కొంతమేరకు ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశంతో ఆ బాధలన్నీ పోయాయని, రైతులు ఎంతో ఆనందించారు. సహకారవ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి గ్రామగ్రామానికి విస్తరించింది. తెలంగాణ రాష్ట్రంలోని ములుకనూరు అంకాపూర్ తదితర సొసైటీలు రాష్ట్రంలోనే కాదు దేశంలోనే గుర్తింపు పొందాయి. మన దేశం నుండేకాక ఇతర దేశాల నుంచికూడా ములకనూరు సొసైటీకి అధ్యయనం కోసం విదేశీప్రతినిధులు వచ్చివెళ్లే వారంటే ఆ సొసైటీ ప్రతిష్ట ఏ స్థాయికి ఎగబాకిందో చెప్పకనే చెబుతున్నది. అవేకాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ఎన్నో సొసైటీలు రైతులకు అపార సేవలు అందించి ఆదర్శంగా నిలిచాయి. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా సహకార వ్యవస్థ తిరోగమనం వైపు పయనిస్తుందేమోననిపిస్తున్నది. రాజకీయ జోక్యం పెరగడంతోపాటు ఆదాయ, వ్యయాలతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించారు. ఇక అవకతవకలకు, అవినీతికి అంతేలేకుండాపోయింది. రైతుల పేరుతో వారికి తెలియకుండానే వారి భూములను తనఖా పెట్టి అప్పులు తీసుకొని భోంచేసిన పెద్దలు ఎందరో ఉన్నారు. సహకారవ్యవస్థ నష్టాల ఊబిలో కూరుకుపోయింది. ఇప్పటికైనా ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లుపొడవకుండా అవసరమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పెంక్రో

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### కొత్త పంచాయతీలకు గూడు కరవు

పాలనాసౌలభ్యం క్షేత్రస్థాయిలో గ్రామాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో 500 జనాభా ఉన్న తండాలు, గిరిజన ఆవాసాలను తెలంగాణ ప్రభుత్వం 2018లో కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. పంచాయతీల పునర్విభజనలో భాగంగా అన్ని జిల్లాల్లో పంచాయతీలుండగా వానికి గూడు లేదు. ఇందులో పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటుకేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలా అంగన్‌వాడీ సెంటర్లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికి అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇతరరాష్ట్రాలకు భారీగా తరలి వెళుతున్నారు. ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగుతుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపు పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం. పాలకులు కల్లబొల్లి కబుర్లు చెప్పడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిశోధనకు విద్యార్థులు దూరం

ఉన్నతవిద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ-పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారతస్థాయిలో ఉన్నతవిద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తుంది. పిహెచ్‌డి చేసిన వారికి సరైన ఉద్యోగావకాశాలు లేనందువల్ల ఈ కోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో యువతకు దిశానిర్దేశం చేసి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు నిపుణులు కృషిచేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### టర్కీ,సిరియా దేశాల విషాదం

తీవ్ర భూకంపాల ధాటికి టర్కీ, సిరియా దేశాలు కకావికలం కావడం బాధాకరం. రెండు దేశాల్లో ఒకే రోజులో వచ్చిన రెండు భూకంపాలకు దాదాపు ఐదువేల మంది మృతిచెందడం, వేలాదిభవనాలు, కట్టడాలు కూలిపోవడంజరిగింది. ఈ శతాబ్దంలోనే తీవ్ర కంపనాలు కలిగిన ఈ ప్రకృతి వైపరీత్యం ఆయా దేశాలకు కలిగించిన నష్టం, కష్టం వర్ణించలేనివి. ఇప్పటికీ క్షతగాత్రుల్నిరక్షించే కార్యక్రమాలు తీవ్రమైనచలి, మంచు కారణంగా ఉధృతంగా సాగలేకపోతున్నాయి. నిరాశ్రయులైన వారు, మౌలిక సదుపాయాలు దెబ్బతిన్న కారణంగా ఏ రక్షణకూ నోచుకోలేని వారు వేలాదిమందిగా ప్రతికూల వాతావరణంలో ఎదురీదుతున్నారు. మరోవైపు తిండి, నీరు అలభ్యత, వ్యాధుల విజృంభణ లాంటి ప్రమాదాలపొంచి ఉన్నాయి. ఈ విషాదం నుండి టర్కీ, సిరియా గుణపాఠాలు నేర్చుకోవాలి. అక్కడ రాగల ప్రమాదాలకు అనుగుణంగా, నష్టనివారణ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మనదేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణవంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులు చేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం. ఇకగ్రామీణవృద్ధుల జీవితాలుగాలిలో దీపం చందాన తయారయ్యాయి. వృద్ధులకు నిత్యావసరాలుతీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే, ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విశ్వసనీయత ఎక్కడ?

అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్నా కడప ఉక్కు కర్మాగారం నిర్మాణం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. తాజాగా గత డిసెంబర్ మాసంలో ముఖ్యమంత్రి జనవరి మాసంలో నిర్మాణ పనులు మొదలవుతాయని చెప్పారు. అయినా ఆ దిశగా అడుగు ముందుకు పడలేదు. పరిశ్రమలు రావు, ఉన్న పరిశ్రమలు పలు కారణాలతో మూతపడుతున్నాయి. ఉపాధి అవకాశాలు లేక నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు.

-జి.రామకృష్ణ, ఏలూరు,ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒబిసిలతో కూడిన మహిళాబిల్లును ఆమోదించాలి!

**ఇక మహిళాబిల్లు అమల్లోకి వస్తే అగ్రకులాలకు చెందిన మహిళలే ఎన్నికవుతారు. పేరు మహిళలైనా పెత్తనం మాత్రం మహిళా సభ్యురాలి భర్త లేదా తండ్రి లేదా సోదరుడు చేస్తారు. ప్రస్తుతం స్థానికసంస్థలలో సర్పంచ్‌లుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా, మున్సిపల్ ఛైర్మన్లుగా మహిళలు ఎన్నిక అవుతున్నప్పటికీ మెజారిటీసందర్భాల్లో స్వతంత్రంగా వ్యవహరిస్తున్న మహిళలు చాలా తక్కువ అనే విషయం అందరికితెలిసిందే. ఈస్థితిలో విశాలమైన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఒబిసిలకుకూడా రిజర్వేషన్ ఇస్తూమహిళా బిల్లుఆమోదిస్తే బిజెపిపార్టీ రాజకీయచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

మహిళా బిల్లు రాజకీయాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఆధిపత్య కులాలకు చెందిన రాజకీయ పార్టీలు మహిళా బిల్లు పట్ల అత్యంత ఉత్సాహాన్ని చూపుతున్నాయి. రాజ్యాంగ (నూట ఎనిమిదవ సవరణ) బిల్లు 2008 లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు రిజర్వ్ చేయాలని నిర్దేశించింది. ఈ ప్రకారం లోక్‌సభ, రాష్ట్రాలలోని శాసనసభలో ఈ మేరకు సీట్లను మహిళా అభ్యర్థులకు కేటాయించాల్సి ఉంటుంది. నిజానికి ఈ బిల్లు కాలపరిమితి దాటిపోయింది. మొదటిసారి ఈ బిల్లును 1996లో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత మరల 2008లో రాజ్యసభలో ప్రవేశపెట్టగా, 2010లో ఆమోదించింది. అయితే దిగువ సభ (లోక్‌సభ)లో బిల్లు ఆమోదించకుండానే సభ కాలపరిమితి ముగిసింది. దాంతో బిల్లు మురిగిపోయింది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఈ బిల్లు మరల ప్రవేశపెడతారని వార్తలు వస్తున్నాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు 2019 ఎన్నికల సమయంలో తమ పార్టీ మేనిఫెస్టోలో మహిళా బిల్లు ప్రస్తావించడాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రయత్నం జరుగుతోంది. మహిళా బిల్లును ఎవరూ పూర్తిగా వ్యతిరేకించడం లేదు. కాకపోతే సమాజంలో మహిళలకు సమానత్వం కావాలని ఏ విధంగా కోరుకుంటున్నారో, బడుగువర్గాల ప్రజలకు కూడా ఆధిపత్య వర్గాలతో సమానంగా అధికారం అందించే విధంగా మహిళా బిల్లులో బడుగు వర్గాల మహిళలకు కూడా రిజర్వేషన్ రూపొందించాలని కోరుతున్నారు. లోక్‌సభ, రాష్ట్రాలలోని శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే తరహాలోనే రాజ్యసభ, శాసన మండలిలకు కూడా రిజర్వేషన్లు పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది. అంతేకాకుండా 1996 మహిళా రిజర్వేషన్ బిల్లును పరిశీలించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదిక ఒబిసిల మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని సిఫార్సు చేసింది. కాని ఈ సిఫార్సులు బిల్లులో పొందుపరచలేదు. రాజకీయ పార్టీలు మాత్రం ముందుగా 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని, ఆ తర్వాత ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పిస్తామని మోసపూరితంగా చెబుతున్నాయని బహుజనవర్గాలకు చెందిన సభ్యులు వ్యాఖ్యానిస్తున్నారు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి వుంటే 33 శాతం మహిళా రిజర్వేషన్‌తోపాటు ఒబిసి మహిళల రిజర్వేషన్ బిల్లు కూడా పెడితేనే మహిళా బిల్లుకు ఆమోదం తెలుపుతామని వారు పట్టుబడుతున్నారు. బడుగుల రాజకీయ హక్కులను, ఒబిసి మహిళల రిజర్వేషన్ బిల్లు పట్టించుకోని కారణంగానే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టినప్పుడు బడుగు వర్గాలకు చెందిన పార్లమెంటు సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఒబిసి వర్గాలకు చెందిన పార్లమెంటు సభ్యులు కోరేది కూడా మహిళలకే కదా అటువంటప్పుడు వారు కోరుతున్నట్లుగానే ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ ఇస్తే ఇబ్బంది ఏముంటుంది? అందువల్ల అధికార బిజెపి ప్రభుత్వం వీరి డిమాండ్ గురించి కూడా ఆలోచించడం మంచిదే. బిల్లులో ప్రస్తావించిన అంశాలకు వస్తే మహిళా బిల్లు అమల్లోకి వస్తే మొత్తం లోక్‌సభ స్థానాలలో 33 శాతం




స్థానాలు మహిళలకు కేటాయించాలి. అదేవిధంగా రాష్ట్రాలలోని శాసనసభలలో కూడా 33 శాతం స్థానాలకు మహిళలకు కేటాయించాలి. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేసిన మొత్తం సీట్లలో కూడా మూడింట ఒక వంతు ఆయా వర్గాలకు చెందిన మహిళలకు లోక్‌సభ, శాసనసభలలో రిజర్వ్ చేయాలి. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలోని వివిధ నియోజకవర్గాలకు రొటేషన్ ద్వారా రిజర్వ్‌డ్ సీట్లను కేటాయించవచ్చు. ఈ సవరణ చట్టం ప్రారంభమైన 15 సంవత్సరాల వరకు మహిళలకు సీట్ల రిజర్వేషన్ అమలు చేయాలి. ఆ తర్వాత రిజర్వేషన్ విధానం రద్దు అవుతుంది. అయితే గత అనుభవాల రీత్యా పేరుకి 15 సంవత్సరాలు మాత్రమే అనిచెప్పి ఆచరణకు వచ్చేసరికి రాజకీయ పార్టీలు రిజర్వేషన్ కాలపరిమితిని పెంచుతూనే ఉంటాయి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అంటే పరోక్షంగా ఆధిపత్య కులాలకు 33 శాతం రిజర్వేషన్ ఇచ్చినట్లే. ఎందుకంటే రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించే సమయంలో గెలుపు గుర్రాలు, కులాల కూడికలు, ఆర్థిక, సామాజిక అంశాలు అంటూ మహిళ సీట్లను ఆధిపత్య కులాలవారికే అప్పగిస్తాయి. స్వాతంత్ర్యం అనంతరం జరిగిన ఎన్నికల్లో సగటున 10నుంచి 15శాతం మంది మహిళలు పార్లమెంటుకు ఎన్నికవుతూనే ఉన్నారు. 1952వ సంవత్సరంలో తొలి లోక్‌సభలో 20 మహిళా సభ్యులు ఎంపిక కాగా, 2019 సంవత్సరంలో ఆ సంఖ్య 78కి పెరిగింది. అంతేకాకుండా ఎంపికైన మహిళలు మంత్రులు, ముఖ్యమంత్రులుగానే కాకుండా ప్రధాన మంత్రిగా కూడా పనిచేశారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో మహిళల కంటే అత్యంత వెనుకబడి ఉండటమే కాకుండా కనీసం ఒక్కసారికూడా పార్లమెంటు, అసెంబ్లీలో ప్రవేశించని బహుజన కులాలు వందలసంఖ్యలో ఉన్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో 1952 పార్లమెంటు ఎన్నికల నుంచి 2019 ఎన్నికల వరకు 2నుంచి 4మంది మాత్రమే బిసిలకు చెందినవారు ఎన్నికవుతున్నారు. ఈ వెనుకబాటుతనం గురించిప్రధాన రాజకీయ పార్టీలకు తెలిసినప్పటికీ మహిళలకు కేటా యించే 33 శాతంలో ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్‌పై మౌనంగా ఉండటాన్ని బట్టి ఆయా పార్టీలు బడుగు వర్గాల పట్ల వివక్షత చూపుతున్నాయని స్పష్టమవుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల బడుగుల నుంచే కాకుండా ఇతర మేధావివర్గాల నుంచి కూడా భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రిజర్వేషన్ విధానం వల్ల మహిళల అభివృద్ధి 33 శాతానికి చేసినట్లవుతుంది. ఇప్పటికే మహిళా రిజర్వేషన్లు అమలవుతున్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, దక్షిణాఫ్రికా వంటి దేశాల అనుభవాలు ఇదే అంశాన్ని తెలియచేస్తున్నాయి. రాజకీయపార్టీలు మహిళలను వారికి కేటాయించిన స్థానా లకే పరిమితం చేస్తాయి. దాంతో మహిళలకు ఓపెన్‌గా పోటీచేసే తత్వం తగ్గిపోతుంది. చట్టసభలలో రిజర్వేషన్ ఏర్పాటు చేయడంకంటే రాజకీయపార్టీలే సీట్లు కేటాయించే సమయంలో రిజర్వేషన్లు పాటించాలనే సూచనను కొంతమందిఎన్నికల నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చట్టసభలలో ప్రస్తుతం ఉన్న స్థానాలలో రిజర్వేషన్ కల్పించడం కంటే మహిళలకు ప్రత్యేకంగా ద్వంద్వ నియోజక వర్గాలు ఏర్పాటుచేస్తే బాగుంటుందని మరికొంత మందిఅభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం ప్రతిపాదిస్తున్న మహిళా బిల్లులో మహిళలకు కేటాయించే నియోజకవర్గాలను ఎప్పటికప్పుడు రొటేషన్ పద్ధతిలో మార్పు చేయాలని ఉంది. ఈ నిబంధనవల్ల ఒకసారి ఎంపికైన ప్రతినిధి వచ్చే ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం లేనందున ఎన్నికైన ప్రతినిధి నియోజకవర్గం అభివృద్ధిపట్ల లేదా ప్రజల అవసరాల పట్ల శ్రద్ధచూపించడంలో శ్రద్ధలేకుండాపోతుంది. ఇక మహిళాబిల్లు అమల్లోకి వస్తే అగ్రకులాలకు చెందిన మహిళలే ఎన్నికవుతారు. పేరు మహిళలైనా పెత్తనంమాత్రం మహిళా సభ్యురాలి భర్త లేదా తండ్రి లేదా సోదరుడు చేస్తారు. ప్రస్తుతం స్థానికసంస్థలలో సర్పంచ్‌లుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా, మున్సిపల్ ఛైర్మన్లుగా మహిళలు ఎన్నిక అవుతున్నప్పటికీ మెజారిటీసందర్భాల్లో స్వతంత్రంగా వ్యవహరిస్తున్న మహిళలు చాలా తక్కువ అనే విషయం అందరికితెలిసిందే. ఈస్థితిలో విశాలమైన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఒబిసిలకుకూడా రిజర్వేషన్ ఇస్తూమహిళా బిల్లుఆమోదిస్తే బిజెపిపార్టీ రాజకీయచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ●

# రాజకీయాల్లో యువత రాణించేనా?


డా.పోలం సైదులు

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల సాధకబాధకాల గురించి వర్ణించాలంటే రాస్తే రామాయణమంతా చెబితే మహాభారతమంతా ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రత్యేకంగా ఒక విషయాన్ని ప్రస్తావించాలనుకుంటే ప్రత్యేకత తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నప్పటికీ అలా సాధించిన చిరకాలస్వప్నంలో పాల్గొన్నందుకు వారిజీవితం సార్థకమైందని భావించాలి. ఎందుకంటే ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తు తరాలకు ఎప్పుడో ఒకప్పుడు మేలు జరుగుతుందన్నమాట వాస్తవం. నాణ్యతాయుతమైన విద్య, ఉద్యోగావకాశాలు వస్తాయని ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి యువతలో వెయ్యికిపైగా ప్రాణాలర్పించుకున్న ఈ ఎనిమిదేళ్లలో జరిగిన అన్యాయాన్ని మాటల్లో వర్ణించలేం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే ఉద్యమంలో పాల్గొన్న వారికి ఉద్యోగాలు రాని యువత, మేధావివర్గం రాజకీయంలోకి రావలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎందుకంటే ఉన్నత విద్యావంతులు సమాజంపట్ల అవగాహన, పోరాటతత్వం, రాజకీయపార్టీల పనితీరుపై ఎప్పటికప్పుడు విశ్లేషించే సామర్థ్యం, సామాజిక మాధ్యమాలలో విశిష్టపరిజ్ఞానం ఇవన్నీ తోడైనప్పుడు నిస్వార్థంతో రాజకీయాలలోకి వస్తే ప్రజలు సైతం గుండెలకత్తుకుంటారనడంలో నిజం లేకపోలేదు. ఎన్నికలు రాబోయేముందు అష్టకష్టాలు పడుతూ, అలుపెరుగని పోరాటం చేస్తున్న యువతను ఉద్యోగ నియామకాలంటూ నోటిఫికేషన్ వేసి వారిని మరొకసారి పుస్తకాలపై మరల్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్నది తేటతెల్లమవుతుంది. అన్నింటికంటే ముందు గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో ఒక పోస్టుకు50మంది చొప్పున, 503పోస్టులకుగాను 25,050 మంది అభ్యర్థులను ఎంపికచేసిన విషయం అందరికీ తెలిసిందే. అలాగే జూన్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇదిలాగుంటే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ నుండి గ్రూపు 2,3,4లలో నోటిఫికేషన్ విడుదలచేసి పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులనుపుస్తకాల పురుగుగా తయారు చేసింది. ఇలాగే విభిన్న వర్గాలలో పోలీసు, విద్యా, బ్యాంకింగ్ తదితర రంగాలలో నోటిఫికేషన్ జారీచేసి చదువుకున్న యువతను తాజా రాజకీయపరిస్థితుల గురించి ఆలోచించకుండా చేస్తుందనడంలో నిజంలేకపోలేదు. రాజకీయాలలో నెగ్గాలంటే డబ్బుయే ప్రాధాన్యత వహిస్తుందని అనుకుంటారు. కానీ కొంతవరకు ఉపయోగపడినా ప్రతిసారి అదేగట్టెకిస్తుందనుకుంటే పొరపాటే. ఎందుకంటే రాజకీయ నాయకులకంటే ఎక్కువ డబ్బులున్న వ్యాపారవేత్తలెందరో ఉన్నారు. అలానే వారు రాజకీయరంగాలలో రాణించగలుగుతున్నారా? కానీ డబ్బులేకున్నా ప్రజాశ్రేయస్సుకు అహర్నిశలు పాటుపడినవారు రాజకీయాలలో రాణించినట్లు చరిత్ర చెబుతుంది. నేటి వర్తమాన సమాజంలో రాజకీయాలు చెడిపోయాయని ప్రజాస్వామ్యానికి ముప్పువాటిల్లుతుందని అత్యున్నత విద్యనభ్యసించిన మేధావి వర్గం, కవులు, కళాకారులు రచయితల ప్రసంగాలలో, రచనలలో తరచుగా వినిపిస్తున్నాయి. అవే రాజకీయాలను ప్రక్షాళనగావించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ యావత్తు ప్రజానీకానికి అండగా నిలవాల్సిన అవశ్యకత ఉన్నదని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం రాజకీయాలు కేవలం ఓటుబ్యాంకుపై ఆధారపడి పథకాలతో పాలనగావిస్తూ పదవులను కాపాడుకుంటూ అడుగులు వేస్తున్నారన్నది అందరికి తెలిసిన విషయమే. ఎవరోవస్తారు, ఏదో చేస్తారని అనుకోవడం ముప్పే అవుతుంది. సామాజిక మాధ్యమాలవిజృంభణ క్రమంలో భారతరాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, అవకాశాల గురించి మేధావివర్గం ఎప్పటికప్పుడు విశ్లేషణాత్మక సమాచారాన్ని అందిస్తూనే ఉంటారు. వాటిని మననం చేసుకొని ఎవ్వరికివారు, నాయకత్వం వహిస్తూ ప్రజాసమస్యలపైస్పందిస్తూ, క్షేమం, సంక్షేమం, అభివృద్ధి, సేవాతత్వంతో సేవలు అందించడానికి యువత ముందుకొచ్చి నాయకత్వం వహిస్తూ మేధావి వర్గానికి ఆసరాగా కొనసాగుతూ ముందుకు సాగాలి. ●

# ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న ఫోన్లు!

మోటే చిరంజీవి

ఇటీవలికాలంలో ప్రపంచంలో మొబైల్ ఫోన్లు బాగా వృద్ధి చెందాయి. ప్రజలంతా మొబైల్ ద్వారా సంప్రదింపులు జరుపుకుంటున్నారు. వేర్వేరు చోట్ల నివాసం ఉండే ప్రజలు, కేవలం మొబైల్ ఫోన్ ద్వారా సంభాషించుకోవడానికి బాగా అలవాటుపడ్డారు. మొబైల్ ఫోన్లు వ్యక్తుల జీవితాలపై ఎక్కువ ప్రభావం చూపుతాయని అర్థం అవుతుంది. అయితే మొబైల్ వలన ప్రజలకు లాభాలు ఉన్నట్టే, నష్టాలు కూడా ఉంటాయి. సుదూర ప్రాంతాలలో నివసించే స్నేహితులతో, బంధువులతో వెనువెంటనే సంభాషణలు చేయవచ్చును. వీడియో కాలింగ్ ద్వారా కూడా ఒకరినొకరు చూసుకుంటూ సంభాషించుకోవచ్చు. ఈ విధంగా స్మార్ట్‌ఫోన్ ప్రజల మధ్య కమ్యూనికేషన్‌కు బాగా ఉపయోగపడుతుంది. వ్యాపారస్తులకు కూడా స్మార్ట్‌ఫోన్ చాలా ఉపయోగం, ఇంటర్నెట్ ద్వారా అనేక విషయాలను స్మార్ట్‌ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చును. పాటలు వినవచ్చును. వీడియోలు చూడవచ్చును. వివిధ అప్లికేషన్స్ ద్వారా కొన్ని కంప్యూటర్‌లో చేయగలిగే పనులు కూడా స్మార్ట్‌ఫోన్ ద్వారా చేసుకోవచ్చును. మొబైల్స్ మన జీవితంలో భాగమైపోతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ప్రయోజనకారిగా ఉంటూ మనకు నష్టం కూడా చేస్తుంది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ నుండి వచ్చే రేడియేషన్ వ్యక్తి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని వైద్యులు సూచిస్తారు. ఇంకా పిల్లలకు స్మార్ట్‌ఫోన్ అలవాటుగా మారుతూ, వారిని భౌతిక ఆటలకు దూరం చేయడంలో ప్రభావం చూపుతుంది. అంతేకాదు కొందరికి వ్యసనంగా మారుతుంది. కొందరు ఆటలు ఆడుతూ స్మార్ట్‌ఫోన్ తోనే ఎక్కువగా కాలం గడిపేస్తూ ఉంటారు. కొందరు ఏదో వీడియోలు చూస్తూ ఫోన్‌తోనే సన్నిహితంగా ఉంటారు. ఏదో ఒక అంశం వ్యక్తిని ఆకర్షిస్తూ, అతనిని, అతని భౌతిక సమాజం నుండి దూరం చేయడంలో ఫోన్ కీలకపాత్ర పోషిస్తుంది. స్మార్ట్‌ఫోన్ వాడకం పెరిగాకా కుటుంబ జీవనంలో కూడా వ్యత్యాసాలు వస్తున్నాయని అంటున్నారు. ఉపయోగించుకుంటే స్మార్ట్‌ఫోన్ ద్వారా అనేక విద్యా విషయాలు తెలుసుకోవచ్చును. అలాగే అనవసర విషయాలవైపు కూడా ఆకర్షితులయ్యే అవకాశం స్మార్ట్‌ఫోన్ వలన అధికంగా ఉంటుంది. ఇంకా స్మార్ట్ మోసాలు కూడా పెరుగుతూ డబ్బులు పోగొట్టుకునేవారు కూడా వార్తా సమాచారంలో కనబడుతూ ఉంటారు. స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉందంటే గేమ్‌లు ఆడుతూ సమయాన్ని, ధనాన్ని వృథా చేస్తున్నారు. కొందరైతే ఫోన్‌లో పబ్‌జీ లాంటి గేమ్‌లు ఆడి తమ ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారు. మరికొందరు అయితే ఆస్తి పాస్తులను కూడా పోగొట్టుకున్నారు. ఫోన్ చేతిలో ఉందికదా అని లోన్‌యాప్ ద్వారా అప్పులు తీసుకొని సరైన సమయంలో చెల్లిం చలేక వారు పెట్టే ఇబ్బందులు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ఏదైనా ఒక వస్తువుని ఎంతవరకు అవసరమో అంతవరకు మాత్రమే ఉపయోగిస్తే ఆ వస్తువు అతనికి ఉపకారిగా మారుతుంది. అదే వస్తువుతో ఎక్కువసేపు గడిపితే ఆ వస్తువు అతనికి లాభం కన్నా నష్టం ఎక్కువ చేస్తుంది. ఈ విధంగా ఆలోచన చేసినప్పుడు స్మార్ట్‌ఫోన్ ముందుగా నష్టపరిచేది వ్యక్తిని ఒంటరిని చేయడమే. అప్పట్లో



పిల్లలు అన్నం తినడానికి పేచి పెడుతుంటే, చందమామను చూపిస్తూ, వారికి కథలు చెబుతూ అన్నం తినిపించేవారు. కానీ ఈ స్మార్ట్‌ఫోన్ కాలంలో ఉన్న అమ్మలు పిల్లలకు స్మార్ట్‌ఫోనులో చందమామ లేకపోతే, పిల్లల వీడియోలు పెడుతూ అన్నం తినిపించడం జరుగుతుంది. దీనివలన రేడియేషన్ కలిగిన ఫోన్ చిన్ననాటి నుండే పిల్లలతో మమేకం అవుతుంది. రేడియేషన్ ఎంత హానికరమో వైద్యులు చెబుతూనే ఉంటారు. కానీ కొందరు చేసే ఈ పనుల వలన పిల్లలకు చిన్ననాటి నుండే ఫోన్ అంటే ఆసక్తి పెరుగుతుంది. చదువుకునే వయస్సులో టీచర్ ద్వారా చెప్పబడే పాఠాలు వినడం వలన విద్యార్థికి ఊహాశక్తి పెరుగుతుంది. కానీ ఫోన్ ద్వారా తెలుసుకోవడం వలన ప్రయోజనం కన్నా ఫోన్‌పై ఆధారపడడానికి అలవాటు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది.. మొబైల్ ఫోన్‌లు రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. ఇది వాటిని కవరేజీని అందించే సెల్ టవర్‌లకు కలుపుతుంది. స్మార్ట్‌ఫోన్‌లు విడుదల చేసే సిగ్నల్స్‌ను ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్ లేదా ఈఎంఎఫ్ అంటారు. ఈ విద్యుదయస్కాంత వికిరణం ఇతర రకాల రేడియేషన్‌లను కవర్ చేస్తుంది. అవి మొబైల్ ఫోన్‌లను ఉపయోగించినప్పుడు ఉప ఉత్పత్తులుగా విడుదలయ్యే వేడి, మైక్రోవేవ్‌లు వంటివి. మన మొబైల్ ఫోన్‌లను మన చెవులకు దగ్గరగా ఉంచినప్పుడు రేడియో తరంగాలు నేరుగా మన మెదడులోకి ప్రవేశిస్తాయి. ఇది మన మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. డబ్ల్యూహెచ్‌ఓ ప్రకారం మొబైల్ ఫోన్ వినియోగానికి, కేన్సర్ ప్రమాదానికి మధ్య బలమైన సంబంధం ఉంది. పిల్లలు వారి శరీరాలు ఇంకా అభివృద్ధి చెందుతున్నందున మొబైల్ ఫోన్‌ల చెడు ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా మొబైల్ ఫోన్‌లను తమ చేతుల్లో, జేబుల్లో లేదా బ్యాగ్‌లలో తీసుకెళ్లడం వల్ల ఈఎంఎఫ్‌కు ఎక్కువ బహిర్గతం అవుతుంది. పిల్లలు నిద్రపోతున్నప్పుడు వారి ఫోన్‌లను వారి తలలకు దగ్గరగా ఉంచడంవలన ఈ బహిర్గతం కొనసాగుతుంది. మొబైల్ ఫోన్‌ను ఉపయోగించడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనం ఏమిటంటే అవి కమ్యూనికేషన్ మోడ్‌ను సులభతరం చేయడం, చౌకగాలభించడం, తక్కువధరకు అందుబాటులో ఉండడం. 95శాతం మంది ప్రజలు కమ్యూనికేషన్ కోసం మొబైల్‌ఫోన్లు వాడుతున్నారు. టెలికాం పరిశ్రమల్లో ఇది ఒక విప్లవం. మొబైల్ ద్వారా వాయిస్ కాల్స్, వీడియోకాల్స్, టెక్స్ట్ మెసేజ్‌లు, రికార్డు చేసిన కాల్స్‌లు, మరెన్నో వాటితో తోటి వ్యక్తిని సంప్రదించడానికి సదుపాయాన్ని కల్పిస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్ల వాడకంలో నేటి యువత ప్రపంచంతో చాలా ముందుగానే నిమగ్నమై ఉన్నారు. వారు తమ ఆరోగ్యాన్ని, సంపదను రెండింటినీ పణంగా పెడుతున్నారు. మొబైల్ వాడకం ఎక్కువైనప్పటి నుంచి కుటుంబంలోని పిల్లలు, పెద్దలు అందరూ ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతున్నారు. తమ వర్చువల్ కనెక్టివిటీకి అంతరాయం కలగకూడదని వారు కోరుకుంటున్నారు. వర్చువల్ పరివర్తన కుటుంబంలోని ప్రతి సభ్యుడిని ఏకాంతంగా ఉంచుతుంది. ముఖ్యంగా యువకులు ఇంటర్నెట్‌ను అధికంగా ఉపయోగించడంలో ముందున్నారు. వారు ఆహారం, నీరు లేకుండా జీవించగలరు. కానీ ఇంటర్నెట్ లేకుండా జీవించలేరు. అందుకే అవసరానికి మించి మొబైల్‌ను వాడకూడదు. మంచికోసం మాత్రమే మొబైల్‌ను వాడాలి. తప్పు చెడును ప్రోత్సహించేవిధంగా మొబైల్ వాడకూడదు. ఆ దిశగా తల్లి దండ్రులు కానీ ఉపాధ్యాయులు కానీ ప్రయత్నం చేయాలి. ●

## జమ్ముకాశ్మీర్ ఆక్రమణల తొలగింపుపై

# మాజీ సిఎం నిరసన



## అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఆక్రమణల తొలగింపుడ్రైవ్ చేపట్టిన అధికారుల చర్యలకు నిరసనగా జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ చేపట్టిన నిరసన చేపట్టడంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపుపై ఆమె తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఇందుకు నిరసనగా దేశరాజధాని న్యూఢిల్లీలో చేపట్టిన ప్రదర్శనలో ఆమె పాల్గొని తన అభిప్రాయాలు వెలిబుచ్చారు. అయితే అనుమతుల్లేకుండా ప్రదర్శనలు నిర్వహించడం, లోక్‌సభ సమావేశాలు జరుగుతుండటంతో ఢిల్లీపోలీసులు వెంటనేనిరసనకారులపై చర్యలుచేపట్టారు. మాజీ సిఎం ముఫ్తీని కూడా వెంటనే అదుపులోకి తీసుకున్నారు. కాశ్మీర్‌లో పనిచేసే రాజకీయ పార్టీలతోపాటు పిడిపి కూడా ఈ నిరసనల్లో పాల్గొంది. జమ్ముకాశ్మీర్ అధికారులు ఏకపక్షంగా ఆక్రమణలు తొలగిస్తున్నారని, దీనివల్ల అనేకమంది నిరా శ్రయులవుతున్నారని ఆరోపించారు. ఇది కాశ్మీర్‌ప్రజలపై జరుగుతున్న దాడిగా ఆమె పేర్కొన్నారు. కాశ్మీర్‌లోని అన్ని జిల్లాలకు భూమిని తవ్వే యంత్రాలను పంపించారని దీనివల్ల ఒకేసారి అత్యధికంగా ఇళ్లను కూల్చివేసేందుకు ప్రభుత్వం ఉపక్రమించిందని నాయకులు ఆరోపించారు. ఆక్రమణల తొల గింపుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదలచేయాలని డిమాండ్‌చేసారు. ఈ సందర్భంగా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ మాట్లాడుతూ తన తల్లి మెహబూబాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తన తల్లికి వైద్య చికిత్సలు అవసరం ఉందని వెంటనే ఆమెను విడిచి పెట్టాలని డిమాండ్‌చేసారు. ఆమె మద్దతు దారులు కూడా ఇందుకు సంబంధించి ఆక్రమణల తొలగింపుపై నిరసన ప్రదర్శనచేసారని వెంటనే ఢిల్లీపోలీసులు రంగప్రవేశంచేసి ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. మెహబూబాపై ఢిల్లీపోలీసుల చర్యలను జమ్ముకాశ్మీర్‌నేతలు తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగాన్ని తన గుప్పిట్లోకి తీసుకుంటున్నదని, ఆయుధంతోనే అన్నింటికీ సమాధానం అన్నట్లుగా బిజెపి వ్యవహరిస్తోందని మెహబూబా మీడియాతో మాట్లాడుతూ విమర్శించారు. ఇపుడు ఇక్కడి వాతావరణం కంటే పాలస్తీనా ఎంతో మెరుగని కనీసం ప్రజలు అక్కడ మాట్లాడే స్వేచ్ఛతో ఉన్నారన్నారు.

ఆఫ్ఘనిస్తాన్‌కంటే అధ్వాన్నంగా కాశ్మీర్ తయారవుతోందని బుల్‌డోజర్లను వినియోగించి ప్రజల ఇళ్లను కూల్చివేస్తు న్నారన్నారు. నిరుపేదలు, సామాన్య మధ్య తరగతిప్రజల ఇళ్లను కూల్చివేయడంవల్ల అధికారులకు వచ్చే ప్రయోజనం ఏమిటని ఆమె ప్రశ్నించారు. జమ్ముకాశ్మీర్ చట్టాలను ఎవరైతే దుర్వినియోగం చేసి అతిక్రమించారో వారిపైనే చర్యలు తీసుకుంటున్నామని, నిజమైన అర్హులైన వారికి ఎలాంటి అన్యాయం జరగడంలేదని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌ఝా పేర్కొన్నారు.

# బ్లూ జాకెట్‌తో గ్రీన్ మెసేజ్ ఇచ్చిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం రాజ్యసభకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నీలం రంగు జాకెట్‌లో కనిపించారు. సాధారణంగా మోడీ అలాంటి వస్త్రధారణలోనే కల్పిస్తారు కదా అనుకోకండి. ఈ జాకెట్ నిజంగానే ప్రత్యేకమైనది. ప్లాస్టిక్ బాటిళ్లను రీసైకిల్ చేసి దీన్ని తయారు చేశారు. బెంగళూరు వేదికగా జరుగుతున్న' ఇండియా ఎనర్జీ వీక్ 2023' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం పాల్గొన్న విషయం విదితమే. ఆ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రధానికి అరుదైన బహుమతిని అందచేసింది. పెట్ బాటిళ్లను రీసైకిల్ చేసి తయారు చేసిన నీలం రంగు జాకెట్‌ను మోడీకి కానుకగా ఇచ్చింది. ఆ జాకెట్‌నే ప్రధాని ధరించి బుధవారం పార్లమెంట్‌కు వచ్చారు. వాతావరణ మార్పులపై పోరాటాన్ని ప్రజా ఉద్యమంలా మార్చేందుకు ప్రధాని మోడీ ఎల్లప్పుడూ ముందుంటారన్నది తెలిసిందే. ఆ మధ్య మహాబలిపురంలో స్వయంగా చీపురు చేతబట్టి బీచ్‌ను శుభ్రం చేసిన ప్రధాని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు పిలుపునిచ్చారు. ఇక తాజా బ్లూ జాకెట్‌తో హరిత సందేశమిచ్చారు.' హరిత వృద్ధి'ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మోడీ ప్రభుత్వం ఇటీవలే రూ.19,700 కోట్లతో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించింది. కర్బన ఉద్గారాలను తగ్గించి హరిత ఇంధనంతో వృద్ధి సాధించడమే దీని ప్రధాన ఉద్దేశం. ఇక ఇటీవల ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లోనూ తమ ఏడు ప్రాధాన్యాంశాల్లో హరిత వృద్ధిని ఒకటిగా చేర్చిన ప్రభుత్వం ఇంధన పరివర్తన కోసం రూ.35వేల కోట్లు కేటాయించింది. ఇక ప్రధాని మోడీ బుధవారం పార్లమెంట్‌లో ప్రసంగించనున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు ప్రధాని బుధవారం లోక్‌సభలో సమాధానమివ్వనున్నారు.

## ఇందిర హయాంను తిరిగితెస్తున్న మోడీ పాలన

## పార్లమెంటులో మజ్లిస్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశంలో నరంఏద్రమోడీ ప్రభుత్వం రానురాను ఇందిరాగాంధీ హయాం పాలనను గుర్తుచేస్తోందని ఇందిర హయాంను మళ్లీ ప్రవేశపెడుతోందని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, ఎంపి అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. న్యాయమూర్తుల నియామకాలతోపాటు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వారు కూడా రాజ్యాంగ ప్రాథమిక మూలాలపై మాట్లాడటాన్ని ఒవైసీ తూర్పారబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ మాట్లాడిన ఒవైసీ మైనార్టీలకు మోడీ ప్రభుత్వం ప్రత్యేకించి చేసిందేమీ లేదని ఆరోపించారు. అలాగే భారత్ చైనా సరిహద్దు ప్రాంత వాతావరణంపై ఆయన ఆందోలన వ్యక్తంచేసారు. రాజ్యాంగపదవుల్లో ఉన్నవారు కూడా ఇపుడు రాజ్యాంగం మౌలిక స్వరూపాలపై వ్యాఖ్యలుచేస్తున్నారని, న్యాయశాఖమంత్రి కొల్లిజియంపై వ్యాఖ్యలుచేసారని, జాతీయ న్యాయనియామకాల కమిషన్ బిల్లు ప్రవేశపెట్టినపుడు ఎంపిగా తానొక్కడిని మాత్రమే అభ్యంతరం చెప్పానని, రాజ్యాంగ మౌలికసూత్రాలకు వ్యతిరేకంగా ఉందని ఆనాడే చెప్పానన్నారు. ఇందిరాగాంధీనుంచి ప్రస్తుత పాలకులు పాఠం నేర్చుకోవాలని, ఆనాడు ఇందిర కూడా ఇదేవిధంగా న్యాయవ్యవస్థకూడా తనను అనుసరించాల్సిందేనన్నట్లు వ్యవహరించారని, ఇపుడు ప్రధానిమోడీ కూడా న్యాయవ్యవస్థ తనకు విధేయతగా ఉండాలని కోరుకుంటున్నారన్నారు. ఇపుడున్న పాలకులు కూడా ఆనాటి ఇందిర గాంధీ కాలాన్నే మళ్లీ అమలుకు తెస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టు హైకోర్టుల్లో న్యాయమూర్తుల నియామకాలపరంగా న్యావ్యవస్థ, కార్య నిర్వాహక వ్యవస్థలు రెండూ కూడా అంతర్యుద్ధంలో కొనసాగుతున్నాయని, మాటల యుద్ధంజరుగుతోందని ఒవైసీ ఆందోలన వ్యక్తంచేసారు. మోడీప్రభుత్వంమైనార్టీలసంక్షేమానికి ఏమీ చేయకపోగా మైనార్టీల బడ్జెట్‌ను 40శాతం తగ్గించిందని దుయ్యబట్టారు. జనాభాలో 19శాతంవరకూ మైనార్టీలున్నారని, రాష్ట్రపతిప్రసంగంలో కనీసం వారిగురించి ప్రస్తావన లేదన్నారు. బిల్కిస్ బానో కేసును ప్రస్తావించిన ఒవైసీ 20 ఏళ్లుగా ఆమె పోరాడుతున్నా ఆమెకు న్యాయం జరగలేదని ఎందుకంటే ఆమెపేరు బిల్కిస్ బానో కాబట్టేనని అన్నారు. ఇక భారత్‌చైనా సరిహద్దు ఉద్రిక్తతలపై మజ్లిస్ ఎంపి మాట్లాడుతూ ప్రభుత్వం చైనాకు భయపడుతోందని వెల్లడించారు. ప్రధాని చైనాపేరునుప్రస్తావించగలరా. 65 పెట్రోలింగ్ పాయింట్లలో ఇపుడు 26 పెట్రోలింగ్ పాయింట్లు భారత్ కోల్పోయిందని గుర్తుచేసారు. చైనా అంటే మీకు భయం పట్టుకుందని, సైనికదళాల ఉపసంహరణ జరుగుతోందని, ఉద్రిక్తతలను ఎప్పుడు తగ్గిస్తారని, సైనికదళాలను ఎప్పుడు మొహరించగలరని ప్రశ్నించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 96, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,639

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 96 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,639 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,108మంది కోలుకోగా 1785 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,746కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,226కి చేరగా,79,88,724 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,946కి చేరింది. అందులో 67,57,153మంది కోలుకున్నారు. 71,578మంది మరణించారు. కర్ణాటకలో పాజిటీవ్ సంఖ్య 40,73. 077 చేరింది.

# జడ్జిలుగా మారిన రాజకీయ నేతలు

## నేతలుగా మారిన జడ్జీలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ లక్ష్మణ చంద్ర విక్టోరియా గౌరిని నియమించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. గతంలో ఆమె బిజెపిలో ఉండటమే ఇందుకు కారణం. ఓ పార్టీలో నేతగా ఉన్న వ్యక్తిని జడ్జిగా నియమించడంపై వ్యతిరేకత వస్తోంది. అయితే ఇలా జరగడం మొదటిసారి కాదు. గతంలోనూ ఇలాంటి సందర్భాలు ఉన్నాయి. సిజెఐలుగా పనిచేసిన వాళ్లు కూడా ఎంపిలుగా ఎన్నికైన సందర్భాలు ఉన్నాయి. ఎమ్మెల్యేలుగా ఉన్న వాళ్లు హైకోర్టు జడ్జిలుగా బాధ్యతలు చేపట్టిన ఘటనలు ఉన్నాయి. రాజకీయాలు లేని చట్టం గుడ్డిది. చట్టం లేని రాజకీయాలు చెవిటివి అని ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విఆర్ కృష్ణ అయ్యర్ అప్పట్లో చెప్పారు. ఆయన రాజకీయవేత్తగా మారిన న్యాయమూర్తి. తర్వాత న్యాయమూర్తిగా మారిన రాజకీయ నాయకుడు. సిపిఐ సభ్యునిగా మద్రాస్, కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1965 వరకు క్రియాశీల రాజకీయ నాయకుడిగా ఉన్నారు. 1968లో హైకోర్టు జడ్జి అయ్యారు. తర్వాత రాజకీయ మద్దతుతో అయిదేళ్లకే సుప్రీంకోర్టు జడ్జిగాను పనిచేశారు. జస్టిస్ బహారుల్ ఇస్లాం కూడా ఇలానే. 1962, 1968లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1972లో ఎంపి పదవికి రాజీనామా చేశా రు. గౌహతి హైకోర్టు జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. మార్చి 1980లో రిటైర్ అయ్యాక మళ్లీ పాలిటిక్స్‌లోకి వచ్చారు. కానీ 9 నెలల తర్వాత ఆయన్ను సుప్రీంకోర్టు జడ్జిగా ఇందిరాగాంధీ ప్రభుత్వం నియమించింది. 1983లో కాంగ్రెస్ బీహార్ సిఎం జగన్నాథ్ మిశ్రాకు అనుకూలంగా తీర్పు ఇచ్చి మళ్లీ రాజీనామా చేశారు. అనంతరం రాజ్యసభకు నామినేట్ అయ్యారు. కెఎస్ హెగ్డే కాంగ్రెస్ నుంచి 1952, 1954లో రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1957లో ఎంపి పదవికి రాజీనామా చేసి మైసూరు హైకోర్టు జడ్జి అయ్యారు. తర్వాత 1967లో సుప్రీంకోర్టు జడ్జి అయ్యారు. ఆయనను, మరో ఇద్దరు సీనియర్ జడ్జిలను కాదని ఎఎన్‌రాయ్‌ను అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రధాన న్యాయమూర్తిగా నియమించడంతో 1973లో ఆ ముగ్గురూ రాజీనామా చేశారు. ఆ తర్వాత 1977లో హెగ్డే జనతాపార్టీ నుంచి ఎంపిగా పోటీ చేసి గెలిచారు. నాడు లోక్‌సభ స్పీకర్‌గానూ ఎన్నికయ్యారు. జస్టిస్ అఫ్తాబ్ అలం కాంగ్రెస్ ఉండేవారు. హైకోర్టు జడ్జిగా నియమితులయ్యాక పార్టీకి రాజీనామా చేశారు. జస్టిస్ ఎఫ్ఐ రెబెల్లో 1996లో జనతా పార్టీ నుంచి గోవా ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆ సమయంలోనే బాంబే హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు.

2010, 11లో అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. జమ్మూకాశ్మీర్ హైకోర్టు జడ్జి హస్నయిన్ మసూది తన పదవీ విరమణ తర్వాత నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థిగా అనంత్ నాగ్ లోక్‌సభ సీటు నుంచి పోటీచేశారు. జస్టిస్ ఎంఎం తిప్పే, జస్టిస్ విజయ్‌బహుగుణ, జస్టిస్ ఎం. రామగోయిస్, జస్టిస్ రాజేందర్ సచర్ తదితరులు హైకోర్టు జడ్జిలుగా రిటైర్ అయ్యాక రాజకీయాల్లోకి వచ్చారు. సుప్రీంకోర్టు సిజెఐలుగా పదవీ విరమణ పొందిన తర్వాత జస్టిస్ రంగనాథ్‌మిశ్రా, రంజన్‌గగోయ్ రాజ్యసభకు నామినేట్ అయ్యారు.



## రాజ్యసభలో విపక్ష సభ్యుల వాకౌట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఆదాని వ్యవహారంపై సంయుక్తపార్లమెంటరీ కమిటీ విచారణ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తిచేత విచారణజరిపించాలంటూ పట్టుబడుతున్న విపక్షాల్లో కొన్ని బుధవారం రాజ్యసభలో బాయ్‌కాట్‌చేసాయి. ఆమ్ ఆద్మీపార్టీ, శివసేన థాకరే వర్గం, భారత రాష్ట్రసమితికి చెందిన ఎంపిలు వాకౌట్‌చేసారు. ఎంపిలు ఇచ్చిన వాయిదా నోటీసులను రాజ్యసభ ఛైర్మన్ అనుమతించకపోవడంతో సభ్యులు వాకౌంట్‌చేసారు. సభ ప్రారంభం కాగానే రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్‌ధంకర్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్‌సభ్యులు కేశవరావు, ఆప్ సభ్యుడు సంజయ్‌సింగ్, శివసేనసభ్యులు సంజయ్‌రౌత్, ప్రియాంక చతుర్వేదిలనుంచి రూల్ 267 కింద నోటీసులు అందాయని వాటిని అనమతించడంలేదని ప్రకటించారు. దీనిపై కేశవరావు వెంటనే లేచి నిలుచుని తన అభ్యంతరానిన తెలిపారు. ఆదాని అంశాన్ని సభలో లెవనెత్తే ప్రయత్నంచేసిన ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ నోటీసును కూడా తిరస్కరించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తంచేసారు. దీనితో బిఆర్‌ఎస్, సే, ఆప్ సభ్యులు సభనుంచి వాకౌట్‌చేసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ప్రారంభించిన సభలో జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దుచేసారు. విరామంబ్రేక్‌లేకుండానేసభను కొనసాగించారు. నలుగురు సభ్యులు ఇచ్చిననోటీసులను క్షుణ్ణంగాపరిశీలించానని ఈ నోటీసులు ఒక క్రమంలో లేవని అందువల్లనే వాటిని అనుమతించలేనని ఛైర్మన్ చెప్పారు. ముందురోజుసభలో మీరుచేసిన వ్యాఖ్యలు ఉద్రేకపూరితమైన మీ బాడీలాంగ్వేజ్ దురదృష్టకరమైన సంఘటన అని కేశవరావుపేర్కొన్నారు. ఛైర్మన్‌ధంకర్ మాట్లాడుతూ మనం ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపిస్తున్నామని, ఇది ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రమాదకరమని, ఆ ఆవేశం సహించలేనిదన్నారు. ప్రతిరోజు ఉదయం సభా కార్యకలాపాలుఒక ఆర్డర్‌లో రావడంలేదని, ఇదొక వ్యూహంగా నడుస్తోందని ఛైర్మన్ వెల్లడించారు. ఆప్ బిఆర్‌ఎస్ సభ్యులు సభలో లేచి నిలుచుని ప్రధాని సభకు రావాలని, జవాబు ఇవ్వాలి, జెపిసి లేదా దర్యాప్తునకు ఆదేశించాలంటూ నినాదాలుచేసారు. ఆ తర్వాత ఈ పార్టీలసభ్యులందరూ పార్లమెంటులోని గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆదాని వ్యవహారంపైనే ఉభయసభలు కొనసాగడంతో సభను వాయిదా వేయకతప్పలేదు.

## ప్రపంచదేశాల్లో 67.66 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

## 67.74 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 8:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. బుధవారం నాటికి మొత్తం 67.66 కోట్లమందికి కరోనాసోకి 67.74 లక్షలమంది చనిపోయారు. మరో 41,149 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 64.92 కోట్లవరకూ నమోదుకాగామరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోఫ్ దేశాల్లో మొత్తం కరోనా సోకి వారిలో 24.51 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.09 లక్షలమంది చనిపోయారు. మరో 6459 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.73 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 12.37 కోట్లకుపైగా నమోదుకాగా 16.01 లక్షలమంది చనిపోయారు. మరో 8090 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.68 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుత "పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.33 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.32 లక్షలమందిచనిపోయారు. మరో 15,752 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.48 లక్షలమందిచనిపోయారు. మరో 10,233 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,63,513 మందిపరిస్థితి పూర్తి ఆందోళనకరంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులున్నాయి. వారిలో 2,58,534 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,57,737 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి కరోనాసోకి 25,471 మందిచనిపోయారు.

## గోల్‌కీపర్ కన్నుమూత



**టర్కీ, ఫిబ్రవరి 8:** టర్కీ, సిరియా దేశాల్లో సంభవించిన భూకంపం ధాటికి వేలాది మంది మృత్యువాత పడ్డారు. సోమవారం సంభవించిన భూప్రకంపనల్లో వందలాది భవనాలు కుప్పకూలగా, వాటి శిథిలాల కింద వేలాది మంది చిక్కుకుపోయారు. ఇప్పటికి రెస్క్యూ బృందం శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్నారు. ప్రస్తుతం భూకంపం సంభవించిన ప్రాంతంలో ఎక్కడ చూసినా ఆర్తనాదాలు, రోదనలే. ఇదిలా ఉండగా, టర్కీకి చెందిన 28యేళ్ల ఫుట్‌బాలర్ గోల్‌కీపర్ అహ్మత్ ఎయుప్ తుర్క్‌స్లాన్ మృత్యువాత పడ్డాడు. శిథిలాల కింద చిక్కుకున్న ఎయుప్ కన్నుమూసినట్లు యేని మాలత్యస్పోర్ ఫుట్‌బాల్ క్లబ్ తన ట్విట్టర్‌లో ధృవీకరించింది. మాకు ఇది విషాదకర వార్త. గోల్ కీపర్ ఎయుప్ తుర్క్‌స్లాన్ మృత్యువాత పడ్డాడు. శిథిలాల కింద చిక్కుకున్న అతన్ని రక్షించలేకపోయాం. అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం అంటూ ట్వీట్ చేసింది. 2011లో కెరీర్ ప్రారంభించిన ఎయుప్ తుర్క్‌స్లాన్ అన్ని క్లబ్‌లకు కలిపి 80 మ్యాచ్‌ల్లో గోల్‌కీపర్‌గా వ్యవహరించాడు. ఇక ఘనాకు చెందిన మరో ఫుట్‌బాలర్ క్రిస్టియన్ అట్సూ మాత్రం ప్రాణాలతో బయటపడినట్లు టర్కిష్ ఫుట్‌బాల్ సూపర్ లీగ్ క్లబ్ పేర్కొంది.

## కేంద్ర బడ్జెట్‌పై మోడీ, నిర్మలమ్మలకు సత్కారం

## నిరుపేదల బడ్జెట్ ప్రవేశపెట్టారని బిజెపి పార్లమెంటరీపార్టీ ప్రశంసలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** సామాన్య మధ్యతరగతి వర్గాలకు మేలుచేసే బడ్జెట్‌నుప్రవేశపెట్టారని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ప్రధానిమోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు అభినందన కార్యక్రమం నిర్వహించింది. 23:24 బడ్జెట్ నిరుపేదల బడ్జెట్ అని సమ్మిళితమైన బడ్జెట్ అని బిజెపి వెల్లడించింది. పార్టీ చీఫ్ జెపి నడ్డా ఆధ్వర్యంలోప్రధాని మోడీని ప్రత్యేకించి రూపొందించిన గజమాలతో సత్కరించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి సీతారామన్‌ను అభినందిస్తూ సమ్మిళితమైన సమతులత్యత కలిగిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని అభినందించారు. బిజెపి పార్లమెంటరీ పార్టీ ఈ ప్రత్యేక సత్కారసభనను నిర్వహించింది. సమాజంలోని ప్రతి ఒక్క విభాగాన్ని పరిగణనలోనికి తీసుకుని ప్రత్యేకించి అణగారిన వర్గాలు, నిరుపేదలకు మేలుచేసే బడ్జెట్‌ను రూపించించారని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ ఎంపిలు కూడా తమతమ నియోజకవర్గాల్లో బడ్జెట్‌పై ప్రజలకు అవగాహన కల్పించే ప్రచారంచేయాలని సూచించారు. ఎప్పుడు బడ్జెట్‌ప్రవేశపెట్టినా కొందరు ప్రతికూలంగా మాట్లాడతారని, ఈ ఏడాది బడ్జెట్‌ను బిజెపి సిద్ధాంతాలను వ్యతిరేకించేవారు కూడా ప్రశంసించారని మోడీ అన్నారు. ఎన్నికలకోసమే రూపొందించిన బడ్జెట్ అన్న విపక్షాల విమర్శలనుప్రధాని కొట్టివేసారు. తొమ్మిది రాష్ట్రాల్లో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయని, వచ్చే ఏడాదే పార్లమెంటు ఎన్నికలు జరగనుండటంతో ఓటు బ్యాంకుకోసమే ఈ బడ్జెట్ తెచ్చారన్న ప్రధాన విపక్షాల విమర్శలను మోడీ ఖండించారు. ప్రజలతో మన పార్టీ ఎంపిలు నేరుగా ముఖాముఖి నిర్వహించినట్లయితే ప్రభుత్వంపై వ్యతిరేకత అనేదే కనిపించదని అన్నారు. అందరూ తమతమ నియోజకవర్గాలలో పర్యటించి ప్రజలతో నేరుగా ముఖాముఖి నిర్వహించాలనిసూచించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎంపి క్రీడా పోటీలనునిర్వహించాలని కూడా మోడీ సూచించారని మంత్రి ప్రహ్లాద్‌జోషి ఈసందర్భంగా వెల్లడించారు.

## హాజ్ యాత్ర చేస్తూ పాకిస్థాన్‌కు చేరిన

## భారతీయుడికి ఘన స్వాగతం



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** పవిత్ర మక్కా దర్శనానికి కాలినడకన హాజ్ యాత్ర చేస్తున్న షిహాబ్ చొత్తుర్ అనే భారతీయుడు సౌదీ అరేబియా మార్గంలో పాకిస్థాన్‌లోకి ప్రవేశించాడు. ఈ యాత్ర కోసం అతను పాకిస్థాన్ వీసా కోసం దరఖాస్తు చేసుకున్నాడు. మొదట తిరస్కరించిన పాక్ అధికారులు అక్కడి సుప్రీంకోర్టు జోక్యంతో వీసా మంజూరు చేశారు. తన యాత్రను పూర్తి చేయాలనే సంకల్పంతో 29 ఏళ్ల షిహాబ్ వాఘా సరిహద్దు గుండా పాక్ చేరుకున్నాడు. షిహాబ్ తరఫున పాక్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన సర్వర్ తాజ్ భగత్ సింగ్ మెమోరియల్ ఫౌండేషన్ పాకిస్థాన్ ఛైర్మన్ ఇంతియాజ్ రషీద్ ఖురేషీ అతనికి స్వాగతం పలికారు. మక్కాకు తన ప్రయాణాన్ని కొనసాగించేందుకు వీసా లభించినందుకు షిహాబ్ చాలా సంతోషంగా ఉన్నారని ఖురేషి తెలిపారు. కేరళకు చెందిన షిహాబ్‌చాలా సంతోషంగా ఉన్నారని ఖురేషీ తెలిపారు. కేరళకు చెందిన షిహాబ్ గత ఏడాది అక్టోబర్‌లో తన స్వరాష్ట్రం నుంచి వాఘా సరిహద్దు వరకు కాలినడకన 3,000 కిలోమీటర్ల ప్రయాణం ప్రారంభించాడు. వీసా లేనందున అక్కడ పాకిస్తాన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు అతన్ని అడ్డుకున్నారు. తాను కాలినడకన హాజ్ యాత్ర చేస్తున్నానని వారికి చెప్పాడు. ఇప్పటికే 3 వేల కిలోమీటర్లు ప్రయాణించానని మానవతా దృక్పథంతో దేశంలోకి ప్రవేశించడానికి అనుమతించాలని షిహాబ్ ఇమ్మిగ్రేషన్ అధికారులను వేడుకున్నాడు. ఇరాన్ మీదుగా సౌదీ అరేబియా చేరుకోవడానికి రవాణా వీసా కావాలని కోరాడు. అతని తరఫున కొందరు కోర్టును ఆశ్రయించడంతో వీసా మంజూరైంది.

## రేపిస్టుకి 36 యావజ్జీవాలు విధించిన లండన్ కోర్టు!

**లండన్, ఫిబ్రవరి 8:** అత్యాచారం కేసుల్లో ఓ వ్యక్తికి న్యాయ మూర్తి ఏకంగా 36 యావజ్జీవ కారాగార శిక్షలు విధించడం సంచలనమైంది. ఈ సంఘటన లండన్‌లో చోటు చేసుకుంది. ఈ శిక్ష వేసిన న్యాయ మూర్తి భారత సంతతి వ్యక్తి కావడం గమనార్హం. మాజీ పోలీసు అధికారి అయిన డేవిడ్ కారిక్ (48) మహిళలపై అత్యాచారం కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. 2003 నుంచి 2020 వరకు 12 మంది మహిళలపై అత్యాచారం లేసి, వారిని హింసించాడు. అతను మొత్తంగా 48 అత్యాచారాలు సహా 71 లైంగిక నేరాలకు పాల్ప డినట్లు రుజువైంది.

ఈ నేరాలన్నీ నిరూపితం అవడంతో లండన్‌లోని సౌత్ వార్క్ క్రౌన్ కోర్టు న్యాయమూర్తి పరమ్ జిత్ కౌర్ ఈ కేసుల్లో అతనికి శిక్ష ఖరారు చేశారు. దోషికి ఏకంగా 36 యావ జ్జీవ కారాగార శిక్షలు విధిస్తూ తీర్పునిచ్చారు. పైగా, అన్ని శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని స్పష్టం చేశారు. 30 ఏళ్ల జైలు జీవితం గడిపిన తర్వాతే పెరోల్‌కు అనుమతి ఉంటుందన్నారు.

## పవర్‌బాల్ లాటరీలో 6250 కోట్ల బహుమతి!




**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 8:** ఒక్క లాటరీ టికెట్ సామాన్యుడి జీవితాన్ని తారుమారుచేస్తుందనడానికి అమెరికాలోనిర్వహించిన పవర్‌బాల్ లాటరీ ప్రత్యక్ష ఉదాహరణ. ఈ లాటరీలో 6250 కోట్ల రూపాయలు గెలుచుకుని ఒక వ్యక్తి విజేతగా నిలిచాడు. వాషింగ్టన్ రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తికి 754.6 మిలియన్ డాలర్ల అంటే 6250 కోట్ల రూపాయలు సొమ్మును సొంతంచేసుకన్నాడు. పవర్‌బాల్ లాటరీ గేమ్‌లో ఈమొత్తం గెలిచాడు. ఆతడు కొనుగోలుచేసిన టికెట్లలో ఒకదానిమొత్తం ఆరునంబర్లుతో సరిపోలాయని దీనిమొత్తం విలువ 754.6 మిలియన్‌లు ఉంటుందని లాటరీ నిర్వాహకులే ప్రకటించారు. విజేత ఎవరన్నది మాత్రం కంపెనీ వెల్లడించలేదు. ఈ మొత్తాన్ని విజేతకు విడతలవారీగా అందిస్తారు. తొలుత కొంత చెల్లించి మిగిలినమొత్తం 29 ఏళ్లపాటు దశలవారీగాచెల్లిస్తారు. ఏడాదికి ఐదుశాతం వడ్డీకూడా కలుపుతారు. అందుకు అంగీకరించకపోతే 754.6 మిలియన్ డాలర్లను కాస్తా య407.2 మిలియన్ డాలర్లకు తగ్గించి విజేత చేతికి ఒకేసారి అందిస్తారు. అమెరికా లాటరీ చరిత్రలో ఇది తొమ్మిదో అతిపెద్ద లాటరీ అని నిర్వాహకులు తెలిపారు.

ఇదే లాటరీలో టెక్సాస్‌కు చెందిన వ్యక్తికి రెండుమిలియన్ డాలర్లు, మిచిగాన్ న్యూయార్క్‌లకు చెందిన మరో ఐదుగురికి మిలియనన డాలర్లచొప్పున లాటరీ వచ్చింది. ప్రస్తుతం ఇది 34వ లాటరీకాగా నవంబరునుంచి ది పెరుగుతూ వస్తోందని పవర్‌బాల్ వెల్లడించింది. లాటరీ టికెట్‌దర రెండు డాల్లు గేమ్ ఆడేవారు తెలుపు బంతులకోసం ఒకటినుంచి 69 వరకూ ఐదు సంఖ్యలను ఎంచుకుంటారు. జాక్‌పాట్ గెలవాలంటే మొత్తం ఐదు తెలుపుబంతులు, ఎరుపుంగు పవర్‌బాల్‌ల సంఖ్యతోసరిపోలాలి.

గ్రాండ్‌ప్రైజ్‌కాకుండా సరిపోయే బాల్స్ ఆధారంగా నాన్‌జాక్‌పాట్‌లోను పవర్‌బాల్ బహుమతిని గెలుచుకోవచ్చు. నాలుగు డార్లనుంచి మిలియన్ డాలర్లవరకూ ఈ బహుమతు లుంటాయి. గత ఏడాది నవంబరు ఏడున అత్యధికంగా 2.04 బిలియన్ డాలర్లు బహుమతిని కాలిఫోర్నియా వ్యక్తం గెలిచాడు. ఇప్పటివరకూ పవర్‌బాల్ లాటరీలో ఇదే అత్యధిక మొత్తం.

# చేనేతల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి:

## ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

**మంగళగిరి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశయసాధనకు అనుగుణంగా రాష్ట్రంలోచేనేతల జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృషిచేస్తానని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి స్పష్టంచేశారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఎర్రబాలెం వద్ద గల ఆప్కో డిఎంఓ కార్యాలయం, ఆప్కో



గోదామును బుధవారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గోదాములోని వస్త్ర నిల్వలను పరిశీలించారు. వస్త్రాల నాణ్యతను స్వయంగా పరిశీలించి, ఎళ్ళ తరబడి చీరలు, ఇతర వస్త్రాలు ఎందుకు నిల్ల ఉన్నాయని అధికారులను ప్రశ్నించారు. విలువైన చేనేత వస్త్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని, గోదామును పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం లివరీ గోదామును పరిశీలించి స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిరంజీవి విలేకర్లతో మాట్లాడుతూ చేనేత కళాకారులు నేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి, కార్మికులకు నిరంతర ఉపాధి అందించడమే లక్ష్యంగా ఆప్కో ఆవిర్భవించిందన్నారు. సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో చేనేత కార్మికుల జీవన స్థితిగతులను స్వయంగా చూచి చలించిపోయి చేనేతకు పూర్వవైభవం తీసుకురావాలనే తలంపుతో నేత కార్మికుల సంక్షేమానికి పాటుపడుతునా న్నరని చెప్పారు. దేశంలో ఏప్రభుత్వము చేయని విధంగా నవరత్నాల పథకంలో మిగతా వర్గాల కంటే ఎక్కువగా చేనేత కార్మికులకు అత్యధికంగా నేతన్ననేస్తం పేరిట ప్రతి సంవత్సరం రూ. 24వేలు చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నారని తెలిపారు. సీఎం ఆశయాలకు అనుగుణంగా ఆప్కో ద్వారా చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించడంతోపాటు వారి జీవన స్థితిగతులను మెరుగు పరిచేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. ప్రైవేటు వ్యాపారులకు ధీటుగా ఆప్ కో షోరూంలను అభివృద్ధిచేసి, వినియోగదారులకు నాణ్యమైన, మన్నికతో కూడిన వస్త్రాలను అం దించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆధునికతను అంది పుచ్చుకుంటూ మగ్గంపై నూతన డిజైన్లు ఆవిష్కరించే విధంగా చేనేత కార్మికులకు అవగాహన కల్పిస్తామన్నారు. నేత కళాకారులకు నిరంతర ఉపాది కల్పించేందుకు భారతీయ సంస్కృతిలో భాగమైన చేనేత వస్త్రా లను ప్రతిఒక్కరూ ధరించాలని చైర్మన్ చిరంజీవి విజ్ఞప్తిచేశారు. కార్య క్రమంలో ఆప్కో డిఎంఓ ఉమాశంకరరావు, లివరీ మార్కెటింగ్ ఆపీసర్ నాగేశ్వరరావు, గోదాము ఇన్‌చార్జీ దామర్ల వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# జిఓ నం1 లోకేష్ పాదయాత్రకు అడ్డుకాదు!

## - త్రికోణ రాజకీయ సమరంలో వైఎస్సార్సీదే గెలుపు

## -వైసిపి సోషల్ జస్టిస్ అడ్వైజర్ జూపూడి ప్రభాకర్‌రావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** యువగళం' పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు జీఓ నెం:1 ఏ రకంగానూ అడ్డుకాదని వైసిపి పార్టీకి చెందిన సోషల్ జస్టిస్ అడ్వైజర్ జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు. బుధవారం సాయంత్రం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర ఎవరైనా చేసుకోవచ్చు. కానీ.. జీఓ నెం:1 ప్రకారం బహిరంగ సభలు పెట్టకూడదు. ఈ నియమం ప్రతిపక్షాలకే కాదు తమ అధికార పార్టీకైనా వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఎస్సీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగింది మాత్రం వైసిపి ప్రభుత్వంలోనేనన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో తాను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న సమయంలో కొంతమేర ఎస్సీలకు లబ్ధి చేరూరిందని, అయితే ఒక్కో ప్రభుత్వంలో పాలసీలు ఒకలా ఉంటాయి. అంతేకానీ గత ప్రభుత్వ పాలసీలు ఈ ప్రభుత్వం కొనసాగించాలనే నియమం ఎక్కడా లేదన్నారు. ఎస్సీలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగటానికి సబ్ ప్లాన్‌ను 10 సం॥లు పొడిగించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు.

గత టిడిపి పాలనలో ఎస్సీలకు జరిగిన లబ్ధి నామమాత్రమేనని, వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎస్సీలకు వివిధ రూపాల్లో 18 వేల కోట్ల రూ॥ల లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. రాష్ట్రంలో త్రికోణ రాజకీయ సమరం జరుగుతోందన్నారు. ఇప్పుడు లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నారని, త్వరలో పవన్ వారాహి'తో మరో యాత్ర చేయబోతున్నారని, ఆ తరువాత చంద్రబాబునాయుడు మరో కార్యక్రమంతో ముందుకు రాబోతున్నారన్నారు. ఎవరెన్ని విన్యాసాలు చేసినా జగన్ అనే సింహం సింగిల్‌గానే వస్తుందన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపిలు కలిసి వచ్చినా అంతిమంగా గెలిచి అధికారం చేపట్టబోయేది మాత్రం వైసిపినేనని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు ఎంవిఎస్. మణి, తలారి రాజేంద్ర, ఎస్వీయూ పాలకమండలి సభ్యుడు మల్లారపు మధు, కుమార్, శ్రీనివాసులు, హరి, రాజశేఖర్, నవీన్, ముని, బాల, ప్రమీల, హేమ, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఎడిటర్ ఎబికె ప్రసాద్‌కు రాజారామ్‌మోహన్‌రాయ్ పురస్కారం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి8:** జర్నలిజం రంగంలో అత్యుత్తమమైన సేవలు అందించినందుకు ప్రతిష్ఠాత్మకమైన రాజా రామ మోహన్‌రాయ్ అవార్డుకు డాక్టర్ ఏబికె ప్రసాద్‌ను ఎంపిక చేసినట్లు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఏబికెగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ అన్నే భవానీ కోటేశ్వర ప్రసాద్ పాత్రికేయ రంగంలో 75 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగియున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెలువడిన ప్రధాన పత్రికలకు సంపాదకులుగా పనిచేసిన అరుదైన గౌరవం వీరికి దక్కింది. 2004-09 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షులుగా కూడా ఏబికె పనిచేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలోని కమిటీ ఈ అవా ర్డును ప్రకటించింది. ఫిబ్రవరి 28న డిప్యూటీ స్పీకర్ హాల్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా, రఫీ మార్గ్, ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రధానోత్సవం జరుగుతుంది.

# పర్యాటక శాఖ అభివృద్ధిపై మంత్రి రోజా సమీక్ష

**సచివాలయం. ఫిబ్రవరి 8. ప్రభాతవార్త.** రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధిపై ఆ శాఖ అధికారులతో రాష్ట్ర పరా ్యటక శాఖ మంత్రి ఆర్కే రోజా బుధవారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టు వివరాల స్దితిగతులతో పాటు రాష్ట్రంలో వివిధ అనువైన పర్యాటక అభివృద్ధి స్థలాలపై అధికారులతో చరి ్చంచారు. ప్రస్తుతం జరుగుతున్న పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల టెండర్స్ స్దితిగతులను సమీక్షించారు. ప్రజా ప్రతినిదులు ఇచ్చిన ప్రతిపాదనలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. దర్శనీయ ప్రదేశాల పర్యాటక అభివృద్ధిపై సమీక్షించి దానికి సంబంధించి సమస్య పరిష్కార మార్గాలను సూచించారు. పరా ్యటక అభివృద్ధి ప్రాజెకు ్టల టెండర్స్ స్దితిగతులను సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకం కింద రాష్ట్రం నుండి పంపిన ప్రతిపాదన వివరాలు, అమోదించిన ప్రాజెక్టుల వివరాలపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర నిలిచిన ప్రాజెక్టులను వెంటనే సంబంధించిన అధికారులతో చరి ్చంచి ఆమోదించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి అందర ం కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రజత భార్గవ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కన్నబాబు, పర్యాటక అభివృద్ధి అధారిటి డిపూ ్యటీ సిఈఓ రాముడు, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ గోవిందరావు, భవాని ఐలా ండ్ అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బలరాం రెడ్డి మరియు పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో వ్యవసాయ రంగం

## రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సహకార రంగ స్థలాలు - రైతుకు ఉరితాడు కానున్న వ్యవసాయ మీటర్లు - కృష్ణాపురంలో రైతులతో నారా లోకేష్

**చిత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి



నారా లోకేష్ ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం నారా లోకేష్ చిత్తూరు రూరల్ మండలంలో రైతులతో ముఖా ముః కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నారా లోకేష్ రైతులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో చిత్తూరులోని రెండు సహకార సంస్థలు మూతపడ్డాయని ఆరోపించారు. సిఎంగా చంద్రబాబునాయుడు వున్న సమయంలో చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ జరిగేదని అయితే ఇప్పుడు మూసివేశారన్నారు. అలాగే చిత్తూరు డైరీ సైతం ఇదే పరిస్థితి ఎదుర్కొంటుందన్నారు. చిత్తూరు జిల్లాలో పాడి, చెరకు రైతుల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం వారి లబ్ధి కోసం పలు పథకాలను అమలు చేసిందన్నారు. ప్రస్తుతం మూత పడిన సహకార సంస్థల స్థలాలు విలువైనవి కావడంతో ఆ స్థలాలను సిఎం వైఎస్ జగన్ బినామీలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీలో బైప్రాడక్ట్స్ ఉత్పత్తి చేస్తే లాభాల బాట పడుతుందన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా వ్యవసాయం లాభసాటి కాదనే విషయం తెలుసు అన్నారు. వ్యవసాయ రంగంపై ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలతోనే రైతులకు కొంత లబ్ది జరుగుతుందన్నారు. అయితే ఇక్కడ సిఎం వైఎస్ జగన్ రైతులకు సబ్సిడీలను ఇవ్వకుండా మోసం చేస్తున్నా రన్నారు. అలాగే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రైతులు ఉరి వేసుకొనేలా సిఎం వైఎస్ జగన్ చేస్తున్నాడని ఆరోపించారు. గతంలో ఒక గ్యాస్ సిలెండర్ 250 రూపాయలు వుండేదని ప్రస్తుతం ఒక సిలెండర్ ధర 1,150 రూపాయలకు చేరిందన్నారు. సబ్సిడీలను రద్దు చేస్తే రేపు వ్యవసాయ మీటర్ల పరిస్థితి సైతం ఇలాగే వుంటుందని ఆయన ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జిల్లాకు సాగు, మంచినీరు సరఫరా చేయడానికి పలు ప్రాజెక్టులు మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులు చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి వ్యవసాయం, రైతులు అంటే గిట్టదన్నారు. చంద్రబాబునాయుడు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించి రైతుకు న్యాయం చేశారన్నారు. రైతుకు సబ్సిడీ ఇచ్చే పథకాలకు ప్రస్తుత ప్రభుత్వం పంగనామాలు పెట్టిందన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌ను ఈ ప్రభుత్వం చంపేసిందని, రైతులకు సబ్సిడీలో పరికరాలు అందించడం లేదని ధ్వజమెత్తారు. సిఎం వైఎస్ జగన్ పాదయాత్రలో రైతుల కష్టాలను తెలుసుకొని పరిష్కరించకపోగా ప్రస్తుతం రైతుకు కొత్త కష్టాలు తెచ్చిపెడుతున్నారని ఆరోపించారు. సిఎం వైఎస్ జగన్ పాదయాత్రలో ప్రతి పంటకు గిట్టుబాటు ధర, ప్రతి నియోజకవర్గంలో భూసార పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారని అయితే ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. రైతు ఆత్మహత్యలో రాష్ట్రం దేశంలో మూడవ స్థానంలో వుందన్నారు. సిఎం వైఎస్ జగన్ అనుసరి స్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలతోనే రైతులు ఆత్మహత్య చేసుకొంటున్నారన్నారు. పంటకు గిట్టుబాటు ధర లభించనపుడు ప్రభుత్వం కొంత, ఫ్యాక్టరీలు కొంత ఇచ్చి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. అయితే ప్రస్తుతం ఇటు ప్రభుత్వం, అటు ప్రైవేటు ఫ్యాక్టరీలు ఏ ఒక్కటి రైతులను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బిఎన్. రాజసింహులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తినాని, మాజీ మేయర్ కఠారి హేమలత, జిల్లా దేశం ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, జిల్లా దేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది హస్తం పాలనే - వైఎస్సార్సీ పని అయిపోయింది

## - ఆరు సూత్రాలతో అభివృద్ధి - గెలుపు గుర్రాలకే టిక్కెట్లు: కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మీడియాచైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక ్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నిషార్‌అహమ్మద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పార్టీ పని అయిపోయిందని, రానున్న రోజుల్లో జగన్ జైలుకు పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారన్నారు. జగన్ సర్కార్‌లో రాష్ట్రం అవినీతి, అరాచక, మద్యం, గంజాయి, జూదం, డ్రగ్ ఆంధ్రప్రదేశ్‌గా మారిపోయిందన్నారు. ల్యాండ్, శ్యాండ్, వైన్, బియ్యం, ఎర్రచందనం మాఫియాలు రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చే రోజులు దగ్గరున్నాయన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు అతిత్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావాలని వైసిపిలోని నాయకులు స్వగృహ ప్రవేశం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమం అమలు చేసి దేశాభివృద్ధికి పాటుపడతామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందవన్న విషయం ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేద కుటుంబాలకు నెలకు 6 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. సంజీవని లాంటి ప్రత్యేకహోదా అమలుతో పాటు రాయలసీమకు ఉత్తరాంధ్రకు ప్రత్యేక తరహా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

అభివృద్ధి ప్యాకేజి అమలు చేస్తామన్నారు. వివేకా హత్య కేసులో సూత్ర, పాత్రదారులు ఎవరున్నారన్న విషయం ప్రజలందరికి తెలుసన్నారు. ఈ రోజు వివేకా సిబిఐ కేసును మన రాష్ట్రం నుండి పొరుగు రాష్ట్రానికి తరలించడం వైసిపి ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదన్నారు.

రాబోవు ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్‌చార్జ్ అశ్వర్థ, ముదిగుబ్బ మండల కన్వీనర్ నిషార్‌అహమ్మద్, నాయకులు శ్రీహరిప్రసాద్, రామకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రభాకర్, శివయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 'హత్య'తో ఉలిక్కిపడ్డ 'డోన్'

## దారుణహత్యకు గురైన కొచ్చెర్వు లద్దగిరి శ్రీను

## స్కూటర్‌పై వెళుతుండగా దారి కాచి హత్య - చిగురమాను సమీపంలో దారుణ ఘటన - పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

**డోన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ాదాపు కొన్ని నెలల తరబడి రక్తపు మరకల మాటలుకూడా వినపడని డోన్ మండలం బుదవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. డోన్-ప్యాపిలి మండలాల సరిహద్దు ప్రాంతంలోని చిగురమాను-బావిపల్లి గ్రామాలమధ్యన దారుణ హత్య జరిగిందన్న వార్త డోన్, ప్యాపిలి ప్రాంతాల్లో క్షణాల్లో దావానలంలా వ్యాపించింది. రెండు మండలాల్లోనూ లద్దగిరి శ్రీనుగా పేరుగాంచిన డోన్ మండలం కొచ్చెర్వు గ్రామానికి చెందిన శ్రీనివాసులు (50) దారుణహత్యకు గురయ్యారు. స్కూటర్‌పై వెల్తున్న శ్రీనివాసులును ప్రత్యరు ్థలు దారికాచి వెంబడించి పిడి బాకులతో పొడిచి అత్యంత దారుణంగా హత్యచేసారు. కత్తులు, పిడిబాకులతో పొడవడంతో తీవ్రంగా గాయపడ్డ శ్రీను స్కూటర్‌కు ఆనుకునే రోడ్డుపైనే ప్రాణాలను వదిలారు. కొచ్చెర్వు శ్రీనును హత్యచేసారన్న విషయం తెలిసిన వెంటనే సమీప గ్రామాల ప్రజలు ఘటనా స్థలానికి పెద్దఎత్తున తరలివచ్చారు. కొచ్చెర్వు నుంచి కుటుంబసభ్యులు, పోలీసులు సైతం తరలివచ్చి డోన్ ప్రభుత్వ వైద్యశాలకు పోస్ట్ మార్టం నిమిత్తం తీసుకవచ్చారు. లద్దగిరి శ్రీను గత మూడు దశాబ్దాలుగా మైనింగ్ వ్యాపారం ఈ ప్రాంతంలో చేస్తుంటారు. మొదటినుంచికూడా హతుడు శ్రీను కోట్ల కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండేవాడు. హుటాహుటీన వచ్చిన కోట్ల సుజాతమ్మ: తమ కుటుంబానికి గత కొన్నేళ్లుగా సన్నిహితంగా ఉన్న శ్రీను హత్యకు గురయ్యాడన్న విషయం తెలిసిన వెంటనే మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ హుటాహుటీన డోన్‌వచ్చారు. వైద్యశాలలోని శ్రీను మృతదేహాన్ని పరిశీలించి



కుటుంబసభ్యులను పరామర్శించి భార్య, కుమారుడికి ధైర్యం చెప్పారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ఎవరికైనా ఏదైనా కక్షలు, మనస్పర్థలు ఉంటే సామరస్య పూర్వకంగా మాట్లాడుకుని పరిష్కరించుకోవాలే తప్ప చంపుకోవడం అన్నది అనాగరికమన్నారు. డోన్ ప్రాంతం కక్షలు వీడి ప్రశాంతంగా ఉందని మళ్ళీ కక్షల, కుంపటిని రాజేయాలనుకోవడం మంచి పద్దతి కాదన్నారు. పోలీసులు తొందరలోనే హంతకులెవరో తేల్చి శిక్ష పడేట్టు చూడాలని ఆమె డిమాండ్‌చేసారు. సుజాతమ్మ వెంట డోన్ టిడిపి ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి, ఓబులాపురం శేషిరెడ్డి, ఓంప్రకాష్, ఖాజా తదితరులు ఉన్నారు. ఫిర్యాదులే ప్రాణం తీసాయా? ఇదిలావుండగా మైనింగ వ్యాపారం చేసే శ్రీనుకు ఇతర మైనింగ్ వ్యాపారులతోనూ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతోనూ మనస్పర్ధలు ఉండేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతూన్నాయి. ఇందుకు గల కారణం ఈ ప్రాంతంలోని మైనింగ్ వ్యాపారులపైనే కాకుండా ఇతర ప్రభుత్వ శాఖల అధికారులపైకూడా తరచుగా హతుడు శ్రీను ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసేవాడని తెలుస్తోంది. దీంతో పోలీసులు ఈ కోణంలో ధర్యాప్తు చేస్తున్నారు.

ఎవరిపైన అయినా ఫిర్యాదు చేయడంతో వారు తీవ్రంగా శ్రీనువల్ల నష్టపోయి ఈ దారుణానికి ఏమైనా ఒడిగట్టారా అన్న కోణంలో కూడా పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

ఏది ఏమైనా హత్య అన్న పదం వినపడకుండా ఉన్న డోన్ ప్రాంతంలో ఈ దారుణహత్య ఘటన ప్రజలందరికి ఒక్కసారిగా ఉలిక్కిపడేట్టు చేసింది.

## స్నేహితున్నే కేసులో ఇరికించా.. నువ్వెంత..!

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

ప్రియురాలి మోజులో పడి భార్య అడ్డునే తొలగిస్తానని ఓ భర్త బెదిరింపులకు పాల్పడుతున్నాడు. తన ఇష్టం వచ్చినట్టు నడుచుకొంటానని, విడాకులు ఇవ్వకపోతే అడ్డుతొలగిస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. చిన్ననాటి స్నేహితుడు అందులోనూ పోలీసునే విడిచిపెట్టలేదు. నువ్వెంతని భార్యను వేధించడంతో బాధితురాలు పోలీస్ కమిషనర్ శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి. ఎన్ఏడీ కొత్తరోడ్డుకి చెందిన గుండేటి అన్నా కుమారికి సౌత్ సెంట్రల్ రోడ్, భీమ్‌నగర్‌కు చెందిన గుండేటి సుదర్శన్‌రావుతో 2003లో వివాహం జరిగింది. కొన్నాళ్ళకి వారికి ఒక పాప, ఒక బాబు కలిగారు. సుదర్శన్‌రావు ఉద్యోగ రీత్యా 2007 లో దుబాయ్ వెళ్లాడు. ఆరు మాసాలకొకసారి సుదర్శన్ విశాఖ వచ్చి కొన్ని రోజులు కుటుంబంతో గడిపి తిరిగి దుబాయ వెళ్లేవాడు. మూడేళ్ళ క్రితం శాస్వతంగా విశాఖ వచ్చేశాడు. ఇదిలా ఉండగా సుదర్శన్ తరచూ ఓ మహిళతో ఎక్కువ సేపు ఫోన్ మాట్లాడుతున్నట్టు భార్య అన్నాకుమారి గుర్తించి భర్తను నిలదీసింది. ఓ కేసులో విషయంలో సహాయం చేయడానికి భీమిలి మండలం, అవనాంకు చెందిన కొయ్యా పద్మావతి అనే మహిళతో ఫోన్లో మాట్లాడుతున్నట్టు భార్యను నమ్మించడానికి ప్రయత్నించాడు. భర్త సుదర్శన్ మాటలను విశ్వసించని భార్య అన్నాకుమారి వాట్సప్ సందేశాలను పరిశీలించింది. చాటింగ్‌లో అసభ్యకరమైన సందేశాలను గుర్తించింది. అంతేకాకుండా పద్మావతితో తనభర్త అక్రమ సంభంధం పెట్టుకొన్నట్టు గుర్తించింది. భర్త వ్యవహారం బయటపడడంతో నిలదీసింది. అప్పటి నుండి సుదర్శన్ భార్యను వేధించడం మొదలు పెట్టాడు. తాను ఇష్టం వచ్చినట్టు నడుచుకొంటానని, అడ్డొస్తే అంతు చూస్తానని భార్యను బెదిరించాడు. విడాకులు ఇవ్వకుంటే తన పిల్లలను పట్టించుకోనని బెదిరింపులకు దిగాడు. తన స్నేహితుడు పాలిక అప్పలరాజు(పోలీస్ రాజు)నే విడిచి పెట్టలేదని, పథకం ప్రకారం కేసులో ఇరికించి జైలు పంపించానని, విడాకులు ఇవ్వకపోతే ఇబ్బందులు తప్పవంటూ బెదిరిస్తూ వచ్చాడు. దీంతో భర్త వేధింపులు, బెదిరింపులను తాళలేక భార్య అన్నాకుమారి ఈ నెల 6న దిశ పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్‌కు కూడా వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేసింది. భర్త సుదర్శన్ అతని ప్రియురాలు పద్మావతి వలన తనకు, తన పిల్లలకు ప్రాణహాని ఉందని కావున దర్యాప్తు చేయించి న్యాయం చేయాలని వేడుకుంటుంది.

## సిఎంకు రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం విన్నపాలు

విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట ్ట గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం విన్నపాలు విన్నవించుకొన్నది. అందలి సారాంశం ఏమనగా చాలా మంది ఉద్యోగులకు ఇప్పటికి జీతాలు పడక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా రెండున్నర సంవత ్సరాల నుండి 15వేల జీతంతో కుటుంబం గడపలేక వీఆర్వోలు చాలా ఆందోళన చెందుతున్నామని తెలిపారు. ప్రొబెషన్ డిక్లేర్ చేస్తే 30వేల జీతం వస్తుందని ఆశపడుతున్న వారందరికి అధికారులు సహకరించడంలేదని విన్నవించుకున్నారు. సిఎం స్వయముగా పరిశీలించి, పరిస్థితి చేయిజారక మునుపే గ్రేడ్-2 వీఆర్వోల ప్రొబేషన్ డిక్లేర్ చేసి, పేస్కేల్ అమలు అయ్యే చూస్తానన్నారు.

## అన్నదమ్ముల గొడవ కేసు విషయంలో లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన కొండపి ఎస్సై

**కొండపి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అన్నదమ్ములు గొడవపడిన కేసు విషయంలో కొండపి ఎస్సై కే.రామకృష్ణ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. గుంటూరు, ప్రకాశం జిల్లా ఇంఛార్జీ ఏసీబీ డీఎస్పీ టీవీవీ ప్రతాప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కొండపి పంచాయతీలోని కట్టవారిపాలెం గ్రామానికి చెందిన అంగలకుర్తి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి అన్నదమ్ముల భూ వివాదంలో ఓ మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆ కేసు విషయంలో బెయిల్ ఇప్పించేందుకు మరియు కొండపికి చెందిన యనమద్దెన మల్లిఖార్జున ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయకుండా ఆపివేసేందుకు గాను వెంకటేశ్వర్లు నుంచి రూ. 20వేలు లంచం అడిగాడని ఆయన తెలిపారు. ఆ మేరకు వెంకటేశ్వర్లు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఏసీబీ అధికారులు అందించిన రూ. 20వేల నగదును కొండపి పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్ కోటేశ్వరరావుకు ఇవ్వగా అతను రూ. 20వేలు తీసుకుని ఎస్సై రామకృష్ణకు అందజేశారు. అక్కడే కాపు కాసి ఉన్న ఏసీబీ అధికారి తన సిబ్బందితో వలపన్ని పట్టుకున్నారు. ఎస్సై వద్ద ఉన్న రూ. 20వేలు నగదు స్వాధీనం చేసుకుని కానిస్టేబుల్‌ను, ఎస్సైను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయమై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి గురువారం నెల్లూరు కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలియజేశారు. ఈ సంఘటనలో ఏసీబీ సీఐలు టీవీవీ శ్రీనివాసరావు, శేషు, అపర్ణ, మరో ఇద్దరు సీఐలు, ఎస్సై ప్రసాద్, షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 9 ఫిబ్రవరి 2023



## తిరుమల శ్రీవారి సేవలో కుటుంబ సమేతంగా కాయల వెంకటరెడ్డి, సూరారెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనము లో బుధవారం ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి , కెవిఆర్ ఏస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి లు కుటుంబ సమేతంగా తిరుమలలో వేకువ జామున ప్రోటోకాల్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ పరమపవిత్రమైన తిరుమల గోవింద నామస్మరణ తో తిరుమల క్షేత్రం మారుమ్రోగింది. తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శనము కొరకు సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుండటం చాలా ఆనందనీయం అని తెలిపారు.

# ఇక జగన్ పల్లె యాత్ర

### -ఆన్ ద స్పాట్‌లో సమస్యల పరిష్కారం-ప్రతీ మండలంలో 2 లేదా 3 గ్రామాలకు ఏప్రిల్ నుంచి శ్రీకారం



విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏప్రిల్ నెల నుంచి సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.ఎక్కడిక్కడ ప్రజాసమస్యలు పరిష్కారా కార్యక్రమాన్ని స్వయంగా నిర్వహించనున్నారు. ఏప్రిల్ నుంచి బస్సు యాత్ర ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇకపై పూర్తి స్థాయిలో జనంలో గడపనున్నారు. పల్లె ప్రజల్ని దృష్టిలో ఉంచుకుని పల్లెయాత్ర చేపట్టనున్నారు. ఏప్రిల్ నుంచి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. 2024లో అసెంబ్లీ ఎన్నికలున్నాయి. ఓ వైపు ప్రధాన ప్రతిపక్షం తరపున నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర ప్రారంభించారు. మరోవైపు జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభం కానుంది. ఎన్నికలకు ఇంకా కేవలం ఏడాది సమయమే ఉండటంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కొత్త యాత్ర ప్రారంభిస్తున్నారు. ఇది బస్సు ద్వారా సాగే పల్లెయాత్ర ఇందులో భాగంగా మండలంలో 2-3 పల్లెల్ని ఎంచుకుని అక్కడే ప్రజలతో ముఖాముఖి అవుతారు. ప్రజా సమస్యల్ని తెలుసుకుని అక్కడికక్కడే పరిస్కరిస్తారు. మరోవైపు అక్కడే ప్రజలతోనే పల్లె నిద్ర చేయనున్నారు. ఎన్నికలకు దాదాపు ఏడాది సమయమే ఉండటంతో అన్ని పార్టీలు సిద్ధమౌతున్నాయి. గెలుపు కోసం వ్యూహం సిద్ధం చేసుకుంటున్నాయి. తగిన సమయంలో చంద్రబాబు కూడా బస్సు యాత్ర చేపట్టాలని ఆలోచిస్తున్నారు. ప్రతి మండలంలో 2-3 పల్లెల్లో పల్లె నిద్ర చేసేవిధంగా వైసీపీ నేతలు ప్లాన్ చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి విస్తృతమైన ప్రచారం కల్పించాలనేది వైసీపీ ఆలోచనగా ఉంది. నిజానికి గత ఏడాదే వైఎస్ జగన్ ఈ యాత్ర చేపట్టాల్సి ఉంది. అయితే ఎన్నికల ముందు నిర్వహించడం ద్వారా ప్రచారం ముమ్మరం చేయాలనేది ప్రధాన ఆలోచనగా ఉంది.

# పారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి అమర్నాథ్ భేటీ

### -గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానం -సిఎం జగన్మోహన్‌రెడ్డి తరుపున ఆహ్వానించిన మంత్రి అమర్నాథ్







విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

విశాఖలో వచ్చే నెల మూడు, నాలుగు తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు హాజరయ్యేందుకు వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి పారిశ్రామిక ప్రముఖులు ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసారన్నారు. మరింతమంది పారిశ్రామిక దిగ్గజాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరుపున రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడఅమర్నాథ్ ఆహ్వానాలు అందచేస్తున్నారు. ఇందులో భాగంగా రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని మంత్రి అమర్నాథ్ బుధవారం స్వయంగా కలుసుకుని గ్లోబాల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు. అధేవిధంగా టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ ను మహీంధ్ర గ్రూప్‌చైర్మన్ ఆనంద్ మహీంద్రాను మంత్రి అమర్నాథ్ కలుసుకుని ఆహ్వాన పత్రాలు అందచేసారు.



## రాజధానుల వివాదం కోర్టు విచారణలో ఉంది

### -ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ లో మూడు రాజధానుల ఏర్పాటుపై తలెత్తిన వివాదం ప్రస్తుతం కోర్టు విచారణలో ఉందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ తెలిపారు. రాజధానిపై నిర్ణయం తీసుకునే అధికారంఆయా రాష్ట్రాలకే ఉంటుందని గతంలో కేంద్ర ప్రభుత్వం విస్పష్టంగా మూడు రాజధానులు ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకొట్టివేస్తూ ఇచ్చిన తీర్పు నేపథ్యంలో దీనిపై కేంద్ర ప్రబుత్వం వైఖరి ఏమిటి అని వైఎస్సార్సీపీ సభ్యులు బుధవారం రాజ్యసభ లో అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ అంశం ప్రస్తుతం కోర్టు విచారణలో ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 5, 6, కు అనుగుణంగా నూతన రాజధాని ఏర్పాటుకు ఉన్న ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నివేదికను తదుపరి చర్యల కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిందని మంత్రి పేర్కొన్నారు. ఈమేరకు అమరావతిని రాష్ట్ర రాజధాని నగరంగా ప్రకటిస్తూ 2015ఏప్రిల్ 23న రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. తదనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీసీఆర్‌డీఏ చట్టం , 2020ని రద్దు చేసింది. శాసన రాజధానిగా అమరావతి, కార్యనిర్వాహక రాజధానిగా విశాఖపట్నం, న్యాయ రాజధానిగా కర్నూలు నగరాలను ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సంఘటిత అభివృద్ధి చట్టం 2020 మిగతా9లో

## స్నేహితుడ్నే కేసులో ఇరికించా నువ్వెంత..!

6లో

ప్రియురాలి మోజులో పడి భార్యను వేధిస్తున్న భర్త -అడ్డుతొలగిస్తానంటూ బెదిరింపులు -బాధితురాలు నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు



# విశాఖ ఎంపీ రేసులో వాసుపల్లి గణేష్‌కుమార్

### -బీసీ అభ్యర్థిత్వానికే సీఎం మొగ్గు -తూర్పు నుంచి ఎంవివి సత్యనారాయణ పోటీ -అక్కరమాని ఎమ్మెల్సీ

### -పరిపాలనా రాజధాని విశాఖలో -గెలుపుపై ఇప్పటి నుంచే వైఎస్ఆర్‌సీపీ దృష్టి

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త







అధికార వైఎస్ఆర్‌సీపీ ఇప్పటినుంచే ఎన్నికలకు సన్నద్ధమవుతోంది ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. కొన్ని చోట్ల అభ్యర్థులను మార్చడానికి, ఆయా స్థానాల్లో కొత్తవారిని నిలబెట్టడానికి వ్యూహాలు రచిస్తోంది. 2019ఎన్నికల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలో విశాఖపట్నం, అనకాపల్లి, అరకు పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్న పార్టీ సిటీలోని నాలుగు అసెంబ్లీ స్థానాలను కోల్పోయింది. మారుతున్న పరిస్థితులను విశ్లేసించుకుని ఈసారి ఏ స్థానాల్లో ఎవరిని పోటీకి నిలపాలనే విషయంపై ఒక అంచనాకు వస్తున్నారు. పార్టీ పెద్దలు ముఖ్యంగా విశాఖపట్నం లోక్‌సభ స్థానానికి బలమైన అభ్యర్థి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెదుకుతున్నారు. గత ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో గెలిచిన ప్రస్తుత ఎంపి ఎం వి వి సత్యనారాయణ ఈదఫా అసెంబ్లీకి వెళ్ళాలనే నిర్ణయానికి రావడంతో ఆ స్థానంలో గట్టి అభ్యర్థిని రంగంలోకి దించాలని చూస్తున్నారు. విశాఖపట్నం లోక్‌సభ నుంచి పోటీ చేయాలని రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి భావించినప్పటికీ మారిన సమీకరణల నేపథ్యంలో ఆ ప్రతిపాదన పక్కకు వెళ్ళినట్టేనని పార్టీ వర్గాలు అంటున్నాయి. బీసీలను ఆకర్షించడం ద్వారా మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్న జగన్మోహన్‌రెడ్డి విశాఖలో లోక్ సభకు కూడా బీసీ అభ్యర్థిని నిలబెట్టాలని తుది నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం అందులో భాగంగానే దక్షిణ మిగతా9లో

## క్రికెట్ టీమ్‌లో సభ్యురాలిగా విశాఖకు చెందిన షబ్నంను అభినందించిన వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ప్రపంచ మహిళా వరల్డ్ కప్‌లో విజయం సాధించి క్రికెట్ టీమ్‌లో సభ్యురాలుగా విశాఖ పట్నంకు చెందిన షబ్నంని టీటీడీ చైర్మన్, విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఇంచార్జి వై.వి.సుబ్బారెడ్డి విశాఖపట్నం ఉత్తరం నియోకవర్గం రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు కోస్తా ఆంధ్ర మైనార్టీ విభాగ అధ్యక్షులు ఐ.హెచ్ ఫరూక్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతాంరాజు సుధాకర్, 53వ వార్డు కార్పొరేషన్ బార్కత్ అలి తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్‌సీపీ పెందుర్తికి చెందిన శరగడం చిన్న అప్పలనాయుడుపై వేటు



విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గానికి చెందిన శరగడం చిన్న అప్పలనాయుడుని పార్టీ నుంచి సస్పెండ్ చేయడమైనది అని, ఆయన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు వచ్చిన ఫిర్యాదులు నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ సిఫార్సుల మేరకు పార్టీ అధ్యక్షులు వారు ఈ నిర్ణయం తీసుకోవడమైనదని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.

## రాజ్యసభ అధ్యక్ష పీఠంపై ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

రాజ్యసభ ప్యానల్ వైస్ చైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి సభా కార్యకలాపాలను సజావుగా నడిపించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చలో పలువురు ఎంపీలకు మాట్లాడే అవకాశం కల్పించారు అంతకు ముందు గత ఏడాది ఆగస్టు లో జరిగిన వర్షాకాల సమావేశాల్లో విజయసాయిరెడ్డి మొట్టమొదటి సారిగా అధ్యక్ష పీఠంపై కూర్చునే అవకాశం దక్కించుకున్నారు.

# మేమంతా జగన్ వెంటే

### యాతల్లో విద్యావంతులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

### -ఉత్తరాంధ్ర యాత సంక్షేమ సంస్కృతిక సేవా సంఘం అధ్యక్షులు పిల్లి నూకరాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

యాతల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పక్షానే తామంతా నిలుస్తామని ఉత్తరాంధ్ర యాత సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షులు పిల్లి నూకరాజు అన్నారు. యాత పక్షపాతిగా నిలుస్తున్న జగన్మోహన్‌రెడ్డి రుణం తీర్చుకునేందుకు కల్లుగీత వృత్తిదారుల అంతా ఐక్యంగా ఆయన గెలుపు కోసం పనిచేస్తామని చెప్పారు. నిజంగా భారత దేశంలోనే ఒక విజన్ ఉన్న నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనని నూకరాజు పేర్కొన్నారు. తాను ఏ సమస్య పరిష్కారం కోసమైనా వెళ్లిన ఆ సమస్య ను పరిష్కరించేందుకు వెంటనే స్పందించినటువంటి ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. గీత వృత్తిదారుల విషయంలో స్పందిస్తున్న తీరు వారి సంక్షేమానికి చేస్తున్న కృషి ఎనలేనిదని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా 2024ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యతను కల్లుగీత వృత్తిదారులైన యాతలంతా తమ భుజస్కంధాలపై వేసుకుంటామని చెప్పారు. కార్యకర్తలు కూడా కల్లుగీత వృత్తిదారులంతా జగన్మోహన్‌రెడ్డి పట్ల సానుకూలంగా ఉండాలని, ఆయన గెలుపుకు కృషి చేయాలని ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నిజంగానే ఇప్పటి వరకు భారతదేశంలోనే యాతలకు ఇంత గొప్పగా మేలు చేసినటువంటి వ్యక్తి ఎవరూ లేరని కేవలం జగన్మోహన్‌రెడ్డి అని ఆపని మిగతా9లో

### సీఎం జగన్ వినూత్న విధాన నిర్ణయాల ద్వారా

# విద్యావ్యవస్థ రూపాంతరం

### -మీడియా సమావేశంలో కె కె రాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వినూత్న విధాన నిర్ణయాల ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ రూపాంతరం చెందిందని, విద్యా రంగంలో దాని పనితీరు పరంగా 2021లో రాష్ట్ర దేశంలో 7వ స్థానానికి చేరుకుందని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగంలో పెట్టుబడులు పెట్టినట్లు భారతదేశంలో మరే రాష్ట్రం కూడా పెట్టుబడి పెట్టలేదు. ఫిబ్రవరి 7, 2022 శనివారం కృష్ణా , ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పాఠశాలలను సందర్శించిన సందర్భంగా మిగతా9లో

## ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం : నాగిరెడ్డి





9లో

## శ్రీగౌరీ పరమేశ్వరుల గోడపత్రిక ఆవిష్కరణ

కశింకోట,జనవరి 8, ప్రభాతవార్త



ఈ నెల 11న శనివారం జరగబోవు శ్రీగౌరీపరమేశ్వరుల మహోత్సవ గోడపత్రికను బుధవారం మిందిలోని మంత్రి గుడివాడ స్వగృహంలో రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సతీమణి గుడివాడ హిమగౌరి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వేగి గోపికృష్ణ.పెంటకోట రాము,వేగి దొరబాబు,ఆడారి నర్సింగరావు,దాడి నాగరాజు,పెంటకోట తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్‌ను అడ్డుకున్న ఆరోగ్యశ్రీ.. కార్డులో అక్షర తప్పు

### ఐదురోజులుగా నరకం చూస్తున్న కొండారెడ్డి మహిళ

చింతూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఆరోగ్యశ్రీలోని అక్షర తప్పు సుబ్రూ లచ్చుమ్మ అనే కొండారెడ్డి మహిళ ఆపరేషన్ ఆగిపోవటమేగాక ,గత ఐదురోజులుగా ఆ మహిళ ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్న ఘటన ఇది.వరరామచంద్రాపురం మండలం కుందులూరు పంచాయితీ పరిధిలోని గుల్లేటివాడ అనె కుగ్రామానికి చెందిన లచ్చుమ్మ 2వ తేదిన తన ఇంటివద్ద ప్రమాదవశత్తు జారిపడటంతో ఆమె ఎడవచెయ్యి మోచేతి వద్ద విరిగింది.ఆసుపత్రికి వెళ్ళగా ఆమెకు ఆపరేషన్ చేయాలని,అందుకోసం ఎముల డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.దాంతో అక్షరం ముక్కరాని ఆ మహిళ అతికష్టం మీద నోప్పిని భరిస్తూనే భద్రాచలంలోని ఒక ప్రముఖ ఎముకల డాక్టర్ వద్దకు చేరింది.ఆమెను పరీక్షించిన డాక్టర్లు ఆరోగ్య శ్రీ క్రింద ఆపరేషన్ చేయటానికి ఈనెల 3వ తేదిన యుహెచ్ఐడి 10030480914 అనే నెబర్‌ను సైతం ఆన్‌లైన్ చేశారు.ఆమెను దురదృష్టం వెంటాడటంతో ఆపరేషన్ ఆగిపోయింది.ఎలా అంటె ఆమె ఆధార్‌కార్డులో సుబ్రు లచ్చుమ్మ భర్త రామిరెడ్డి అని ఉండగా ఆరోగ్యశ్రీకార్డులో లచ్చయ్య భర్త రామిరెడ్డి అని ఉంది.దాంతో ఆసుపత్రి వర్గాలు అది సరిచేయించు కొని రావాలని సూచించగా బుధవారం చింతూరులో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని కలవాలని వచ్చిన ఆమె ప్రభాతవార్త కంటపడింది.దాంతో ఆసుపత్రి వర్గాలను సంప్రదిస్తె రెవెన్యూ అధికారులు వ్రాసి ఇస్తె ఆపరేషన్ చేయటానికి అవకాశం ఉందని తెలిపారు.అయితె లచ్చుమ్మ భర్త సైతం ఇటీవలె మృతిచెందాడు.ఆమె నివశించే గ్రామం అత్యంత మారుమూల కొండారెడ్ల గ్రామం.గతంలో ఈ ప్రాంతం భద్రాచలం ఐటిడిఎ పరిధిలో ఉండగా కొండారెడ్లకు ఎటువంటి సమస్య వచ్చినా వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పిటిజి అధికారి ఉండేవాడు. ఇప్పుడు ఐటిడి చింతూరు వచ్చి దగ్గరైతె అధికారి లేక సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే లా ఉన్నాయి.కావున ఆ మహిళకు ఆపరేషన్ జరగాలంటె సంభంధిత అధికారులు స్పందించి మానవతా దృక్పదంతో ఆమె సమస్యను పరిష్కరించి ఆమెకు ఆపరేషన్ చేయించాలని కోరుకుంటూ ప్రభాతవార్త చింతూరు నుంచి ఈ కథనం.

## విజన్ ఐ క్లినిక్ కేంద్రం వద్ద శంకర్ ఫౌండేషన్ కంటి పరీక్షలు

మాకవరపాలెం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



శంకర్ ఫౌండేషన్ కంటి అసుపత్రి జిల్లా అంధత్వ నివారణ సంస్ద సంయుక్త అధ్వర్యంలో మాకవరపాలెంవిజన్ ఐక్లినిక్ అప్టికల్(కం టిపరీక్షాకేంద్రం) అవరణలో వైఎస్‌అర్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు.ఈమేరకు బుదవారం మండల కేంద్రం మాకవరపాలెం యూనియ బ్యాంక్ సమీపంలో ఉన్న విజన్ ఐ క్లినిక్ అప్టికల్ సీనియర్ అప్టొమె ట్రిస్ట్ పి.గౌరీ సహకా రంతో ఉచిత కంటి పరీక్షా శిభిరం ఏర్పాటు చేసారు. కంటిపరీక్షా శిభిరానికి మాకవరపాలెంతో పాటు మండలంలో పలు గ్రామాలు నుంచి అధిక సంఖ్యలో రోగులు హాజరయ్యి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్బంగా శంకర్ ఫౌండేషన్ కంటి అసుపత్రి కో-అర్డినేటర్ వై.పైడిరాజు మాట్లాడుతూ ఈరోజు ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షా శిభిరానికి 120మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా వీరిలో45మందికి అపరేషన్ అవసరం ఉంటుందని వైధ్యులు ధృకరించడం జరిగిందన్నారు. అపరేషన్ అవసరమైన 45మంది రోగులను శంకర్ ఫౌండేషన్ అసుపత్రి ప్రత్యేక వాహనంలో తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. వీరికి విశాఖపట్నంలోని శంకర్ ఫౌదేషన్ అసుపతిలో ఉచిత కంటి శస్త్రచికిత్సలు (అపరేషన్లు) నిర్వహించి మరలా వారి ఇంటికి సురక్షితంగా తీసుకురావడం జరుగుతుందన పైడిపాజు తెలిపారు. కంటి వైద్యనిపుణులు అర్.సురేష్ శంకర్ ఫౌండేషన్ అసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాల భూమిపూజ

మాకవరపాలెం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ః

మెడికల్ కళాశాల నిర్మాణం శరవేగంగా జరుగుతున్న తరుణంలో ఈరోజు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ చేతులమీదగా కాంక్రీట్ పనులు ప్రారంభించారు. ఈమేరకు బుదవారం మండలంలోని బీమబోయినపాలెం సమీపంలో 500కోట్ల వ్యయంతో శరవేగంగా నిర్మాణం జరుగుతున్న మెడికల్ కళాశాలలో కాంక్రీట్ పనులు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ మాకవరపాలెంలో మెడికల్ కళాశాల మంజూరుచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మరోసారి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి కళాశాలలు ఏర్పాటు వలన ప్రజలు ఆరోగ్యపరంగా అత్యవసర సేవలు కార్పొరేట్ స్థాయిలో అందబాటులోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ మండల వైస్సార్‌పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు వైసిపినాయకులు గొంతిన హరిబాబు రుత్తల సర్వం వైస్.ఎంపిపి టి.రాజారావు పెట్లఖనదాలు పలువురు ఎంపీటిసిలకు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మాట్లాడుతున్న ఆర్డీఓ జయరాం

### ఖాళీ ప్రదేశాల్లో రూ.5 కోట్లతో మెయిన్‌రోడ్ విస్తరణ చేస్తాం

### -అందరూ సహకరించండి : ఆర్డీఓ జయరాం

పాయకరావుపేట. ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



పాయకరావుపేట మెయిన్‌రోడ్ విస్తరణకు వ్యాపారులు అందరూ సహకరించాలని ఆర్డీఓజయరాం కోరారు. ప్రభుత్వఆదేశాలమేరకు మెయిన్‌రోడ్ విస్తరణలో భాగంగా బుధవారంఆర్డీఓ జయరాం గౌతమ్ జంక్షన్‌వద్ద ఆక్రమణలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మెయిన్‌రోడ్ రెండు కిలోమీటర్ల మేర విస్తరణకు రూ5కోట్లుమంజూరయ్యాయని అన్నారు. తొలిదశలో మెయిన్‌రోడ్ ఎక్కడ ఖాళీఉందో అక్కడ మెయిన్‌రోడ్‌విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని దీనికి సంచార బల్ల వ్యాపారులు సహకరించాలనికోరారు. వాస్తవానికి మెయిన్‌రోడ్ ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి అండర్‌గ్రౌండ్‌డ్రైనేజ్ డివైడర్లు సెంట్రల్ లైటింగ్‌తో రోడ్డువిస్తరణ పనులు చేపట్టేందుకు గత తొమ్మిదేళ్లుగాప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే రోడ్ మార్జిన్ చిరువ్యాపారులు కోర్టును ఆశ్రయించడంతోకోర్టువారికి ప్రత్యామ్నాయం చూపి మెయిన్‌రోడ్ విస్తరణ పనులు చేపట్టాలని సూచించింది. ఈ నేపథ్యంలో మెయిన్‌రోడ్ ఆక్రమణదారులను తొలగించే అధికారం అధికారులకు ఉన్నా ఎందుకు అడుగులు వేయడంలేదో ఎవరికీ అర్థంకావడం లేదు.ఇప్పుడు సడన్‌గా ఆర్డీఓ వచ్చి ఎక్కడ ఖాళీలుంటే అక్కడ రోడ్డు వేసేస్తాం అనిచెప్పడం విడ్డూరంగా ఉంది. అందం వందలాది ఆక్రమిత మెయిన్‌రోడ్ అవసరమైనంత అభివృద్ధి చెందలేదని పలువురు ఆరోపిస్తున్నారు. మెయిన్‌రోడ్ విస్తరణకు అడ్డంకిగా ఉన్న వాటిని సరిచేయకుండా మెయిన్‌రోడ్ వేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. లేకపోతే ప్రస్తుతంఉన్న మెయిన్‌రోడ్ పూర్తిగా పాడైపోయింది. ఈఆరోడ్డుపై ప్రయాణికులు, ద్విచక్రవాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. మెయిన్‌రోడ్ విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని పలువురు కోరుతున్నారు. మెయిన్‌రోడ్ విస్తరణ ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## చిల్లర వర్తక సంఘానికి అండగా తోట నగేష్

పాయకరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సుమారు పదేళ్లనుండి రోడ్డుమార్జిన్ చిరువ్యాపారుల సంక్షేమ సంఘానికి మాజీఛైర్మన్ టీడీపీ నేత తోట నగేష్ అండగా నిలుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో అప్పటి ఎమ్మెల్యే వంగలపూడి అనిత రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి మెయిన్‌రోడ్ వేసేందుకు సిద్ధపడి మెయిన్‌రోడ్ విస్తరణ పనులుకూడా ప్రారంభించారు. దీంతో దిక్కుతోచని స్థితిలోరోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు చేసుకుని జీవనం సాగిస్తున్న వ్యాపారులు తమదుకాణాలుపోతే బ్రతుకుతెరువు ఎలాఅని అప్పట్లో వంగలపూడిఅనిత మరికొంతమంది నాయకులను ప్రశ్నించారు. అయితే ఎవ్వరినుండి సహాయసహకారాలు లేకపోవడంతో అప్పట్లోనే టిడిపిఇంచుంటున్న తోటనగేష్‌ను చిరువ్యాపారుల సంఘం నాయకులు ఆశ్రయించారు. అయితేఅప్పట్లో చిరువ్యాపారులకు న్యాయం చేసి మెయిన్‌రోడ్ విస్తరణ పనులు చేపట్టాలనిఅప్పటి ఎమ్మెల్యే అనితతో నగేష్ మాట్లాడినప్పటికీ అనుకున్న రీతిలో ఆమెనుండి స్పందనలేకపోవడంతో నగేష్ సలహాతో చిరువ్యాపారులు సంక్షేమసంఘం కోర్టును ఆశ్రయించారు.కోర్టు చిల్లరవర్తకుల మద్దతుగా స్టేవిధించింది. దీంతో మెయిన్‌రోడ్ విస్తరణ పనులు ఆగి పోయాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చిల్లరవర్తక సంఘానికి ఇచ్చిన స్టేపోకపోవడం ఆశ్రయించారు. కోర్టు చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించి మెయిన్‌రోడ్‌పనులు కొనసాగించాలని కోర్టు తీర్పుచెప్పింది. చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించకుండానే అధికారులుమెయిన్‌రోడ్ విస్తరణ పనులు చేపట్టేందుకు సిద్ధపడ్డాయి. దీంతో మెయిన్‌రోడ్ విస్తరణ సంఘాలు సహకరించకుండాయి. అయితే ఇప్పటికి అధికారులు చిల్లరవర్తకులకు ప్రత్యామ్నాయం ఆలోచించకుండా ఖాళీఉన్నచోట్లమెయిన్‌రోడ్డువిస్తరణ పనులు చేపట్టనున్నామని ఆర్డీఓ స్థాయి అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉంది. తాతా మంత్రంగా రోడ్డువిస్తరణ పనులు చేపట్టేవిధంగా ఆర్డీఓ మాటలు బటితెలుస్తోంది. తమబాధలను అర్థంచేసుకుని తమకు తోడుగా ఉన్న ఏకైక నాయకుడు తోటనగేష్ అని ఆయన లేకపోతే తమ జీవితాలే తారుమారు అయ్యేవని చిల్లరవ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరువ్యాపారుల నాయకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం మెయిన్‌రోడ్ బంతి తోటనగేష్ కేతిలో ఉందిఈమెయిన్‌రోడ్ విస్తరణ పనులు జరగాలంటే తోటనగేష్‌ను కూర్చోబెట్టి చిరువ్యాపారుల సమస్యలకు పరిష్కారం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.అధికారు అడుగులు వేసి మెయిన్‌రోడ్ విస్తరణ పనులకు శ్రీకారం చుడితే ఎలాంటి ఆటంకాలులేకుండా మెయిన్‌రోడ్‌పనులు అనుకున్న స్థాయిలో పూర్తవుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## గారాప్రసాద్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి

### దళిత నాయకులు నెలపర్తి అర్జున్

పాయకరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఇండియన్‌గ్యాస్ అధినేత వైసీపీనాయకులు గారాప్రసాద్ జీవితాంతం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాసీనియర్ దళిత నాయకులు నెలపర్తిఅర్జున్ అన్నారు. గారాప్రసాద్ పుట్టిన రోజు సంధర్బంగా మండలంలోపలువురు పాస్టర్లు ఆయనకు ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించి పుట్టినరోజు కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలతెలియచేసారు. గారాప్రసాద్ సతీమణి సర్పంచ్ ఉషశ్రీ భర్తసహాయసహకారాలతోపాయకరావుపేట అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారని పాస్టర్లు కొనియాడారు. భవిష్యత్‌లవీరిద్దరూ పాయకరావుపేటను మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో దళితనాయకులనెలపర్తిఅర్జున్‌తో పాటుగా బిషప్‌డానియల్, ఎం దయారత్నం, గారాచంటి, ప్రకాష్, సువార్తరాఏనుగుపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు సహకరిస్తాం

### కోర్టుతీర్పు ప్రకారం వ్యాపారులకు న్యాయం చేయండి : చిరువ్యాపారుల సంఘం డిమాండ్

పాయకరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



రోడ్డువిస్తరణకు తాము అడ్డంకికాదని కోర్టుతీర్పుప్రకారం మాకు ప్రత్యామ్నాయం చూపించి రోడువిస్తరణ పనులు చేపట్టుకోవాలని శ్రీవిజయగణపతి చిరువ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొక్కాగోవిందు, గుల్లానాగరాజు డిమాండ్‌చేస్తున్నారు. రోడ్డువిస్తరణపెతమతో మాట్లాడేందుకు ఉదయం 10గంటలకు జిల్లాపరిషత్ గెస్టుహౌస్‌కి తమసంఘం సభ్యులు అందరినీ రమ్మని తమతో ఆర్డీఓ మాట్లాడతారని పంచాయితీ ఈవో చంద్రశేఖర్‌వ్రాతపూర్వకంగా లేఖ ఇచ్చారని ఆలేఖ ప్రకారం తమ సంఘసభ్యులతో పాటు బాదితులఅంతా జిల్లాపరిషత్ గెస్టుహౌస్‌కు వెళ్ళామని ఉదయం 12గంటల వరకూ చూసినఏఒక్క అధికారి రాలేదని తామే ఈవోకు ఫోన్‌చేస్తే ఎమ్మార్వోకార్యాలయానికి రమ్మని చెప్పార సంఘం నాయకులు పేర్కొన్నారు. వారు చెప్పిన విధంగా తాసిల్దార్ ఆఫీస్‌కు వెళ్ళగఅక్కడ ఒంటి గంటన్నర వరకూ ఆఫీసువద్ద కూర్చుని ఉన్నామని ఆర్డీఓ గాని ఎమ్మార్వోగానిసంభందిత అధికారులు గానీ ఎవరూ వచ్చి తమతో మాట్లాడలేదని దీంతో తమకు విసుగెతిఅక్కడనుండి వచ్చేసామని సంఘం సభ్యులు పేర్కొన్నారు. సంఘంసభ్యులతోమాట్లాడతామని చెప్పి అధికారులు ఈవిధంగా చేయడం ఎంతవరకూ సబవని సంఘసభ్యులు ప్రశ్నించారు. కాగా అధికారులు తమతో మాట్లాడినా మాట్లాడకపోయినా మేం చెపేవిషయం ఒకటేనని కోర్టుతీర్పుప్రకారం రోడ్డుమార్గంలో ఉన్న చిరువ్యాపారులకు న్యాయచేయాలని అప్పుడే మెయిన్‌రోడ్ విస్తరణ పనులు చేపట్టాలని సంఘం సభ్యులు పేర్కొన్నారు. తమను కాదని అధికారులు మొండిగా వ్యవహరిస్తే రోడ్డు విస్తరణ పనులు జరగనివ్వమ అన్నారు. గౌరవఅధ్యక్షులు సూరాసుబ్రహ్మణ్యం, సంఘంకోశాధికారి వరదా శంకర్రావు,వైస్‌ప్రెసిడెంటు దువ్వాడదావీదు, జాయింట్‌సెక్రటరీ కిల్లాడవెంకటరమణ, సభ్యులు కక్కలఅమ్మాజీ, ఆరుగులనూకరత్నం, బంగారుకన్నబ్బాయి తదితరులు ఉన్నారు.

## మాఘమాసంలో స్వామివారిని దర్శించుకోవడం పూర్వజన్మసుకృతం: దవరసింగి రాంబాబు

నక్కపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



అనకాపల్లి మండలం రాజుపాలెం గ్రామంలో స్వయం వ్యక్తంగా ప్రత్యక్షదైవం సూర్యనారాయణ మూర్తిఆలయాన్ని బుధవారం పలువురు భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి అర్చకులదొడ్డిపల్లి కళ్యాణ్‌కుమార్ నేతృత్వంలో పూజాకార్యక్రమాలను నిర్వహించారు. ఆలయకమిటీ చైర్మన్‌ొణతాల బాబూరావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. సీనియర్ గురుభవానీఉపమాక గ్రామానికి చెందిన దవరసింగిరాంబాబు స్వామివారిని దర్శించుకున్నారు. ఈసంధర్భంగాఆలయ విశిష్టతను అర్చకులు కళ్యాణకుమార్ వివరించారు. గురుభవానీ రాంబాబు ఆలయం వద్ద ఆదిత్యహృదయం పారాయణం చేసారు. ఈసందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రానున్న ఐదేళ్ళలఈఆలయం మరింత ఖ్యాతిచెందుతుందని భక్తుల తాకిడి క్రమేపి పెరుగుతుందన్నారు. ఆలయనిర్వహణఅద్భుతంగా ఉందన్నారు. మాఘమాసంలో స్వామివారిని దర్శించుకోవడం పూర్వజన్మసుకృతమనిఅభిప్రాయపడ్డారు.

## గల్లంతైన బీటెక్ విద్యార్థి మృతదేహం గుర్తింపు

పాయకరావుపేటరూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పెద్దూరు సముద్రంలో గతరోజు స్నానంచేస్తూ నీటమునిగిన బీటెక్ విద్యారిగు మ్మడిరిత్విక్ మృతదేహం బుధవారం మండలంలో రాజానగరంలో సముద్రంలో లభ్యమైనట్లుపోలీసులు తెలియ చేసారు. శవపరీక్షలు నిర్వహణ అనంతరం కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్ఐ జోగారావు తెలిపారు.

## పెండింగ్ సమస్యలపై మహాధర్నా

గాజువాక, ఫిబ్రవరి8, ప్రభాతవార్త.



స్టీల్‌ప్లాంట్ వైఎస్ఆర్‌టీయూసీ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ పెండింగ్ సమస్యల పై బీసీ గేట్ వద్ద మహాధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శి మస్తానప్ప మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌కరణ ఆపాలని ఎన్‌జెఎస్‌లో జరిగిన నూతన వేతన ఒప్పందం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో వెంటనే అమలు చేయాలని 2017నుండి వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని అన్ని డిపార్టుమెంటులలో మేన్‌పవర్ పెంచాలని ఉత్పత్తి ఆధారంగా ఇన్సెంటీవ్ చెల్లించాలని, ఈఎల్ఎస్ క్యాష్‌మెంట్ పాత పద్దతిలోనే పునరుద్దరణ చేయాలని కోకోవెన్, బిఎఫ్ డిపార్టుమెంటులో ఫుల్ ప్రొడక్షన్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, పిట్టారెడ్డి, గొందేశి వెంకటరమణరెడ్డి, కర్రి దాలినాయుడు, ఎన్నెటి రమణ, సంపంగి ఈశ్వరరావు, గొందేశి అప్పలరెడ్డి, తోకాడ అప్పారావు, పాల సన్యాసిరావు, వాసా అప్పలరెడ్డి, నక్క తాతారావు, వేంపాడ వరప్రసాద్, టేకేటి శ్రీను, కణితి రమణ, పెద్దాడ జగదీష్, బొడ్డ గోవింద్, పాల ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడారి ఆనంద్‌కు శుభాకాంక్షలు

గాజువాక, ఫిబ్రవరి8, ప్రభాతవార్త.



విశాఖ డెయిరీ చైర్మన్‌గా నియమితులయిన ఆడారి ఆనంద్‌కుమార్‌ను గౌరీ సేవా సంఘం హైస్కూల్ రోడ్డు ప్రతినిధులు బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పీవీ అప్పలనాయుడు, బొడ్డేటి అచ్చంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించండిఃఎమ్మెల్యే నాగిరెడ్డి






గాజువాక, ఫిబ్రవరి8, ప్రభాతవార్త.

ఉమ్మడి ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి(ఎమ్మెల్సీ) వైసీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం మద్దతుగా శ్యామ్, దిలీప్, రాజేష్‌ల ఆధ్వర్యంలో గురువారం స్టీల్‌క్లబ్‌లో సుమారు 150మంది పట్టభద్రులతో సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వైసీపీ బలపరిచిన ఉమ్మడి ఉత్తరాంధ్ర శాసన మండలి(ఎమ్మెల్సీ) విద్యావంతుడు, ప్రముఖ వ్యాపారవేత్త అయిన సీతంరాజు సుధాకర్‌కి మీ అందరి పూర్తి మద్దతు తెలిపి మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్‌కి వేసి అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కోరడమైనది. సుధాకర్ ఉత్తరాంధ్ర జిల్లాల అన్ని సమస్యలపై అవగాహన ఉందని ముఖ్యంగా స్టీల్‌ప్లాంట్‌తో ఆయనను వ్యాపార సంభందాలు ఉన్నాయని స్టీల్‌ప్లాంట్ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి అని అందువలన సుధాకర్‌కి మీ పూర్తి మద్దతు తెలపవలేనని కోరారు. మరోక అతిధిగా ఇంటక్ జాతీయ ప్రధానకార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ సీతంరాజు సుధాకర్ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అని మనందరి మద్దతు పూర్తిస్థాయిలో అందిద్దామని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపునకు మనందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, గొందేశి రమణారెడ్డి, గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ పూర్ణ పాల్గొన్నారు.

## గిరిజన క్రీడాకారులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి!

### కేంద్రమంత్రి నిశిత ప్రమనిక్‌ని కోరిన అరకు ఎంపి గొడ్డేటి మాధవి

కొయ్యూరు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా క్రీడాపోటీల్లో పాల్గొనేందుకుగాను గిరిజన క్రీడాకారులకు ప్రత్యేకబడ్జెట్ కేటాయించాలని అరకు పార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి కోరారు. ఈమేరకు బుధవారం కేంద్ర ముువజనవ్యవహారాలు, క్రీడలశాఖ సహాయమంత్రి నిశితప్రమనిక్‌ని కలిసి లిఖితపూర్వకంగా విన్నవించారు. బుధవారం ఢిల్లీలోని పార్లమెంటుసెంట్రల్ హాల్‌లో కేంద్రమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆమె అల్లూరిసీతారామరాజుజిల్లా, పాడేరు ఐటిడిఎపరిధిలో 11ఇఎంఆర్ పాఠశాలలు, 19గురుకుల విద్యాసంస్థలు, 130ఆశ్రమపాఠశాలలు, 70వేలమందితో ఒకప్రత్యేకగిరిజన క్రీడాపాఠశాలలు ఉన్నాయని వివరించారు. ఈ పాఠశాలల్లోని విద్యార్థులు ఎక్కువసంఖ్యలో జిల్లా,రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొంటున్నారని మంత్రికి వివరించారు. అయితే బడ్జెట్‌కొరత కారణంగా ఆహారం,రవాణా, క్రీడాసామాగ్రి తదితర సౌకర్యాలు సంమృద్ధిగాలేక క్రీడల్లో గిరిజన విద్యార్థులు ఆశించిన స్థాయికి ఎదగలేకపోతున్నారని తెలిపారు. దీనిని గుర్తించి గిరిజన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేకబడ్జెట్ కేటాయించాల్సిన ఆవసరం ఉందని ఎంపి కోరినట్టు ఎంపికార్యాలయవర్గాలు ఒకప్రకటనలో తెలిపారు.

## అల్లూరి జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు : జిల్లా కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత ఏడాది ఫిబ్రవరి నుండి ఇప్పటివరకూ 18 ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో రక్తదాన శిబిరాలను జిల్లాకలెక్టర్ ఆదేశాలు ప్రకారం నిర్వహించి 600 మంది దాతలను ద్వారా 600 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు తెలిపారు. అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు ప్రకారం బుధవారం రాజవొమ్మంగి మండలకేంద్రం వెలుగు మీటింగు హాలులో యంపిడిఓ బాపన్నదొర ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని యంపిపి గోము వెంకటలక్ష్మి ప్రారంబించారు. మండలంలో గల పంచాయతీ కార్యదర్శులు, మండలపరిషత్ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, ఇతరులు రక్తదానంకు ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను దాతలను యంపిపి వెంకటలక్ష్మి కోరారు. అనంతరం జరిగిన సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని రంపచోడవరం, పాడేరు ఆసుపత్రుల్లో రక్తాన్ని శుద్ధి చేసి భద్రపర్చడం జరుగుతుందన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా అద్యక్షులు, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు ప్రకారం వైద్యులు ధ్రువీకరణతో గిరిజనులకు ఈరక్తాన్ని ఉచితంగా ఇస్తామన్నారు. రాష్ట్రంలో గల 18 ప్రముఖ పట్టణాల్లో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కేంద్రాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని శుద్ధి చేసి భద్రపర్చడానికి ప్రతీ 100 యూనిట్లకు రూ.1లక్ష ఖర్చును జిల్లాకలెక్టర్ ఇస్తారన్నారు. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ రెడ్ క్రాస్ సొసైటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. తలసేమియా వ్యాధితో బాధపడేవారికి వైద్యసేవలకు తలసేమియా సెంటర్‌ను పాడేరులో గత ఏడాది మేనెల 8తేదీన ప్రారంబించడం జరిగిందన్నారు. తలసేమియా వారికి రక్తం అవసరమన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిడిఓ కోసు బాపన్నదొర, తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, దాట్ల వెంకటేష్‌రాజు, కింద్ర సర్పంచ్ బూసరి సత్యనారాయణ, కనిగిరి వీరబాబు, రెడ్ క్రాస్ జిల్లా వైస్‌చైర్మన్ సోనాయి గంగరాజు, సెక్రటరీ ఈశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, యంఇఓ కె.తాతబ్బాయిదొర, ఇఓపిఆర్డీ శ్రీనివాసరావు, ఏపియం ఆదినారాయణ, రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.లిఖిత, ఏపిఓ సురేష్‌కుమార్, యంపిహెచ్ఇఓ గొడుగు నాగవాసు, సిహెచ్ఓ పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, ఎల్‌టి తమ్మారావు పాల్గొన్నారు.

## లోకులగాంధీని యువత ఆదర్శంగా తీసుకుకోవాలి

### జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభంలో కొయ్యూరు సిఐ

కొయ్యూరు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త



యువత దివంగతనేత లోకులగాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నతవిద్యలోనూ, క్రీడల్లోనూ రాణించాలని కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు పిలుపునిచ్చారు. లోకులగాంధీ జ్ఞాపకార్థం మండలంలోని కొండగోకిరిగ్రామంలో గ్రామయువసైన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంటును బుధవారం కొయ్యూరు సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ-ప్రతీఒక్కరూ తమ వ్యక్తిగత ఎదుగుదలతోపాటు సామాజికశ్రేయస్సుకోసం కోసం పాటుపడాలని దివంగత లోకులగాంధీ జీవితం ద్వారా వ్యక్తమవుతోందని సిఐ అభివర్ణించారు. అనంతరం కొయ్యూరు ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ-ప్రతీఒక్కరూ తమకు అభిరుచిగల రంగాల్లో రాణించేందుకు కృషిచేసి ఉన్నఊరికి, కన్నతల్లికి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొండగోకిరి దత్తపుత్రుడు మఠంమురళీకృష్ణ, సర్పంచ్ రేగటిముసిలినాయుడు, లింగంపేట ఎంపిటిసి నాని, వైసిపినేత రవి, అలాగే లోకులగాంధీ కుటుంబసభ్యులు లోకులకిరణ్‌మాస్టారు, లోకులరమేష్, యువసైన్యంసభ్యులు, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వరిపొట్టు తినడంవలనే పశువులు మృత్యువాత

### రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి -పశువులను పరిశీలించిన అధికారులు

కొయ్యూరు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త



వరినూర్పులు పూర్తయ్యాక పొలాల్లో మిగిలిపడిఉన్న వరిపొట్టు తినడంతోనే పశువులు మృత్యువాత పడుతున్నాయని, పశువులను రైతులు జాగ్రత్తగా చూసుకోవాల్సిన ఆవశ్యకతెంతైనా ఉందని కొయ్యూరు పశువైద్యాధికారి రాజేష్ అభిప్రాయపడ్డారు. '15రోజుల వ్యవధిలో 14పశువుల మృతి' శీర్షికన బుధవారం 'వార్త'లో ప్రచురితమైన కథనానికి పశువైద్యశాఖ అధికారులు స్పందించారు. ఈమేరకు బుధవారం హుటాహుటిన మండలంలోని మర్రివాడ పంచాయితీలోని గుడ్లపల్లి, మర్రివాడ, పిడతమామిడి తదితరగ్రామాల్లో పర్యటించారు. పశువుల ఆరోగ్యస్థితిగతులపై పరిశీలనలు జరిపారు. ఈ సంధర్భంగా గ్రామాల్లోని రైతులతో సమావేశమై, పశువులను రక్షించుకోడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. క్రమంతప్పకుండా గ్రామాల్లో పశువులకు వ్యాక్సినేషన్ చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం గ్రామాల్లో పశువులకు ఎటువంటి వ్యాధులు ప్రబలలేదని, రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు. అటుపై సచివాలయ కార్యదర్శి ఆగూరుఅశోక్‌కుమార్‌తో పశుమరణాల విషయమై, తీసుకుంటున్న జాగ్రత్తలపై చర్చించారు. కార్యక్రమంలో సచివాలయ వెటర్నీరిఅసిస్టెంటు, తదితర సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యా పథకాన్ని కొనసాగించాలి

పాడేరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులు విదేశాల్లో చదువుకునేదుకు వీలుగా గత ప్రభుత్వాలు ప్రారంభించిన విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు వినతిపత్రాన్ని టీడీపీ ఎస్టీ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ సివేరి దొన్ను దొర అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2013లో ప్రారంభమైన పథకం నిర్విఘ్నంగా కొనసాగుతూ వచ్చిందని గతంలో 2014 నుంచి 2019 సం.ల మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, కాపు వర్గాలకు చెందిన సుమారు 4,923 మంది విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి రూ.10లక్షలు చొప్పున రూ.364.98 కోట్ల మొత్తం చెల్లించడం జరిగిందని అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విదేశీ విద్య పథకాన్ని గత మూడు సం.లుగా నిలిపివేసిందని అయితే దీనిని రద్దు చేయలేదని కొనసాగిస్తామని అన్నప్పటికీ గత మూడున్నర సం.ల పాటు నిలిపివేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాల్లోని అల్పాదాయ వర్గాల వారి జీవన స్థితిగతుల్ని మార్చేలా రూపొందించిన పథకాన్ని అమలు చేయాలని సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసి అభివృద్ధిని అడ్డుకోవడం అత్యంత గర్హణీయమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విదేశీ విద్య పథకాన్ని అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్బంగా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గబ్బాడ సింహాచలం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్‌కుమార్, అరకు కో-ఆర్డినేటర్ శంకరరావు, వెంకటకుమారి, కొట్టగుల్లి రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ అప్పు....ప్రాణాలకు ముప్పు : ఎస్ఐ కె.షరీఫ్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ఆన్‌లైన్ అప్పు ప్రాణాలకు ముప్పు అని జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామంలో ఆన్‌లైన్ అప్పు వలన జరిగే నష్టాలు, వాహనాల ప్రయాణాల్లో పాటించాల్సిన జాగ్రత్తలు, మహిళలు హక్కులుపై ఎస్ఐ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహన రాకపోకల సమయంలో నడిపేవారు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, సచివాలయ మహిళా పోలీసు దబ్బా సునంద స్థానికులు పాల్గొన్నారు.

## ఎంపిపిని సత్కరించిన ఉపాధిహామీ ఉద్యోగులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలపరిషత్ అద్యక్షురాలు గోము వెంకటలక్ష్మిని బుధవారం కార్యాలయంలో ఉపాధిహామీ ఉద్యోగులు పుష్పగుచ్ఛాలను ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. 10 సం.లుగా రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ కార్యాలయంలో నీటి సౌకర్యం లేక త్రాగునీరు, కాలకృత్యాలకు తీవ్ర ఇబ్బందులు పడటంతో సమస్యను మండలపరిషత్ నిధులుతో పరిష్కరించినందుకు ఏపిఓ సురేష్‌కుమార్ ఆద్వర్యంలో ఉద్యోగులు యంపిపికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపిఓ సురేష్‌కుమార్, ఇన్‌చార్జి జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి లక్ష్మమ్మ, పెంటన్నదొర, దుర్గాశ్రీను, రాజబాబు, లోవకుమారి, తులసి తేజస్విని సిబ్బంది భవాని, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీనివాస్, సహదేవుడు, సత్యనారాయణ, పాల్గొన్నారు,.

## నేడు రాజవొమ్మంగిలో నవగ్రహా విగ్రహాల ప్రతిష్ట

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి గ్రామంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఉన్న శివాలయంకు ఎదరుగా 9తేదీ గురువారం ఉదయం 8.49 ని.లకు నవగ్రహా విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి గ్రామంలో నవగ్రహా విగ్రహాల ఊరేగింపు జరిగింది. శేషగణపతి శ్రీనివాసశర్మ, పద్మలత దంపతులతో నవ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాల శాస్త్రోక్తంగా జరుగుతుందన్నారు. క్షీరాభిషేకం, జలాభిషేకం, గర్తన్యాసం, రత్నం న్యాసం, పంచలోహ నిక్షేపణం, యంత్రం, విగ్రహప్రతిష్టలు, హోమములు, పూర్ణాహుతి, దీక్షావిమోకం, దృష్టి గోదర్శనం, సర్వదర్శనం, పండిత ఆశీర్వచనం, అన్నసమారాదన జరుగుతుందని, భక్తులందరూ పాల్గొనాలని ఆలయకమిటీ కోరుతున్నారు

# 10న నగరానికి నిరంకారి సద్గురువు దివ్య ఆగమనం

## -గురజాడ కళాక్షేత్రంలో నిరంకారీ సంత్ సమాగమం

జగదాంబ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ఆధ్యాత్మిక అవగాహన ద్వారా సమస్త జగతిలో సత్యం, ప్రేమ, శాంతి, విశ్వసౌభ్రాతృత్వాన్ని వ్యాపించచేయడానికి, నిరంకారి సద్గురు మాతా సుదీక్షా జీ మహారాజ్ వారి పావన సన్నిధిలో ఈనెల 10వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు గురజాడ కళాక్షేత్రం, సిరిపురం వద్ద విశాఖపట్నంలో నిరంకారి సంత్ సమాగంను నిర్వహిస్తున్నామని జోనల్ ఇన్‌చార్జి మోయిని అహుజాజీ తెలిపారు. సంత్ నిరంకారి మిషన్ అనేది ఒక ఆధ్యాత్మిక విచా రధార, సర్వశక్తిమంతుడైన భగవంతుని గురించిన జ్ఞానాన్ని సాకార సద్గురువు ద్వారా మాత్రమే ఒందగలమని మిషన్ విశ్వసిస్తుంది. బ్రాహ్మజ్ఞానం ద్వారా మానవునితో మానవుడిని కలిపే కార్యాన్ని చేస్తుంది. బ్రహ్మజ్ఞానం పొందడం ద్వారా మానవుడి మనసులో కులం, మతం, రంగు, భాష వంఇ భ్రమలు, అపోహాలు అన్నీ స్వయంగా అంతమై ఒకరిని ఒకరు అభిమానించడం ప్రారంభిస్తారు. మానవులంతా ఒకరితో ఒకరు ప్రేమ, సద్భావనతో మెలిగినప్పుడు వసుధైక కుటుంబం అనే భావన సులభంగా సాకారమవుతుంది. జోనల్ ఇన్‌చార్జి పరమపూజ సోదరి మోహిని అహుజాజీ సవివరమైన సమాచారం అందిస్తూ భక్తులందరూ పూర్తి ఉత్సాహం, ఏకాగ్రతతో సమాగ ప్రాగణం యొక్క పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్దను కనబరుస్తూ సమాగ ప్రాంగణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.. అంతేకాకుండా పాలకమండలితో కలిసి సమాగం చేరుకునే భక్తులందరికీ, పట్టణవాసులందరికి అవసరమైన ఇతర సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయబడుతుంది. దీనిలో భాగంగా ప్రధానంగా త్రాగడానికి నీరు, డిస్పెన్సరీ, పార్కింగ్, భద్రతా ఏర్పాఉ, నిరంకారి పబ్లికేషన్‌స్టాల్ ముఖ్యమైనవని తెలిపారు. ఈ సమావేశంలో భక్తులు సద్గురు మాతాజీ యొక్క పవిత్ర దర్శన సౌభాగ్యాన్ని, ప్రవచనం శ్రవణంచేసే అవకాశాన్ని పొందుతారు. దీని ద్వారా భగవంతుడి భక్తులకు, జిజ్ఞాసువులకు, సామాన్య ప్రజలందరికి ప్రయోజనంచేకూరుతుంది. ఈ సమాచారంతో భక్తులందరిలోహర్షోల్లాసం నెలకొంది. ప్రతి ఒక్కరు తమ సద్గురువు యొక్క పవిత్ర దర్శనంకోసం ఉత్సాహంగా ఉన్నారు. భక్తులంతాఈ పావనసమావేశం సన్నాహాల్లోపూర్తిగా నిమగ్నమై ఉన్నారని మోహినీ అహుజాజీ తెలిపారు .

# సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం

## -సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన యాతలు

## -ఏపీ యాత వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ పిల్లి సుజాత

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

కల్లుగీత వృత్తి దారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి యాతలంతా రుణపడి ఉంటారని ఆంధ్రప్రదేశ్ యాత సంక్షేమ అభివృద్ధి సంస్థ (యాత డెవలప్మెంట్ అండ వెల్ఫేర్ కార్పొరేషన్) చైర్పర్సన్ పిల్లి సుజాత అన్నారు. కల్లు సేకరణలో భాగంగా ప్రమాదం జరిగినప్పుడు మరణించిన శాశ్వత అంగవైకల్యం పొందిన వైయస్సార్ గీత భరోసా కింద పది లక్షలు ఎక్స్ గ్రేషియో ప్రకటించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతూ యాత డెవలప్మెంట్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్లు కల్లుగీత వృత్తిదారులు, యాత సంఘీయులతో బుధవారం చైర్పర్సన్ పిల్లి సుజాత స్వగృహం నందు ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పిల్లి సుజాత మాట్లాడుతూ యాతల సమస్యల పరిష్కారం కోసమే ఉత్తరాంధ్ర యాత సంక్షేమ సాంస్కృతిక సేవ సంఘం అధ్యక్షులు పిల్లి నూకరాజు నిరంతరం విజ్ఞప్తులు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అధికారులకు అందజేయడం వలన అది సీఎం దృష్టి సారించడంతో మనకు మంచి జరుగుతుందని ఆమె చెప్పారు. అత్యంత పేదరికంలో ఉన్న కల్లుగీత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని ఎన్నోసార్లు ముఖ్యమంత్రి వినతి పత్రం అందజేయడం జరిగిందని చెప్పారు. కల్లు సేకరించే క్రమంలో మృతి చెందినా శాశ్వత అంగవైకల్యం పొందినా వైయస్సార్ గీత భరోసా కింద పది లక్షలు పరిహారం అందించేందుకు జగన్మోహన్‌రెడ్డి అంగీకరించినందుకు గాను ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కల్లు సేకరించే క్రమంలో కుటుంబ సభ్యులు కోల్పోతే ఐదు లక్షలు మాత్రమే పరిహారం ఇచ్చే వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్లుగీత వృత్తిదారుల పట్ల సానుకూలంగా ఉండాలి.. వారి సమస్యలను ఉండలి వారి సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో దాన్ని ఒక్కసారిగా రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించినందుకుగాను ముఖ్యమంత్రి కల్లుగీత వృత్తదారుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. తాము ఎన్నోసార్లు కల్లుగీత వృత్తిదారుల సమస్యలు పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి అందించినప్పుడు తమ వినతులను సానుకూలంగా స్పందించారని దాని ఫలితమే ఈ రోజు రూ. 10లక్షలకు మరణం పొందిన శాశ్వతం అంగవైకల్యం పొందిన వెంటనే ప్రకటించే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. పరిస్థితులు అను కూలంగా ఉంటే యాత కులస్తులైన కల్లుగీత వృత్తిదారులకు ఎంతో చేయూత్ని ఉంటుందని చెప్పారు.

# విద్యాప్రమాణాలు మరింత మెరుగుపరిచే దిశగా కృషిచేయాలి

## -జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరిచే దిశగా ఉపాధ్యాయులు, అధికారులు కృషిచేయాలని జిల్లాకలెక్టర్ రవిపట్టన్ శెట్టి ఆదేశించారు. బుధవారం గుండాల దగ్గర గల సచివాలయ సమావేశ మందిరంలో విద్యా శాఖ అధికారులు ఉపాధ్యాయులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి వారిలో జిజ్ఞాసనుకలిగించడం, ప్రశ్నను వెలికి తీయాలన్నారు. సబ్బవరం మండలం నంగినారపాడు గ్రామంలోని పాఠశాల స్కూల్ అసిస్టెంట్లు స్వీయ మూల్యాంకనం (సెల్ఫ్ ఎవల్యూషన్)తో తయారుచేసిన 'రెర్నింగ్ ఫర్ ఫ్యూచర్' 6,7,8 తరగతులకు ఎల్ఏపి ప్రోగ్రాంలను గురించి అడిగి తెలుసుకున్నారు. నాడునేడులో నిర్మించే పాఠశాల గదులు, స్టోర్స్, కిచెన్, ప్రాంగణ పరిశుభ్రంగా ఉండాలనిపాఠశాలల్లో ప్రతిరోజు 'లెర్న్ ఎ వర్డ్' గురించి చెప్పాలన్నారు. ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన ట్యాబులను విద్యార్థులందరూ వాడేలా వారికి తర్ఫీదు వ్వాలన్నారు. బాల్య వివాహాలను జరిగే నష్టాలను కూడా తెలియచేయాలన్నారు. జగనన్న కానుక కింద ఇచ్చే బ్యాగులు పుస్తకాలు అందించిన వివరాలను, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు గురించి అడిగి తెల్సుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి డిప్యూటీ ఇ.ఒ.ఎన్.ప్రేమ్‌కుమార్, ఎడి ఎ.రవిబాబు మండల విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# నేడు స్వర గీతిక సినీ సంగీత విభావరి

జగదాంబ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

స్వరగీతిక సాంస్కృతిక సంగీత సంస్థ సమర్పణలో 'ఒక సారి కల లోకి రావావయ్య' పేరిట సినీ సంగీత విభావరిని నగరంలోని డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈనెల 9వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.రాజారావు తెలిపారు. ఈ సినీ సంగీత విభావరిలో నగరానికి చెందిన గాయనీ, గాయకులు పాల్గొని పలు చిత్రాల్లోని పాటలను ఆలపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంగీతాభిమానులు, కళాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కెకె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త




ఆలయాల ట్రస్టు బోర్డు సభ్యుల నియామకాల్లో నాయి బ్రాహ్మణుల సామాజికవర్గం నుండి ఒకరికి తప్పనిసరిగా స్థానం కల్పిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో గ్రేటర్ విశాఖ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో విశాఖ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, కో-ఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్ కె వెంగళరావు, రాష్ట్ర డైరెక్టర్ నూకరాజు, అరిపాకసింహాచలం, సుబ్బారావు, కె చిన్నా, సూర్యనారాయణ, రాధాకృష్ణ, సత్యనారాయణ త్రినాథ్ పాల్గొన్నారు.

# గడపక గడపకు ఎమ్మెల్యే అదీప్‌రాజ్

## -నాయుడుపాలెంలో ప్రజలతో ముఖాముఖి

పరవాడ, ఫిబ్రవరి8, ప్రభాతవార్త



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరును ప్రజలతో ముఖాముఖిగా అడిగితెల్సుకుంటున్నారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్. బుధవారం నాయుడుపాలెం పంచాయితీలో గల వెంకటాపతిపాలెం, సమ్మెంగి పాలెం, హనుమాన్ కాలనీ, కోరంగివానిపాలెం, గొల్లపేట, కొండవానిపాలెం, గ్రామాల్లో గడపక గడపకు ఎమ్మెల్యే అదీప్‌రాజ్ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలసి వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై వివరాలు అడిగి తెల్సుకున్నారు. వైసిపి ప్రభుత్వంలో అనేక సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని వీటిని తమ పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు హాజరవడి చేస్తు గ్రామాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమాల్లో ఎంపిపి పైల వెంకట పద్మలక్ష్మి, వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి, నాయకులు సీతారామరాజు, బుదరాజు, తాతాజీ, ఎండిఓ హేమసుందరరావు, ఇఓపిఆర్ వెడ్క, ఎంఇఓ సునీత, ఎఓఆర్‌బి ఎం లలిత, వలు శాఖల అధికారులు, ఉద్యోగులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు నిధులతో సిసి కాలువకు శంఖుస్థాపన

పరవాడ, ఫిబ్రవరి8, ప్రభాతవార్త



నియోజకవర్గంలో ప్రజలకు అత్యవసరమైన పనులు చేయడానికి గడపగడపకు వచ్చిన నిధులతో సిసి కాలువ మంజూరు చేసిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు కృజ్ఞతలు తెలపుతున్నామని భరిణికం సర్పంచ్ పూజ శేఖర్ అన్నారు. భుదవారం భరిణికం శివారు కట్టవానిపాలెంలో 7.50 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి కాలువ పనులకు ఎమ్మెల్యే అదీప్‌రాజ మండల నాయకులతో కలసి శంఖుస్థాపన చేసారు. ఈకార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసరావు, భరిణికం సర్పంచ్ పూజ శేఖర్, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసి సింహాద్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

పరవాడ, ఫిబ్రవరి8, ప్రభాతవార్త



సింహాద్రి ఎన్టీపిసి ఆద్వర్యంలో సమీప గ్రామాల ప్రజల ఆరోగ్యంపై తాము ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నామని ఎన్టీపిసి జిజియం సంజయ్‌కుమార్ సిన్హా అన్నారు. బుధవారం ఎన్టీపిసి సియస్ఆర్ నిధులతో నాయుడుపాలెంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిభిరంను ఎన్టీపిసి అధికారులతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న శంఖర్ ఫౌండేషన్ ప్రతినిధులు, డాక్టర్సు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. కంటి పరిక్షలు చేసి కళ్ల ఆద్దలుతో సమస్యలు తీరే వారికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేసారు. కంటి ఆపరేషన్ అవసరం అయిన వారికి శంఖర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేయడానికి ఏర్పాట్లు చేసారు. ఈ శిభిరంలో ఎన్టీపిసి దీపికాలేడిస్‌క్లబ్ అద్యక్షులు అంజుసిన్హా, నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి, ఎన్టీపిసి అధికారులు రుమాడి శర్మ, మహాపాత్రో తదితరులు పాల్గొన్నారు

# నేడు ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌తో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

## - వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు

పరవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలోగల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అదీప్‌రాజ్ గురువారం ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గడపగడపకు కార్యక్రమంలో నాయుడుపాలెంలో పాలొ ్గంటున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ 72.08 లక్షల రూపాయాలు చేపట్టిన వివిధ భవనాలు, ఇంటింటి కొళాయిలు, వాటర్ ట్యాంకు, ఆర్ఓ ప్లాంట్, తో పాటు పరవాడలో నిర్మించిన భవిత కేంద్రంను ప్రారంభించనున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి, జెడ్పిటిసి, మండలంలోగల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొనాలని కోరుతున్నానని అన్నారు.

# విశాఖ సర్కిల్ పనితీరుపై అధికారులతో సమీక్ష

## -నిర్వహించిన ఎపిఇపిడిసిఎల్ చైర్మన్ అండ్ ఎండి కె.సంతోషరావు







విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

తూర్పుప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు విశాఖనగరంలోని సర్కిల్ కార్యాలయంలో గల మోక్షగుండం విశ్వేశ్వరయ్య మీటింగ్‌మాల్‌లో బుధవారం విశాఖ సర్కిల్ పనితీరుపై సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ స్థాయి అధికారుల వరకు సమావేశం నిర్వహించారు. ముందుగా సర్కిల్‌యొక్క పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసారు. కంపెనీ యొక్క ఆర్థిక పరిస్థితి , పవర్ పర్చేజ్‌కు అయ్యే ఖరు ్చన మొదలగు విషయాలను అందరికి తెలియచేసి సంస్థ పనితీరును, ఆర్థక పరిస్థితిని మరింత మెరుగుపరచాలని కోరారు. గడప గడపకుమనప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. వీలైనంత ఎక్కువగా ఫిర్యాదులు నమోదు అయ్యేటట్టు అవగాహన కల్పించాలని , పూర్తిచేసిన పనుల యొక్క పురోగతి నివేదికలను సమర్పించాలని తెలియచేసారు. జగనన్న కు చెబుదాంలో రిజిష్టర్ అయిన సమస్యలను 24 గంటలలోగా పరిశీలించి వాటిని పరిష్కరించడానికి వెంటనే తగుచర్యలుచేపట్టాలని ఆదేశించారు. జగనన్న హౌసింగ్ కోలనీలు (జెహెచ్‌సి), 'జననన్న స్వంత స్థలాలు'లో పూర్తి అయిన అన్ని గృహాలకు, ఉచితంగా మీటరు, సర్వీసు వైరు, మీటరు బోర్డు, ఎర్త్‌పైపు తదితరసామగ్రిని అందచేసి లబ్దిదారునికి ఖర్చులేకుండా తక్షణమే విద్యుత్ సౌకర్యాం కల్పించాలని ఆదేశించారు. వినియోగదారుల ఫిర్యాదుల మీద సకాలంలో స్పందించాలని, సిటిజన్‌చార్టర్‌లోని కాలపరిమితులను పాటించాలని కోరారు. వినియోగదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు అన్నింటికీ సకాలంలో ముందస్తు నిర్వహణ చర్యలు తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్‌లు ఫెయిల్యూర్‌అను అరికట్టాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలుజరగకుండా చూడాలని, అందుకు అవసరం అయ్యే సామగ్రి మొత్తం అందుబాటులో ఉందని, విద్యుత్ లైన్లను సరి అయిన ప్రమాణాలతో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ మీటర్లు తాలూకు రీడంగ్‌లను సకాలంలో పూర్తిచేసి వినియోగదారులకు బిల్లులను అందచేయాలని, ఈ ప్రక్రియలో మీటర్ రీడర్లు ఎవరైనా ఉపేక్షిస్తే వారిపై తక్షణమే చర్య తీసుకుని సంస్థయొక్క సిబ్బందితో రీడింగ్‌లను పూర్తిచేయించాలని ఆదేశించారు.

# టార్గెట్‌బాల్ అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి

## అఖిలభారత పోటీల ప్రారంభంలో గీతం అధ్యక్షుడు శ్రీభరత్

రుషికొండర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త





భారతీయ క్రీడగా ఇటీవల కాలంలో అభివృద్ధి చెందిన టార్గెట్ బాల్ లో భారతీయ యువత అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని గీతం విద్యాసంస్థల అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎ.ఐ.యు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధకగా బుధవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల టార్గెట్ బాల్ పోటీలను (పురుషుల విభాగం) ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. జట్టుగా విజయం కోసం కృషి చేయడం క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడం ద్వారా యువత జీవితంలో అవరోధానలు సహితం అధిగమించ వచ్చునని పేర్కొన్నారు. టార్గెట్ బాల్ వంటి నూతన క్రీడల ద్వారా త్వరితంగా జాతీయ అంతర్జాతీయ గుర్తింపు లభించగలదని ఆయన పేర్కొన్నారు. భారతీయ టార్గెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమాశర్మ మాట్లాడుతూ హ్యాండ్‌బాల్ మరియు బాస్కెట్ బాల్ క్రీడలను కలిపి భారతీయక్రీడగా 2012లో టార్గెట్ బాల్‌ను ఉత్తర ప్రదేశ్‌లోని మధురలో ప్రారంభించామని 2017నుంచకి భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఎ.ఐ.యు) దేశంలోని విశ్వవిద్యాలయాలలో ఈ క్రీడను ప్రోత్సహిస్తోందని తెలిపారు గీతం క్రీడా విభాగం డైరెక్టర్ అరుణ్‌కార్తీక్ మాట్లాడుతూ గీతంలో జరుగుతున్న పోటీలకు దేశంలోని 29విశ్వవిద్యాలయాల నుంచి 350మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి గీతం ఆంధ్ర నాగార్జున, కె ఎల్ యు విశ్వవిద్యాలయాలతో పాటు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎండ్ ఎనర్జీ జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. కార ్య క్రమంలో గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్, గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా పతాకాలను ఎగురవేసి క్రీడా ప్రతిజ్ఞ చేశారు.

**మొదటి రోజు పోటీల ఫలితాలు:** మొదటి రోజు జరిగిన నాకౌట్ పోటీలలో లక్నోకు చెందిన జననాయక్, చంద్రశేఖర్ యూనివర్సిటీ జట్టుపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టు 9-7 స్కోర్లు విజయం సాధించగా, విశాఖకు చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ జట్టుపై యుపికి చెందిన జిఎల్ఎ యూనివర్సిటీ జట్టు 0-15 స్కోరుతో విజయం సాధించింది. మరోపోటీలో చెన్నైకి చెందిన బిఎస్ అబ్దుల్ రెహమాన్ క్రీసెంట్ ఇనిస్టిట్యూట్ పై జననాయిక్ చంద్రశేఖర్ యూనివర్సిటీ జట్టు 9-11 సోరుతో విజయం సాధించింది. జిఎల్ఎ యూనివర్సిటీ జట్టు గుజరాత్ విద్యా పీఠ్‌పై 15-11 స్కోరుతో విజయం సాధించాయి.

# కొత్త దేశీయ భాషలు చేరిక

ఆరిలోవ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

అంతరించిపోతున్న భాషలను డిజిటలైజ్ చేయడానికి, సంరక్షంచడానికి మోటరోలా, లెనోవోషౌండేషన్ కృషి చేస్తున్నాయని మీడియా ప్రతినిధి తెలిపారు. ఆండ్రాయిడ్ ద్వారా స్మార్ట్ ఫోన్ ల90కి పైగా భాషల్లో అందించే భాగంగా టీమ్‌లు స్వదేశీ కమ్యూనిటీలతో కలిసి పనిచేశాయని మోటో ఇ 13 విడుదలతో భారతదేశంలోని ప్రాంతాల నుండి అంతరించిపోతున్న దేశీయ భాషలు కువి, కాంగ్రి అందుబాటులో ఉంటాయని అన్నారు.

# 50కేజీల గంజాయి పట్టివేత

## రెండు కార్లు సీజ్ -ఆరుగురి అరెస్టు

చింతూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



గంజాయిని అక్రమంగా తరలిస్తున్న రెండు కార్లను చింతూరు పోలీసులు బుధవారం సాయంత్రం సీజ్ చేశారు. అందులో తరలిస్తున్న 50 కేజిల గంజాయిని స్వాధినం చేసుకోని గంజాయిని తరలిస్తున్న ఆరుగురిని అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో తమిళనాడుకు చెందిన విజయ్‌కుమార్, సుబ్రమణ్యం, రాజా, రాజేష్, హైద్రాబాదుకు చెందిన హరినాద్‌లను అరెస్టు చేశారు. ఒడి 02ఎడి 4693, డబ్ల్యుబి02వై 8703 నెంబరు గల రెండు కార్లను సీజ్ చేశారు. నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్టు చింతూరు యస్.ఐ.యాదగిరి తెలిపారు.

# రాజధానుల వివాదం కోర్టు విచారణలో ఉంది

7వపేజీ తరువాయి

(ఏపీడీఐడీఏఆర్) ని తీసుకువచ్చిందని మంత్రి వివరించారు. ఈ చట్టం చేసే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రంతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని అన్నారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం 2021లో ఈ చట్టాన్ని రద్దు చేసింది. మూడు రాజధానులపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుతవ ం సుప్రీంకోర్టులో స్పెషల్ అప్పీల్ (సివిల్) ను దాఖలు చేసింది. ప్రస్తుతం ఈ అంశం విచారణలో ఉందని మంత్రి చెప్పారు.

## హైవే నిర్మాణాల్లో వేస్ట్ మెటీరియల్ వినియోగం

జాతీయ రహదారులనిర్మాణంలో ప్లాస్టిక్, ఇనుము, స్టీల్, నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను విరివిగా వినియోగిస్తున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. రాజ్యసభ సభలో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ 2019నుంచి ఈ ఏడాది జనవరి వరకు ఆంధ్రప్రదేశ్లో 209కిలోమీటర్ల మేర జాతీయ రహదార్ల నిర్మాణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు వినియోగించినట్లు తెలిపారు. అలాగే హైవేల నిర్మాణంలో 359లక్షల మెట్రిక్ టన్నుల ఫైబడి పై యాష్ (ధర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వచ్చే బూడిద) 7.28 లక్షల టన్నులు నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు వినియోగించినట్లు 68కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణంలో ఇనుము, స్టీల్ స్లాగ్ వ్యర్థాలు వినియోగించినట్లు తెలిపారు. దేశంలోని అన్ని జాతీయ రహదారుల నిర్మాణంలో ప్లాస్టిక్ ఇనుము, నిర్మాణ రంగ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు, ఫై యాష్ వినియోగించే విధంగా రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ విధాన పరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతోపాటు, ఇండియన్ రోడ్ కాంగ్రెస్ మాన్యువల్స్ కూడా ప్రచురించినట్టు మంత్రి తెలిపారు.

# విశాఖ ఎంపీ రేసులో వాసుపల్లి గణేష్‌కుమార్

7వపేజీ తరువాయి

నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ను రంగంలోకి దించనున్నారని విస్తృత ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశం తరపున గెలిచి వైఎస్ఆర్ కాంగ్రెస్ కండువ కప్పుకున్న గణేష ్కుమార్ నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటారనే పేరుంది. నిత్యం జనంలో ఉంటూ అంరి మన్ననలు పొందుతున్నప్పటికి కొందరు కార్పొరేటర్లు దక్షిణం అభ్యర్థిగా ఆయన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మత్స్యకార వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్థానానికి నిలబెడితే ఇతర బీసీ కులాలు కూడా కలిసి వచ్చి గెలుపు సులువవుతుందని పార్టీ భావిస్తుంది. తెలుగుదేశం తరపున గతంలో పోటీ చేసిన ఎం భరత్ ఈసారి కూడా పోటీ చేస్తారని తేలిపోవడంతో ఆయన్ని ఎదుర్కోవడానికి బలమైన బీసీని నిలబెట్టడమే కరెక్ట్ అనే నిర్ణయానికి వచ్చారు. మరోవైపవు తూర్పు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున వరసగా మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించిన వెలగపూడి రామకృష్ణబాబును ఓడించాలంటే అదే సామాజిక వర్గానికి చెందిన ఎంవివి సత్యనారాయణ ను పోటీకి దించడమే సరైన వ్యూహమని కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిస్టానం తుదినిర్ణయానికి వచ్చిందని అంటున్నారు. ఇక్కడ సమన్వయకర్తగా ఉన్న అక్కరమాని విజయనిర్మల కు లేదా ఆమె భర్త అక్కరమాని వెంకటరావుకు గానీ ఎమ్మెల్సీ ఇస్తారని తెలుసో ్తంది. వచ్చే ఎన్నికల్లో పార్టీ ప్రయోజనాలను కాపాడేందుకు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో సమన్వయకర్తలు త్యాగాలకు సిద్ధపడాలని పార్టీ ఇప్పటికే పరోక్షంగా తెలియజేసింది. దీంతో మొదట్లో మొండికేసినా తర్వాత ఆయా నేతలు సర్దుకుంటారని ధీమా వ్యక్తం చేస్తోంది. వాసుపల్లి గణేష్‌కుమార్ లోక్‌సభ అభ్యర్థిగా నిలబెడితే దక్షిణం నుంచి పోటీకి చాలామంది నాయకులు రేసులో ఉన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పార్టీ అభ్యర్థిగా రంగంలోకి దిగుతున్న సీతంరాజు సుధాకర్ ఎమ్మెల్సీ ఫలితంతో సంబంధం లేకుండా దక్షిణం టికెట్ తనకు గానీ తన భార్యకు గాని ఇవ్వాలని అడుగుతున్నారని, పార్టీలో ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి దగ్గర తనకున్న పరపతితో టికెట్ సాధించుకుంటానని సన్నిహితుల దగ్గర నమ్మకంగా చెబుతున్నారు. సుధాకర్, మరోవైపు మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ కుమారుడు శ్రీవాత్సవ, మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎ రెహ్మాన్, కూడా పోటీలో ఉన్నారు. అభ్యర్థిత్వాల గురించి ఇప్పటినుంచే కసరత్తు మొదలుపెట్టడం చూస్తే కాబోయే పరిపాలనా రాజధాని విశాఖలో గెలుపును పార్టీ అధిస్టానం ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందో అర్ధమవుతోంది.

# మేమంతా జగన్ వెంటే

7వపేజీ తరువాయి

చేయగలిగారని చెప్పారు. కల్లు సేకరించే క్రమంలో మరణించినా, శ్వాశత అంగవైకల్యం పొందినా సరే రూ. 10లక్షలు వైయస్సార్ గీతా భరోసా కింద పరిహారం ఇవ్వడమనేది అంత చిన్న విషయం కాదని ఆయన చెప్పారు. కల్లు సేకరణ క్రమంలో కుటుంబ సభ్యుల్లో కోల్పోయిన వారికి ఈ పరిహారం ఎంతగానో అండగా నిలుస్తుందని అన్నారు. యాతల్లో విద్యావంతులకు ఈసారి మ్మెల్సీ అవకాశం కల్పించడండి కల్లుగీత వృత్తుల్లో కొనసాగే వారంతా కటికపేదవారన్న విషయాన్ని ముఖ్యమంత్రి దుష్టికి తీసుకువెళ్లినట్టుగా పిల్లి నూకరాజు చెప్పారు. వృత్తి లేని సమయంలో జీవనభృతి కల్పించాలన్న విషయాన్ని సీఎం దృష్టిలో పెట్టినట్లుగాను దానికి ఆయన సానుకూలంగా స్పందించారని త్వరలోనే ఆ ప్రతిపాదన కేడా ఇంప్లిమెంటేషన్ అవుతుందని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నిటిని కూడా యాత కులస్తులు కల్లుగీత వృత్తుదారులందరికీ చేరే విధంగా తామంతా కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. తామంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలుస్తున్నామని ఈసారి మార్చిలో జరగబోయే శాసనమండలి ఎన్నికల్లో యాత కలుస్తుల్లో విద్యావంతులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాని కోరారు. తమ కులానికి ఒకటి ప్రాధాన్యమిస్తుందన్న విషయాన్ని తామంతా గుర్తెరిగామని ఈసారి రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని అభ్యర్దించారు. ఉత్తరాంధ్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ఉనముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, పిడికి రాజన్న దోర, మంత్రి బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాధ్, కరణం ధర్మశ్రీ, పంచకర్ల రమేష్‌బాబు, ధర్మాన ప్రసాద్‌రావు, ఆదేశాల మేరకు తామంతా నడుచుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, చోడే సావిత్రి, చుక్క విస్ణువందన, కొలుసు రూపవతి సత్యం, పోలవరపు అప్పారావు, దుమ్ము రమణ, పుష్పలత, లక్ష్మి, ఉత్తరాంధ్ర యాత సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం తరపు నుంచి ఈశ్వరరావు, లోకేష్, సంపంగి, మంగరాజు, అప్పారావు, త్రినాధ్, గొడ్డు కన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ వినూత్న విధాన నిర్ణయాల ద్వారా విద్యావ్యవస్థ రూపాంతరం

7వపేజీ తరువాయి

వివిధ రాష్ట్రాల ప్రతినిధుల బృందం ఏపి ప్రభుత్వాన్ని ప్రశంసించిందని అన్నారు. టీడీపీ హయాంలో కే ంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పనితీరు గ్రేడింగ్ ఇండెక్స్‌లో దేశంలోనే 24వ ర్యాంక్‌తో ఆంధ్రప్రదేశ్ అధా ్వన్నంగా ఉన్న రాష్ట్రాల్లో ఒకటిగా వుండేదని అన్నారు. సీఎం జగన్ ప్రారంభించిన నాడు-నేడు పేరును పిఎం శ్రీ(పిఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) గా మార్చారనీ అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 688కోట ్లతో 5,18,740 ట్యాబ్‌లను పంపిణీ చేసింది మరియు ప్రతి తరగతి గదిలో స్మార్ ్ట టీవీలను అమర్చిందన్నారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పదకాలైన నాడు-నేడు జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవన, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద తదితర పథకాల గురించి వివరిస్తూ వాటి కోసం రాష్ట్రంలో ప్రభుత్వం వెచ్చించిన నిధులను వివరించారు. అలాగే విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో మన బడి నాడు-నేడు పథకంలో 17స్కూల్ లను 10.54కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందనీ అమ్మఒడిపథకంలో 25804 మందికి 97.20 కోట్లు అందించడం జరిగిందనీ జగనన్న విద్యాదీవెన పథకంలో భాగంగా 12616మంది లబ్ధిదారులకు 14.19కోట్లు అందించడం జరిగిందని అన్నారు. అలాగే జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా విదేశాల్లో చదువుకోవడానికి స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 2023కి దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు మొదటి విడత ఫిబ్రవరి 3న విడుదలైందనీ అన్నారు. కుల, మత బేధాలు లేకుండా లబ్ధిదారకులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత అలి, కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, కో-ఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, డైరెక్టర్లు ఆఫ్రోజ్ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం: నాగిరెడ్డి

గాజువాక, ఫిబ్రవరి8, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని అటువంటి సంక్షేమానికి అడ్డంకులు ఏర్పడడానికి కారకులైన వారిని ఎంతటి వారినైనా ఊపేక్షించేది లేదని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బుధవారం సాయింత్రం జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెంలోని ఓల్డ్ డెయిరీ ఫాం ఏరియాలో గడపగడపకు వైసీపీ ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరయిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కరించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హులైన వారందరికీ పథకాలు వర్తిస్తాయని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ డైరక్టర్, వార్డు వైసీపీ అధ్యక్షులు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రజక కార్పొరేషన్ డైరక్టర్ ఈగలపాటి యువశ్రీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## హెచ్‌బిఎస్ ఎజీ నెగెటివ్ వ్యాధి గ్రస్తులకు పిఎల్‌హెచ్‌వి వ్యాక్సిన్




పిఎం పాలెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు కింగ్ జార్జ్ ఆసుపత్రి నందు ఆర్ట్ కేంద్రాన్ని డా. పూర్ణేంద్రబాబు, డా.ఎస్.జీవనరాణిలతో కలిసి సందర్శించి హెచ్‌బిఎస్ ఏజీ నెగెటివ్ ఉన్న వ్యాధిగ్రస్తులకు పిఎల్‌హెచ్‌ఐవి వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. హైపటైటిస్–బి వ్యాక్సిన్ మానిటరింగ్ చేయడం వైద్యులకు, పలు సూచనలు చేశారు. వ్యాధిగ్రస్తులతో సంభాషించి మందులు క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు. పీపీ యూనిట్‌లో ఇన్‌చార్జి వైద్యునితో ఫ్యామిలీ ప్లానింగ్ ట్రైనింగ్‌లు ఏ విధంగా జరుగుతున్నాయని పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్శనలో డా.పూర్ణేంద్రబాబు, డా.ఎస్.జీవనరాణి, డా.బి. ఉమావతి, వైద్యులు, బి.నాగభూషణం ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేశవ స్వామి ఉత్సవమూర్తులకు సంప్రోక్షణ కల్యాణం

చోడవరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



చోడవరంలో వేంచేసియున్న అతి పురాతన శ్రీ కేశవ స్వామి ఆల యంలో నూతన ఉత్సవ మూర్తులకు ఈనెల 9, 10 తేదీల్లో సంప్రోక్షణ, కళ్యాణోత్సవం కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు అలమండ ఈశ్వరరావు, కార్య నిర్వహణ అధికారి ఎస్‌వివి సత్యనారాయణమూర్తి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల తొమ్మిదో తేదీన ఉదయం 8.30గం.లకు విశ్వక్సేన పూజతో ప్రారంభమై ఆరాధన, నిత్య, ఉత్సవ, మహాశాంతి హోమాలుతో (3హోమ గుండాలలో) నూతన ఉత్సవ మూర్తుల మహా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించబడునని చెప్పారు. సంప్రోక్షణ అనంతరం ఈనెల 10వ తేదీ శుక్రవారం ఉదయం 8.46ని.లకు శ్రీ కేశవస్వామి వారికి కళ్యాణం మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించబడునని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే కెఎస్‌ఎన్‌ఎస్ రాజు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. కాబట్టి భక్తులు, పురప్రజలు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొని చూసి తరించి స్వామివారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించవలసినదిగా కోరుతున్నారు.

## వాలంటీర్లు సేవకులు... పనివాళ్ళు కాదు



మాడుగుల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

వాలంటీర్ అంటే సేవకులనీ, మన సొంత వాళ్ళు పనివాళ్ళు కాదనీ రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గతంలో పింఛను పొందాలంటే రోజుల తరబడి పంచాయితీ దగ్గర పడిగాపులు కాసేవారని, అలాంటిది జగన్ ప్రభుత్వంలో తెల్లవారుజామున ప్రతి ఇంటికి వెళ్లి పింఛను అందిస్తుంటే చులకనగా చూడొద్దని ప్రజలకు పలికారు. వాలంటీర్‌పై అపోహలతో అకారణంగా విమర్శలు చేయడం భావ్యం కాదని, వాలంటీర్లు పరాయి వాళ్లేమి కాదని వాళ్ళందరు మన అన్న, తమ్ముడు, అక్క చెల్లెమ్మలేనని చెపుతూ మీ మీ పరిధిలో 50 ఇల్లులకు సేవ చేయడానికి మీలో ఒకరిని నియమించామని, వాళ్లకు పారితోషకంగా ఇచ్చేది చాలా తక్కువ నగదు అని బుధవారం కె.కోటపాడు మండలం చౌడువాడలో నిర్వహించిన గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వాలంటీర్నని చులకనగా మాట్లాడిన ఓ వ్యక్తికి పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు హితబోధ చేశారు.

## ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలపై ప్రత్యేక డ్రైవ్

### 119 వాహనాలపై కేసులు నమోదు - 1.36లక్షలు జరిమానా వసూలు -2 వాహనాలు సీజ్

మాధవధార, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విశాఖపట్నంలో జిల్లాలో బోయపాలెం, ఎన్ఎస్‌టిఎల్, మద్దిలపాలెం, బీచ్‌రోడ్డు, గాజువాక ఏరియాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్లతో తిరుగుతున్న 119 వాహనాలపై కేసులు నమోదు చేసి రూ.1.36లక్షలు జరిమానా వసూలు చేసి 2 వాహనాలను సీజు చేయడం జరిగిందని డిటిసి రాజారత్నం తెలిపారు. ఎంవిఐలు ప్రవీణ్‌కుమార్, బుచ్చిరాజు, మన్మోహన్, గణేష్ రెడ్డి, సుధీర్, సత్యంనాయుడు, కె.శ్రీనివాస్, రోఖీమున్నిషా, మాధవి, ఎఎంవిఐలు శ్రీనివాస్ యాదవ్, సుమన్ కుమార్, సృజన, శిరీష, లలిత, ఎంఎస్‌వి ప్రకాశ్, డ్రైవ్‌లో పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సమ్మక్క-సారక్క జాతర



ఎటపాక, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర మహోత్సవంగా పేరొందిన సమ్మక్క సారక్క జాతర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కుంజా సత్యవతి అన్నారు. ఎటపాక మండలం చోడవరం పంచాయితీ పరిధిలో ఉన్న పండురంగాపురం గ్రామంలో ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే సమ్మక్క సారక్క జాతర మహోత్సవంలో భాగంగా బుధవారం కుంజా సత్యవతి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిచి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడారం జాతరకు వెళ్లలేని భక్తులు ఇక్కడికి పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవార్లని దర్శించుకుంటున్నారనీ తెలిపారు. ప్రధాన పూజారి అప్పక సీతారాములు పొడియం కల్యాణి, లలిత సుశీల తదితరులు పాల్గొన్నారు.

## కాలువ కల్వర్టు పనులకు శంకుస్థాపన

### పాల్గొన్న సర్పంచ్ మిర్తివాడ పోసి రత్నారెడ్డి

దేవీపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, డి.ఎన్.పాలెం గ్రామపంచాయితీ లోని పెద్దూరులో జరిగింది. డి.ఎన్.పాలెం గ్రామపంచాయితీ సర్పంచ్ మిర్తివాడ పోసి రత్నారెడ్డి మాట్లాడుతూ డి.ఎన్. పాలెం గ్రామం నుండి పెద్దూరు గ్రామానికి వర్షాకాలం వెళ్లాలంటే ఈ కాలువ దాటి వెళ్ళవలసి ఉండేది అన్నారు. ఒక్కొక్కసారి కొండ కాలువలు పొంగడంతో ఈ గ్రామా నికి వెళ్లడానికి మరొక మార్గం లేదన్నారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడారు గ్రామపంచాయితీ గ్రాంట్ నుండి గ్రాంట్ మంజూరు అయిందన్నారు. ఈ సందర్భంగా పెద్దూరు గ్రామానికి వెళ్ళే కాలువ కల్వర్టుకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశామన్నారు. గ్రామ పెద్దలు మిర్తివాడ కృష్ణారెడ్డి, పాములేటి బొజ్జి రెడ్డి, కుర్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ పాములేటి పండు రెడ్డి, వైసీపీ కార్య కర్తలు పాములేటి కాంతమ్మ, పాములేటి కొమ్మిరెడ్డి, మిర్తివాడ వెంకటరెడ్డి (రాయుడు), కుంజ్ల సన్యాసి రెడ్డి, పల్లా కృష్ణార్జున పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్కై మార్షల్ ఆర్ట్స్ పోటీలో మండల విద్యార్థి ప్రతిభ



అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ స్కై మార్షల్ ఆర్ట్ పోటీల్లో భారతదేశం తరుపున వివిధ విభాగాల్లో పాల్గొన్న మన జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి వివిధ పతకాలు సాధించినట్టు స్కై మార్షల్ ఆర్ట్ కోచ్ లెంక అప్పలరాము తెలిపారు. ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు నేపాల్‌లో జరిగిన 7వ సౌత్ ఏషియన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆనందపురం మండలం, సొంత్యాం పంచాయితీ మిందివానిపాలెం గ్రామానికి చెందిన నాగిశెట్టి జ్ఞానవర్ధన్ అండర్–14 విభాగంలో ప్రతిభ చూపి సిల్వర్ మెడల్ అందుకున్నారు. స్కై ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ నజీర్ అహ్మద్‌తో పాటు జిల్లా స్కై అధ్యక్షులు ఆళోక అప్పలరాము, గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదు

అరకులోయ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని, క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తును పొందాలని, అరకులోయ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.డి. బాబు, బాలల హక్కుల పరిరక్షణ వేదిక అల్లూరి జిల్లా కన్వీనర్ దా. బాకా లవకుశ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆర్‌బిజ సంస్థ ప్రాంగణంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక (సీఆర్‌పీఎఫ్) ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం, జీవితాలను బంగారు మయం చేసుకుందాం అనే అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ నేటి యువతరం మాదక ద్రవ్యాల వలన తమ జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువత అధికశాతం అనేక చెడు వ్యసనాలకు గురవుతూ, శారీరకంగా మానసికంగా ఎన్నో వ్యాధుల బారిన పడి అసువులు బాస్తున్నారని వివరించారు. ఇటువంటి చెడు వ్యసనాలకు యువత దూరంగా వుండాలని, ప్రతి ఒక్కరు మంచి బాటలో, క్రమ శిక్షణతో నడవాలని వారు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలు మానవ శరీరానికి హాని కలిగించే మత్తు పదార్థాలని అన్నారు. మాదక ద్రవ్యాలు వాడకం ఒక ప్రమాదకరమైన మృత్యు క్రీడ వంటిదని, వీటి నిర్మూలనకు గాను జిల్లా అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అరకు ఎస్ఐ సంతోష్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ కొర్రా ప్రసన్నకుమార్, ఆర్ బిజిఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు, వార్డ్ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ డి.అప్పారావు, ఆర్‌బిటి సిబ్బంది పాల్గొన్నారు.

## గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం



యలమంచిలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పాతవీధి సచివాలయం పరిధిలోని 4వవార్డు గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే యు.వి.రమణ మూర్తి రాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ (తేజ) యలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమాకుమారి పాల్గొన్నారు. వార్డులోని ప్రతి ఇంటింటికి పర్యటిస్తూ జగనన్న పరిపాలనలో వాళ్ల కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాల ద్వారా వారికి చేకూరిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైనా పథకాలు అందని కుటుంబాలకు తక్షణమే వారికి ఆ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం అనంతరం సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్‌ను వాలంటీర్లకు చిరుకానుకగా ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణి అమ్మాజీ, ఎంపీపీ బోధపు గోవింద్ మున్సిపల్ వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షులు దొర, బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## అడ్డతీగల మండల బిజెపి కార్యవర్గ సమావేశం

### మండల వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో పాదయాత్ర

అడ్డతీగల, ఫిబ్రవరి8, ప్రభాతవార్త



అడ్డతీగల మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం మండల కన్వీనర్ ముత్యాల విష్ణుమూర్తి ఆధ్వర్యంలో వేటమామిడి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు కెవివి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ అడ్డతీగల మండలంలో సమస్యలు, వాటి పరిష్కారానికి పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు పథకాలు అమలు చేయకుండా వైసిపి ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇస్తున్న నిధులు, సంక్షేమ పథకాలు వివరిస్తూ అడ్డతీగల మండలంలో అన్ని పంచాయతీలలో గల గ్రామాల్లో మార్చి 10వ తేదీ నుండి 31వ తేదీ వరకు పాదయాత్ర చేస్తూ ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా సెక్రెటరీ ఈ.స్వప్నకుమారి, అడ్డతీగల మండల ఇన్‌చార్జ్ కుంజం వీర వెంకట సత్యనారాయణమ్మ, రాష్ట్ర ఎస్టీ మోర్చా కోశాధికారి బివి.భారతి, జిల్లా ఉపాధ్యక్షులు చోళ్ళ బాబ్జి, మండల కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతా ప్రతిష్టాత్మకంగా తీసుకోండి

### గృహసారథులు, వాలంటీర్లు, కన్వీనర్ల సమావేశంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

చింతపల్లి ఫిబ్రవరి8 ప్రభాతవార్త



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లడంలోనూ ప్రజలను అవగాహన పరిచే కార్యక్రమాన్ని నాయకులు, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండలంలోని నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమంలో భాగంగా అన్నవరం, లోతుగెడ్డ, బెన్నవరం, బలపం, కుడుముసారి, తమ్మెంగుల గ్రామ సచివాలయాలకు సంబంధించిన కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్బ నర్సింగరావు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్ఎల్ఏ మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గంలో 97 గ్రామ సచివాలయాలు ఉన్నాయని, ప్రతి సచివాలయానికీ ముగ్గురు చొప్పున కన్వీనర్లు నియమించడం జరిగిందని చెప్పారు. ఒక్కొక్క వాలంటీరు 50 నుంచి 100 గడపల వరకు చూస్తున్న పరిస్థితి ఉందని ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలను చేరవేయడంలో గృహసారథులు, కన్వీనర్లు, వాలంటీర్లే కీలక పాత్ర పోషించాలని చెప్పారు. తమ క్లస్టర్ పరిధిలో ఉన్న ప్రతి గడపని టచ్ చేసి ప్రభుత్వ అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించగలిగితే చాలని ఆ పని చేయడంలో గృహసారథులు, కన్వీనర్లు, వాలంటీర్లు కీలక భూమిక పోషించినప్పుడు కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయి తీరుతారని ఆమె చెప్పారు. జగనన్న సంకల్పాన్ని ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓ ఎమ్మెల్యేగా తనకు ఎంత అయితే ఉందో ప్రజాప్రతినిధులుగా ఎంపిటీసీలకు, ఎంపీపీలకు, జడ్పిటిసిలకు, సర్పంచులకు, వార్డు మెంబర్లకు అంతే ఉందని ఆమె గుర్తు చేశారు. జెడ్పిటిసి పోతురాజు బాలయ్య ఎంపీపీ కోరాబు అనుషాదేవి, మండల అధ్యక్షులు మోరిరవి, మండల కన్వీనర్ కే తిరుపతి, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జైతి రాజులమ్మ, ఏఎంసీ డైరెక్టర్ అచ్యుత్, సర్పంచులు సలిమితి లక్ష్మయ్య, బొజ్జన్న దొర, సింహాచలం, మాజీ సర్పంచ్ సుంద్రు చిన్నబ్బాయి, ఎంపీటీసీలు పాంగి బాబురావు, లోవరాజు, సూరిబాబు, సొన్ని, వార్డ్ మెంబర్లు భీమన్న, బలపం ఎంపిటిసి, లోతుగెడ్డ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, సీనియర్ నాయకులు మంజు, నాయకులు, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల్ని అణిచివేయడానికే జీవో నెంబర్ ఒకటి

అరకులోయ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ప్రజా సమస్యలపై చేస్తున్న ఉద్యమాలను అణిచివేయడానికేనని జీవో నెంబర్–1ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స అన్నారు. మంగళవారం సిపిఎం అల్లూరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అరకు వేలి గిరిజన సంఘం కార్యాలయంలో జీవో నెంబర్ ఒకటికి వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాన్ని తీసుకొచ్చి ప్రతిపక్షాలు చేస్తున్న పోరాటాల్ని, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు పోరాటాన్ని అణిచివేయడానికి జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చారని తెలిపారు. రాష్ట్రంలో జగన్ నియంతలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలు జరిగేవని, అప్పట్లో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక చట్టాల్ని వ్యతిరేకించి భారతీయులందరూ ఐక్యంగా ఉద్యమించారని చెప్పారు. జగన్ ప్రభుత్వం నేడు మళ్లీ బ్రిటిష్ ప్రభుత్వం చేసిన చట్టాల్ని తీసుకొొచ్చి ప్రజలపై ఉక్కుపాదం మోపాలని చూస్తుందన్నారు. వైఎస్సార్ పార్టీ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. సభలు సమావేశాలు జరపకూడదని నిబంధనలను పెడుతుందని, ఇది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. తక్షమే జీవో నెంబర్ ఒకటిని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రజా సంఘాలు ప్రతిపక్ష పార్టీలు కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ అరకు మండల అధ్యక్షులు శెట్టి బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడితే జైల్లో పెడుతున్నా రని అన్నారు. జనసేన అరకు పార్లమెంట్ కన్వీనర్ మాదల శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి ప్రజలకు కష్టాలు ఎదురవుతున్నాయని, తక్షణం ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని అన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుకి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలకి మార్చడానికి జగన్ ప్రభుత్వం ఇటువంటి చీకటి జీవోలు తీసుకొస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులను కూడా వదలకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇటువంటి పాలన ఎన్నడూ చూడలేదని తెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, అరకువేలి మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, హ్యూమన్ రైట్స్ ఫారం కన్వీనర్ చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభుదాసు, టిడిపి నాయకులు ఎస్.కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పి.స్వామి, సిఐటియు నాయకులు మగ్గన్న పాల్గొన్నారు.



## హౌసింగ్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

కోటవురట్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో వచ్చే యుగాది నాటికి హౌసింగ్‌కు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ రవి సుభాష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అనకాపల్లి కలెక్టరేట్ నుంచి తహశీల్దార్లు ఎంపీడీవోలతో పాటు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచ్ఛ సంకల్పం కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్పందనలో వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఉపాధి పనులు పరిశీలను పిడి సంతృప్తి

నక్కపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలంలోని కాగిత గ్రామంలో ప్రతిష్టాత్మంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పిడి సందీప్ పరిశీలించారు. బుధవారం ఇక్కడికి వచ్చిన ఆయన ఏపీ వో ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఎవెన్యూ ప్లాం టేషన్, చెరువుగట్టుపై మొక్కల పెంపకం కార్య క్రమాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అమృత సరోవర్ పథకం కింద 122 చెరు వులకు గాను 65 పూర్తి చేశామన్నారు. కొత్తగా మరిన్ని చెరువులను తవ్విస్తున్నామని, ఒక్కో దానికి 20 నుంచి 24 లక్షల వరకు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. ఈ ఏడాదిలో కోటీ పని దినాలుగాను, 88 లక్షలు పూర్తి అయ్యాయని ఇందుకోసం సుమారు 173 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. రానున్న సంవ త్సరానికి కోటి యాభై లక్షల పని దినాలు చేయాలనేది లక్ష్యంగా తెలిపారు. ఇందుకు 385కోట్లు ఖర్చ వుతుందని పీడి చెప్పారు. ఆయనతోపాటు ఏపిడి శ్రీను ఉన్నారు.

## ఘనంగా క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

అరకులోయ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



నెహ్రూ యువకేంద్రం, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్టర్ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించారు. బాలురకు 3 విభాగాలలో, బాలికలకు 2 విభాగాలలో పోటీలు నిర్వహించారు. అరకు క్లస్టర్ పరిధిలో యువతీ యువకులు ఈ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి కళాశాలల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్.రామకృష్ణ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, ఎన్ఎస్ఎస్ పీఓ వై.విజయలక్ష్మి పీడీలు ఎస్.అప్పారావు, కె.నారీ, లైబ్రేరియన్ వి.కామేశ్వరరావు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంను పెంపొందించవచ్చన్నారు.

## విధి నిర్వహణలో నిజాయితీగా ఉద్యోగం చేసిన అధికారి జకీర్ హుస్సేన్



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో సీలేరు ఏపీ జెన్కోలో రెండున్నరేళ్లు నిజాయితీతో విధి నిర్వహణకు భంగం కలగకుండా ఉద్యోగం చేసిన అధికారి జకీర్ హుస్సేన్ అని ఏపీ జెన్కో ఇన్చార్జి ఎస్ఈ బాబూరావు అన్నారు. బుధవారం సీలేరు కళ్యాణమండపంలో సీలేరులో ఈఈగా పనిచేసి బదిలీపై వెళ్తున్న జకీర్ హుస్సేన్ను స్థానికులు ఘనంగా సన్మానించారు. కరోన విపత్కర సమయంలో ఈఈగా బాధ్యతలు స్వీకరించిన జకీర్ హుస్సేన్ కార్మికులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకున్నారని, విధి నిర్వహణలో కూడా సిబ్బందితో నిరంతరం పనిచేస్తూ తానే స్వయంగా పర్యవేక్షణ చేస్తూ మంచి ఆదరాభిమానాలు పొందారని ఇన్‌చార్జి ఎస్ఈ బాబూరావు అన్నారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో నీతి నిజాయితీలకు మారుపేరుగా జకీర్ హుస్సేన్ నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఈఈ జకీర్ హుస్సేన్‌కు కార్మికులు, ఇంజినీర్లు, స్థానికులు పౌర సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఈఈ ప్రభాకర్, డొంకరాయి ఈఈ వరప్రసాద్, సీఆర్పీఎఫ్ సహాయ కమాండెంట్ సురేష్, డీఈఈ. అప్పలనాయుడు, ఏఈఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

కోటవురట్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో సుంకపూర్, కొత్తూరు గ్రామాల్లో ఖాళీగా ఉన్న రెండు అంగన్వాడీ ఆయా పోస్టులకు ఈనెల 13వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక ఐసిడిఎస్ పిఓ ఎల్.సుజాత విజ్ఞప్తి చేశారు. 21సం.ల నుంచి 35సం.ల లోపు వయస్సు గలవారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులుగా పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కోటవురట్ల ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా అందజేత

కోటవురట్ల-ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు మృతి చెందిన లక్ష్మణ్ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా బుధవారం అందజేశారు. కోట వురట్ల మండలం కైలాస పట్నం శివారు గ్రామం రాజగోపాలపురంలో రెండు రోజుల క్రితం గూడుపు లక్ష్మణ్ అనే వ్యక్తి దురదృష్టవశాత్తు మృతిచెందిన విషయం తెలిసినదే. మృతుడికి వైఎస్సార్ బీమా వర్తింపు చేస్తూ లక్ష రూపాయల్లో అందజేయనున్నారు. ఇందులో భాగంగా ముందుగా రూ.10,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు, పాయకరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంతర వెంకటలక్ష్మి, గ్రామ కార్యదర్శి సంతోషి, గ్రామ పెద్దలు వి.కృష్ణ, డి.సత్తిబాబు పాల్గొన్నారు.



## చురుగ్గా చెరువు అభివృద్ధి పనులు

కోటవురట్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కోటవురట్ల మండలం జల్లూరులో గల చెరువు అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. రోజు 100 నుంచి 200 మంది ఉపాధి కూలీలు పనుల్లో పాల్గొంటు న్నారు. నాలుగు వారాల నుంచి చెరువు పనులు చేస్తున్నట్లు కూలీలు తెలిపారు. ఉపాధి హామీ పథకం ఏపీఓ గంగునాయుడు మాట్లాడుతూ మండలంలో రోజు 4850 మంది కూలీలు పని చేస్తున్నట్లు తెలిపారు.

## గృహ నిర్మాణాలపై ఎండిఓ దెందుకూరి ప్రత్యేక సమావేశం

నక్కపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలంలోని గోడిచర్ల గ్రామంలో జగనన్న గృహ నిర్మాణాల విషయమై లబ్ధిదారులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ముందుగా ఎండిఓ దెందుకూరి సీతారామరాజు లేఔట్‌లో ఉన్న లబ్ధిదారులు అందరితో సమావేశమయ్యారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా పేదవాడికి పక్కా గృహం ఉండాలని, ఆలోచనతోనే ఈ ప్రయోగాన్ని చేపట్టారని, అందుకోసం ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేయకుండా మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవాలని సూచించారు. ఎండిఓ సీతారామరాజు తోపాటు హౌసింగ్ ఏఈ రాజు, కార్యదర్శి సాయి లక్ష్మిలతోపాటు సర్పంచ్ అల్లు పార్వతి అధ్యక్షతన ఒక్కొక్క లబ్ధిదారులతో చర్చించి గృహాలు నిర్మించుకునేందుకు ముందుకొచ్చేటట్లు చర్యలు చేపట్టారు. వేగవంతంగా గృహాలు నిర్మిస్తే మెటీరియల్‌తో పాటు పేమెంట్లు కూడా సంబంధిత అకౌంట్లో జమ చేసేందుకు ప్రయత్నిస్తామని ఎండిఓ తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ రాము, నల్లల రామకృష్ణ, అల్లు రమణ ఉన్నారు.

## జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన



కోటవురట్ల,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

కోటవురట్ల మండలం బాపిరాజు కొత్తపల్లి గ్రామంలో బుధ వారం జల జీవన్ మిషన్ పనులకు గ్రామ ఎంపీటీసీ పెట్ల రాం బాబు, సర్పంచ్ లింగన్నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సం దర్భంగా ఎంపిటిసి రాంబాబు మాట్లాడుతూ ఈ పనులకు రూ. 33లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు.

## అగ్ని బాధితులను పరామర్శించిన కర్రీ

నక్కపల్లి, ఫిబ్రవరి8 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధమైన సంఘటనపై విషయం తెలుసుకున్న ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం శివారు కోనవానీపాలెం గ్రామానికి చెందిన మామిడి తాతబ్బాయి కుటుంబాన్ని సర్పంచ్ కర్రీ సత్యనారాయణ బుధవారం పరామర్శించారు. జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసు కున్నారు. వీఆర్వో నూకరాజు జరిగిన నష్టాన్ని సర్పంచ్ సత్య నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పక్కా ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వార్డు సభ్యుడు సింహాద్రి యాదవ్, దుర్గబాబు, బొజ్జన్న తదితరులు ఉన్నారు.

## రైతుల ఆందోళన ... న్యాయం చేయండి

నక్కపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



తమ పండించిన ధాన్యాన్ని కొను గోలు చేసినప్పుడు నిర్ణయించిన ధర ప్రకారమే మిల్లర్లు ధర చెల్లిం చాలని విక్రయించిన రైతులు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం నక్కపల్లి శివారు ఎంఎస్బీ పాలెం వద్ద ఉన్న రైస్ మిల్ వద్ద గుడిచర్ల డొంకాడ కొత్తూరు, యలమంచిలి ప్రాంతాలకు చెందిన రైతులు ఆందోళన దిగారు. ఈ మేరకు నల్లల నారా యణరావు బద్ధపు అప్పలరాజు, కొండ్రపు పల్ల నాగేశ్వర రావు, ముసలి నాయుడు లకు చెందిన ధాన్యం ఒక మిల్లర్ యజమాని వ్యవసాయ అధికారుల సూచ నల మేరకు కొనుగోలు చేశారు. ఆ మేరకు ధాన్యం మిల్లర్ యజమానులకు 76.400కేజీలు 1550 రూపాయలకు ధర నిర్మించగా ఆ ధర ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అన్ని పరిశీలించి తీసుకున్నారు. అనంతరం మిల్లు దగ్గరకు వచ్చేసరికి ధాన్యం రంగు మారిందని, అంత ధర ఇవ్వడానికి సాధ్యం కాదని చెప్పడంతో రైతుల ఆందోళన దిగారు. ఈ విషయాన్ని వీఆర్వోలు చిట్టిబాబు, అబ్బులు రైస్ మిల్లు వద్దకు చేరుకొని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇది దారుణం అని ఎలా అయితే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక విలేకరులు ఎదుట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మిల్లర్ యజమానితో సంప్రదించగా ధాన్యం పూర్తిస్థాయిలో పరిశీలించమని, చెప్పేమే తప్ప ధర విషయంలో మాట్లాడలేదని, రైతులకు అనుకూలంగా ఉండేటట్లు వ్యవసాయ అధికారుల సమక్షంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాము రైతు భరోసా కేంద్రాల నుంచి మన బాలవారిపాలెం వద్దకు తెచ్చిన ధాన్యాన్ని ఇక్కడ నిర్వాహకుడు తీసుకోవడం లేదంటూ నక్కపల్లి యలమంచిలి మండలాలు చెందిన రైతులు బుధవారం మిల్లు వద్ద నిరసన తెలిపారు.

## టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషినల్ ఫుడ్ అందజేత



పీఎం పాలెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత 9 సెప్టెంబర్ న ప్రారంభించిన సందర్భంగా బుధవారం డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డిఎల్‌ఓ కార్యాలయం నందు ఫార్మాజెల్ కంపెనీ వారి సహకారంతో టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషనల్ ఫుడ్ అందించారు. మందులు క్రమం తప్పకుండా వాడడం వలన టీబీ వ్యాధి నుంచి ముక్తి పొందవచ్చునని తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల టీబీ వ్యాధి రాకుండా చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం ఆర్ట్ సెంటర్‌ను డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పూర్ణేంద్ర బాబు, డిఏఎల్‌టిఓతో కలిసి సందర్శించి వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశం డా.పూర్ణేంద్ర బాబు, డా.బి.ఉమాపతి, వైద్యులు, బి.నాగభూషణం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిను సందర్శించిన జడ్పిటిసి

మాడుగుల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కే.కోటపాడులోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని కే.కోటపాడు జెడ్పీటీసీ, మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త ఈర్ల అనురాధ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక చొరవతో సామాన్యులకు మెరుగైన సేవలను అందించేందుకు ఈ ఆసుపత్రి లో 100 పడకలను ఏర్పాటు చేయనుండటంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రిలోని బాలింతలను, వైద్య సేవలు పొందుతున్న రోగిగ్రస్తులను ఆత్మీయంగా పలకరించి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

## గొర్రెలు, మేకలకు ఉచిత పి.పి.ఆర్.వ్యాధి నిరోధక టీకాలు



మాడుగుల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలోని పశు వైద్య సిబ్బంది 3 బృందాలుగా ఏర్పడి మూడు నెలలు వయసు దాటిన గొర్రెలు, మేకలకు ఉచితంగా పి.పి.ఆర్. వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా బుధవారం వొమ్మలి జగన్నాధపురం గ్రామంలో 200 మేకలకు, శంకరం పంచాయితీ కొత్తవలస గ్రామంలో 187 మేకలకు, తాటిపర్తి పంచాయితీ బిళ్ళలపాలెం గ్రామంలో 145 మేకలకు మొత్తం 532 జీవాలకు పి.పి.ఆర్. వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని మాడుగుల ఏరియా సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు తెలిపారు. మొత్తంగా మండలంలో ఇప్పటి వరకు 2156 జీవాలకు పి.పి.ఆర్.వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందనీ తెలిపారు.

**దిబ్బపాలెంలో వ్యాధి నిరోధక టీకాలు**

చీడికాడ మండలంలోని పశు వైద్య సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి మూడు నెలలు వయసు దాటిన గొర్రెలు, మేకలకు ఉచితంగా పి.పి.ఆర్. వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా బుధవారం దిబ్బపాలెంలో 150 జీవాలకు పి.పి.ఆర్. వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని చీడికాడ పశు వైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డా.జి.గాయత్రిదేవి తెలిపారు. మొత్తం మండలంలో ఇప్పటివరకు 1142 జీవాలకు పి.పి.ఆర్. టీకాలు వేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## పురాణ ఇతిహాసాలు మానవాళి మనుగడకు మార్గదర్శకాలు

### కంచికామకోటి పీఠాధీశ్వరులు శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి

మాధవధార, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సనాతన భారతీయ ఋషులు అందించిన పురాణాలు, ఇతిహాసాలు, ఉపనిషత్తులు, వేద వేదాంగ రహస్యాలు మానవాళి మనుగడకు మార్గదర్శకాలని, ఆధునిక యుగంలో నిత్య నూతన ఆధ్యాత్మిక విజ్ఞాన చైతన్య సౌరభాలని కంచికామకోటి పీఠాధీశ్వరులు శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి ప్రభోదించారు. ఎంవీపికాలనీ సెక్టార్-6లోగల ఏబీసీ పార్క్ ప్రాంగణంలో శక్తి పంచాయితన యాగ పూర్వక శ్రీ సౌందర్యలహరి ప్రవచన మహోత్సవంలో ఆయన తన శిష్యబృందంతో ముఖ్యఅతిథిగా పాల్గొని బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ ప్రసంగాన్ని ఆసక్తిగా వీక్షించి, ఆయన తన ఆధ్యాత్మిక చైతన్య ప్రభోద ప్రసంగాలద్వారా సనాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణకు షణ్ముఖశర్మ చేస్తున్న నిరంతరకృషి అద్వితీయమన్నారు. ఈనాటి యువత ఆధ్యాత్మిక భావాలు అలవడి సన్మార్గంవైపు నడిచే దిశగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న కేవీఎస్ శ్యామ్, అరుణాగాయత్రి దంపతులను, నిర్వాహకులు వీవీ ఆదినారాయణ మూర్తి, దొంతకుర్తి శ్రీనివాస్, మాత భక్త బృందాన్ని ఆయన ఆశీర్వదించి అభినందించారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో 108మంది దంపతులు పాల్గొన్నారు. కుమారి నాగవైష్ణవి, విష్ణుప్రియల బృందం ఆలపించిన కీర్తనలు, భక్తి సంగీత గానామృతం ఆద్యంతం ఆహుతులను అలరించాయి. శ్రీవారి సేవాబృందం- మాస్టర్ ఇకె జనకులం కో-ఆర్డినేటర్ చింతలపాటి శ్రీనివాసరాజు, నగర ప్రముఖులు, వేయిమందికి పైగా భక్తులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు త్రాగి మృత్యువాత పడిన కుటుంబాన్ని పరామర్శించిన విచారణ చేపట్టిన ఎంపీడీవో



గూడెంకొత్త ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం గాలికొండ పంచాయితీ చిన్న ఆకులూరు గ్రామంలో సోమవారం కల్తీ జీలుగు కల్లు తాగి నలుగురు తీవ్ర అస్వస్థతకు గురై ఒకరు మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయమై పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆదేశాల మేరకు గూడెంకొత్తవీధి ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు ఆ గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మృతుడు పాంగి లోవ రాజు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా రావలసిన పెన్షన్, వైఎస్సార్ బీమా పథకాలు మంజూరయ్యేలాగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యదర్శులు శ్రీనివాస్, బాలకృష్ణ వాలంటీర్ పాల్గొన్నారు.

## ఐటీడీఏ కోర్టు కేసుల విచారణ వాయిదా : ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ

పాడేరు ఫిబ్రవరి 8,ప్రభాతవార్త

ఈనెల పదో తేదీన ఐటిడిఏలో నిర్వహించవలసిన కోర్టు కేసుల విచారణ తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ బుధవారం తెలిపారు. తదుపరి కోర్టు కేసులు విచారణ ఎప్పుడు నిర్వహించేది కక్షిదారులకు నోటీసులు జారీ చేస్తామని పేర్కొన్నారు. శుక్రవారం కోర్టు కేసు నిమిత్తం ఎవరు ఐటిడిఏకి రావద్దని కోరారు.

## ముఖాధారిత యాప్, బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలి

### ఆస్పత్రి వద్ద ధర్నా చేసిన కార్మికులు -జిల్లా ఆసుపత్రి వద్ద నిరసన, సూపరింటెండెంట్ కె.కృష్ణారావుకి వినతిపత్రం

పాడేరు,ఫిబ్రవరి8,ప్రభాతవార్త



వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ కార్మికులకు, ముఖాధారిత యాప్, బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలని కోరుతూ బుధవారం జిల్లా ఆసుపత్రి వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిటు నాయకులు ఎల్.సుందరరావు మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూ రిటీ కార్మికులకు, ముఖాధారిత యాప్, బయోమెట్రిక్ విధా నం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతంలో జిల్లా ఆసుపత్రిలు పాడేరు, అరకు వేలి, చింతపల్లి, ముంచంగిపుట్టు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఏరియా ఆసు పత్రిలో శానిటేషన్(పారిశుధ్య), సెక్యూరిటీ కార్మికులకు కనీస వేతనం 16వేలు వేతనం ఇవ్వవలసి ఉన్న ప్పటికీ కార్మికుల జీతాల నుండి ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ కోత విధించి మిగిలిన జీతం ఇవ్వవలసి ఉండగా, సదరు కాంట్రాక్టర్ కేవలం శానిటేషన్ కార్మికులకు రూ.9వేల నుండి రూ.10,700 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. సెక్యూరిటీ కార్మికులకు కేవలం రూ. 8,366 మాత్రమే చెల్లిస్తున్నారని ప్రభుత్వం నిర్ణ యించిన జీతం ప్రకారం పీఎఫ్, ఈఎస్ఐ జమలు పోను ప్రతి కార్మికులకు కనీస వేతనం రూ.13,900 జీతం రావలసి ఉందని కానీ కాంట్రాక్టు తక్కువ వేతనం ఇస్తున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవా ల్సిందిగా కోరారు. పాత కాంట్రాక్టర్ చెల్లించవలసిన పిఎఫ్ సొమ్ము వెంటనే చెల్లించాలని కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ కార్మికులకు కొత్త పిఎఫ్ నెంబర్లు ఇచ్చి ప్రతి నెల పిఎఫ్ జమ చేయాలని యూనిఫామ్ అలౌన్స్ ఇవ్వాలని సేఫ్టీ పరికరాలు అందించాలని అదనపు పనులు అప్పగించరాదన్నారు. గతంలో అనేక మార్లు పై స్థాయి అధికారులకు తెలియ జేసినా సమస్యలు పరిష్కరించలేదన్నారు. సమస్య పరిష్క రించక పోతే నెల ఆఖరికి పనులు నిలుపుదల (సమ్మె) చేస్తామని అన్నారు. పారిశుధ్య కార్మిక యూని యన్ జిల్లా కార్యదర్శి ఆర్.ముత్యాలమ్మ, గాటి, లక్ష్మి నగలక్మి, సెక్యూరిటీ కార్మికులు పాల్గొన్నారు.

## పందుల సైర విహారంతో గ్రామస్తులు బెంబేలు

ఆనందపురం, ఫిబ్రవరి 8:, ప్రభాతవార్త

ఆనందపురం మండలం వేములవలస గ్రామపంచాయితీలో పందులు సైర విహారంతో గ్రామస్తులు బెంబేలెత్తుతున్నారు. నెల రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు పంచాయితీలో పందులను వదిలి వేయదంతో గ్రామాలలో పందులు సంచరించడంతో భయం ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా గ్రామాలలో చిన్నపిల్లలు సంచరిస్తుండడంతో పందులు ఏ విధంగా దాడి చేస్తాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని మురుకు గుంటలను స్థావరాలుగా చేసుకొని బురదను వెదజల్లుతూ వ్యాధులకు కారణం అవుతున్నాయి. పట్టించుకోవలసిన అధికారులు చూచి చూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో గ్రామస్తులకు తలనొప్పిగా తయారైంది. పంచాయితీలో ఎప్పుడు లేని పందులు అకస్మాత్తుగా గ్రామాల్లో దర్శనమివ్వడంతో ఆందోళన చెందుతున్నారు. గ్రామ ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రావు మాట్లాడుతూ పంచాయితీలో పందులు ఎప్పుడూ ఉండేవి కాదని కొంతమంది ఈ మధ్యనే పందులను గ్రామాల్లో వదిలేశారని వీటి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందులు నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు వైద్యం

### అందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాష





పాడేరు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధి పెదబయలు మండలం గలగండ గ్రామం సమీపంలో జరిగిన ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదంలో గాయపడిన 5 మందిని హుటాహుటిన 108 వాహనంలో ద్వార జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సి జమాల్ భాషా తెలిపారు. క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రి పాడేరు వెళ్లి పరామర్శించడం జరిగిందని అత్యవసర వైద్యం అవసరమైనవారికి మెరుగైన వైద్యం కొరకు జిల్లా ఆసుపత్రి కే.జి.హెచ్ విశాఖపట్నంలో తరలించాలని సూపరింటెండెంట్ డా.కే కృష్ణారావుని ఆదేశించడం జరిగిందన్నారు. అనంతరం డయాలిసిస్ సెంటర్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. రోజు వారి అందిస్తున్న కేసుల వివరాలను సిబ్బందికి అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. పాడేరు జిల్లా ఆసుపత్రి ప్రసూతి విభాగం సమీపంలో శిశువును వదిలి వెళ్ళిన విషయాన్ని తెలుసుకుని ఎస్.ఎన్.సి.యు పాడేరు వద్దకు వెళ్లి వైద్యుల పర్యవేక్షణలో ఉన్న శిశువు ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ని అడిగి తెలుసుకున్నారు. శిశువు ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిన అనంతరం శిశు సంరక్షణ కొరకు శిశు సంక్షేమ శాఖ అధికారివారికి అందజేయవలసిందిగా ఆదేశించారు. పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కే లీలాప్రసాద్, జిల్లా ఆసుపత్రి సూపరింటేన్డెంట్ డా.కే కృష్ణారావు, వైద్యాధికారులు పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, జిల్లా టి.బి. పర్యవేక్షకులు వి.కిరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వాహనాలు వేలం

పాడేరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

పాడేరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ నేరాలలో పలు కేసుల్లో పట్టు బడిన వాహనాలకు బహిరంగ వేలం ఈనెల 9న మధ్యాహ్నం 2గం. నుంచి పాడేరు ఎస్ఈబి స్టేషన్‌నందు నిర్వహించబడునని ఈ వేలం అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ పాడేరు వారి పర్యవేక్షణలో జప్తు చేయబడిన వాహనాలను ఎంవిఐ నిర్ధారించిన ధర నుంచి బహిరంగ వేలం వేసి, పాడిన మొత్తం అదనంగా జిఎస్టీ కూడా చెల్లించాలని ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనదలచిన వారు రూ.5వేలు ముందుగా చెల్లించి టోకెన్లను పొంది వాహనాలను కొనుగోలు చేయవచ్చని వేలంపాటులో వాహనాలు పొందలేని వారికి నగదు తిరిగి ఇవ్వడం జరుగుతుందని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ తండ్రికి టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

భీమునిపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం పరిధి జీవీఎంసీ మూడో వార్డు తోట వీధిలో మాజీ కౌన్సిలర్ అద్దపాక గురునాథ్ తండ్రి పెద్దకర్మ కార్యక్రమానికి బుధవారం వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన భీమిలి నియోజక వర్గం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి మూడో డివిజన్ అధ్యక్షులు గంట నూకరాజు, బొద్దు రమేష్, వాడమదుల రాంబాబు తదితర నేతలు పాల్గొన్నారు.

## 18న డే అండ్ నైట్ వాలీబాల్ పోటీలు

భీమునిపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఫిబ్రవరి 18న చిట్టివలస ఫుట్ బాల్ గ్రౌండ్ లో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు (డే, నైట్) నిర్వహించనున్నట్లు చిట్టివలస భీమిలి వాలీబాల్ అసోసియేషన్ కన్వీనర్ బోర శ్రీనివాస్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ పోటీలు నాకౌట్, లీక్ పద్ధతిలో జరుగునని అన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.10వేలు ద్వితీయ బహుమతి రూ.6వేలు, తృతీయ బహుమతి రూ.4వేలు, నాలుగవ బహుమతి రూ.2వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనే టీములు వారిని సంప్రదించాలన్నారు.

## అనుమతి లేకుండా సముద్రతీరంలో నిర్మాణం





భీమునిపట్నం, ఫిబ్రవరి, 8, ప్రభాతవార్త

ప్రభుత్వం టూరిజం ప్రాజెక్టుగా భీమిలి ఎర్రమట్టి దెబ్బల ప్రాంతంలో రెస్టారెంట్ నిర్మించి లీజుకు ఇవ్వడం జరిగింది. మార్లిన్ వే రెస్టారెంట్‌లో ప్రభుత్వం నిర్మించిన భవనాలు కాకుండా అనుమతి లేకుండా మరో భవనం నిర్మించడంపై భీమిలి ఎ.సి.పి. శ్రీనివాసరావు భవనం కూల్చి వేశారు. అదే రెస్టారెంట్లో సముద్రం ఒడ్డున నిర్మించిన కేఫ్ భవనం తొలగించమని ఏసిపి శ్రీనివాసరావు హెచ్చరించారు. సముద్ర తీరంలో మట్టి వేసి భవనం నిబంధనలకు విరుద్ధముగా నిర్మించారు. పాత భవనంపై మరో అంతస్తు అనుమతి లేకుండా నిర్మించడాన్ని అధికారులు గుర్తించారు.

## పాఠశాల పెచ్చులూడి గాయాలైన విద్యార్థుల సంఘటనపై ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

భీమునిపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పద్మనాభం పంచాయితీలో ఉన్న అర్చకునిపాలెం ప్రాథమిక పాఠశాలలో పెచ్చులూడి విద్యార్థులకు గాయాలైన సంఘటనపై బుధవారం ఆర్జెడి పాఠశాలను సందర్శించారు. సందర్శనలో భాగంగా పాఠశాలను నిశితంగా పరిశీలించి పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులలో నాణ్యత లోపం వలన ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఈ సంఘటన జరిగిందని సందర్శించిన ఆర్జెడి ప్రిన్సిపల్ సెక్రెటరీకి తెలియపరిచారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ జిల్లా విద్యాశాఖ అధికారులకు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై తీసుకునే చర్యలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులకు సోకజ్ నోటీసులను జారీ చేయడం జరిగిందని ఈ సంఘటనపై బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని ఆర్జెడి తెలిపారు. దేవాలయం లాంటి స్కూల్లో పనులలో ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఎప్పుడో జరగవలసిన పనులను కాలయాపన చేయడం వలన ఇంజనీరింగ్ అధికారులపై ఆర్జెడి ఆగ్రహం వెలిబుచ్చారు. ఆర్‌జెడి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

## ఒడిస్సా కార్మికుల పిల్లలకు అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజనాలు



భీమునిపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామపంచాయితీలో ఉన్న ఇటుక బట్టీలలో పని చేస్తున్న కార్మికుల పిల్లల కోసం మద్ది గ్రామంలో పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగినదని డీఈవో చంద్రకళ తెలిపారు. ఈ కార్మికుల పిల్లల కోసం ఇద్దరు ఒరియా టీచర్లను ఏర్పాటు చేశామని ప్రస్తుతం వందమంది ఒరిస్సా కార్మికులు పిల్లలు ఈ పాఠశాలకు వస్తున్నారని తెలిపారు. ఈ విద్యార్థులకు అక్షయపాత్ర ద్వారా ప్రతి రోజు మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కార్మికుల పని పూర్తయినంతవరకు ఈ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. త్వరలో విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ బ్యాగ్స్ షూస్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండలం ఎంపీపీ కే రాంబాబు ఇటుక బట్టీల నిర్వాహకుడు పోక రామకృష్ణ పద్మనాభ మండల విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

నర్సీపట్నం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మత్తు పదార్థాల వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండి వారి భవిష్యత్తును బంగారు బాటగా తయారు చేసుకోవాలని నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.చిన్నారావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బుధవారం విద్యార్థులచే ర్యాలీని నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని, మత్తు పదార్థాలను నిరోధించాలని మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖేల్ ఇండియా నేషనల్ బాక్సింగ్‌కు వెళ్లనున్న ముగ్గురు బాక్సర్లు



నర్సీపట్నం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఈ నెల 12 నుంచి 16 వరకు హర్యానాలోని జరిగే ఫస్ట్ ఖేల్ ఇండియా నేషనల్ బాక్సింగ్ అండర్ 14 విభాగంలో నింజాస్ అకాడమీకి చెందిన ముగ్గురు బాక్సర్లు పాల్గొననున్నారు. ఎం.లాస్య (34 కేజీల విభాగం), జి.జ్యోతి (42 కేజీల విభాగం), కె.హర్షిత (65 కేజీల విభాగంలో వీరంతా ఈ నెల 9న వీరంతా హర్యానా బయలుదేరి వెళ్లనున్నారు. ఈ మేరకు వీరిని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి వీరిని అభినందిస్తూ నేష నల్ మెడల్స్ సాధించి నర్సీపట్నంకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇందులో మెడల్స్ సాధించిన వారికి ఖేలో ఇండియ వారు లక్షల నగదు క్యాష్ అవార్డుతో పాటు ప్రతీ నెల 10వేల నుండి స్కాలర్‌షిప్ కూడా ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే స్టేట్ స్కూల్ గేమ్స్‌లో సాధించిన బొంతు మౌనికను ప్రత్యేకంగా అభినందించారు శాప్ కోచ్ అబ్బు, కోచ్ శేఖర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



యలమంచిలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఈనెల 12న కాకినాడలో జరగనున్న 38వ రాష్ట్రస్థాయి సీనియర్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు సోమవారం క్రీడాకారుల ఎంపిక నిర్వహించినట్టు టైక్వాండో కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. యలమంచిలి వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ ఎంపిక పోటీల్లో విశాఖపట్నం అనకాపల్లి ఉమ్మడి జిల్లాల సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. బాలురు, బాలికలకు 8 కేటగిరీలో ఈ ఎంపిక జరిగిందని ఈ ఎంపికలో బాలుర విభాగంలో బి.శేషు, ఎం.నాగేశ్వరరావు, ఏ.రవితేజ గణేష్, పి.గణపతి విజయ్, ఐ.గురుప్రసాద్ నాయుడు, జె.నవీన్ జి.విజయ్‌కుమార్ బాలుర విభాగంలో జి.లిఖిత, ఆర్.పల్లవి, టి.శ్వేత, యు.జయశ్రీ, కె.రేణుకశ్రీ ఎంపికయ్యారని తెలిపారు. జట్టు ఎంపిక జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అచ్చుంనాయుడు పర్యవేక్షణలో జరిగిందన్నారు. ఈ పోటీలకు జిల్లా కోచ్ నాగిరెడ్డి సత్యనారాయణ, నేషనల్ రిఫరీ కల్లేపల్లి శంకర్రావు, బి.గోపాలకృష్ణ, శ్రీను న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారని తెలిపారు. ఎంపికైన జట్టును న్యూ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అచ్యుత రెడ్డి, ఎంపీపీ బోధపు గోవిందు, బోద్ధపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, ఆ రేపు గుప్తా అభినందించారు.

## చెరువు స్థలాన్ని సర్వే చేసిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

యలమంచిలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపెల్లిలో చెరువు పోరంబోకు స్థలంలో వందేళ్ల నాటి చెట్టు ఒకటి ఉండేదని దానిని కొద్ది రోజుల కిందట రాత్రికి రాత్రే తొలగించి ఆ ప్రదేశంలో నిర్మాణం చేపట్టాలని కొందరు ప్రయత్నించారని కానీ ప్రజలు దానిని వ్యతిరేకించడంతో పాటు స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక కమిషనర్‌కు, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతంలో చెరువు పోరంబోకు స్థలం ఎంతవరకు ఉన్నది అనేది తెలుసుకునేందుకు, చెరువు పోరంబోకు స్థలం ఎంత ఉన్నదో సర్వే చేయించి ఆ నివేదికను మున్సిపాలిటీకి పంపిస్తామని దానికి అనుంగానే బుధవారం గ్రామంలో ప్రభుత్వ రెవెన్యూ సర్వేయర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సచివాలయ టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు అందరూ ఆ పనిలో నిమగ్నమయ్యారు. సర్వే పూర్తయిన వెంటనే ఆ రిపోర్టును మున్సిపాలిటీ అధికారులకు అందజేస్తామని రెవెన్యూ అధికారులు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు యలమంచిలి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన ప్రదర్శనకు విశేష స్పందన



నర్సీపట్నం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నర్సీపట్నంలో ఈనెల 7 నుంచి 8 వరకు నిర్వహించిన ఫోటో ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. ఈ బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డా.జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నర్సీపట్నం నుంచి సివిల్స్‌కు ఎంపికై జాతీయ స్థాయిలో 28వ ర్యాంక్ సాధించిన మౌర్య భరద్వాజను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీల విజేతలకు ముఖ్యఅతిథులు బహుమతులు అందజేశారు. ఆజాద్ ఇక అమృత మహోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల ప్రదర్శనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ పథకాలపై సమగ్ర సమాచారాన్ని ప్రజలకు అందజేసి వారికి అవగాహన కల్పించామని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సహాయ సంచాలకులు షఫీ మహమ్మద్ తెలిపారు. ఇందులో భాగంగా ఎగ్జిబిషన్లు, వర్క్ షాపులు, సమావేశాలు, అవగాహన ర్యాలీలు నిర్వహించామని చెప్పారు. ప్రదర్శనలో స్వతంత్ర సమరం, కరోనా వ్యాక్సినేషన్, కోవిడ్ అవగా హన, స్వచ్ భారత్, బేటి బదావో బేటి బడాచో, ఆత్మనిర్భర్ భారత్, ఏక్ భారత్ శ్రేష్ భారత్, మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖలు తమ విభాగాల ఫాల్స్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు స్థానిక ప్రముఖల చేతులమీదుగా బహుమతులు అం దించారు. ఈ ప్రదర్శనకు సహకరించిన నర్సీపట్నం ఆర్డీవో హెచ్.వి.జయరాంకు, ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ మొదలైన వివిధ విభాగాల ప్రతినిధులకు కేంద్ర ప్రభుత్వం తరపున షఫీ మహమ్మద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ గౌరీ, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 20 నుంచి జగనన్న నీవే మా భవిష్యత్ కార్యక్రమం : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఈ నెల 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జగనన్న నీవే మా భవిష్యత్ కార్యక్రమం జరుగుతుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు నాతవరం, గొలుగొండ, మాకవరపాలెం, నర్సీపట్నం రూరల్, మున్సిపాలిటీలకు సంబంధించి సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులకు, వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 20 నుంచి 27 వరకు జగనన్న నీవే మా భవిష్యత్ ప్రచార కార్యక్రమం చేపట్టాలన్నారు. సచివాలయ కన్వీనర్లు గృహసారధులు, వాలంటీర్లుతో సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళిక బద్దంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు.

## క్రమపద్ధతిలో వాహవాలను నిలపండి : ఎస్ఐ అరుణ్ కిరణ్



చింతపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

స్థానిక డిగ్రీ కళాశాల నుంచి హనుమాన్ జంక్షన్ వరకూ గల ప్రధాన రహదారికి ఇరువైపులా ద్విచక్ర వాహనాలు విచ్చలవిడిగా నిలుపుదల చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఎస్ఐ అరుణ్ కిరణ్ అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సిఐ రమేష్ సూచనల మేరకు బుధవారం చింతపల్లి వారపు సంతలో గూడెంకొత్త వీధి, పెదవలస, లంబసింగి, తాజంగి, లోతుగడ్డ జంక్షన్ తదితర ప్రాంతాల నుంచి ఆటోలు, జీపులతో తరలించే వాహనదారులు ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఆవరణంలోనూ, జర్రెల, పశువుల బంధ, బయలుకించంగి, చెరుకుంపాకలు, అన్నవరం తదితర గ్రామాల నుంచి వచ్చే జీపులు, ఆటోలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు క్రమ పద్ధతిలో వాహనాలను నిలుపుదల చేయని పక్షంలో ద్విచక్ర వాహనాలపై కూడా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వచ్చే బుధవారం నుంచి ద్విచక్ర వాహనదారులు అనుకూలంగా ఉండే ప్రాంతాలలో నిలుపుదల చేసుకొని వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి ఉండటం వలన మెరుగైన సేవలు

చింతపల్లి ఫిబ్రవరి8 ప్రభాతవార్త



మన్య ప్రాంతంలో ఏరియా ఆసుపత్రి ఉండటం ఈ ప్రాంతీయ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడతాయని జాతీయ ఆరోగ్య సంస్థ ప్రతినిధి ప్రొఫెసర్ వి.రామేశ్వర ప్రసాద్ అన్నారు. బుధవారం చింతపల్లి ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించి, ఐసీటీసీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో హెచ్ఐవి, ఎయిడ్స్ స్థితిగతులపై స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ ఆదిత్య కీర్తిని అడిగి తెలుసుకున్నారు. ఏరియా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు ప్రజల నుంచి ఎటువంటి స్పందన లభిస్తుందని ఆమెను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి, జికె వీధి మండలాలకు చెందిన ఏరియా ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐసిటిసి సూపర్ వైజర్ బద్రి, వైద్యాధికారిణి ఇందిరా దేవి, ల్యాబ్ టెక్నీషియన్స్ అనిల్ కుమార్, నెల్లి గోవింద్, కౌన్సిలర్ కుమారి పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన ముద్దాయికి జీవిత ఖైదు

### 2 వేలు జరిమానా విధించిన ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి గుత్తుల గోపి

చింతపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

భార్యను హత్య చేసిన ముద్దాయికి జీవిత ఖైదీతో పాటు రూ.2వేల నగదు జరిమానాగా విధించిన సంఘటన మండలంలో చోటు చేసుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. వివరాల్లోకి వెళితే అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతపల్లి మండలం, కుడుముసారి పంచాయితీ, నిమ్మపాడు గ్రామంలో నివాసముండే కొర్ర లక్ష్మి గ్రామంలో సుమారు 20 ఏళ్లుగా అంగన్వాడి కార్యకర్తగా పనిచేస్తుంది. ఆమె భర్త అనివార్య కారణాలతో మృతి చెందడంతో అదే గ్రామంలో నివాసం ఉండే కొర్ర రవి అంగన్వాడి కార్యకర్త లక్ష్మిని రెండవ వివాహం చేసుకున్నాడు. రవి మద్యం సేవించి అంగన్వాడి కార్యకర్త లక్ష్మిని రోజు వేధించేవాడని, అదే క్రమంలో 2017న ఆమె కాళ్ళు, చేతులు కట్టి మేడం నులిపి హత్య చేశాడని సీఐ రమేష్ తెలిపారు. మృతురాలు లక్ష్మి బంధువులు ఫిర్యాదు మేరకు అన్నవరం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 12/2017యు/ఎస్ 302 ఐపిసి సెక్షన్ ప్రకారం నాటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖరరావు అత్యాచారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.శైలజ, అడిషనల్ డిపి గ్రేడ్-1, జగదీష్ ప్రస్తుత పిపి, ముద్దాయిపై నేరం నిరూపణ చేయడంతో శిక్ష పడింది. అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ విచారణలో ఉన్న కేసులపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో సాక్ష్యం చెప్పడంలో తమ క్రింద సిబ్బందికి ఎప్పటికప్పుడు తగు సూచనలు చేసి కేసు త్వరగా విచారణకు వచ్చి శిక్ష పడడంలో విశేషమైన కృషి చేశారని ఆయన తెలిపారు. విశాఖపట్నం ప్రిన్సిపాల్ జిల్లా జడ్జ్ గుత్త గోపి ముద్దాయికి జీవిత ఖైదు రూ.2 వేలు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.


## ప్రతీ నెలా ఐదులోపే వేతనాలు వేయాలి!



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

పార్వతీపురం మన్యం జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని బుధవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.తులసి, వై.శాంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వాలని ప్రతినెలా ఐదో తేదీలోపు వేతనాలు చెల్లించాలని పెరిగిన ధరలకు అనుకూలంగా బడ్జెట్ కేటాయింపులు పెంచి ప్రతీ పిల్లోడికి 20 రూపాయలు ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి వంట నిర్వహణ చేస్తున్నారని వంట నిర్వహణ ప్రదేశాల్లో కనీసం మౌళిక సౌకర్యాలు కల్పించడం లేదని ఆందోళన చెందారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు డి.రమణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరణ చేయరాదని రాజకీయ జోక్యంతో మధ్యాహ్న భోజన కార్మికుల తొలగింపులు ఆపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని అన్నారు. జి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం గ్యాస్ సరఫరా చేసి యూనిఫాం గుర్తింపు కార్డులు ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి.ఇందిర నూతన విద్యా విధానంలో భాగంగా స్కూల్స్ మూసివేసిన వారికి ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, పావని, భవాని, చిలకమ్మ, లక్ష్మి, ఉష తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ అంశంపై నేషనల్ సెమినార్



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

జీఎస్టీ, ఆదాయపన్ను, ఈపేపర్ అనే అంశంపై ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో బుధవారం నేషనల్ సెమినార్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.కేశవరావు మాట్లాడుతూ పన్నుల విధానం, జీఎస్టీ, ఈపేపర్‌కు సంబంధించి ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఓ ప్రైవేటు కంపెనీ లిమిటెడ్ ఎండీ బాలకృష్ణ జీఎస్టీ, ఆదాయపన్ను, ఈపేపర్ విధానాలపై రెండు రోజులుగా ఆన్‌లైన్ సెమినార్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు సి.హెచ్.శ్రీనువాసరావు, డాక్టర్ రవీంద్రనాథ్, పి.భాస్కర్, ఆర్.లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన.. 210 మంది ఎంపిక



**గజపతినగరం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

పోలీస్‌స్టేషన్ ఆవరణంలో బుధవారం స్థానిక పోలీసులు నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జీవీకే, జిఎంఆర్ సంస్థల సౌజన్యంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ జాబ్ మేళాలో 210 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు. తొలుత అభ్యర్థులందరికీ నిబంధనల ప్రకారం సర్టిఫికెట్స్ పరిశీలన, అనంతరం శారీరక సామర్థ్యాలు పరీక్షలు ఎస్సై సి.హెచ్.గంగరాజు ఆధ్వర్యంలో జరిగాయి. సెక్యూరిటీ గార్డ్ పోస్టులకు, హౌస్ కీపింగ్ ఉద్యోగాల కోసం అభ్యర్థులు పాల్గొనగా, అందులో 70 మంది రక్షా సెక్యూరిటీ ఎంపిక కాగా, 40 మంది జీవికే క్రైరోస్ సెక్యూరిటీకి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సి.హెచ్.గంగరాజుతో పాటు పోలీస్ సిబ్బంది, జీవీకే, జిఎంఆర్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పారాది బ్రిడ్జి నిర్మాణాకి నిధులు మంజూరు



**బొబ్బిలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

పారాది బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని బొబ్బిలి సబ్ డివిజ నల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి.జనార్ధనరావు వెల్లడించారు. బుధవారం స్థానిక సబ్‌డివిజనల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ పార్వతీపురం నుంచి విడిపోవడంతో డివిజనల్ ఉద్యోగులకు 7 నెలల నుంచి జీతాలు రావడంలేదని దీనిపై ఉన్నతాధి కార్లు స్పదించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు .ఆర్అండ్‌బి ద్వారా 10 పనులకు 250 లక్షలు ప్రతిపాదనలు పంపించామని అన్నారు. బొబ్బిలి పినపెంకికి 6.50 కిలోమీటర్లుకు 150 లక్షలు, పణుకువలస బలిజిపేట 115 లక్షలు, బర్లి పినపెంకి 2.550 లక్షలు, కిలోమీర్లు పిరిడి రోడ్డుకు 5.3 1 కోటిరూపాయులు, చింతాడ అంపావిల్లి1 కోటిరూపాయులు, గళావిల్లి 3కోట్లు రూపాయులు,కోటశిర్లాం 135లక్షలు, 40 లక్షలతో అత్యవసర మరమ్మతు బొబ్బిలి నారశివుని పేటకు జరుగుతున్నాయన్నారు. బొబ్బిలి బలిజిపేట రోడ్డు విస్తరణ పనులు పైపులైన్ పనులు పూర్తయితే వెంటనే రోడ్డువేయడానికి సిద్దంగా ఉందన్నారు.ఆర్అండ్ బి భననం మరమ్మతులకు ప్రతిపాదనులు పెట్టామన్నారు.

## జిందాల్ కంపెనీ వితరణ



**కొత్తవలస, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

మండలంలో జిందాల్ స్టెయిన్‌లెస్ స్టీల్ కంపెనీ జిందాల్ నగర్ యాజమాన్యం సిఎస్ఆర్ ఆక్టివిటీలో భాగంగా పీహెచ్‌సి వియ్యంపేటకి ఒక ఇన్వెర్టర్, రెండు బ్యాటరీలు, రెండు కంప్యూటర్స్, డెలివరీ లాంప్, ఫోకస్ లాంప్, ఛార్జింగ్ లైట్, బీపీ ఆపరేటర్ స్పాన్సర్ చేసినట్లు తెలిపారు.వ్యాక్సిన్ స్టోరేజ్ నిమిత్తం ఎమర్జెన్సీ పర్పస్ ఇచ్చినట్లు హెచ్. ఆర్. మేనేజర్ గోపాలకృష్ణ తెలిపారు. యూనిట్ హెడ్ దినేష్ శర్మ, పీహెచ్‌సి వియ్యంపేట వైద్యధికారులు, సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## భూసర్వే వేగవంతానికి చర్యలు : ఆర్‌డివో



**రామభద్రపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

భూ సర్వే వేగవంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు బొబ్బిలి ఆర్డీవో శేషా శైలజ తెలిపారు రామ భద్రపురం రేవుని కార్యాలయంలో దస్త్రాలను ఆమె పరిశీలించారు కొట్టెక్కిలో చిరు విక్రయాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ భూమి చెరువుల ఆక్రమణలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రెవెన్యూ శాఖ పనితీరుపై సభ్యుల ధ్వజం



**వేపాడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగా నిరుపేద రైతులు అనేక అవస్థలు పడుతున్నారని తహసిల్దార్ ఎస్.కృష్ణంరాజు దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడంలేదని చినగుడిపాల సర్పంచ్ భోజంకి రామునాయుడు, వావిలపాడు సర్పంచ్ భీల రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖపై చర్చ జరుగుతుండగా చినగుడిపాల వావిలపాడు సర్పంచులు లేచి సమావేశాల్లో సమస్యలు చెప్పడమే తప్ప పరిష్కారానికి నోచుకోవడం లేదని బాధ్యత కల అధికారులే ఏవేవో కుంటి సాకులు చెప్పి పట్టించుకోవడంలేదని రెవెన్యూ శాఖ తీరుపై వారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చినగుడిపాల పంచాయతీ పరిధిలో ఒక రైతు పేరున 2016లో ఈ పాస్ బుక్ ,వన్ బి మంజూరు చేసిన అధికారులు 2019లో ఆ రైతుకు తెలియకుండానే వేరొకరి పేరున ఎలా ఆన్లైన్ చేశారని దుయ్యబట్టారు. ఈ సమస్యను పరిష్కరించమని గత ఐదు విడతలగా జరిగిన మండల సమావేశాల్లో ప్రస్తావించినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. వావిలపాడు పరిధిలో ఒక తండ్రికి ఇద్దరు కొడుకులు ఉండగా ఒక కొడుకు పేరు నే భూములను ఆన్లైన్ చేసిన ఘనత రెవెన్యూ అధికారులకు దక్కిందని ఇది ఎంతవరకు సముచితమో అధికారులు చెప్పాలని వావిలపాడు సర్పంచ్ బీలరాజేశ్వరి నిలదీశారు. దీనిపై తహసిల్దార్ ఎస్ కృష్ణంరాజు స్పందిస్తూ ఆన్‌లైన్ చేర్పులు మార్పులు తాము చేయలేమని త్వరలో రీసర్వే జరుగుతుందని ఆ సమయంలో రైతులు ఉంటే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పడంతో ,అంతవరకు సమస్యను పరిష్కరించరా అంటూ ప్రజా ప్రతినిధులు మండిపడ్డారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వి.వి.చినరామునాయుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, జెడ్పిటిసి ఎస్.అప్పారావు, నెడ్కాప్ డైరెక్టర్ పద్మావతి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల టీడీపీది కపట ప్రేమ

### – ఎమ్మెల్యే అప్పల నరసయ్య విమర్శ



**గజపతినగరం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

ప్రతిపక్ష టిడిపి పార్టీ నాయకులు రైతులు పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య విమర్శించారు. బుధవారం సాయంత్రం వైకాపా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రైతులను నట్టేట ముంచారన్నారు. రైతులు టిడిపిని నమ్మే పరిస్థితి లేదన్నారు. రాజకీయ లబ్ధి కోసమే టిడిపి నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. మిగులు ధాన్యాం కొనుగోలు కోసం ప్రభుత్వము కార్యాచరణ చేస్తుందని అన్నారు. రైతు సంక్షేమం కోసం అహిర్నిశలు జగన్మోహన్ రెడ్డి శ్రమిస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు కోసం రైతు రోడ్డు ఎక్కే పరిస్థితి లేకుండా చేసిన ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. టిడిపి తన చిల్లర రాజకీయాలు మానుకోవాలని అన్నారు. తమది పేదల పార్టీ అని, టిడిపిది పెత్తందారుల పార్టీ అని అన్నారు. తమ ప్రభుత్వం జవాబిదారితనంతో పని చేస్తుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా జరుపుతున్నామన్నారు. లోకేష్ పాదయాత్ర గురించి పట్టించుకోవలసిన అవసరం తమ పార్టీకి లేదన్నారు. లోకేష్ పాదయాత్రతో ఆ పార్టీ పరిస్థితి మరింత దిగజారిందన్నారు. పాదయాత్రలో జనం లేకపోవడంతో అద్దె మనుషులను తెచ్చుకుని పాదయాత్ర జరపడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, మండల సచివాలయ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం, బెల్లాన త్రినాధరావు, నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, బేబినాయనలను

## మర్యాదపూర్వకంగా కలిసిన కర్రోతు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితు లైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు బుధవారం బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినయనాను ఆయన సోదరుడు మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావును మర్యాద పూర్వకంగా బొబ్బిలిలో కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరినీ కర్రోతు బంగార్రాజు ఆయన సోదరుడు భోగాపురం మండల కమిటీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ వారిద్దరికీ దుశ్శాలువతో సత్కరించారు. బేబినాయన సోదరుడు బంగార్రాజు సోదరులను కూడా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బంగార్రాజుకు వారు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని మరింత పటిష్టపరిచి విజయమే లక్ష్యంగా పని చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల కమిటీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణతో పాటు భోగాపురం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పిడుగు తోటరావు, పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

### సంతపాలెం ఆంజనేయ స్వామి తీర్థంలో

## రసవత్తరంగా వాలీ బాల్ పోటీలు



**కొత్తవలస, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

మండలంలో సంతపాలెం గ్రామంలో శ్రీవీరంజనేయతీర్ధంలో గ్రామ సర్పంచ్ బొద్ది చాముండేశ్వరి, బిఎ నాయుడు అధ్వర్యంలో రసవత్తరంగా వాలీ బాల్ పోటీలు నిర్వహించారు, గ్రామంలో వీరజనేయ తీర్ధం కేవలం హరిజన వాడ గ్రా మస్తులందరు పండగ చేసుకుంటారు, బిఎ నాయుడు అధ్వర్యంలో ఆ తీర్థానికి అయ్యే కర్చంతా, వాలీ బాల్ పోటీలకు సంకృ తీక కార్యక్రమంనకు సుమరు లక్ష రూపాయలు ఖర్చు చేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు అందరూ, సర్పంచ్ చాముండేశ్వరి, బిఎ నాయుడును సత్కరించారు. ఈ సందర్భంగా చాముడేస్వరి బిఎ నాయుడు మాట్లాడుతూ తమకు గ్రామ అభివృద్ధి ముఖ్యమని, వారికి కమ్యూనిటీ హాలుతో పాటు కళ్యాణ మండపం స్వంత డబ్బాతో నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేలగల వెంకటరమణ, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు శ్రీరాం విద్యార్థినులు



**గరివిడి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

శ్రీరాంనగర్ శ్రీరాం జూనియర్ కళాశాలకు చెందిన సి.హెచ్.విశాలాక్షి, ఎం.భవాని అనే విద్యార్థినులు రాష్ట్ర స్థాయి షూటింగ్‌బాల్ గేమ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 10 నుంచి 12 వరకు నూజువీడులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో విశాలాక్షి, భవానిలు పాల్గొనున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు తమ కళాశాల విద్యార్థినులు ఎంపిక పట్ల శ్రీరాం విద్యాపీఠ్ కార్యదర్శి టి.కమలాకరరావు, ప్రిన్సిపాల్ ఎం.బాస్కరరావు, పి.డి బి.శ్రీనివాసరావు, అకడమిక్ అద్వయిజర్ బి.రవి అభినందించారు. విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

## వన్ దన్ కేంద్రాలకు గిరిజన ఉత్పత్తులు

### వెలుగు ఎ.పి.ఎం. గండిపల్లి సింహాచలం



**సాలూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

గిరిజనులు పండించే పంటలు పసుపు, జీడి, చింతపండు పలు రకాల అపరాలు గిరిజన ఉత్పత్తులు వన్ ద న్ వికాస కేంద్రాలకు అమ్మలని వెలుగు ఎపీఎం జి.సింహాచలం కోరారు. బుధ వారం కోటియ సరిహద్దు గ్రామాల కొదమ, పట్టుచెన్నూరు సమీపంలో గిరిజన మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆ యన మాట్లాడుతు గత ఏడాది లాగే ఇప్పుడు కూ డా విడివికే లా ద్వార ఐటీడీఏ పి.ఓ, జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పసుపు చింతపండు అపరాలు కొనుగోలు చెయ్యడానికి ప్రణాళికల సిద్దం చేసామన్నారు. ఇప్పటికే విఓఎల ద్వారా ఏ గ్రామాల్లో ఏ పంట ఎంత మొత్తం లో పండుతుందో సర్వే చెయ్యడం జరిగిందన్నారు. ఆలాగే మండల కేంద్రంలో త్వరలో ఏర్పాటు చేయ బోయే మహిళ మార్ట్‌కు ప్రతి మహిళ 300 రూపాయలు సభ్యత్వం చెల్లించాలని తెలిపారు. సీసీలు కృష్ణవేణి, నిర్మల, సంజీవరావు, రామకృష్ణ, అనిల్, శ్రీనివాసరావు, విఓఏలు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయ పద్దతులు అవలంభించాలి



**బాడంగి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

బాడంగి మండలంలో గొల్లది గ్రామంలో గ్రామసర్పంచ్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పిఎండిఎస్ నవధాన్యాలపై రైతులకు అవగాహన కల్పించుటకు స్కూల్ టీచర్లు, పిల్లలు, అంగన్వాడీ కార్యకర్తలు,రైతులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో నవధాన్యాలు వేసి భూమిలో జీవవైవిధ్యం పెంచుకోవాలి భూమిలో కార్బన్ శాతం పెంచవలసిన అవసరం ఉంది. రసాయన ఎరువులు,పురుగు మందులు వాడకం ఆపేసి అందరూ రైతులు తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఆరోగ్య కరమైన పంటలు పండించి ఎక్కువ దిగుబడులు సాధించాలి అని మాస్టర్ ట్రెయినర్ ఆర్.శ్రీనివాస్ రైతులకు వివరించడం జరిగింది. గ్రామంలో ఉన్న రైతులు అందరూ పిఎండిఎస్ వేసి మన గ్రామంలో ఏ ఒక్క రైతు పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండించి మన గ్రామాన్ని బయో విల్లేజ్ గా చెయ్యాలి అని సర్పంచ్ రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.శంకర్, ఎంపిటిసి పి.గోవింద, మాస్టర్ ట్రెయినర్ ఆర్.శ్రీనివాస్, వి.ఏ.ఏ. సతీష్, యూనిట్ ఇన్‌ఛార్జి వై.ఈశ్వరరావు, జి.సన్యాసినాయుడు, ఆర్.రమణ ఐ.సి.ఆర్.పి ఎం.చైతన్య,హైమా,భారతి హాజరు కావడం జరిగింది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
గురువారం, 09 ఫిబ్రవరి 2023

## కోన ఎంపియుపి స్కూల్‌లో విద్యార్థుల అస్వస్థత

### విచారణ జరిపిన డిఎం అండ్ హెచ్ఓ డిప్యూటీ డీఈవో



**మక్కువ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

మండలంలో కోన ఎంపీయుపి స్కూల్‌లో మధ్యాహ్న భోజనం వికటించి 38 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. మొత్తం 144 మంది విద్యార్థులు భోజనం చేయగా 38 మంది తీవ్ర అస్వస్థకు గురయ్యారు. విద్యార్థులు తినే భోజనం ఫుడ్ పాయిజన్ కావడం వలన విద్యార్థులు కు వాంతులు కడుపునొప్పి తీవ్రమైనవి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయ కుమార్ విద్యార్థుల అస్వస్థత ను చూసి వైద్య సిబ్బందికి సమాచారం అందించగా వైద్య సిబ్బంది వెంటనే స్పందించి డాక్టర్ హరి కృష్ణ వెంటనే స్పందించి తన వైద్య సిబ్బందితో హుటాహుటిన పాఠశాలకు చేరుకున్నారు. వెంటనే వైద్యం అందించి విద్యార్థులను మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు అంబులెన్స్ ద్వారా తరలించడం జరిగింది. విద్యార్థులు ప్రాథమిక వైద్యశాల చేరుకోగా డాక్టర్ రఘు, డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. అదృష్టవశాత ఏ విద్యార్థికి ప్రాణాపాయ నష్టం లేదని వైద్యాధికారులు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు మధ్యాహ్న భోజన పథకం కార్యకర్త నిర్లక్ష్యకారణంగా ఫుడ్ పాయిజన్ జరిగిందని స్థానికులు తెలియజేశారు. భోజనం సరిగా ఉడకకుండా నాణ్యత ప్రమాణం లేని భోజనం పిల్లలకు అందించడం వలన ఇలా జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సత్వరమే స్పందించిన మండల అధికారులు :**

మండల విద్యాశాఖ అధికారి మల్లేశ్వరరావు స్థానిక తాసిల్దార్ సూర్యనారాయణ ఎంపీడీవో దేవకుమార్ ఎస్సై పైడిరాజు సమాచారం అందుకున్న వెంటనే స్పందించి విద్యార్థులకు వైద్యం అందేలా తగు చర్యలు తీసుకున్నారు.

**డిఎం అండ్ హెచ్ఓ డిప్యూటీ డిఇఓ విచారణ:**

డిఎం అండ్‌హెచ్ఓ జనార్ధన డిప్యూటీ డిఇఓ బ్రహ్మాజీ పాఠశాలను సందర్శించి సంఘటనకు గల కారణాలను విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేయగా ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎంక్వైరీ కమిషన్ వేసి ఫుడ్ సేఫ్టీ అధికారులు కు సమాచారం అందించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేసిన అనంతరం ఫుడ్ పాయిజన్ గల కారణాలు తెలుసుకొని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వివరాలను సేకరించారు. విద్యార్థులు భోజనాలు సరిగా వండటం లేదని త్రాగే నీరు కూడా శుభ్రంగా ఉండవని అధికారులకు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేయగా పోలీసులు వారిని అదుపు చేశారు.

## నగరాభివృద్ధికి ప్రత్యేక చొరవ!

### నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

నగరాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని వివిధ డివిజన్లలో 80.20 లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరాభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని నగరం కార్పొరేషన్ స్థాయికి ఎదుగుతున్న పరిస్థితులు అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ కార్పొరేషన్‌కు సమాంతరంగా నగరంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు వేణు, వివిధ పార్టీలకు చెందిన కార్పొరేటర్లు, వింత ప్రభాకర్‌రెడ్డి, పిన్నింటి కళావతి, దాసరి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ఒకరు అరెస్టు



**విజయనగరం క్రైం, ఫిబ్రవరి 8 ఫిబ్రవరి ప్రభాతవార్త :**

చోరీకి పాల్పడిన వ్యక్తిని వన్ టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సీఐ వెంకట్రావు చోరీ వివరాలను వెల్లడించారు. బార్ అండ్ రెస్టారెంట్ యజమాని రాధాకృష్ణ వరప్రసాద్ ఈ నెల 8న బార్ మూసుకుని రూ. 1,60,620 నగదును బండి కోవూరులో పెట్టుకుని వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు తనను కొట్టి నగదును అపహరించుకుపోయారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు విచారణ జరిపగా స్థానిక బొండాడ వీధి కూడలిలో ముత్యాల ప్రసాద్ ను అదుపులోకి తీసుకుని అతని వద్ద వాచీ, చైను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వివరించారు.ఈ కేసు దర్యాప్తులో వి.అశోక్ కుమార్, హెచ్‌సి ఎం.అచ్చిరాజు, కానిస్టేబుల్స్ పి.శివకుమార్, టి.శ్రీనువాసరావులు కీలకంగా వ్యవహరించినట్లు సీఐ వెంకట్రావు తెలిపారు.


## మిగిలిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి



**గంట్యాడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

రైతుల వద్ద మిగిలి ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ గంట్యాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక కొటారు బిల్లి కూడకి నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిర్లక్ష్యంతో టార్గెట్ పూర్తయిందని కొనుగోలు చేయకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని పంట పొలాల్లోనే ఉండే పరిస్థితి నెలకొన్నాయని తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. తహశీల్దార్ ప్రసన్న రాఘవ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ సాధికార సమితి కన్వీనర్ అల్లు విజయ్, ప్రధాన కార్యదర్శి రంధి చిన్న రామునాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులుశ్రీను, సీనియర్ నాయకులు బూడి అప్పలనాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





విజయనగరం కోట జంక్షన్ వద్ద గల హాజరత్ డెంఖే షావలి బాబా వారి 306 గంధం మహోత్సవాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, నియోకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి బి.కె.మూర్తి



విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : విజయనగరం జోన్-1 పరిధిలో ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపి పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి బాసూరు కృష్ణమూర్తి కోరారు. ఈ మేరకు జోన్-1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.రవికుమార్, డిప్యూటీ సిపిఎం సుధాబిందుతో ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కె.జె.సుభాకర్ వర్కింగ్ అధ్యక్షుడు కె.శంకరరావు, జోనల్ అసిస్టెంట్ సెక్రటరీ నారాయణ, వర్క్‌షాప్ రీజనల్ అధ్యక్షుడు కె.రాజు, వర్క్‌షాప్ రీజనల్ కార్యదర్శి వి.ఎర్రంనాయుడు కార్మికుల సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా ఓటీ డ్యూటీలు, శ్రీకాకుళం డిపో-2లో ప్రస్తుతం జరుగుతున్న సమస్యలపైన బదిలీలకు సంబంధించి, పదోన్నతులకు సంబంధించి ఎ.ఎ.ఎస్.ఇంక్రిమెంట్లకు సంబంధించి సమస్యలపై చర్చించారు. ఈ సమస్యలపై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవికుమార్ సానుకూలంగా స్పందించి తన పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అలాగే తన పరిధిలోలేని సమస్యలను ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

### అధిక దిగుబడికి గులిచోడి విధానంతో

# రైతులకు ఎంతో లాభదాయకం



పాచిపెంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : రైతులు చోడి పంటకు అధిక దిగుబడి సాధించడానికి గులిజోడి పద్ధతి విధానం ఎంతో లాభదాయకమని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలో బుధవారం కేసలి గ్రామంలో రైతు చోడి పంటను ఆయన పరిశీలించారు. రైతు మీసాల మోహన్‌రావు పొలంలో ప్రయోగాత్మకంగా గులిచోడి సాగు పద్ధతిని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మామూలు సాంప్రదాయ చోడి పంట సాగు విధానం కంటే గులిచోడి పద్ధతి ద్వారా దిగుబడులు రెట్టింపు చేసుకోవచ్చని ఈ విధానం అతి సులువైనది, తక్కువ సాగు ఖర్చుతో తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ పంట దిగుబడి పొందే విధానమని అన్నారు.

**గులిచోడి సాగు విధానం :**

ముందుగా ఎత్తైయిన నారు మడిని తయారు చేసుకుని ఎకరానికి అరకిలో విత్తనాన్ని పలచగా నారు పోసుకోవాలి 12 నుండి 15 రోజుల వయసున్న నారును నాటుకోవాలి. ముందుగా ప్రధాన పొలాన్ని మెత్తగా దమ్ము చేసి ఎలాంటి కలుపు లేకుండా సిద్ధం చేసి అడుగు లేదా అడుగున్నర దూరంలో ఒకటి లేదా రెండు మొనలను మాత్రమే నాటు కోవాలి 15 రోజులు 30 రోజులు మరియు 45 రోజులు సమయంలో ఎకరానికి 200 లీటర్ల ద్రవ జీవామృతాన్ని పంటకు అందించాలి. అలాగే నాటిన 15 రోజులు మరియు 30 రోజుల కు రెండుసార్లు కోన లీడర్ లేదా సైకిల్ లీడర్ సహాయంతో కలుపు తీయాలి. ఈ విధానంలో ఎకరానికి 15 నుండి 20 బస్తాల దిగుబడి వస్తున్నట్లుగా ప్రయోగపూర్వకంగా నిరోపించడం జరిగిందన్నారు. చోడి పంట సాగు చేసే రైతులు ఈ విధానం అనుసరించాలని వ్యవసాయ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో సత్తారపు రాము, ప్రకృతి సేద్య ప్రతినిధులు యశోదమ్మ, తిరుపతినాయుడు, సురేష్. విజయ్ కుమార్. వీఏఏ రాకేష్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు వల్లే సాధ్యం



శృంగవరపుకోట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : రాష్ట్ర భవిష్యత్తు ఒక్క చంద్రబాబు వల్లే సాధ్యమని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ తెలిపారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో అన్నాకేంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అలాగే అన్ని వ్యవస్థలను సీఎం జగన్ నాశనం చేశారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు పెరుగుదల, నిరుద్యోగం ఇలా అన్ని రకాలుగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక చంద్రబాబు హయాంలో పేదలు కోసం అన్నాకేంటీన్ ఏర్పాటు చేస్తే జగన్ ప్రభుత్వం ఆకేంటీన్ లను మూయించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర భవిష్యత్తు మారాలంటే మళ్లి చంద్రబాబు రావాలని రానున్న ఎన్నికల్లో టీడీపీపార్టీని అధికారంలో తీసుకురావడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై టీడీపీ నార్త్ అమెరికా విభాగం కోఆర్డినేటర్ జయరాం కోమటి, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, శ్రీకాంత్ దొడ్డపునేని, సంజీవ్ వల్లూరి, అర్జున్ లాలం, గోకుల్ రాచరాజు పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్‌పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



వంగర, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : ఈ మండలంలోని అగ్రహారం ఎంపీపీఎస్ పాఠశాలను ఎంఈఓ వై.దుర్గారావు బుధవారం సడన్ విజిట్ జరిపారు. ముందుగా విద్యార్థులకు వండి పెడుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని పరిశీలించి, వంటలను రుచి చూశారు. మండలంలో ప్రతి ఒక్క పాఠశాలలో కూడా జగనన్న గోరుముద్ద సక్రమంగా అమలు చేయాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే విద్యార్థులకు మంచి విద్య, మంచి నడవడిక, క్రమశిక్షణ వంటివి నేర్పాలని, చదువే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కటి విద్యార్థి దశ నుండే విద్యార్థులకు అన్ని తెలిసేలా, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు నేర్పాలని సూచించారు. ఏ ఒక్క పాఠశాలలో కూడా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అన్ని సక్రమంగా అమలు చేయాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టి, విద్యార్థులను అన్ని విధాల తీర్చిదిద్దాలని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో రికార్డులను పరిశీలించారు.

# రక్తదాన శిబిరం విజయవంతం



గజపతినగరం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : స్థానిక సాయి సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ప్రాంగణంలో జరిగిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో 45 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. రక్తదాతల నుంచి గజపతినగరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.కృష్ణారావు ఆధ్వర్యంలో వైద్య బృందం రక్త నిల్వలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,రక్తదానం మహాదానమని, ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానంతో మరొకరి ప్రాణాలను కాపాడిన వాళ్లమవుతారన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ ఎస్. కృష్ణారావు, డాక్టర్ రాజు, డాక్టర్ రత్నకుమారి, కళాశాల కరస్పాండెంట్ ఎస్.చంద్రశేఖర్, ప్రిన్సిపల్ కె.వి.రమణ పాల్గొన్నారు.

# మార్చి నెలలో కిమ్మి-రుషింగి వంతెన నిర్మాణం పనులు పూర్తి

## ఆర్అండ్‌బి డిఇ గౌరీశంకర్ వెల్లడి



వీరఘట్టం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : వీరఘట్టం మండలంలో కిమ్మి-రుషింగి గ్రామాల మధ్య నాగావళి నదిపై జరుగుతున్న వంతెన నిర్మాణ పనులు మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని రోడ్డు మరియు భవనాల శాఖ డిఇ బి.గౌరీశంకరరావు తెలిపారు. బుధవారం చివరిదశ స్లాబ్ పనులు పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. ఈ స్లాబ్ పనులు నేటితో పూర్తవుతాయని, మిగిలిన పనులన్నీ వేగవంతం చేసి మార్చి నెలాఖరుకు పూర్తి చేస్తామన్నారు. 2012లో 29.5 కోట్లతో ప్రారంభమైన పనులు దశాబ్ద కాలం తర్వాత పనులు పూర్తి కావచ్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రానున్నట్లు ఆయన తెలిపారు. పనులు వేగవంతం కావడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దర్జాగా కబ్జా..!


### యథేచ్ఛగా ఫెన్సింగ్..! మైనింగ్ లీజుకు యత్నాలు..!











భోగాపురం (ప్రభాత వార్త) : ఆయనో విపక్ష నేత. అయితేనేం.. అధికారపక్ష నేతలను ఆదర్శంగా తీసుకున్నారు. మేము మాత్రం తీసిపోయామా అంటూ అయినకాడికి ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేశారు. నేను సైతం అంటూ యథేచ్ఛగా కబ్జా చేసిన భూమి చుట్టూ ఫెన్సింగ్ కూడా వేసేశారు. పనిలో పనిగా మైనింగ్ లీజుకు తెరవెనుక ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అంతా సవ్యంగా జరిగితే వేలు కాదు.. లక్షలు కాదు.. ఏకంగా నాలుగు కోట్ల రూపాయలు స్వంతమవుతాయి. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... విజయనగరం జిల్లా భోగాపురం గురించి అంతగా ఎవరికీ పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలోనే భోగాపురం పేరు మార్మోగుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అక్కడ ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. దీనితో అక్కడి భూములకు ఎక్కడా లేని విలువ పెరిగింది. భోగాపురం పరిసరాలలో భూమి ప్రస్తుతం బంగారం కన్నా విలువైనది. అదిగో అలాంటి ప్రాంతంలో ప్రభుత్వ భూమిపై ఆ నేత కన్ను పడింది. ఆయన అధికారపక్షమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కాదు. విపక్షమైన తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ నాయకుడు. అయితేనేమి.. సత్తా ఉండాలే కానీ ఆక్రమణకు పార్టీతో పనేమిటని సదరు నాయకుడు నిరూపించాడు. భోగాపురం మండలం ముంజేరు గ్రామానికి చెందిన ఆ పసుపు నేత రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా చలామణి అవుతున్న నాగరాజు అలియాస్ చందు సూత్రధారిగా చక్రం తిప్పుతున్నారు. సదరు రియల్ బ్రోకర్ నాగరాజు ఇప్పుడు ఏకంగా ముంజేరు గ్రామంలోని సర్వే నెంబరు 286/5లో ఉన్న 3 ఎకరాల 20 సెంట్ల ప్రభుత్వ బంజరు భూమిపై కన్నేశారు. తనకున్న పరిచయాలతో, రాజకీయ అనుబంధాలతో సంబంధిత అధికారులను లొంగదీసుకున్నారు. రాత్రికి రాత్రి ఆ భూమి ఆ నాయకుని వశమైంది.

బహిరంగ మార్కెట్‌లో ఆ భూమి విలువ నాలుగు కోట్ల రూపాయలకు పైమాటే. ఆభూమి చుట్టూ ముళ్ల కంచె వేసేశారు. అంతేకాదు.. ఆ భూమిలోని కొంత భాగంలో నూనె మిల్లును కూడా ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. తనకున్నటువంటి పరిచయాలతో ఆ భూమిలో మైనింగ్ నిమిత్తం తాత్కాలిక లీజు పొందాలని నాగరాజు పథకరచన చేశారు. ఆ భూమిలో మట్టిని అమ్మేసి సొమ్ము చేసుకోవాలన్నది ఆ నాయకుని ఆలోచనగా కనిపిస్తోంది. ఈ భూమి ముక్కాం బీచ్ రోడ్డుకు ఆనుకుని ఉంది. అందుకే ఆ భూమికి అనుకోని విలువ మరింత పెరిగింది. సదరు నాయకుడి పేరు చెబితే ఆ పరిసరాలలో ప్రజలు భయపడతారు. ఎందుకంటే ఆయనకున్న పేరు అలాంటిది మరి! ఇప్పటికే భోగాపురం పోలీస్ స్టేషన్‌లో ఆ నాయకునిపై పలు క్రిమినల్ ఫిర్యాదులు ఉన్నాయి. తన పార్టీని అడ్డుపెట్టుకుని బస్తీమే సవాల్ అంటూ కబ్జా చేసిన భూమిని బంగారు భూమిగా మార్చుకోవడంలో తలమునకలై ఉన్నారు. ఈమేరకు చుట్టుప్రక్కల ప్రజలు, స్థానికులు బహిరంగంగానే ఆ నాయకునిపై ఆరోపణలు చేస్తున్నారు. మరి ఇది ఎంతవరకు దారితీస్తుందో వేచిచూడాల్సిందే.

# మాకు ఆత్మహత్యే శరణ్యం.. తల్లి కొడుకుల ఆవేదన



సాలూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : సాలూరు పట్టణ 14 వార్డు బంగారమ్మ కాలనీకి చెందిన కొరిపల్లి నారాయణమ్మ, కుమారుడు సతీష్‌తో కలిసి తమకు న్యాయం చేయమని లేని పక్షం ఆత్మహత్య శరణ్యమని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో విలేకరులకు బుధవారం తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తన కుమారుడు 2008 జూన్ నెలలో మున్సిపల్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్‌లో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్‌లో జాయిన్ అయ్యాడని, అప్పటి నుంచి 2017 వరకు పని చేశాడని అన్నారు. కొన్ని రోజులు అనారోగ్యంతో బాధపడగా ఉద్యోగంకి వెళ్లలేని పరిస్థితిలో ఉండగా సిక్ లీవ్ కావాలని ప్రాధేయపడిన విధుల నుంచి తొలగించారని తెలిపారు. భర్త స్వామినాయుడు చనిపోవడంతో కుటుంబానికి దిక్కైయిన కొడుకు ఉద్యోగం లేక నాకు సరైనా అదాయం లేక నానా అవస్థలు పడుతున్నానన్నారు. ఎలాగైనా తన కుమారుడకు తిరిగి ఉద్యోగం ఇప్పిం చినట్లయితే మా కుటుంబం వీధిన పడకుండా ఉంటుందని, అప్పటి పాలకులు అదుగో వేస్తాం ఇదిగో వేస్తామని 2019 తిప్పారని తన బాధను వ్యక్తం చేశారు. లేని పక్షంలో మా ఇద్దరికి చావే శరణ్యమని అన్నారు. ఇకనైనా అధికారులు పాలకులు స్పందించి తమకు న్యాయం చే స్తారని కోరుతున్నామని వేడుకున్నారు.

### యువగళం పేరుతో తిరుగుతూ

# నోటికి వచ్చినట్లు మాట్లాడడం తగదు

## - ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు



బొబ్బిలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : మరి ప్రభుత్వం ఏర్పాటు చేయలేమని మీ తండ్రి కొడుకులకే భయం కాని మా వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భయం చూపించడం మీ తరం కాదని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ యువగళం పేరుతో తిరుగుతూ నోటికి వచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. తెలుగుదేశం ఇంకొకపార్టీ కలిసి తప్పుడు కేసులు బనాయించి 16 నెలలు జైల్లో ఉన్నప్పుడు భయపడని మానాయకులు మీరు భయం చూపించడం ఏమిటని అన్నారు. 3648 కిలో మీటర్లు దిగ్విజయంగా తిరిగి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్న దమ్మున్న వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని మీరేమి భయపెట్టగలరని అన్నారు. మీరు ఇచ్చిన 620 హామీలు ఒడిపోయన వెంటనే తొలగించిన మీరు ఎరికి భయపెడతారిని అన్నారు. మీ తండ్రి కొడుకులు 24 జిల్లాలో ఎక్కడ ఎమ్మెల్యేగా గెలిచే దాఖలాలు కనుచూపు మేరలేదని అన్నారు. రాష్ట్ర చరిత్రలో 1.లక్షా26వేల మంది సచివాలయ ఉద్యోగులను నియమించి ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా నియామకాలు జరిపిన చరిత్ర మాది అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీకృష్ణరావు, బాడంగి సర్పంచ్ తెంటు సత్యంనాయుడు, వైఎస్ఆర్‌సిపి సచివాలయ కన్వీనర్ విశ్వేశ్వరరావు, రామభద్రపురం కన్వీనర్ ఏక్‌నాథ్ పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

## డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి



విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. చెల్లూరులోని లెప్రసీమిషన్ ఒకేషనల్ కళాశాలలో బుధవారం నిర్వహించిన క్రీడ పోటీలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ క్రీడలు శారీరక, దారుఢ్యానికే కాకుండా బుద్ధి వికాసానికి కూడా దోహదపడతాయన్నారు. ప్రతీ ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు. గెలుపే ప్రాధాన్యతన కాకుండా క్రీడల్లో పాల్గొనడమే మంచి అవకాశంగా బావించాలన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగ సంక్షేమశాఖ ఏడీ వి.వి.జగదీష్, కళాశాల ప్రిన్సిపాల్ దినకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకం కావాలి : ఎమ్మెల్యే బొత్స



గజపతినగరం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : రాబోయే అసెంబ్లీ ఎన్నికల సమయానికి పార్టీ బలమైన శక్తిగా ఎదగాలంటే నాయకులు నిత్యం ప్రజలతో మమేకం కావాలని వైకాపా నియోజకవర్గ అధినేత, శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు. స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన నియోజవర్గ స్థాయి ముఖ్య నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఏఎంసీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, సచివాలయ మండల కన్వీనర్లుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. నియోజకవర్గంలో పార్టీ ఇప్పటికే బలంగా ఉందని, మరింత బలమైన శక్తిగా మారాలంటే గ్రామస్థాయి నుంచి అందరూ కలిసికట్టుగా శ్రమించాల్సి ఉందన్నారు. గ్రామాల్లో మునుముందు గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. గృహ సారథులకు పంపిణీ చేస్తున్న ఐదు రకాల పార్టీ మెటీరియల్‌తో గడపగడపకు తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ చేయాల్సి ఉంటుందన్నారు 20వ తేదీ నుంచి గ్రామాల్లో గృహసారథులు ఇంటింటికీ కార్యక్రమం చేపట్టాలన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలవపేతం చేయాలన్నదే అధినేత జగన్మోహన్ రెడ్డి లక్ష్యన్నారు. అందుచేతనే మరింత వినూత్నమైన కార్యక్రమాలతో పార్టీని ముందుకు తీసుకు వెళుతున్నారు అన్నారు. కార్యకర్తలకు గుర్తింపు కల్పిస్తున్న ఏకైక పార్టీ మనదే అన్నారు. ప్రజల్లోకి వెళ్లి మన ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాల్సిన బాధ్యత మీ పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, ఏఎంసి చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, ఎం పీపీలు ,జడ్పిటిసిలు ,సచివాలయ కన్వీనర్లు ,మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# గడప గడపలో సంక్షేమ ఫలాలతో సంతృప్తి..

## జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



గుర్ల, ఫిబ్రవరి 8ప్రభాత వార్త: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల సంక్షేమ పథకాలతో గడప గడపలో సంక్షేమ ఫలాలు అందడంతో ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. బుదవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయనకు గ్రామస్తుల సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ గడప గడపకు పార్టీలకు అతీతంగా సమర్థవంతమైన పాలన అందించిన జగన్ పాలనా దక్షతను కొనియాడారు. జన్మభూమి కమిటీలు పేరిట నిరుపేదలకు సంక్షేమం ఎండమావిగా చేసిన గత పాలకులకు భిన్నంగా గడప గడపకు సంక్షేమ నినాదంతో కొనసాగుతున్న జగన్ పరిపాలనకు ప్రజలే బేరీజువేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్ల వ్యవస్థలతో సుపరి పాలనలో దేశానికే ఆదర్శవంతమైన పాలన అందించిన జగన్ దార్శనికత ప్రజలు గమనించాలని కోరారు. సంక్షేమ పథకాల అమలులో మధ్య దళారీ వ్యవస్థ, అవినీతిని అరికట్టేందుకు ప్రత్యక్ష నగదు బదిలీతో పాలనలో పారదర్శక విధానాలతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల, పలాస నియోజక వర్గ పరిశీలకులు కె.వి.సూర్య నారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, డీఎల్ డిఎ చైర్మన్ బంగారు నాయుడు, వైసిపి యువ నాయకుడు పొట్నూరు సన్యాసి నాయుడు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కెంగువ మధు సూదన రావు, వైసిపి నేతలు జమ్ము స్వామినాయుడు, రెడ్డి అప్పల నరసయ్య, అట్టాడ రామకృష్ణ, అప్పలరాజు, బూర్లె జోగినాయుడు, ఇజ్జిరోతు ప్రసాద్, సీతారాం పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : నగరంలోని సాయినాథ్‌కాలనీలో ఓం మందిరం 25వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం వివిధ సేవా కార్యక్రమాలు జరిగాయి. 25 మంది పేదలకు నిత్యావసర సరుకులను, దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా చింతలవలస గ్రామంలో ఉచిత మెగావైద్యశిబిరం నిర్వహించారు. సుమారు వంద మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్యసేవలు నిర్వహించారు.

# బీజేపీ ఎంపీని పదవి నుంచి భర్తరఫ్ చేయాలి

## ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రమణమ్మ డిమాండ్



విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : సతీసహగమనం గొప్ప అచారమని కొనియాడిన బీజేపీ ఎం.పి చంద్రప్రకాష్‌జ్యోషిని పదవి నుంచి భర్తరఫ్ చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.రమణమ్మ, కార్యదర్శి ఎస్.పుణ్యవతి డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ బీజేపీ ఎం.పి చంద్రప్రకాష్ జ్యోషి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ ప్రారంభిస్తూ సతీసహగమనం గొప్ప ఆచారమని కీర్తించడం సిగ్గు చేటు అని అన్నారు. రాజారామోహనరావు, కందుకూరి వీరేశలింగం వంటి సంఘ సంస్కర్తలు సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడితే బీజేపీ పాలకులు, ఎంపిలు మాత్రం దురాచారం కీర్తించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ సమాజాన్ని ఎటువైపు తీసుకెళ్ళాలని బీజేపీ నేతలు అనుకుంటున్నారోనని ఆమె నిలదీశారు.



## పాలకొండ నగర పంచాయతీ

## బహిరంగ వేలం నోటీసు

రేఖా నెం. 44/2023/ఎ2 తే 07/02/2023ది

పాలకొండ నగర పంచాయతీకి చెందిన ఈ దిగువన ఉదహరించిన గుత్తలు 2023-24 సం॥నకు అనగా తే 01.04.2023 ది నుండి తే 31.03.2024ది వరకు జిల్లా సాధారణ గజిట్ నెం. 03, తేది: 02.02.2023 ప్రకారం నిర్ణయించిన రేట్ల ప్రకారం బహిరంగ వేలంలో లీజుకు ఇవ్వబడుచున్నవి. కావున సదరు బహిరంగ వేలంను తే 21.02.2023దీన అనగా మంగళవారం ఉదయం గం॥ 11.00లకు ఈ నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో కమిషనర్ వారిదేగాని లేదా వారి అనుమతి పొందిన అధికారి వారిచే గాని నిర్వహించబడును. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు ఈ పురపాలక సంఘమునకు ఎటువంటి బకాయిలు కలిగియుండరాదు. మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్‌ను ధరావత్తు మొత్తం వేలం సమయంలో దాఖలు చేయవలెను. (సాల్వెన్సీ సర్టిఫికెట్ కొరకు సమర్పించిన డాక్యుమెంటు యొక్క ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్ (ఇ.సి.), సబ్ రిజిస్ట్రార్, పాలకొండ వారి నుంచి ప్రస్తుతం పొందినదై ఉండవలెను). పాటదారులు గజిట్ నోటిఫికేషన్‌లోని నిబంధనలకు బద్ధులై యుండవలెను.

| వరుస సంఖ్య | గుత్త వివరములు | చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము | తే 21.02.2023 దీలోగా పాలకొండ నగర పంచాయతీ కమిషనర్ లేక రెవెన్యూ అధికారి వారిచే జారీచేయాల్సిన సాల్వెన్సీ సర్టిఫికెట్ | గుత్త కాలము |
|---|---|---|---|---|
| 1 | రోజువారి మార్కెట్ పరిధిలో గల రోడ్ మార్జిన్ నందు, వారపు సంత నందు, కారు స్టాండ్ మరియు బస్ స్టాండు (ఆర్.టి.సి. మినహాయించి) వద్ద ఫీజులు వసూలు చేసుకునే హక్కు | రూ. 50,000/- | రూ. 3,00,000/- | తే 01.4.2023ది నుండి తే 31.3.2024ది వరకు |
| 2 | కమేళా | రూ. 3,000/- | రూ. 50,000/- | తే 01.4.2023ది నుండి తే 31.3.2024ది వరకు |
| 3 | చెట్ల ఫలసాయం | రూ. 1,000/- | రూ. 20,000/- | తే 01.4.2023ది నుండి తే 31.3.2024ది వరకు |

ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు వేళలలో రెవెన్యూ గుమస్తాను సంప్రదించి తెలుసుకొనవలెను. సదరు వేలం పూర్తయిన తరువాత గుత్తేదారులు అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ కొరకు చెల్లించవలసిన ఛార్జీలను ఈ కార్యాలయంనందు వేలం పాట రోజునే చెల్లించవలెను.

సం/- కమిషనర్,
పాలకొండ నగర పంచాయతీ

# త్రిపాత్రాభినయం చేయటం నా అదృష్టం: నందమూరి కళ్యాణ్‌రామ్

నందమూరి హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం అమిగోస్.. అషికారంగనాధ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో హీరో కళ్యాణ్‌రామ్ త్రిపాత్రాభినయంలో నటిస్తున్నారు. ఫిబ్రవరి 10న ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రం విశేషాలను గురించి నందమూరి కళ్యాణ్‌రామ్ మీడియాతో మాట్లాడారు.. బింబిసార సక్సెస్‌జోష్‌తోనే అమిగోస్ చిత్రం




తీశానని అన్నారు. ఏదైనా సినిమా హిట్ అయితే మనపై మనకు కాన్ఫిడెన్స్ బాగా పెరుగుతుందన్నారు.. దీంతో కాస్త బాధ్యత కూడ ఇంకా ఎక్కువవుతుందన్నారు. అందుకే ఇందులో కాస్త కొత్తగా ప్రయత్నిం చానని అన్నారు. పూర్తి భిన్నమైన కథ అన్నారు. ఒకే పోలికలతో ముగ్గురు ఎలా కలిశారు.. అన్న కథాంశంతో మొత్తం ఆసక్తికరంగా ఉంటుందన్నారు. ఫ్రెండ్‌షిప్‌కు సంబంధించిన టైటిల్ పెట్టాలని ఈ టైటిల్ పెట్టామన్నారు. సినిమా మొత్తం 2గంటల 19 నిముషాలు ఉంటుందన్నారు. ఎక్కువగా కళ్యాణ్‌రామ్ కన్పిస్తాడని, మా కుటుంబం నుంచి త్రిపాత్రాభినయం సినిమాలు ఎక్కువగా వచ్చాయని అనుకుంటున్నారని, మా కుటుంబంలోని హీరోలకు ఇలాంటి కథలు రావటం మా అదృష్టం అన్నారు. ఆషికాను హీరోయిన్‌గా టీం అంతా కలిసి ఒకే చేసిందన్నారు. ఆమె మంచి డ్యాన్సర్ అని చెబుతూ, కన్నడ, తమిళంలో కొన్ని చిత్రాల్లో నటించిందన్నారు. ఈచిత్రానికి బ్యాగ్రౌండ్ స్కోర్ స్పెషల్ అట్రాక్షన్ అవుతుందన్నారు. నా తర్వాతి చిత్రం 'డెవిల్' షూటింఫ్ 70 శాతం పూర్తయిందన్నారు.. మరో మూడు నెలల్లో పూర్తవుతుందని తెలిపారు. బింబిసార 2 ఈ ఏడాది చివరలో షూటింగ్ మొదలయ్యే అవకాశం ఉందన్నారు.

# విశ్వకార్తికేయ 'అల్లంత దూరాన'

విశ్వకార్తికేయ హీరోగా, ప్రముఖ నటి ఆమని మేనకోడలు హ్రితిక శ్రీనివాస్ హీరోయిన్‌గా రూపొం దిన చిత్రం 'అల్లంత దూరాన'. చలపతి పువ్వల దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్ఆర్ క్రియేటివ్ కమర్షియల్ పతాకంపై శ్రీమతి కోమలి సమర్పణలో నిర్మాత ఎన్‌చంద్రమోహన్‌రెడ్డి



తెలుగు, తమిళ, భాషల్లో నిర్మిస్తున్నారు.. ఈచిత్రం రిలీజ్‌కు రెడీ అయ్యింది.. ఫిబ్రవరి 10న ఈసినిమాను విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ వేడుకను బుధవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నటుడు, ఏపి ప్రభుత్వ ఎల్రక్టానిక్ మీడియా సలహాదారు ఆలీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, నిర్మాత చంద్రమోహన్‌రెడ్డి మొదలుకొని సినిమా పట్ల ఎంతో ప్రేమ ఉన్న ప్రేమికులు చేసిన సినిమా ఇది అన్నారు. కరోనా సెకండ్ వేవ్‌లో కూడ అనుమతి తీసుకుని మరీ కేరళ లొకేషన్స్‌లో షూటింగ్ చేశారని, కథను నమ్ముకుని మేకర్స్ చేసిన సినిమా అన్నారు. కార్యక్రమంలో డిఎస్‌రావు, నిర్మాత ఎన్.చంద్ర మోహన్‌రెడ్డి, హీరో విశ్వకార్తికేయ, హీరోయిన్ హ్రితిక శ్రీనివాస్, గీత రచియత రాంబాబు, దర్శకుడు రాజశేఖర్, రాజ్, సీనియర్ జర్నలిస్టు వినాయకరావు తదితరులు పాల్గొన్నారు.

# 'బ్రహ్మా వరం' పిఎస్ పరిధిలో..

బ్రహ్మావరం పిఎస్ పరిధిలో ఏం జరిగింది? అనేదే ఈసినిమా కథాంశమని, మేం ఒక థీమ్ లైన్ ఇచ్చామని ఈచిత్రం మేకర్స్ తెలిపారు. సమ్ టైమ్స్ మిస్టేక్స్ , బ్రింగ్ జస్టిస్ అంటే కొన్నిసార్లు మనం చేసే తప్పులు కూడ కొంత జస్టిస్‌ను తీసుకొస్తాయని మేకర్స్ పేర్కొన్నారు. అది ఏంటనేది బ్రహ్మావరం సినిమాచూస్తే అర్ధమవుతుందని దర్శకుడు ఇమ్రాన్ శాస్త్రి అన్నారు. సమ్మెట



గాంధీ, ప్రేమ్‌సాగర్, రూపాలక్ష్మి, బెల్లంకొండ స్రవంతి, హర్షిని, గురుచరణ్ , సూర్య నటీ నటులుగా ఇమ్రాన్ శాస్త్రిని దర్శకుడిగా పరిచయంచేస్తూ డ్రీమ్జ్ ఆన్ రీల్జ్ నిర్మిస్తున్న చిత్రం బ్రహ్మావరం.(పిఎస్ పరిధిలో) విజయవంతంగా షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతోమాట్లాడింది.. ఈసంరదర్భంగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. నటుడు సమ్మెట గాంధీ మాట్లాడుతూ, ఈ కథను చదివానని, చాలా బాగా వచ్చిందన్నారు. కథకు తగ్గట్టే మంచి ఆర్టిస్టులు, టెక్నీషియన్లు దొరికారని అన్నారు. మంచి కంటెంట్‌తో వస్తున్న మూవీ అన్నారు. ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు ప్రేమ్‌సాగర్, సినిమాటోగ్రాఫర్ ముజీర్ మాలిక్, హీరోయిన్ బెల్లంకొండ స్రవంతి, చిత్ర దర్శకుడు ఇమ్రాన్ శాస్త్రి, నటుడు గురు, సంగీత దర్శకుడు సాకేత్ సాయిరామ్, నటి హర్షిని, నటుడు సూర్య మాట్లాడారు.

# ఉపేంద్ర కంచర్ల 'అనగనగా కథలా'



దర్శకుడిగా తొలి చిత్రం 'ఏచోట నువ్వున్నా 'తో తన ప్రతిభను ఘనంగా నిరూపించుకున్న యువ ప్రతిభాశాలి పసలపూడి ఎస్.వి రెండో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఉపేంద్ర కంచర్ల హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రానికి 'అనగనగా కథలా' అనే పేరు ఖరారుచేశారు. ఇది ఉపేంద్ర కంచర్ల నటిస్తున్న నాలుగో చిత్రం కావటం విశేషం. కంచర్ల, ఉపేంద్ర బి ఫార్మాశీ చిత్రాలతోపాటు, ఐ ఎఫ్‌సి 369 పేరుతో ఏడు భాషల్లో రూపొందుతున్న వెబ్ సిరీస్ చేస్తున్న ఉపేంద్ర ఈ చిత్రాన్ని ప్రస్తుతం హైదరాబాద్ శివారులోని సిబిసి స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది.ఎస్ఎస్ ఎల్ఎస్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం4గా తెరకెక్కుతోంది.. ఈచిత్రంలో శుభశ్రీ, నేహాదేశ్ పాండే హీరోయిన్లుగా నటిస్తున్నారు.




# హైదరాబాద్‌లో పాట చిత్రీకరణ

మెగాస్టార్ చిరంజీవి మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్'.. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. స్టైలిష్ మేకర్ మెహర్‌రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజా షెడ్యూల్ బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. హైదరాబాద్‌లో కోల్‌కతా బ్యాక్‌డ్రాప్ సెట్‌లో చిరంజీవితోపాటు 200 మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారు. ఈ సాంగ్ షూట్ జరుగుతోంది.. ఈపాటను భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్నారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. చిరంజీవి చెల్లెలు పాత్రలో ప్రముఖ హీరోయిన్ కీర్తిసురేష్ కూడ ఈ షెడ్యూల్‌లో జాయిన్ అయ్యారు. మెహర్ రమేష్ చిరంజీవిని స్టైలిష్ , మాస్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. క్రియేటివ్ కమర్షియల్స్‌తోకలిసి అనిల్ సుంకర ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కిషోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# 'పాప్‌కార్న్' సెన్సార్ కంప్లీట్

అవికా గోర్, సాయిరోనక్ జంటగా నటిస్తున్న చిత్రం పాప్‌కార్న్.. ఎంఎస్ చలపతి రాజు సమర్పణలో ఆచార్య క్రియేషన్స్, అవికా స్క్రీన్స్ క్రియేషన్స్ బ్యానర్లపై భోగేంద్ర గుప్తా ఈసినిమాను నిర్మిస్కుతన్నారు. హీరోయిన్ అవికా గోర్ ఈచిత్రానికి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మురళి గంధం దర్శకత్వం వహిస్తున్నారు. ఫిబ్రవరి 10న ఈచిత్రం విడుదల కానుంది..



తాజాగా మూవీ సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈచిత్రానికి సెన్సార్ సభ్యుల నుంచి యుబైఎ సర్టిఫికెట్ అందింది. ఈసినిమా ఆద్యంతం వినోదభరితంగా ఉందని సెన్సార్ సభ్యులు ప్రశంసలు కురిపించినట్టు మేకర్స్ తెలిపారు. టీజర్,ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. నాగచైతన్య చేతులమీదుగా రిలీజ్ చేయించిన మది విహంగమాయే పాట అలరించింది.. ఫిబ్రవరి 10న విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా కోప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న అవికాగోర్ మాట్లాడారు.. ఇది ఒక డిఫరెంట్ మూవీ అన్నారు. కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీరో సాయిరోనక్ తదితరులు మాట్లాడారు.

# 'పందిరి మంచం' కథ

మ్యాపిల్ లీఫ్స్ బ్యానర్‌పై ఈవీ గణేష్‌బాబు నిర్మించి, దర్శకత్వం వహించి హీరోగా నటించిన చిత్రం కట్టిల్. సృష్టి డాంగే కథా నాయికగా నటించింది. పలు ఇంటర్నేషల్ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శింపబడి అవార్డులు, రివార్డులతోపాటు ప్రశంసలు అందుకున్న ఈచిత్రం 'పందిరి మంచం' పేరుతో తెలుగులోవిడుదల కాబోతోంది.. తాజాగా ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ కోవెలలో. లిరికల్ సాంగ్‌ను గాడ్‌ఫాదర్ దర్శకుడు మోహన్‌రాజా లాంచ్ చేశారు. పుష్ప సినిమా తర్వాత తెలుగు,



తమిళ, మలయాళ, కన్నడ, భాషల్లో సిద్‌శ్రీరామ్ పాడిన పాట ఇది. తన వాయిస్‌తో ఆడియెన్స్‌ను ఆయన మెస్మరైజ్ చేశారు.. శ్రీకాంత్ దేవా సంగీతం అందించారు. తరతరాలుగా ఒకే ఇంట్లో ఉన్న పందిరిమంచం కథ ఇది.. ఒక వంశంలోని మూడు తరాల పరంపర గురించి అందరినీ ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశారు.

# బాలకృష్ణచే 'శివ వేద' బిగ్ టికెట్ లాంచ్

కన్నడ చిత్రసీమంలో సూపర్‌డూపర్ హిట్‌గా నిలిచిన శివ రాజ్‌కుమార్ 125వ చిత్రం 'శివ వేద'.. ఈచిత్రం ఆయనకు చాలా ప్రత్యేకమైంది. ఈచిత్రాన్ని ఆయన భార్య గీతా శివరాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్స్ ఆయన హోమ్ బ్యానర్‌లో ఇది మొదటి వెంచర్‌గా రావటం విశేషం. ఈచిత్రాన్ని కంచి కామాక్షి కలకత్తా క్రియేషన్స్ ద్వారా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే ఈసినిమా నుంచి వచ్చిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఫిబ్రవరి 9న విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ముఖ్యఅతిథిగా నటసింహ నందమూరి బాలకృష్ణ విచ్చేసి బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాటా




్లడారు. గీతా పిక్చర్స్ , జీ స్టూడియో నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రం ట్రైలర్ చాలా బాగుందన్నారు. దర్శకుడు హర్షకు మంచి దర్శకుడిగా పేరుందన్నారు. ఈచిత్రాన్ని కూడా చాలా బాగా తీశారన్నారు. మంచి హిట్ సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. శివరాజ్‌కుమార్ కుటుంబంతో ఎప్పటి నుంచో అనుబంధం ఉందన్నారు. చిత్ర హీరో శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ తాను చేసే అన్ని సినిమాలను తెలుగుతోపాటు అన్ని భాషల్లో రిలీజ్ చేస్తామన్నారు. ఈచిత్రం అందరినీ అలరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో గీతా ఆర్ట్స్ అధినేత గీత, చిత్ర దర్శకుడు హర్ష, నిర్మాత యంవిఆర్ క్రిష్ణ, హీరోయిన్ ఘనవి తదితరులు మాట్లాడారు.

# ఆకట్టుకుంటున్న రుద్రంగి' ఫోక్ సాంగ్

బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాలకు రైటర్‌గా పనిచేసిన అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం రుద్రంగి.. సినిమాలోని ముఖ్య పాత్రలను రివీల్‌చేసి ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేసిన ఈ టీం తాజాగా ఫోక్‌సాంగ్‌ను విడుదల చేసింది.. జాజిమొగులాలి..అంటూ సాగే ఈపాటను మోహన భోగరాజు పాడారు.. బిగ్‌బాస్ ఫేం దివి వాడ్ల ఇందులో స్పెషల్ అట్రాక్షన్ .ఒకవైపు తన అందాలతో అలరిస్తూనే ఫోక్‌సాంగ్ బీట్‌కు భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందించగా దివి అద్భుతంగా డాన్స్ చేసింది. పూర్తి తెలంగాణ యాసలో సాగే ఈ జానపద పాటకి క్యాచీ లిరిక్స్ అభినయ శ్రీనివాస్ అందించారు.. నాఫల్ రాజా ఏఐఎస్ సంగీతం అందించారు. భారీ నిర్మాణ హంగులతో ఎమ్మెల్యే, కవి, గాయకుడు రసమయి బాలకిషన్ , రసమయి బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జగపతి బాబు, అశిష్‌గాంధీ, గానవి లక్ష్మణ్, విమలా రామన్, మమతా మోహన్‌దాస్, కాలకేయ ప్రభాకర్ , తదితరులు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు.



# వేములవాడలో 'దళారి' టీజర్

తాజాగా వేములవాడలో 'దళారి' టీం సందడి చేసింది.. ఇండ్రస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ సింగర్స్ నిర్వహించిన గూగులమ్మతల్లి బోనాలు కార్యక్రంలో దళారి సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ వేడుకలో హీరో షకలక శంకర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.. టీజర్ లాంచ్ అనంతరం చిత్ర దర్శకుడు కాచిడి గోపాల్‌రెడ్డి మాట్లాడారు.. ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి ఈ కరీంగనర్




జిల్లా బిడ్డగా ఈ దళారి సినిమాను అందరినీ మెప్పించేలా అద్భుతమైన కథతో తెరకెక్కించటం జరిగిందన్నారు. ఈసినిమాను అందరూ ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. హీరో షకలక శంకర్ మాట్లాడుతూ, ఈసినిమా చేయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కథ ఎంతోగానో ఆకట్టుకుందని అన్నారు. నిర్మాత వెంకట్‌రెడ్డి ఈసినిమాను నిర్మాతగా ఎక్కడా రాజీపడకుండా నిర్మాణం పూర్తిచేశారని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత వెంకట్‌రెడ్డి, సినీగాయని మధుప్రియ, ఐటిఎఫ్ నిర్వాహకులు జీఎల్ నాందేశ్ మాట్లాడారు.కాతిడి గోపాల్‌రెడ్డి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. అక్స ఖాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రధాన పాత్రలో రాజీవ్ కనకాల నటిస్తున్నారు.

# సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'సందిగ్ధం'

నిహాల్, సంధ్య, అర్జున్, ఐశ్వర్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా సందిగ్ధం.. బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్‌బాబు కీలకపాత్రలో అతిథిగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని తీర్ధ క్రియేషన్స్ సంస్థ తన ప్రొడక్షన్ నెం1 మూవీగా నిర్మిస్తోంది. ఈచిత్రానికి తీర్ధ నిర్మాత.. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు పార్ధసారధి కొమ్మోజు రూపొందిస్తున్నారు. బుధవారం ఈచిత్రం సినిమా పూజా కార్యక్ర




మాలతో ప్రారంభమైంది.. భాజపా నేత పద్మ వీరపనేని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. తొలి సన్నివేశానికి దేవుని పటాలపై క్లాప్ ఇచ్చారు. రాజకీయప్రముఖులు రమేష్ గుజ్జా, నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సాయి వెంకట్ స్క్రిప్టును దర్శకుడు పార్ధసారధికి అందజేశారు..దర్శకుడు మాట్లాడుతూ, సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ కథతో ఈచిత్రాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా రూపొందిస్తున్నామన్నారు.. ఈనెలాఖరు నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని తెలిపారు. మంచి టీం దొరికిందన్నారు.. ఒక మంచి చిత్రాన్నిప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని తెలిపారు.

# 'మిస్టర్ ధర్మ'



శ్రీ వెంకటేశ్వర స్వామి మూవీస్ పతాకంపై ప్రదీప్ రాజ్ దర్శకత్వంలో, రమేష్ ఆర్‌కె నిర్మిస్తున్న చిత్రం మిస్టర్ ధర్మ. ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ వేడుకను ఫిలిం ఛాంబర్‌లో నిర్వహించారు. ప్రముఖ నిర్మాత ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి , ప్రముఖ రచయిత , దర్శకు డు వడ్డేపల్లి కృష్ణ, దర్శకుడు బాబ్జీ, నటుడు కోట శంకరరావు, శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బసిరెడ్డి మాట్లాడారు. బడ్జెట్ చిత్రాల నిర్మాతలు పడుతున్న బాధలను ప్రముఖ రచయిత, దర్శకుడు బాబ్జీగారు చెప్పిన విషయాల పట్ల ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడిగా నా వంతు కృషిచేస్తానన్నారు. చిన్న నిర్మాతలను దృష్టిలోపెట్టుకుని చిన్న చిత్రాల రిలీజ్ కమిటీని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కమిటీ ద్వారా షేరింగ్ విధానంలో కొన్నిచిత్రాలను విడుదల చేయటం కూడ జరిగిందన్నారు. అనుకోని కారణాల వల్ల కమిటీ కార్యక్రమాలు సజావుగా జరగటం లేదన్నారు. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. శాంతికుమార్‌మాట్లాడుతూ, కామెడీ ప్రాధాన్యత కలిగిన పాత్రను పోషిస్తున్నాని అన్నారు. కోట శంకరరావు మాట్లాడారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## చురుగ్గా ఉపాధి పనులు



గార, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలో ఉపాధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో వలస కూలీల నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఇజిసి పథకం కింద చేపట్టిన ఈ కార్యక్రమంతో ఉపాధి కూలీలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పనులు చేయిస్తున్నారు. అయితే కొంత మంది జాబ్‌కార్డుదారులు పేర్లు లేకపోవడంతో పనికి వెళ్లలేక పోతున్నారు. దీనిపై ఎపిఓ సంధ్యారాణిని సంప్రదించగా పరిశీలించి పనులు కల్పిస్తామని తెలిపారు.

## అన్నదాత సుఖీభవ



మందస, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

తంగారపుట్టి పంచాయతీలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సూచనల మేరకు వాసుదేవ్ జీడిమామిడి రైతు ఉత్పత్తిదారుల సంఘం కలెక్షన్ సెంటర్‌కు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కలెక్షన్ సెంటర్ మొత్తం నిర్మాణ వ్యయం 15 లక్షలు, రూ.13.50లక్షలు బ్యాంక్ ద్వారా లోన్ విడుదల చేయడం అయ్యింది. హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ నుంచి రూ.11.25 లక్షలు సబ్సిడీ కల్పిస్తున్నారు. రైతుల షేర్ వ్యయం కేవలం రూ.1.50లక్షలు మాత్రమే ఉంటుంది. ఈ కలెక్షన్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటిసి సవర చంద్రమ్మ బాలకృష్ణ, సర్పంచ్ సవర నవిత నగేష్, వైస్ ఎంపీపీ ఆదినారాయణ, బాలిగాం పిఏసిఎస్ అధ్యక్షులు సొర్ర ఢిల్లేశ్వరరావు, మందస పిఏసిఎస్ అధ్యక్షులు అగ్గున సూర్యారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ బృందావనం, ఎంపీటీసీ సవర ఢిల్లీశ్వరి కుసుమాల, కొండలోగా సర్పంచ్‌లు సవర సుధాకర్, రోజా ఢిల్లేశ్వరరావు, సాభకోత సర్పంచ్ ప్రతినిధి సవర రాము, హార్టికల్చర్ ఆఫీసర్ శంకర్‌దాస్, విహెచ్ఎ శ్రీరాము, సచివాలయ సిబ్బంది, ఎఫ్‌పిఓ చైర్మన్ సవర డొంబురు పాల్గొన్నారు.

## శిరీష పరామర్శ



మందస, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలోని గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష ఆమె వెంట టీడీపీ మండల అధ్యక్షుడు బావన దుర్యోధన, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, బమ్మిడి కర్రయ్య, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు తమ్మినేని ధనుంజయ, నవీన్, ఐటీడీపీ మండల అధ్యక్షుడు రాజశేఖర్, గార కృష్ణ, తిరుపతి, లచ్చయ్య, తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో అభివృద్ధి పనులు పరిశీలించిన కేంద్ర బృందం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులను కేంద్ర బృందం బుధవారం పరిశీలించింది. బృందం సభ్యులు గిరిజా శంకర్‌పాడి, సత్యన్నారాయణ రౌతుల ఆధ్వర్యంలో స్థానిక అధికారులు కలిసి పంచాయతీలో ఉపాధి, మిగిలిన అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించారు. ముందుగా సచివాలయంలో పనులకు సంబంధించిన రికార్డులు పరిశీలించి అనంతరం క్షేత్రస్థాయిలో రాళ్ల చెరువు, తురక చెరువులలో జరిగిన పనులను ఆమదాల కొండపై ఏర్పాటు చేసిన కందకాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వేతనదారులు పనిదినాలు 100 రోజులు చాలవని 150 రోజులు కల్పించాలని బృందం అధికారులకు కోరారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. అలాగే సంతబొమ్మాళిలో జగనన్న హౌసింగ్ కాలనీ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. రహదారులు పనులను పరిశీలించారు. అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరాలు పరిశీలించారు. అలాగే ఉపాధి పనులే కాకుండా మిగిలిన శాఖల వారీగా జరిగిన పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బృందం వెంట ఎపిడి మురళీకృష్ణ, ఈఓపిఆర్‌డి శశిభూషణరావు, ఎపిఓ వాసునాయుడు, ఈసీ మునీంద్ర, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు కళింగపట్నం లక్ష్మి అప్పారావు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వసపలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం



కొత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరులో మండలం వసప గ్రామ పంచాయతీలో బుధవారం జిల్లా కేంద్రం శ్రీకాకుళంకు చెందిన మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం చేపట్టారు. ఈ మేరకు ఉచిత వైద్యశిబిరానికి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న సుమారు 250 మంది రోగులు హాజరైనట్లు నిర్వాహకుల ద్వారా తెలిసిన సమాచారం. ఈ ఉచిత వైద్య శిబిరానికి హాజరైన రోగులందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. ఇదిలా ఉండగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ప్రారంభించినట్లు ఆయన వర్గీయులు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉచిత వైద్యశిబిరంలో వసప సర్పంచ్ వలురౌతు ఆపీసురావు, మండ రామ్మూర్తి, చల్ల ధర్మారావు, కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకట కృష్ణ, లోతుగెడ్డ ఇందిరారాం, పల్ల రామకృష్ణ, మెడికవర్ వైద్యాధికారులు చైతన్య మౌనికసింగ్, బి.అన్నాజీ, ఆర్.ప్రశాంత్, శ్యాంప్రసాద్, ఆర్.హరిప్రసాద్‌లతో పాటు గ్రామస్తులు, గ్రామపెద్దలు, రోగులు పాల్గొన్నారు.

## రజస్వల కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్రష కార్యదర్శి 'సాగర్'



కొత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం పరిధిలో గల కొత్తూరు మండలం దిమిలి గ్రామానికి చెందిన దారపు శ్రీరాములు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ బుధవారం ఆయన మనవరాలు రజస్వల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ చిన్నారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి తన దీవెనలు అందించారు. రజస్వల కార్యక్రమంలో పాల్గొన్న సాగర్ వెంట మండల తెదేపా ముఖ్య నేతలు పాల్గొన్నట్లు తెదేపా శ్రేణులు తెలిపారు.

## శ్రీకృష్ణపురంలో గడపగడపకు దువ్వాడ



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం, పాలతలగాం పంచాయతీ శ్రీకృష్ణపురం గ్రామంలో బుధవారం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్తూ జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, సమస్యలపై స్పందిస్తూ కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఉన్న చిన్నారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పాల వసంత్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు (గోవింద్), ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధులు పొందల రామకృష్ణ, నక్క భీమారావు, స్థానిక సర్పంచ్ నక్కెట్ల అప్పన్న, మండల కన్వీనర్ కోత సతీష్, మండల సచివాలయ కన్వీనర్ల కోఆర్డినేటర్ మోడి భాస్కర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీరంగం వీరాస్వామి, ఎంపీడీఓ ఉమాసుందరి, ఎంపీటీసీ అప్పలనాయుడు, చింతల రాజులు, వైస్ సర్పంచ్ రామారావు, సచివాలయ కన్వీనర్లు, పార్టీనాయకులు, అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ కనుసన్నల్లో ప్రభుత్వ స్థలం దురాక్రమం!



ఆమదాలవలస, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఖాళీ జాగా కనిపిస్తే అక్కడ కబ్జాదారులు గద్దల్లా వాలిపోతున్నారు. అనుమాత్రం రాజకీయ అండ ఉంటే చాలు దొరికిన కాడికి పాగా వేస్తున్నారు. అధికార నాయకుల కనుసన్నల్లో ప్రభుత్వ స్థలాలను దర్జాగా దురాక్రమణ చేస్తున్నారు. నెంబర్ 73 పెద్ద చెరువు ప్రాంతానికి ఆనుకుని ఉన్న డ్రైనేజీ అవుట్‌లెట్ వద్ద ఉన్న స్థలాన్ని కబ్జాదారుడు తన వశం చేసుకున్నాడు. మురుగునీరు పారే ప్రాంతంలో కనీసం మురుగు కాలువ క్లీన్ చేసేందుకు కూడా వీలు లేకుండా సిమెంట్ పలకలతో మూసి వేశారు. దీనికి అధికార పార్టీకి చెందిన చోటా నాయకులు చక్రం తిప్పి పరిశీలనకు వెళ్లిన మున్సిపల్ అధికారులను సైతం వెనుకకు రప్పించారు. దీన్ని బట్టి కబ్జాదారునికి ఉన్న పలుకుబడి అవగతం అవుతుంది. ఎక్కడికక్కడే ఆక్రమణలు చోటు చేసుకున్నప్పటికీ అధికారులు కన్నులుండి చూడలేని అంధుని పాత్ర పోషిస్తున్నారు. వీరికి కబ్జాదారు ఇచ్చిన కాసులే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. దౌర్జన్యకారులకే పాలకులు అండగా నిలిచి ప్రభుత్వ స్థలాన్ని అప్పనంగా కట్టబెడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ప్రధాన మురుగు కాలువ అవుట్‌లెట్ వద్ద మొత్తం మూసి వేసినప్పటికీ అధికార పార్టీ నాయకులే మద్దతు పలకడం శోచనీయం. ఖాళీ జాగాలు కనిపిస్తే కబ్జా చేసే వారికి పాలకులు సహకరించడంతో సామాన్యులు పరిస్థితి ప్రశ్నార్థకమైంది. అంతేకాకుండా అధికార పార్టీ నాయకులకు కూడా వారికి అండగా ఉంటూ చట్టపట్టాలేసుకుని తిరుగుతుంటే సామాన్యుడు బిక్కుబిక్కుమంటూ పక్కకు ఒదిగిపోతున్నారు. ఎంతటి దురాక్రమంలో జరుగుతున్న అధికారులు మాత్రం కనీస చర్యలు చేపట్టకపోవడంపై వారికి అందుతున్న ముడుపుల కారణమని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉందని స్థానికులు అంటున్నారు. ఈ విషయమై టిపిఎస్ హెచ్.సత్యన్నారాయణ వివరణ కోరగా తాము పరిశీలనకు వెళ్లామని అధికారపార్టీ నాయకుల నుంచి ఫోన్ రావడంతో వెను తిరిగామన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేందుకు మ్యాన్ హోల్ ఉంచాలని చెప్పినప్పటికీ మాటను తిరస్కరించారని అధికారి వాపోయారు.

## రైల్వేగేటు వద్ద ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్



పాతపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

విశాఖపట్నం నుంచి గుణుపూర్‌కి వెళ్తున్న రైలు పాతపట్నం స్టేషన్‌కు రావడంతో స్టేషన్ ముందు రోడ్డుపై ఉన్న రైల్వేగేటు వేశారు. గేటు వేయడంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అదేసమయంలో పేషెంట్‌తో 108 అంబులెన్స్ రావడంతో ట్రాఫిక్‌లో చిక్కుకుంది. రైలు వెళ్లాక గేట్ ఎత్తారు. కానీ ట్రాఫిక్ నుంచి సుమారు 15 నిమిషాలు పాటు అంబులెన్స్‌కు ఎవరు దారి ఇవ్వలేదు. అయితే అటుగా వెళ్తున్న కానిస్టేబుల్ జీవరత్నం స్పందిస్తూ గేటు వద్దకు చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేసి అంబులెన్స్‌కు దారి ఇప్పించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ జీవరత్నంకు పలువురు అభినందించారు.

## ఏపీ మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించిన డీఈఓ

పాతపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌ను డీఈఓ జి.పగడాలమ్మ ఆకస్మికంగా సందర్శించారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబుల కోసం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థి ట్యాబ్‌లను సద్వినియోగం చేసి విధిగా పాఠశాలకు తీసుకు రావాలని సూచించారు. ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి, పాఠశాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కొన్ని సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓతో పాటు పాతపట్నం, సారవకోట ఎంఇఓలు పాల్గొన్నారు.

## 20 మద్యం సీసాలు స్వాధీనం

పాతపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

పాతపట్నం ఎస్సై ఎన్.కామేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బూరగాం గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఆ వ్యక్తి వద్ద నుంచి 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో మద్యం అక్రమ రవాణా విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని గ్రామ ప్రజలకు ఎస్సై సూచించారు.

## ఎన్‌టిఆర్ అన్న క్యాంటీన్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కలమట

పాతపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



పాతపట్నంలో అన్న క్యాంటీన్ బుధవారం ప్రారంభమైంది. ఎన్ఆర్ఐ మహిళా కమిటీ సభ్యులు జాగర్లముడి శివాని గారి మహిళా బృందం ఆధ్వర్యంలో పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ముందుగా శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కెవిఎం కళ్యాణమండపంలో నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం పంచాయతీ కార్యాలయం సమీపంలో ఎన్‌టిఆర్ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్‌లను తీసి వేసి పేదవాళ్ల పొట్ట కొట్టిందని మండిపడ్డారు. త్వరలోనే రాష్ట్రం అంతా అన్న క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభిస్తామన్నారు. టీడీపీ పెడుతున్న అన్న క్యాంటీన్‌లను ఆపే ప్రయత్నం మానుకోవాలని తెలిపారు. ఆయనతో పాటు ఎన్ఆర్ఐ టీడీపీ యుఎస్ఎ కోఆర్డినేటర్ కోమటి జయరాం, గొంప కృష్ణ, గోకుల్ రాచ్చిరాజు, దొడ్డపనేని శ్రీకాంత్, తెదేపా రాష్ట్ర యువత కార్యదర్శి సంజీవని, శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ మరియు పాతపట్నం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు

కొత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

సర్పంచ్‌గా ఎన్నికై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కొత్తూరు మండలం గురండి సర్పంచ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బోర సింహాద్రినాయుడు గురండి గ్రామ పంచాయతీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బుధవారం మీడియా ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సింహాద్రినాయుడు మాట్లాడుతూ గడచిన రెండేళ్ల కాలంలో తనకు అన్ని విధాలా సహకరిస్తున్న పంచాయతీ ప్రజలకు, గ్రామస్తులకు, గ్రామపెద్దలకు, యువతకు, మహిళలకు అలాగే సచివాలయ సిబ్బందికి మండల స్థాయి అధికారులు, అనధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రెండేళ్ల కాలంలో ఎన్నోవైద్య శిబిరాలు నిర్వహించి తన పంచాయతీ ప్రజలకే కాకుండా చుట్టుప్రక్కల ప్రజలకు ఆరోగ్యపరమైన ఎన్నో సేవలు ఆయన అందించారు. అలాగే బయట ప్రాంతాల నుంచి పలువురు నిష్ణాతులను పిలిచి యువతలో ఉన్న నైపుణ్యాలకు మెరుగుపరిచే అనేక కార్యక్రమాలు చేపట్టడం విశేషం, వీటితో పాటు పంచాయతీ గ్రామాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా పంచాయతీ సమస్యలను ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సందర్భాలు కోకొల్లలు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాలు చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని చెప్పడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. పంచాయతీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న యువ సర్పంచ్ బోర సింహాద్రినాయుడుకు పంచాయతీ ప్రజల నుంచి పెద్దఎత్తున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## దంత గ్రామ ప్రజలకు తాగునీరు సౌకర్యం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

సుమారు 19లక్షల రూపాయల వ్యయంతో జలజీవన్ మిషన్ ద్వారా మండలంలోని దంత గ్రామంలో చేపట్టిన పనులు పూర్తి చేసుకుని ప్రజల కు తాగునీరు అందివ్వడానికి సిద్ధమైంది. ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేయడం వలన ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఆర్‌డ బ్ల్యుఎస్ అధికారులు గ్రామాన్ని సందర్శించి పను లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అతి తక్కువ సమయంలోనే పనులను పూర్తి చేసుకుని గ్రామానికి తాగునీరు అందించేందుకు ఎనలేని కృషి చేసిన వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యుడు ధర్మాన కృష్ణదాసు వ్యక్తిగత సహాయకులు గుండు మురళిని ఆ గ్రామ ప్రజలంతా అభినంది స్తున్నారు. అలాగే గ్రామపెద్దలైన కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు బాడాన గోవిందరావు, వెలమల కుమార్, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## మెనూ ప్రాప్తికి పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

అంగన్వాడీ పిల్లలకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రాప్తికి పౌష్టికాహారం అందజేయాలని మండలంలోని దంత పంచాయతీ సర్పంచ్ గొండు చాందిని మురళీ అన్నారు. బుధవారం ఆమె గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, ఎంపియుపి పాఠశాలను సందర్శించారు. అంగన్వాడీ పిల్లల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించిందని అందుకు అంగన్వాడీ సిబ్బంది సమర్థవంతంగా పని చేసి కేంద్రాల అభివృద్ధికి, పిల్లల ఆరోగ్యానికి కృషి చేయాలని ఆమె కోరారు. పాఠశాలలను సందర్శించి అక్కడ చదువుతున్న విద్యార్థులకు కూడా మెనూ ప్రాప్తికి భోజనాలు అందజేయాలని ఉపాధ్యాయులను కోరారు. అలాగే విద్యార్థులకు మంచిరీతిలో విద్యను బోధించాలని ఆమె కోరారు. ఈ సందర్శనలో ఈమెతో పాటు గొండు మురళి, మహిళ పోలీస్, ఆశ వర్కర్, తదితరులు ఉన్నారు.

## డిపట్టా భూములు అప్పగించాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలోని చిట్టివలస రెవెన్యూ గ్రామంలో దళితులకు ఇచ్చిన డిపట్టా భూములను రీసర్వే చేసి అప్పగించాలని, లేని యెడల ఫిబ్రవరి 20 నుంచి భూములు అప్పగించే వరకు రిలేదీక్షలు చేస్తామని దళిత హక్కుల పోరాట సమితి శ్రీకాకుళం జిల్లా సమితి డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో తులసీపేట దళితులు ధర్నా నిర్వహించారు. గతంలో తులసీపేట దళితులకు ల్యాండ్‌సీలింగ్ భూములకు డిపట్టాలు అందజేశారని కొన్ని సంవత్సరాలు సాగు చేసిన తర్వాత కొంత మంది ఆక్రమించుకుని సాగు చేస్తున్నారని పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పాల కోలారావు, యడ్ల గోపి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షన్ముఖరావు మాట్లాడుతూ పిఓటి యాక్ట్ పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూ బదలాయింపు నిషేదిత చట్టం సవరణ చేయుటకు ప్రభుత్వం నియమించిన ధర్మాన ప్రసాదరావు కమిటీని రద్దు చేయాలని వారు కోరారు. కోనేరు రంగారావుకమిటీ సిఫార్సుల మేరకు ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమిని అందించాలని, ఆక్రమణలు చేసి సాగు చేస్తున్న వారిపై ఎస్‌సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేయాలని వారు కోరారు. తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో డిపట్టా భూముల కుటుంబాలకు చెందిన దళిత నాయకులు పాల్గొన్నారు.

## శివశంకర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం



పాతపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

పాతపట్నం శివశంకర కాలనీ ఐదు వీధుల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతికి గ్రామస్తులు, వీధివాసులు, మహిళలు వచ్చి బాజ భజంత్రీలతో పువ్వులను చల్లుతూ ఇంటింటా హారతులను ఇస్తూ ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రతి ఇంట వెళ్లి అందరినీ పలకరిస్తూ జగనన్న నవరత్నాలు అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటూ జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి ఒక్క అర్హుడుకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు నవరత్నాలు ప్రవేశపెట్టారని ప్రతి ఇంటా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకొండ మున్సిపల్ చైర్మన్ రాధాకుమారి, ఎమ్మెల్యేతో కలిసి తిరిగారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండల అర్జునరావు, పాతపట్నం, మెళియాపుట్టి పిఏసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామసుందరరావు, బాలరాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏనుగుతల సూర్యం, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, బోరుభద్ర సర్పంచ్ సవిరిగాన శ్రీనివాసరావు, ఎం.తాతయ్య, ఎం.గణపతిరావు, కోదూరు సర్పంచ్ పనుకు మోహనరావు, పాతపట్నం ఉపసర్పంచ్ సగాన మమత, బూరగాం సర్పంచ్ ప్రతినిధి ప్రహ్లాద పొల్లాయి, జిల్లా కాపు సంఘ నాయకుడు టంకాల సుధాకర్, పెద్ద లోగిడి ఎంపీటిసి దువ్వాడ జోగారావు, అందవరపు రాజు, మజ్జి వరదరాజు, గోపి, పడ్డ నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, కనకల నీలకంఠం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గృహసారధులే ఎన్నికల రథసారధులు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

నేటి గృహసారధులే రేపటి ఎన్నికల రథసారధులని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. వైఎస్సార్ కళ్యాణ మండపంలో పది సచివాలయాల కన్వీనర్లు, గృహసారధులతో శిక్షణ సమావేశం ఏర్పాటు చేశారు. అందరూ సమన్వయంతో సమిష్టిగా ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని, వలంటీర్‌కు ఇద్దరు గృహసారధులు, సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు రేపటి ఎన్నికల్లో జగనన్న సైన్యంగా పని చేసి వైఎస్సార్ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకు రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ కార్పోరేషన్ చైర్మన్ నర్తు రామారావు, సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్‌లు లాబాల స్వర్ణమణి, ఉలాల భారతిదివ్య, ఎఎంసి చైర్మన్ ఎన్.బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

## లొద్దపుట్టిలో ఎంపీపీ పర్యటన



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలం లొద్దపుట్టి సచివాలయం పరిధిలో ఎంపీపీ బోర పుష్ప పర్యటించారు. పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. మినీ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. అక్కడే నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ వైద్యశిబిరాన్ని పరిశీలించారు. రికార్డులు పరిశీలించి మధ్యాహ్న భోజన పథకాన్ని రుచి చూశారు. మెనూ సక్రమంగా పాటించాలని సూచనలు చేశారు. ఈ పర్యటనలో ఎంపీడీఓ కె.రామారావు, ఆశి పురుషోత్తంరెడ్డి, ఆశి దాలయ్యరెడ్డి, పిట్ట హేమలత, కారంగి మోహనరావు, పిట్ట ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకార్డుకు ఆధార్ సీడింగ్ వేగవంతం చేయండి



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఓటు కార్డుకు ఆధార్‌సీడింగ్ వేగవంతం చేయాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి.సుమబాల అన్నారు. ఆమె బూత్ లెవల్‌లో ఆధార్ సీడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆధార్ సేవలను కూడా పరిశీలించారు. చనిపోయిన ఓటర్లను క్షుణ్ణంగా పరిశీలించి తొలగింపునకు నమోదు చేయాలని కోరారు. ఈ పర్యటనలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ గురుప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, విఆర్వో నర్తు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

9-2Pg10:Layout 1 2/9/23 11:56 PM Page 1



# టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు టీమిండియా రిహార్సల్స్



## నాగ్‌పూర్‌పిచ్‌ను పరిశీలించిన ఆసీస్ హెడ్‌కోచ్

**నాగ్‌పూర్:** భారత్‌ఆస్ట్రేలియాలమధ్య జరిగే తొలి టెస్టుమ్యాచ్‌కి నాగ్‌పూర్ ఆతిథ్యం ఇస్తోంది. గురువారం ఉదయం 9.30 గంటలకు మ్యాచ్‌ప్రారంభం అవుతుండగా ఇప్పటికే రెండుజట్ల ఆటగాళ్లు అక్కడికి చేరుకుని నెట్‌లోప్రాక్టీస్‌చేస్తున్నారు. మ్యాచ్‌కి ముందు నాగ్‌పూర్‌పిచ్ ఆస్ట్రేలియా హెడ్‌కోచ్ ఆంద్రూ మెక్‌డొనాల్డ్‌తోకలిసి వైస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ పరిశీలిస్తూ కనిపించాడు. నాగ్‌పూర్ పిచ్ స్పిన్‌కి అనుకూలం అయితే క్యూరేటర్ మాటల్ని బట్టిచూస్తుంటే పిచ్‌డ్రైగా ఉండి తొలిరోజునుంచే బంతి తిరిగే సూచనలున్నాయి. అలాఅయితే భారత స్పిన‌ర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లను ఎదుర్కొనడం ఆసీస్ బ్యాటర్లకు సవాలే. ముఖ్యంగా ఆసీస్‌పై మెరుగైన రికార్డు ఉన్న అశ్విన్‌కు వికెట్ల పండగేనని చెప్పాలి. అశ్విన్‌ను ఎదుర్కొనేందుకు నెట్స్‌లో ప్రత్యేకించి ఆసీస్ టాప్ ఆర్డర్ బ్యాటర్లుప్రాక్టీస్‌చేస్తున్నారు. అశ్విన్‌బౌలింగ్ తరహాలోనే ఉన్న బరోడా బాబు మహేష్ పితియాని నెట్స్‌కు పిలిపించుకుని మరీ ఆతని బౌలింగ్‌లో ఆసీస్‌బ్యాటర్లు ప్రాక్టీస్‌చేసారు. మహేష ప్రాక్టీస్ సెషన్‌లో ఆరుసార్లు స్టీవ్‌స్మిత్‌ని ఔట్‌చేసాడట. అశ్విన్ బౌలింగ్ ఎదుర్కొనేందుకు మేం సిద్ధమేనంటున్న బ్యాటర్లు లోలోపల కంగారుగానే ఉంది. ఆసీస్‌పై టెస్టుల్లో అశ్విన్ ఇప్పటికే 89 వికెట్లు తీసాడు. కేవలం 18 టెస్టుల్లోనే ఈ రికార్డుసాధించాడు. దీనితో అశ్విన్‌తోనే ఆసీస్‌కు ఎక్కువప్రమాదం ఉందని ఆ దేశ మాజీక్రికెటర్లు చెపుతున్నారు.

## పిచ్‌పైకాదు ఆటపై దృష్టిపెట్టాలి

### ఆసీస్ ఆరోపణలకు కెప్టెన్ కౌంటర్ అటాక్



**నాగ్‌పూర్:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ఒక్కరోజుముందు తొలతిటెస్టు జరిగే నాగ్‌పూర్‌పిచ్‌పై ఆస్ట్రేలియా మాజీలు అక్కడి మీడియాలుచేస్తున్న ఆరోపణలను భారత్‌కెప్టెన్ తీవ్రంగాఖండించారు. పిచ్‌ను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన ఆరోపణలపై రోహిత్ స్పందిస్తూ ఆటపై దృష్టిపెట్టాలని, పిచ్‌పై కాదని కౌంటర్ అటాక్ చేసాడు. మీడియాతో రోహిత్‌మాట్లాడుతూ ఆటపై దృష్టిపెట్టండి పిచ్‌పై కాదు. ఇక్కడ ఆడే 22 మంది ఆటగాళ్లు నాణ్యమైన ఆటగాళ్లే అంటూ జవాబిచ్చాడు. ఇక పిచ్‌గురించి మాట్లాడు తూ ఇది స్పిన్నర్లకు సహకరిస్తుందని ఈపరిస్థితుల్లోస్ట్రైక్ రొటేట్‌చేయడం ఎంతోముఖ్యమన్నాడు. ప్రణాళికతో ఆడాల్సి ఉంటుందని, ఒక్కొక్కరికి ఒక్కో పద్ధతి ఉంటుందని, కొందరు స్వీప్‌షాట్లు ఆడటానికి ఇష్టపడతారని, కొందరు బౌలర్‌పైనుంచి కొట్టేప్రయత్నంచేస్తారని స్ట్రైక్‌రొటేట్‌చేయడం అవసరమని కొన్నిసార్లు ఎదురుదాడి చేయాలని రోహిత్ వెల్లడించాడు. సిరీస్‌పై మాట్లాడుతూ ఇదొక ఛాలెంజింగ్ సిరీస్ అని ఈసిరీస్ గెలవాలనుకుంటున్నామని సన్నద్ధతే కీలకమని మనం బాగా సిద్ధమైతే అందుకు తగిన ఫలితాలు రాబట్టుకోగలమని హిట్‌మాన్ కెప్టెన్ అన్నాడు.

## నేడు నాగ్‌పూర్‌లో ఆసీస్ వర్సెస్ భారత్ తొలి టి20



**నాగ్‌పూర్:** ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ వేటలో ఉన్న టీమిండియాకు అసలుసిసలు పరీక్ష ప్రారంభం అవుతోంది. ఫైనల్ చేరాలంటే తప్పకుండా నెగ్గాల్సిన సిరీస్‌లో పటిష్టమైన ఆస్ట్రేలియాతో తలపడుతోంది. గురువారంనుంచి నాగ్‌పూర్‌వేదికగా జరిగే తొలి టెస్టులో జట్టు పేయర్లు నాగ్‌పూర్‌లోనే ప్రాక్టీస్‌ను ఇరుజట్లు ముమ్మరంచేసాయి. సొంత అభిమానులమధ్య మరోసారి ఆధిపత్యం చాటిచెప్పాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఇదే సమయంలో ఈసారి టీమిండియాకు గట్టిపోటీ ఇచ్చే లక్ష్యంతో ఆసీస్ ఉంది. మన పిచ్‌లలో ఉండే సహజసిద్ధమైన స్పిన్‌కు రెడీ అయినట్లు టీం వెల్లడించింది. ఇక ఆస్ట్రేలియాతో జరిగే తొలిటెస్టు తుదిజట్టు ఎంపికపై టీమిండియా ఎటూ తేల్చుకోలేకుండా ఉంది. ఎవరిని ఆడించాలి ఎవరిని బెంచ్‌కి పరిమితంచేయాలో పాలుపోవడంలేదు. కోచ్‌ద్రావిడ్, కెప్టెన్ రోహిత్‌లు తికమక పడుతున్నట్లు అంచనా. ఇక ముగ్గురు స్పిన్నర్లు ఇద్ద పేసర్ల ఫార్ములాతో బరిలోకి రావాలా లేక ముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురుపేసర్లతో బరిలోకి దిగాలా అన్నది సందిగ్ధంగా ఉంది. మొదటి దానికే టీమ్‌మేనేజ్‌మెంట్ ఓటువేస్తున్నట్లు కనిపిస్తోంది.

పిచ్‌స్పిన్‌కావడంతో ఇద్దరుపేసర్లతో బరిలోకి దిగే అవకాశంలేకపోలేదు. దాంతో తొలిటెస్టులో సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, అక్షర్‌పటేల్‌లు బెంచ్‌కేపరిమితం కావాల్సి ఉంటుంది. రిషబ్‌పంత్ లేనందున వికెట్‌కీపర్ శ్రీకర్‌భరత్ అరంగేట్రంచేయవచ్చని అంచనా. టి20 ఫార్మాట్‌లో దంచి కొట్టి ఆల్‌ఫార్మాట్‌ప్లేయర్‌గామారిన సూర్యకుమార్ యాదవ్ టెస్టుల్లో అరంగేట్రంచేసేందుకు మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఓపెనర్లుగా గిల్ రోహిత్‌లు బరిలోకి వస్తారని, రాహుల్ ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు రావచ్చని అంచనాలున్నాయి. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతుంది. భారత్ స్వదేశంలో 2017 బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని గెలిచింది. తుదిజట్టు అంచనాగా రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్; రవీంద్రజడేజా, కెఎస్‌భరత్, ఆర్ అశ్విన్; కుల్దీప్‌యాదవ్, మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారు.

## లండన్ ఓవల్ గ్రౌండ్‌లో ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్

### జూన్ ఏడునుంచి 11వరకూ టైటిల్‌ఫైట్

**దుబాయ్:** ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2021:23 ఎడిషన్‌కు సంబంధించి తుది ముహూర్తం ఖరారయింది. ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానం వేదికగా వచ్చే జూన్ ఏడునుంచి 11వరకూ ఈ టైటిల్‌ఫైట్ నిర్వహిస్తామని ఐసిసి బుధవారం ప్రకటించింది. జూన్ 12ను రిజర్వుడేగా కేటాయించింది. ఆస్ట్రేలియా ఈ పోటీల్లో ఇప్పటికే ఫైనల్‌చేరగా మరో బెర్త్‌కోసం టీమిండియా, శ్రీలంక దక్షిణాఫ్రికాలు పోటీపడుతున్నాయి. రెండేళ్లపాటు తొమ్మిదిజట్లమధ్య జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 24 టెస్టుల్లో 61 మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత్ ఆస్ట్రేలియా మధ్య గురువారంనుంచి ప్రారంభం కాబోతున్న నాలుగు టెస్టుల సిరీస్ ఇరుజట్లకు ఈ ఛాంపియన్‌షిప్‌లో చివరిది. న్యూజిలాండ్‌తో శ్రీలంక, వెస్టిండీస్‌తో దక్షిణాఫ్రికా రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో ఆస్ట్రేలియా జట్టు 136 పాయింట్లతో టాప్‌లో ఉంది. 14 మ్యాచ్‌లు ఆడిన భారత్ 8మ్యాచ్‌ల్లో గెలిచి 99 పాయింట్లతో రెండోస్తానంలో ఉంది. పది మ్యాచ్‌లు ఆడి ఐదు విజయాలతో 64 పాయింట్లతో శ్రీలంక మూడోస్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా కూడా 13 మ్యాచ్‌లు ఆడి ఆరువిజయాలతో 74 పాయింట్లతో నాలుగోస్థానంలో ఉంది. కానీ ఆసీస్‌మాత్రం 15 మ్యాచ్‌లు ఆడి పది విజయాలుసాధించింది. కరోనా టైమ్‌నుంచి జట్ల ర్యాంకింగ్‌లను పాయింట్ల ఆధారంగా కాకుండా మ్యాచ్‌ల గెలుపుశాతం ఆధారంగా నిర్ణయించారు. ఆసీస్‌కు 75.56శాతం, భారత్ 58.93శాతం, శ్రీలంక 53.33శాతం, దక్షిణాఫ్రికా 48.72శాతం చొప్పున టాప్ నాలుగుస్థానాల్లో ఉన్నాయి. ఆస్ట్రేలియాతోప్రారంభం అవుతున్న నాలుగు టెస్టుల సిరీస్‌ను గెలిస్తేనే భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కుతుంది. కనీసం రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా ఫైనల్ బెర్త్ ఆశలుంటాయి. ఓడితే మాత్రం బెర్త్‌చేజారిపోతుంది. ఈ సిరీస్‌కి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. డబ్ల్యుటిసి తొలి ఎడిషన్‌లో అసాధారణప్రదర్శనతో ఫైనల్స్‌కుచేరిన టీమిండియా కీలక ఫైనల్‌లోమాత్రం న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది. వర్షం అంతరాయంతో ఆరురోజులుపాటుజరిగిన ఈమ్యాచ్‌లో టీమిండియా అవకాశాలు దెబ్బతిననఆనయి. ఇక ఐపిఎల్ 2023 సీజన్‌తర్వాత తాజా ఎడిషన్ ఫైనల్‌జరగనుండటం టీమిండియాకకు ప్రతికూలం కావచ్చని నిపుణుల అంచనా.



## రాహుల్‌కంటే గిల్ బెటర్!

### ఓపెనర్లపై నెటిజన్లలోపోటీ

**న్యూఢిల్లీ:** భారత టెస్టుజట్టులో ఓపెనింగ్ స్థానం కోసం పోటీ పెరిగింది. కెప్టెన్ రోహిత్‌వర్మ ఓపెనర్‌గా రావడం లాంఛనమే అయితే ఆతనికి జోడీ ఎవరు అనేది ఇపుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఆసీస్‌తో నాగ్‌పూర్ వేదికగా గురువారంనుంచి తొలిటెస్టుమ్యాచ్‌ప్రారంభం అవుతోంది. ఇప్పటివరకూ కెఎల్‌రాహుల్, శుభమన్‌గిల్‌లలో ఎవరు ఓపెనర్ అన్నది నిర్ధారణ కాలేదు. కెప్టెన్‌కూడా స్పష్టత ఇవ్వడంలేదు. గిల్‌పరంగాచూస్తే కొన్నిరోజులుగా సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. సెంచరీ, డబుల్‌సెంచరీతో ఓపెనింగ్‌స్థానంకోసం మూడు ఫార్మాట్లలోను గట్టిపోటీనిస్తున్నాడు. కెఎల్ రాహుల్ మాత్రం అంత టచ్‌లో లేనట్లు కనిపిస్తోంది. గ తేడాది గాయం నుంచి కోలుకుని జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత కనీసం ఒక్కసిరీస్ లోకూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. దాంతో కెఎల్‌రాహుల్‌తో పోలిస్తే శుభమన్‌గిల్‌కే నెటిజన్లనుంచి ఎక్కువమద్దతు లభించింది. మాజీ హెడ్‌కోచ్‌రవిశాస్త్రికూడా నెటిజన్లకే మద్దతిచ్చాడు. రాహుల్ ప్రస్తుతం భారత టెస్టుజట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే వైస్ అయినంతమాత్రాను తుదిజట్టులో ఆటోమేటిక్‌ఛాయిస్‌గా ఎంపికచేయాల్సిన అవసరం లేదని రవిశాస్త్రి అన్నాడు. ఫుట్‌వర్క్, షాట్ సెలక్షన్ పరంగా ప్రస్తుతం రాహుల్‌కంటే గిల్‌మెరుగ్గా ఉన్నాడని కితాబిచ్చిన రవిశాస్త్రి తుదిజట్టు ఎంపికనిర్ణయం మాత్రంపూర్తిగా జట్టు మేనేజ్‌మెంట్‌దేనని తేల్చేసాడు.

## నాగ్‌పూర్ పిచ్‌పై కోచ్‌ద్రావిడ్ అసంతృప్తి



**నాగ్‌పూర్:** భారత్ ఆసీస్‌జట్లమధ్యజరిగే బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలో చర్చలన్నీ పిచ్‌పైనే జరుగుతున్నాయి. భారత్ తమకు అనుకూలంగా ఉండే స్పిన్ వికెట్లను తయారుచేసిందని ఆసీస్‌మీడియాతోపాటు ఆజట్టు ఆటగాళ్లు చేసిన ఆరోపణలతో టీమిండియా హెడ్‌కోచ్ నాగ్‌పూర్‌పిచ్‌పై అసంతృప్తి వ్యక్తంచేసాడు. పిచ్‌లు తమకు అననుకూలంగా ఉండేవిధంగా సిద్ధంచేసుకుంటున్నదన్న ఆసీస్ ఆరోపణలను పట్టించుకోని భారత్ టర్నర్ వికెట్‌ను సిద్ధంచేయాలని క్యూరేటర్‌ను కోరింది. నాగ్‌పూర్ టెస్టుకోసం సిద్ధంచేసిన పిచ్‌పై ద్రవిడ్ అసంతృప్తి వ్యక్తంచేసాడు. మ్యాచ్‌ప్రారంభానికి 72 గంటలముందు పిచ్‌ను మార్చాలని క్యూరేటర్‌ను ద్రవిడ్‌కోరినట్లు తేలింది. రెండుమూడురోజులుగా భారత్‌జట్టు తొలిటెస్టుజరగనున్న విసిఎ స్టేడియం సెంటర్ వికెట్‌పై ప్రాక్టీస్‌చేసింది. హఠాత్తుగా ద్రవిడ్‌మ్యాచ్ ప్రారంభానికిమూడురోజులముందు పిచ్‌మార్చాలని కోరడంతో అధికారులు, క్యూరేటర్లు రాత్రిపగలు కొత్తపిచ్‌ను సిద్ధంచేసేందుకు ప్రయత్నించారు. పిచ్‌ను మార్చితే సైట్‌స్క్రీన్స్‌ను కూడా అందుకు తగ్గట్లు సర్దుబాటుచేయాలి. స్పిన్‌ఫ్రెండ్లీ పిచ్‌లపై ఆడేందుకు టీమిండియాను హెడ్‌కోచ్ సిద్ధంచేయడమే ఈమార్పుకు కారణం.

# వాణిజ్యం

## ఆర్‌బిఐ మరోసారి రెపో రేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** యూనియన్ బడ్జెట్ తర్వాత రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త యేడాది తన తొలి మానిటరీ పాలసీ సమావేశాన్ని నిర్వహిస్తోంది. బుధవారం నిర్వహిస్తున్న సమీక్షా సమావేశంలో కీలక వడ్డీరేటు అయిన రెపోరేటును 25 పాయింట్ల మేర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మూడు రోజుల పాటు జరిగిన ఎంపిసి సమావేశాల్లో చివరి రోజున గవర్నర్ శక్తికాంత దాస్ రేట్ల ప్రకటన చేశారు. రిటైల్ ద్రవ్యోల్బణం మోడరేషన్ సంకేతాలను చూపడం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 6శాతం ఎగువ టాలరెన్స్ స్థాయి కంటే తక్కువగా ఉండడం, ఏప్రిల్ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం కావడం లాంటి కారణాల వల్ల సెంట్రల్ బ్యాంకు ఈ సారి రేట్ల పెంపులో దూకుడు తగ్గించింది. గతంలో మాదిరిగా కొనసాగితే జిడిపి వృద్ధి మందగిస్తుందని నిపుణులు అంచనా వేసిన తరుణంలో కీలక వడ్డీరేట్ల పెంపులో ఆర్‌బిఐ జాగ్రత్తగా ముందుకు సాగుతున్నట్లు చెప్పుకోవచ్చు. ద్రవ్యోల్బణం ఉంటుంద



కారణంగా రిజర్వ్‌బ్యాంకు 2022 మే నుంచి రెపోరేటు పెంపును కొనసాగిస్తోంది. అప్పట్లో మొదటిసారి 40బేసిస్‌పాయింట్లను పెంచింది. ఆ తర్వాత మూడు సార్లు జూన్ నుంచి అక్టోబర్ మధ్య నిర్వహించిన ఎంపిసి సమావేశాల్లో 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటును ఆర్‌బిఐ పెంచింది. చివరిగా డిసెంబర్‌లో నిర్వహించిన ద్రవ్యపరపతి సమావేశంలో రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపులో దూకుడును కొంత తగ్గించి 35 బేసిస్ పాయింట్లకు పరిమితంచేసింది. దీంతో ప్రస్తుతం రెపో రేటు 6.25 శాతానికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంకు తన వడ్డీరేట్లను పెంచడం వల్ల గృహ రుణాలు, కారు లోన్స్, పర్సనల్ లోన్స్ వంటివి కొంతమేర ఖరీదు కానున్నాయి. ఇది రుణగ్రహీతలకు కొంత భారాన్ని కలిగిస్తున్నప్పటికీ పొదుపరులకు మాత్రం మంచి వడ్డీ ఆదాయం లభిస్తోంది. వడ్డీరేట్ల పెరుగుదల కారణంగా బ్యాంకు డిపాజిట్లపై రేట్లు మరింత ఆకర్షణీయంగా మారాయి.

## 'జూమ్'లో 1300 మంది ఔట్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** ఇప్పుడు అమెరికన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కంపెనీ జూమ్ వంతు వచ్చింది. తమ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15శాతం అంటే దాదాపు 1,300 మంది ఉద్యోగులను ఇంటికి పంపేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు తమ బ్లాగ్ ద్వారా ఉద్యోగులకు తెలియచేసింది. సంస్థలోని ప్రతి విభాగంలోనూ ఉద్యోగుల కోత ఉంటుందని జూమ్ సిఇఒ ఎరిక్ యాన్ తెలిపారు. నిర్ణయం కఠినమైనదే అయినా తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకోవాల్సి వచ్చిందని, కష్టపడి పనిచేసే, నైపుణ్యం ఉన్న తమ సహచరులను తొలగించక తప్పడం లేదని చెప్పారు. తన వేతనంతో పాటు, ఇతర ఎగ్జిక్యూటివ్‌ల వేతనంలోనూ కోత ఉంటుందని ఈ సందర్భంగా ఎరిక్ పేర్కొన్నారు. కంపెనీ వ్యవస్థాపకుడిగా, సిఇఒగా ఉద్యోగుల తొలగింపునకు పూర్తి బాధ్యత తనదేనని అన్నారు. మాటల్లోనే కాకుండా తనపై సొంతంగా



చర్యలు తీసుకోవడం ద్వారా దానికి బాధ్యత వహిస్తానని పేర్కొన్నారు. అందులో భాగంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో తన వేతనాన్ని 98 శాతం తగ్గించుకుంటున్నట్లు చెప్పారు. అలాగే ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ బృందం సభ్యులు కూడా తమ మూల వేతనాలను 20శాతం తగ్గించుకుంటారని వివరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ బోనస్‌ను కూడా వారు కోల్పోతారని తెలిపారు.

## అదానీకి మహారాష్ట్ర ప్రాజెక్టు అప్పగింత

**ముంబై, ఫిబ్రవరి 8:** హిండెన్‌బెర్గ్ ఆరోపణలతో ఒక్కసారిగా అందరూ ఉన్న ఏకాకిగా మారారు దిగ్గజ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా అనేక సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. కానీ ఇది జరిగి దాదాపు రెండు వారాలు గడుస్తున్న తర్వాత పరిస్థితులు పూర్తిగా మారినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర ప్రభుత్వం తన తాజా నిర్ణయంతో అదానీకి అండగా నిలుస్తోంది. అతిపెద్ద మురికివాడగా ఉన్న ధారావీని రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టును అధికారికంగా అదానీ గ్రూప్‌కు అప్పగించడానికి సన్నాహాలు చేస్తోంది ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం. ప్రాజెక్టును అదానీ గ్రూప్‌కు అప్పగించడానికి



ప్రభుత్వ తీర్మానాన్ని జారీచేయనున్నట్లు డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గతంలో అదానీ గ్రూప్ బిడ్ దాఖలు చేసిన విషయం విదితమే. అంచనా వేసిన రూ.23 వేల కోట్ల ప్రాజెక్టు కోసం రూ.5,069 కోట్లకు వేలం జరిగింది. ఈ ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలోని మురికివాడల ప్రజలు లబ్ధి పొందనున్నారు. ఈ ప్రాజెక్టు కింద ధారవిలోని మురికివాడల్లో నివసిస్తున్న అర్హులైన ప్రజలు ఉచితంగా ఇళ్లను పొందనున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న విషయం విదితమే. ప్రాజెక్టు రద్దును సవాలుచేస్తే దుబాయ్‌కి చెందిన సెక్లింక్ గ్రూప్ దాఖలు చేసిన కేసు బాంబే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, గత డిసెంబరులో అదానీ గ్రూప్‌కు ఈ ప్రాజెక్టును అప్పగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి అవసరమైన 47 ఎకరాల రైల్వే భూమిని జాయింట్ మేనేజ్‌మెంట్ చివరి దశలో ఉంది.

## బ్యాంకు రుణాలపై అదానీ ఎఫెక్ట్ ఉండదు: ఫిచ్, మూడీస్


**ముంబై, ఫిబ్రవరి 8:** అదానీ గ్రూప్, హిండెన్‌బెర్గ్ వివాదం నేపథ్యంలో రేటింగ్ దిగ్గజాలు కీలక వ్యాఖ్యలు చేశాయి. అదానీ గ్రూపునకు బ్యాంకుల రుణాలు వాటి 'రుణ నాణ్యతపై' ప్రభావితం చూపే భారీ స్థాయిలో లేవని గ్లోబల్ రేటింగ్ దిగ్గజాలు ఫిచ్, మూడీస్ పేర్కొన్నాయి. అవసరమైతే వాటికి ఆ స్థాయిలో ప్రభుత్వం నుంచి మూలధన మద్దతు అందే అవకాశం ఉందని కూడా విశ్లేషించాయి. ప్రైవేట్ రంగ బ్యాంకుల కంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు అదానీ గ్రూప్‌కు ఎక్కువ రుణాలు ఇచ్చినప్పటికీ, అవి ఆయా బ్యాంకుల మొత్తం రుణాలలో ఒక శాతం కంటే తక్కువగా ఉన్నాయని మూడీస్ పేర్కొంది. 'భారతీయ బ్యాంకుల కార్పొరేట్ రుణాల మొత్తం నాణ్యత స్థిరంగా ఉంది. అయితే గత కొన్ని సంవత్సరాలలో చిన్న స్థాయి కార్పొరేట్‌లు నష్టపోయాయి. ఇది కొన్ని బ్యాంకుల కార్పొరేట్ రుణ పుస్తకాలలో భారీ వృద్ధిని నిలువరించింది అని మూడీస్ విశ్లేషించింది. ఏదైనా అవసరమైతే అసాధారణ రీతిలో బ్యాంకింగ్‌కు ప్రభుత్వ మూలధన మద్దతు



నడంలో సందేహం లేదని ఫిచ్ తన నివేదికలో పేర్కొంది. అదానీ గ్రూప్‌కు దేశ దిగ్గజ బ్యాంకు రుణాలు రూ.27వేల కోట్లు. పంజాబ్ నేషనల్ బ్యాంకు వాటా రూ.7 వేల కోట్లు. ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు మొత్తం రుణాల్లో అదానీ గ్రూప్ రుణ వాటా 0.94 శాతం. దేశ మౌలిక రంగం పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్న అదానీ గ్రూప్‌కు కష్టాలు కొనసాగితే, మధ్యకాలికంగా అది దేశ ఆర్థిక వృద్ధిపై నామమాత్రపు ప్రభావమే చూపుతుందని ఫిచ్ అంచనా వేస్తోంది.

## ఫైనాన్స్, ఐటి రంగాల మద్దతు

**ముంబై, ఫిబ్రవరి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఊహించినట్లుగానే ఆర్‌బిఐ రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచడం సూచీలపై పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో సెన్సెక్స్ 377 పాయింట్లు పుంజుకొని 60,663.79 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 150 పాయింట్ల లాభంతో 17,871.70 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, రిలయన్స్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.50గా ఉంది. అదానీ విల్మర్ మూడవ త్రైమాసిక ఫలితాల్లో 15శాతం లాభాన్ని నమోదు చేసింది. దీంతో అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం రూ.246.11 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.211.41 కోట్లుగా నమోదైంది. మొత్తం ఆదాయం కూడా 14,398.08 కోట్ల రూపాయల నుంచి 15,515.55 కోట్ల రూపాయలకు పెరిగింది.



## క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే నాణేలు!

**ముంబై, ఫిబ్రవరి 8:** చిల్లర సమస్యకు చెక్‌పెడుతూ ముఖ్యంగా నాణేల చలామణిని ప్రోత్సహిస్తూ భారతీయ రిజర్వ్ బ్యాంకు సరికొత్త పరిష్కారాన్ని తీసుకొస్తోంది. కొన్ని ముఖ్యమైన బ్యాంకులతో కలిసి క్యూఆర్ కోడ్ బేస్డ్ కాయిన్ వెండింగ్ మిషన్లను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ద్రవ్య విధాన ప్రకటన సందర్భంగా తెలియచేశారు. ఎంపిక చేసిన 12 నగరాల్లోని 19 ప్రాంతాల్లో ఈ మిషన్లను పైలట్ ప్రాజెక్ట్ కింద ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సాధారణంగా కాయిన్ వెండింగ్‌మిషన్లలో మనం నోట్లు పెడితే అందుకు తగినంత నగదు నాణేల రూపంలో వస్తుంది. కానీ నోట్లు



లేకుండా నగదు నాణేల రూపంలో కావాల్సిన వారు ఈ మిషన్ల ద్వారా పొందవచ్చు. ఇతర కాయిన్ వెండింగ్ మిషన్‌ల మాదిరిగా కాకుండా ఇది యుపిఐ వ్యవస్థ అనుసంధానంతో పనిచేస్తుంది. కాయిన్స్ కోసం నోట్లు ఇవ్వాల్సిన పనిలేదు. వినియోగదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమకు కావాల్సిన నాణేలు, అవసరమైన డినామినేషన్‌లో పొందవచ్చు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదట ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ మిషన్ల పనితీరు, ఉపయోగాన్ని పరిశీలించిన తర్వాత ఇతర ప్రాంతాలకు విస్తరించి నాణేల విస్తృత చలామణికి సంబంధించి బ్యాంకులకు గైడ్‌లైన్స్ ఇవ్వనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ పేర్కొన్నారు.

## మైక్రోసాఫ్ట్ 'బింగ్' సెర్చ్ ఇంజిన్ లాంచ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** సెర్చ్ ఇంజిన్ మార్కెట్‌లో గూగుల్ ఆధిపత్యానికి చెక్‌పెట్టేలా మైక్రోసాఫ్ట్ సంస్థ తాజాగా కొత్త బింగ్ సెర్చ్ ఇంజిన్‌ను ప్రారంభించింది. మైక్రోసాఫ్ట్ సారథ్యంలోని చాట్‌బాట్ 'చాట్‌జిపిటి'కి పోటీగా గూగుల్ బార్డ్ పేరిట తన చాట్‌బాట్‌ను పరిచయం చేసిన మరుసటి రోజు మైక్రోసాఫ్ట్ కొత్త 'బింగ్'ను వినియోగదారుల ముందుంచింది. చాట్‌జిపిటి కంటే అధిక సామర్థ్యం కలిగిన లాంగ్వేజ్ మోడల్‌తో ఈ సెర్చ్ ఇంజిన్‌ను తీర్చిదిద్దింది. కొత్త బింగ్‌తో పాటూ ఎడ్జ్ బ్రౌసర్ కూడా మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. కృత్రిమ మేథ (ఏఐ) ఆధారిత లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌తో సిద్ధం చేసిన బింగ్ కొత్త వర్షన్, ఆన్‌లైన్‌లో సమాచార అన్వేషణకు మరింత అనుకూలమని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య



నాదేళ్ల తెలిపారు. సమాచార సేకరణ కోసమే దీన్ని ప్రత్యేకంగా రూపొందించామని చెప్పారు. చాట్‌జిపిటి కంటే ఇది శక్తిమంతమైనదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం బింగ్ సెర్చ్ ఇంజిన్, బ్రౌజర్ సేవలు కొద్దిమంది వినియోగదారులకు మాత్రమే పరిమితమయ్యాయి. భవిష్యత్తులో దీన్ని అందరికీ అందుబాటులోకి తెస్తామని మైక్రోసాఫ్ట్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, కన్స్యూమర్ మార్కెటింగ్ ఆఫీసర్ యూసుఫ్ మెహదీ పేర్కొన్నారు. బింగ్‌డాట్‌కామ్‌లో కొత్త సెర్చ్ ఇంజిన్ సేవలను ట్రై చేయవచ్చు. పూర్తిస్థాయి సేవల కోసం వినియోగదార్లు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఏఐ ఆధారిత బింగ్ సెర్చ్ ఇంజిన్, ఎడ్జ్ బ్రౌజర్లు వినియోగదారులకు సాయంగా ఉండే కో-పైలట్‌లు అని మైక్రోసాఫ్ట్ సంస్థ అభివర్ణించింది. అవి యూజర్లు కోరిన సమాచారాన్ని మరింత కచ్చితంగా, పూర్తి వివరాలతో అందిస్తాయని పేర్కొంది. 'సాఫ్ట్‌వేర్ రంగంలోని అన్ని విభాగాల ముఖచిత్రాల్నీ ఏఐ మార్చివేస్తుంది. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో సమాచార అన్వేషన తీరుతెన్నులు సమూలంగా మారిపోతాయి' అని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.